Acc. No. 531

# తాళ్లపాకవారి పలుకుబళ్లు

సంపాదకురాలు :

రామలక్ష్మి ఆరుద్ర

ప్రధాన సహాయకుడు :

ఎం. వి. ఎల్. నరసింహారావు

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ

కళాభవన్ :: హైదరాబాద్-4

ప్రథమ ముద్రణ
జూలై 1971

Acc. No. 531

494.813
ARU

వెల
రు. 12/-

ముద్రణ :
ఫ్రీడమ్ ప్రెస్,
138-ఎ, టి. హెచ్. రోడ్,
మద్రాసు-21.

# విషయ సూచిక


| | | పేజీ. |
|---|---|---|
| ప్రస్తావన—రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ | .... | v |
| మనవి మాటలు—రామలక్ష్మిఆరుద్ర | .... | viii |
| సంకేతాలు | .... | xvi |
| సామెతలు - జాతీయాలు | .... | 1-70 |
| పలుకుబళ్లు - పదప్రయోగాలు | .... | 71-502 |
| అనుబంధాలు | .... | 503-553 |

# ప్రస్తావన

అసాధారణమైన తాళ్ళపాకవారి వాఙ్మయముగూర్చి చేయవలసిన విశాలపరిశీలనకు ఈకోశం విఘ్నేశపూజ. ఇప్పటికి తెలుగులో ద్విపదసాహిత్యానికి పాల్కురికి సోమన్న యెట్లో అట్లే పద సాహిత్యానికి తాళ్ళపాకవారు ప్రథమాచార్యులు. ఆ రాశిలో మూల పురుషులైన అన్నమాచార్యులపాలే చాలా పెద్దది. కుమారుడు పెద తిరుమలయ్య, మనమలున్నూ దానికెంతో పోదిచేసినారు. తాళ్ళపాక వారి పద్య–ద్విపద రచనలు కొన్ని దొరకినవి. దొరకునేమో అని పేరాస పడవలసినవి ఇంకా యెన్నో వినికికందినవి. దొరకిన వాటిలో 'లఘుకృతులు' ముద్రణ కెక్కినవి. పదములలో ఇంకా ఇంచుమించు సగపాలు అచ్చు కావలసియున్నవి. అచ్చైనవాటిలో సంకీర్తన లక్షణము, అష్టమహిషీకల్యాణము, ఉషాపరిణయము – వంటి కృతులు కొన్ని ఎంతో పరిశోధించి మరల ప్రకటింపవలసియున్నవి. ఈ పని పూర్తిగా ఎప్పుడు ఎట్లు నెరవేర్చునో ఆ శ్రీనివాసునికే యెరుక. తిరుమల తిరుపతి దేవస్థాన ధర్మాధికారులు ఎన్నో రకాల తాపత్రయాలకు లోగి ఆ పని నెమ్మదిగా సాగించవలసియున్నారు; సాగించుచున్నారు. అందుకై దేశమంతా వారికి ధన్యవాదా లర్పిస్తుంది.

గ్రంథమంతా ప్రామాణికంగా పూర్తిగా బైటబడేవరకూ సాహిత్యశోధకులు వేచివుండడం మంచిదే. కాని దానికి కొండంత ఓర్పూ ఆయుస్సూ కావలసి వున్నవి. ఆ సాహిత్యరాశిలోని అంద చందాలు, ఓజస్తేజస్సులు, రసధార, భావవైవిధ్యాలూ మనలను అట్ల వేచివుండనీయవు. ఆ ఆత్రమే, అడపరాని ఉత్సాహమే, ఈ

కోశరచనకు శ్రీమతి రామలక్ష్మిని ముందుకు తోసినవి. అదృష్టం, ఆమె సహధర్మి, 'సమగ్ర ఆంధ్రసాహిత్యం' సమరాంగణ సూత్రధారి, శ్రీ ఆరుద్ర చేదోడువాదోడై నిలబడినారు. కనుకనే యీ తొలి గణపతి పూజ, సాంప్రదాయికమైన చిట్కా పనిగాక విస్తరంగా సాగింది.

ఈ విస్తరానికి నా సలహాగూడా ఒక చిన్న కారణం కావచ్చు. అన్నమాచార్యుల పలుకుబళ్ళు కొన్ని సంగ్రహించే సంకల్పమున్నదని, రెండు మూడేండ్లక్రింద యాదృచ్ఛికంగా శ్రీమతి రామలక్ష్మి నాతో అన్నప్పుడు నేను 'తాళ్ళపాక కవులందరి రచనల్లోను ఉన్న వాటిని సంకలనం చేసేది మేలు' అని సూచించినాను. ఆ సూచన విశ్వాసంతో ఆమె అంగీకరించినారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు, కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావుగారున్ను దానికి తృప్తిపడి ప్రోత్సాహించినారు. అల్పంగా ఆరంభించినా ఇది తనంతటనే పెరిగే విషయం గనుక ఎట్లూ గ్రంథవిస్తరం తప్పనిదే. నా సూచన ఆకస్మికవ్యాజ మాత్రమే.

ఈ వ్యాసంగం, తాళ్ళపాకవారి రచనలలోని సామెతలు, జాతీయాలు, క్రొత్తపదప్రయోగాలు మొదలైన అనేక విషయాల లోనికి రచయిత్రిని లాగింది. ఇంకా పర్యాయపదాలు, జమిలిపదాలు, ఆభరణాలు, వంటకాలు మొదలైనవాటిని గూడా గుర్తించి వేర్పరిచి యిందామె సంకలనం చేసినారు. ఇంతచేసినా ఇంకా ఈ కోశం అసంపూర్ణంగానే సిద్ధమైంది; కాక తప్పదు మరి. ఇది శబ్ద సంగ్రహం మాత్రమే. అదీ దొరికిన వాఙ్మయంలో ఇంచుమించు సగానికే పర్యవసానమైంది. కాని ముప్పదేండ్లకు పైబడి యీ సారస్వతశాఖ

వెలుగులో వున్నా తెలుగువారిచూపు దీనిమీద తగినంత పారలేదు. దానికి కారణా లెన్నో! వాటి గొడవ యిక్కడ తడవ బనిలేదు. శబ్దం, అర్థం, తాత్పర్యం, వాక్యం, వ్యాకరణం, జాతీయం, దేశీయం, సంగీతం, శృంగారం, పదరచనపరిణామం, సంకీర్తన, భక్తి, తత్వం, సమకాలపు సంఘచరిత్ర నీడలు, ఇత్యాదిగా పలుమొగముల పర్యవేక్షణ యిందు సాగవలసి యున్నది. ఆ పనులకంతా శ్రీమతి రామలక్ష్మి సంతరించిన యీ కోశం పూర్వపీఠికగా ఆధారంగా వుండగల దనేందుకు సందేహం లేదు. ఈ సేవతో ఆమె తెలుగు సరస్వతి మంగళాశీస్సులను సంపాదించుకొన్నారు. తాళ్ళపాకవారి రచనలతో నాకుండిన అల్పసంబంధం పురస్కరించుకొని ఈ రెండు మాటలు ప్రస్తావనగా వ్రాసే అవకాశం ఆమె నాకు కల్పించినారు. ఇది నాకెంతో హృదయంగమమైన సంగతి.

తిరుపతి.

రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ.

# మనవి మాటలు

సమగ్రమైన నిఘంటువూ, సంపూర్ణమైన వ్యాకరణమూ, సలక్షణమైన ఛందశ్శాస్త్రము నిర్మింపజేయడమే ఏసాహిత్య ఎకాడమీలకైనా ప్రధానకర్తవ్యాలు. ఆ లక్ష్యాలు నెరవేరాలంటే మొట్టమొదట ప్రామాణిక గ్రంథాలన్నిటికి పదప్రయోగసూచికలు తయారుకావాలి. వృత్తిపదకోశాలు, మాండలికపదకోశాలు, పారిభాషిక నిఘంటువులు, శాసనశబ్దకోశాలు మొదలైనవి సంకలనం చేయాలి. అముద్రితమైన లాక్షణికగ్రంథాలను చాలా శ్రద్ధతో ప్రకటించాలి. ఆంధ్రప్రదేశ్ సాహిత్య ఎకాడమీవారు కార్యదీక్షతో ఈ పనులకు పూనుకున్నారు. కొన్ని కోశాలు ప్రకటించారు. ఈ బృహత్ప్రణాళికలో భాగమే ఈ "తాళ్లపాకవారి పలుకుబళ్లు" ప్రచురణ.

వాస్తవానికి తాళ్ళపాకవారి రచనలకు పదప్రయోగసూచికలనే తయారుచేయించాలి. అప్పుడే తెలుగు పదసంపదలో ముప్పాతికపాళ్ళ గ్రంథస్తమయ్యే అవకాశముంటుంది. అయితే దురదృష్టవశాత్తూ తాళ్ళపాకవారి రచనలన్నీ ప్రచురితం కాలేదు. ఇప్పటికి ఇరవైరెండు గ్రంథాలు మాత్రమే అచ్చుపడ్డాయి. వాటిలో ఒకటి లఘుకృతులసంపుటం. పదిహేడు సంపుటాలలో సంకీర్తనలున్నాయి. మిగిలినవి ద్విపదకావ్యాలు. ఇవన్నీ కలిసినా తాళ్ళపాకవారి సంపూర్ణరచనలలో నాల్గోవంతుకూడా వుండవు. లభ్యమయిన గ్రంథాలన్నీ అచ్చుపడనిదే ఏ రచయితకయినా పదప్రయోగసూచికలను తయారుచేస్తే, అది సమంజసమూకాదూ సంప్రదాయంకూడా కాదు. అయినా తాళ్ళపాకవారి పలుకుబళ్ళను కొన్నింటినయినా సేకరించడం మంచిదని ఈ ప్రయత్నం జరిగింది.

తాళ్ళపాకవారిది సుప్రసిద్ధమైన సాహిత్యకుటుంబం. మధురకవితలతోనూ లాక్షణికజ్ఞానంతో చేసిన ఇతరరచనలతోనూ తాళ్ళపాకవారు తెలుగు సాహిత్యాన్ని సంపన్నం చేశారు. ఈ కుటుంబంలో ఇప్పటికి పదిమంది రచయితలు అసంఖ్యాకమైన సంకీర్తనలేకాక ద్విపదకావ్యాలూ, శతకాలూ, ఇతర పద్యగ్రంథాలు చెప్పినట్టు పరిశోధకులు గుర్తించారు. వీటిలో

తత్సమపదాలకన్న దేశ్యాలు, విశిష్ట 'గ్రామ్యా'లూ చాలా వున్నాయని విజ్ఞులు భావిస్తారు. తాళ్ళపాకవారు ఎన్నో అపూర్వప్రయోగాలు చేశారు. తమకాలంలోని సజీవభాషను వాడారు. లాక్షణికులు గతికల్పించవలసిన వ్యావహారిక రూపాలను ప్రయోగించారు. తమ రచనలను తమకాలంలోనే రాగిరేకులపై చెక్కించారు.

కోశనిర్మాణానికి ప్రయోజనకారులైన పలుకుబళ్ళు ముఖ్యంగా తాళ్ళపాకవారి రచనలలోనించే లభ్యమవుతాయని విజ్ఞుల అభిప్రాయం. ఎందుచేతనంటే - ఇతర కావ్యకర్తలలాగ తాళ్ళపాకవారు కొన్ని భాషా విభాగాలను బహిష్కరించలేదు. "జగతిగల జెల్లుబళ్ళే నగినగి భాషించునట్టి నానుడి పలుకుల్ తగదనరహిచెడు" నన్నసంగతి వాళ్ళకి బాగాతెలుసు. అందుకే "విధితార్థగ్రామ్యోక్తులు పదిలముగా పొంకమెరిగి పలుకంజెల్లు" అని సంకీర్తన లక్షణంలో చెప్పారు. ఒక్క గ్రామ్యమేకాదు - వల్లవనారీ మ్లేచ్ఛోక్తులు, నీచవధూపరిభాష, ఇతరభాషలుకూడా సంకీర్తనలో వాడవచ్చు నన్నారు. వాళ్ళకు కావలసినదల్లా ఔచిత్యమే. ఆ విషయాన్నే సంకీర్తనలక్షణంలో స్పష్టం చేశారు. "ఉచితభాష పదముల జెల్లు" అని అన్నిశబ్దాలపట్ల సమభావాన్నే ప్రదర్శించారు.

ఈ కుటుంబంలో అన్నమాచార్యులవారి దగ్గరనుండీ యిప్పటికి తెలియవచ్చిన చెప్పుకోదగ్గ రచయితల లెక్క ఎనమండుగురు. వారి వివరాలు యివి :

1. అన్నమాచార్యులు :—తాళ్ళపాకవారి మూలపురుషుడు.
2. తిమ్మక్క :—అన్నమాచార్యులవారి భార్య. సుభద్రాకళ్యాణం ఈమె రచనగా యిటీవల ప్రచారమైంది.
3. పెదతిరుమలయ్య :—అన్నమయ్యగారి రెండవభార్యకొడుకు. తండ్రి తరువాత అంతటివాడు. చాలా రచనలు చేసాడు.
4. చినతిరుమలయ్య :—అన్నమయ్యగారి మనుమడు. పెదతిరుమలయ్య పెద్దకొడుకు. అధ్యాత్మిక శృంగారకీర్తనలు చెప్పాడు.

5. పెదతిరువెంగళాచార్యులు:—అన్నమయ్యగారి యింకోమనుమడు. పెద తిరుమలయ్యగారి మూడోకొడుకు. కొన్ని సంకీర్తనలు వ్రాశాడు.

6. చినతిరువెంగళనాథుడు:—అన్నమయ్యగారి సుప్రసిద్ధపౌత్రుడు. పెద తిరుమలయ్యగారి నాలుగోకొడుకు. చిన్నన్న అనే పేరుతో ప్రఖ్యాతుడయ్యాడు. ద్విపదకావ్యాలు వ్రాసాడు.

7. తిరువెంగళప్ప :—అన్నమయ్యగారి మునిమనుమడు. చినతిరుమలయ్యగారి కొడుకు. అమరుకాన్ని తెనిగించాడు.

8. శ్రీనివాసుడు :—అన్నమయ్యగారికి ఎన్నోతరం మనుమడో తెలియదు. వెంకటేశ్వర శతకం రచించాడు. ఇది అముద్రితము.

తాళ్ళపాకవారి రచనలలో యిప్పటికి అచ్చుపడి దొరుకుతున్న గ్రంథాల వివరాలు యివి :

1. ఆధ్యాత్మిక శృంగార సంకీర్తనలు :—లఘుకృతులు. 18 సంపుటాలు.
2. అన్నమాచార్య చరిత్ర :—ద్విపద, చిన్నన్న రచన.
3. అష్టమహిషీ కళ్యాణం :—ద్విపద, చిన్నన్న రచన.
4. పరమయోగివిలాసం :—ద్విపద, చిన్నన్న రచన.
5. సుభద్రాకళ్యాణం :—ద్విపద, తిమ్మక్క రచనగా ప్రతీతి.

పై గ్రంథాలలోని పద్దెనిమిది సంకీర్తన సంపుటాలలోవున్న రచనల వివరాలు చెప్పేముందు ఒకటి విశదం చెయ్యాలి. తాళ్ళపాకవారి సంకీర్తనలు మొత్తం రెండువేలరెండు రాగిరేకులమీద వున్నాయి. వాటిలో అయిదు వందల రేకులనే యిప్పటికి ప్రచురించారు. తొలి సంపుటాలలో అసడ్డగా ప్రచురించినవాటిని తదుపరి సంపుటాలలో సవరించారు.

1 వ సంపుటం - తాళ్ళపాక లఘుకృతులు :—

1. శృంగారమంజరి.
2. చక్రవాళమంజరి.

3. నీతిశతకం.
4. వెంకటేశోదాహరణం.
5. సుదర్శనరగడ.
6. రేఫఱకారములు.
7. శృంగారదండకం.
8. వైరాగ్యవచన మాలికాగీతములు.
9. శృంగారవృత్తపద్యాల శతకము.
10. సంకీర్తనలక్షణము.
11. అష్టభాషాదండకము.

2 వ సంపుటం - ఆధ్యాత్మసంకీర్తనలు :—

ఇందులో 413 గీతాలున్నాయి వాటిలో కొన్నిటిని మళ్ళీ 5 వ సంపుటంలోనూ 11 వ సంపుటంలోనూ ప్రచురించారు.

3 వ సంపుటం - శృంగారసంకీర్తనలు :—

ఇందులో 664 సంకీర్తనలున్నాయి. అయితే చాలామట్టుకు సుపరిష్కృతముకావు. అందుకే వీటిలో కొన్నిటిని మళ్ళీ పరిష్కరించి 12 వ సంపుటంలో ప్రచురించారు.

4 వ సంపుటం - శృంగారసంకీర్తనలు :—

179 సంకీర్తనల సంపుటి.

5 వ సంపుటం - ఆధ్యాత్మసంకీర్తనలు :—

331 సంకీర్తనలున్నాయి. ఒకటి నుండి నూరుదాకా కల రేకులలోంచి అచ్చువేశారు. మధ్యలో 51-60, 71-77 దాకా రేకులు లేవు.

6 వ సంపుటం - ఆధ్యాత్మసంకీర్తనలు :—

234 సంకీర్తనలున్నాయి. 101 నుండి 150 వ రేకుదాకా.

7 వ సంపుటం - ఆధ్యాత్మసంకీర్తనలు :—

288 సంకీర్తనలున్నాయి. 151 నుండి 200 రేకులదాకా.

8 వ సంపుటం - ఆధ్యాత్మసంకీర్తనలు :—

289 సంకీర్తనలున్నాయి. 201 నుండి 250 రేకులదాకా.

9 వ సంపుటం - ఆధ్యాత్మసంకీర్తనలు :—

288 సంకీర్తనలున్నాయి. 251 నుండి 299 వ రేకుదాకా.

10 వ సంపుటం - ఆధ్యాత్మసంకీర్తనలు :—

296 సంకీర్తనలున్నాయి. 300 నుండి 350 రేకులదాకా.

11 వ సంపుటం - ఆధ్యాత్మసంకీర్తనలు :—

రెండవ సంపుటంలో అసడ్డగా అచ్చువేసినవాటిని యిందులో సంస్కరించారు. 351 నుండి 391 దాకా గల రేకులనుండి సంకీర్తనలుకూడా అచ్చువేశారు. దీనిలో కొత్తసంకీర్తనలు 236, సంస్కరించినవి 173.

12 వ సంపుటం - శృంగారసంకీర్తనలు :—

3 వ సంపుటంలో ప్రచురించిన సంకీర్తనలే సంస్కరించి పరిశోధిత పాఠాలతో ప్రచురించారు. సంకీర్తనల సంఖ్య 379. 1 వ రేకునుండి 94 వ రేకుదాకా వున్నవే. కొన్ని రేకులు లేవు.

13 వ సంపుటం - శృంగారసంకీర్తనలు :—

ఇందులో 596 సంకీర్తనలున్నాయి. 101 నుండి 200 వ రేకు దాకా.

14 వ సంపుటం - శృంగారసంకీర్తనలు :—

ఇందులో 300 సంకీర్తనలున్నాయి. 201 నుండి 250 వ రేకుదాకా.

15 వ సంపుటం - శృంగారసంకీర్తనలు :—

ఇందులో 300 సంకీర్తనలున్నాయి. 251 వ రేకునుండి 299 వ రేకుదాకా.

16 వ సంపుటం - ఆధ్యాత్మికశృంగారసంకీర్తనలు :—

ఇందులో 60 ఆధ్యాత్మికసంకీర్తనలు 119 శృంగార సంకీర్తనలున్నాయి. ఇవి చినతిరుమలయ్యగారి రచన.
[చి. అ. రేకులు 1 నుండి 10 వరకు,
చి. శృ. రేకులు 1 నుండి 20 దాకా.]

17 వ సంపుటం - శృంగారసంకీర్తనలు :—

600 సంకీర్తనలున్నాయి. అన్నమయ్య రచనలు. 301 నుండి 398 వ రేకుదాకా.

18 వ సంపుటం - శృంగారసంకీర్తనలు :—

మొత్తం 540 సంకీర్తనలున్నాయి. 401 నుండి 500 దాకా కల రేకులు. కొన్ని రేకులు మధ్యలో పోయాయి.

ఈ పద్దెనిమిది సంపుటాలలో కొన్ని సంకీర్తనలు పునరుక్తమయినా మొత్తం సంకీర్తనల వివరాలు యివి :

| | | |
|---|---|---|
| ఆధ్యాత్మికసంకీర్తనలు | — | 2602 |
| శృంగారసంకీర్తనలు | — | 3677 |
| మొత్తం | — | 6279 |

ఈ ఆరువేల పైచిలుకు సంకీర్తనలలోనుంచేకాక అచ్చుపడిన ద్విపదకావ్యాలలోంచి, లఘుకృతులనుంచి సామెతలు, జాతీయాలు, పలుకుబళ్ళు, పదప్రయోగాలూ సేకరించడానికి ప్రయత్నం జరిగింది. వీటితోపాటు రేఫ ఱకారాలనుకూడా క్రోడీకరించాలన్న సంకల్పంకూడా వుంది.

మన లాక్షణికులలో తాళ్ళపాకవారే మొట్టమొదట రేఫ ఱకార విభేదాలపట్ల శ్రద్ధవహించినవారు. పెదతిరుమలయ్యగారు 'రేఫ ఱకారములు' అని 'క్షీరనీర విభేదము చేసినట్లు' వేర్వేర తేటపరుస్తూ 108 కందపద్యాలు అకారాదిగా లఘురేఫలు, శకటరేఫలు గల పదాలను వింగడించారు. ఈ పెదతిరుమలాచార్యులవారి అధ్యక్షతకిందనే సంకీర్తనలు రాగిరేకులమీదకు ఎక్కాయి గనుక వాటిలో ప్రయోగించిన రేఫ ఱకార యుక్తపదాలు వారి

లక్షణంమేరకు ఎలావున్నాయో పరిశీలించాలన్న కుతూహలం సహజమే కాని చెప్పిన లక్షణానికి చెక్కించిన రేకులలోని మాటలకు కొన్నిచోట్ల పొందిక లేదు. ఈ అవ్యవస్థ వింతగా తోపక మానదు అని రాళ్ళపల్లివారు భావించారు. ఈ వింతను ఈ గ్రంథంలో విపులంగా చూపించడం భావ్యమే. రేఫ ఱకారపదాలను కార్డులకెక్కించి అకారాదిగా క్రోడీకరించడం జరిగింది. గాని వాటి ప్రచురణలో తొందరపాటు పనికిరాదు. పరిష్కర్తలు ప్రకటించిన సంపుటాలతోకాక రాగిరేకులతోకూడ సంప్రదించిన తరువాతనే ఈ రేఫ ఱకారాల ప్రకటన సముచితంగా వుంటుందని ఆపుచేయడమైనది. త్వరలోనే రేఫఱకార నిర్ణయాలను విడిగా ప్రచురించే ప్రయత్నం చేయడం జరుగుతుంది. ఇది భావిపరిశోధకులకు పూచిన తరుశాఖ.

రాళ్ళపల్లివారు చెప్పినట్లు వ్యాకృతము అవ్యాకృతమునైన భాషను 'ఇదంబ్రాహ్మ మిదంక్షేత్రం' అన్నట్లు నిర్లక్ష్యముగా లొంగదీసుకు ప్రయోగించు సిద్ధహస్తులు తాళ్ళపాకవారే. వారు గ్రహించిన శబ్దరూపాల యాథాతథ్యము నిర్ణయించుట అసాధ్యమేగాని ఆ కాలపు శబ్దాల వ్యవహార స్వరూపం కొంతవరకయినా సంకీర్తనలవల్ల తెలుస్తుంది. భాషాప్రయోగ విశేషాలను వ్యాకరణాంశాలను బళ్ళకొద్దీ ఎత్తవచ్చును. అయితే యిది ఒక్కచేతిమీదుగా చేయబూనడం సముద్రానికి ఏతామెత్తినట్టే. అయినప్పటికి యిప్పటివరకు లభ్యమయిన తాళ్ళపాక కవుల వ్యాకరణ విశేషములను విడిగా ప్రచురించే ప్రయత్నము చేయాలని వుంది.

తాళ్ళపాకవారి రచనలపై బహుముఖాల పరిశోధనలు జరగాలన్న ఆకాంక్షతో వాచవిగా ఈ సంపుట ప్రకటనం జరుగుతున్నది. ఇందులోని పదివేల పైచిలుకు ఆరోపాలు ఆసక్తి కలిగించితే సమర్థులు సర్వతోముఖ పరిశీలనకు పూనుకొంటారన్న విశ్వాసంతో ఈ కార్యక్రమాన్ని నేను తలపెట్టాను. నే నేం విదుషీమణిని కాను. సాహిత్యంపై అభిమానమే గాని అధికారంలేని నావంటి సామాన్యురాలు యిది చేపట్టడం సాహసమే గాని 'ధైర్యే సాహసే లక్ష్మీ' అన్నారు. నా సాహసంవల్ల మన కోశాలు మరింత సంపన్నమయ్యే సూచనలున్నాయి గనుక ముందుకు దూకాను.

నా సంకల్పాన్ని హర్షించి ఈ ప్రయత్నాన్ని ఆశీర్వదించిన శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారికి నా వినయాంజలి. నా ప్రణాళికను ఆమోదించి, నాచేత ఈమాత్రం భాషాసేవను చేయించిన అకాడమీ అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారికి, నాకు సర్వదా బాసటగావుండి నన్ను ప్రోత్సహించిన అకాడమీ కార్యదర్శులు శ్రీ దేవులపల్లి రామానుజ రావుగారికి నా నమోవాకాలు.

ఈ ప్రణాళిక నిర్వహణలో ఎంతో ఉత్సాహంతో సహకరించి దీన్ని నిర్వహింపజేసిన ప్రధాన సహాయకులు చిరంజీవి ఎం. వి. ఎల్. నరసింహా రావుకు నా ఆశీస్సులు. ఆరోపాలను గుర్తించడం, గుర్తించినవాటిని కార్డుల కెక్కించడం, వివిధభాగాలుగా విభజించడం, అకారాది పట్టికలు తయారు చేయటం మొదలైన వివిధఘట్టాలలో తోడ్పడ్డ వివిధసహాయకులందరికీ నా కృతజ్ఞతలు. కోశముద్రణలోని చికాకులను తట్టుకొని దీనిని ముద్రించిన ఫ్రీడమ్ ప్రెస్ బాలసుందరంగారికి నా అభినందనలు.

చిట్టచివర చెప్తున్నా నాకు మొట్టమొదటి ప్రోద్బలం మా ఆయన శ్రీ ఆరుద్ర. ఇది నిజానికి ఆయన చేద్దామనుకున్న కార్యక్రమం. సమగ్రాంధ్రసాహిత్య రచనలో తలమునకలుగానున్న ఆయన "ఒక పదేళ్ళదాకా దీనిని చేపట్టలేను. ఓపికవుంటే నువ్వు చెయ్యి" అన్నారు. అదే అంకురం. దానిలోనుంచి వచ్చినదే ఈ చిన్ని మొలక.

దీనిలోని ఒప్పులు నా సహాయకులవి, దోషాలు నావి అని భావించి పాఠకులు నన్ను మన్నించ ప్రార్థన. అచ్చుతప్పులు, అకారాదిక్రమ భంగాలు, ఇతర అజ్ఞాతాఘట్టాలు విజ్ఞుల క్షమ నోచుకొంటాయని ఆశిస్తున్నాను.

మదరాసు,
17-7-1971.

విధేయురాలు:
రామలక్ష్మి ఆరుద్ర.

# సంకేతాలు

గమనిక :

ఈ సంపుటాలలోని ఆరోపాల చివర పొడి అక్షరాలు ఏమీ లేకపోతే అః సంకీర్తనల సంపుటాలనుండి సేకరించినవని అంకెలు తెలియజేస్తాయి. ఉదాహరణకి:. 17_203 అంటే 17-వ సంపుటంలోని 203-వ సంకీర్తన అన్నమాట. 11-వ సంపుటంలో మూడు భాగాలు ఉన్నాయి. అందుచేత ఏ భాగంలోని ఆరోపమో తెలియడానికి నడిమిని అంకె వేయడం జరిగింది. ఉదాహరణకు: 11_3-77 అంటే 3-వ భాగంలోని 77 సంకీర్తన అన్నమాట. 16_వ సంపుటంలో 2 భాగా లున్నాయి. మొదటి సంపుటంలో వన్నీ లఘుకృతులే. వాటిపేర్లను పొట్టిచేసి సంకేతాలుగా వాడడం అయింది. మిగతా నాలుగు ద్విపద కావ్యాలలో ద్విపదల సంఖ్యగాని పుట సంఖ్యగాని యివ్వడమైనది. కొన్ని ఆరోపాల తరువాత శృం. సం. అని వుంటే అవి శృంగార సంకీర్తనల సంపుటాలలోనివని చెపుతాయి.

| | | |
|---|---|---|
| అన్న / అ. చ. | — | అన్నమాచార్య చరిత్ర |
| అ. మ. క. | — | అష్టమహిషీ కళ్యాణం |
| చక్ర. మం. | — | చక్రవాళ మంజరి |
| నీ. శ. / నీతి. శ. | — | నీతి శతకం |
| ప. యో. వి. | — | పరమయోగి విలాసం |
| రేఫ - ఱ. | — | రేఫ ఱకారములు |
| వేం. ఉదా. | — | వెంకటేశ్వర ఉదాహరణము |
| వై. వ. / వై. వ. మ. | — | వైరాగ్య వచన మాలికా గీతాలు |
| శృం. మ. | — | శృంగార మంజరి |
| సం. ల. | — | సంకీర్తన లక్షణము |
| సు. / సు. భ. క. | — | సుభద్రా కళ్యాణం |
| సూ. ని. | — | సూర్యారాయాంధ్ర నిఘంటువు |
| శృం. వృ. ప. శ. / శృం. శ. | — | శృంగార వృత్త పద్యాల శతకము |

# సామెతలు - జాతీయాలు

# అ

**అంగడి కెత్తినట్టి దివ్వెలు**
అంగడి కెత్తినట్టి దివ్వెలంగన
ముఖాంబుజములు
ముంగిటి పసిడి కుంభములు
ముద్దుల కుచయుగములు
[5-1

**అందని పంటికి ఇఱ్ఱుచాచు**
ఆకడ నందని పంటికఱ్ఱు చాఁచఁగానేమి
జోకకురాని పతినిఁ జూడఁగానేమి
[15-66

**అందని మానిపండు**
ముందువెనక చూడక మొక్కలపు
పరువేల
అందని మానిపంటికి నాసపడవచ్చునా
[8-96

**అందని మానిఫలంబులు**
వైకుంఠుని నుతియించని వినుతులు
వననిధిఁ గురిసిన వానలు
ఆ కమలోదరుఁ గోరని కోరిక లందని
మాని ఫలంబులు
[7-1

**అందినవారికి మిన్ను అరచేతిదే**
అందుకే వెరగయ్యీనె
అప్పటినుండియు మాకు
అందినవారికి మిన్ను అరచేతిదే
[17-310

**అంపలిచెట్టు పూచెనేమి కాచెనేమి**
పొనిగియంపలిచెట్టు పూచెనేమి కాచెనేమి
వనుచని పతియెంత నవ్వినానేమి
[15-66

**అక్కర కొదగని అర్థము**
అక్కఱ కొదగని యట్టి యర్థము
లెక్క లెన్నియైనానేమి లేకున్ననేమిరే
[5-281

**అగ్గిపొంతనుంటే కాకలే**
ఉలుక నగ్గిపొంతనుంటేఁ కాఁకలేకాక
చలువలు గలుగునా సంసారులకును
[11-1-94

**అగ్గిపొంతనున్న వెన్న**
చింతల వేదనలఁ జిక్కువడచు నగ్ని
పొంతనున్న వెన్నయైపోయెఁగాలము
[5-48

**అడవికాసిన వెన్నెలలు**
హరిఁగొలువని కొలువులు మఱియడవి
గాసిన వెన్నెలలు
గరిమల నచ్యుతు విననికథలు భువి
గజస్నానములు [7-1

**అడవికిగాయు వెన్నెలలు**
పోయఁ గాలం బడవికిఁ గాయు
వెన్నెలకరణిని
శ్రీయుతుఁ దలఁచుఁడ నరులు
మాయఁబడి చెడక
[11-3-65

**అడవిగాసిన రిత్త వెన్నెల**
యీతలనిదిమాని మరెన్నిపుణ్యాలు
నేసినా
రీతి నడవిఁగాసిన రిత్తవెన్నెల సుండి
[8-169

**అడవిగాసిన వెన్నెల**
వొడలఁబెట్టిన సొమ్ములాగిఁ దనకుఁ
గాన రా
వడవిఁగాసిన వెన్నెలది కన్నులకును
[5-311

**అడవి గాసే వెన్నెల**
జాడలు మెచ్చాలేరు
చాలునన్న వారులేరు
వేడుక నడవిఁగానే వెన్నెలాయ బ్రదుకు
[6-6

**అడవిబడినవాడు కంపలకింద దూరినట్లు**
అడవిబడినవాడు వెడలఁజోటులేక
తొడరి కంపలకింద దూరినట్లు [5-15

**అడవిలోని వెన్నెల**
ఆవల నెవ్వరులేని అడవిలోనివెన్నెల
కావిరిఁగాసెనేమి కాయకున్న నేమిరే
[5-281

అడవుల వెన్నెలలు
అడవుల వెన్నెల లారడి బదుకులు
తడతాకుల పరితాపములు
[5-24

అడుసుచొరనేపట్టి కడుగుకొననేపట్టి
అడుసుచొరనేపట్టె నటునిటుఁగాళ్ల
గడుగుకొననేపట్టె గలకాలము
[5-14

అడుసు చొరనేల కాళ్లు గడుగగనేల
కడునడుసు చొరనేల కాళ్ల గడుగఁగనేల
కడలేని జన్మ సాగర మీఁదనేల
[5-154

అడుసుచొరు కాళ్లు కడుగు
అడుసుచొరనే పట్టె నటునిటు గాళ్లఁ
గడుగుకొననే పట్టెఁ గలకాలము
[5-14

అడుసు లోపలి కంబము
గడకుఁగట్టిన పాఁతగతి దోఁచెమనసు
అడుసులోపలి కంబమై తోఁచెమనసు
[11-3-125

అద్దముల చంద్రోదయము
వూహఁజెకుయద్దముల
చంద్రోదయమువలెను
సాహసంబున భ్రమలఁబెట్టెడి చదల
విది హరిమాయ
[10-115

అనలంబు కడగాలి
కలుగుననలంబు కడగాలి యనఁగానదియు
నెలమి విచ్చట కలిగె నిదియెకదవె
[4-77

అనుము మినుమగు
కననీకననీ కనకడల చుట్టరికాలు
అనుమె మినుమైతే నదెవ్వరిమేలు
[15-105

[సూ. ని. లో 'అన్మ' అనే రూపానికే ప్రయోగం చూపించారు]

అభినితింటె వెర్రి వెర్రాటాడు
వెంగలియభినిదింటె వెటివెఱాటాడుఁగావి
అంగవించునా వివేకమప్పుడే లోకులకు .
[11-1-94

అమరావతడ్డమా
అమరావతడ్డమా హరిదాసులకు మహా
తిమిరంబులడ్డమా దివ్యులకును [5-191

అమ్మేదొకటి అసిమలోదొకటి
అమ్మేదొకటి అసిమలోదొకటి
బిమ్మటిసందేటి పెద్దలమయ్యా [5-308

అరచేతి నిమ్మపండు
అట్టి తొల్లిటివారి అరచేతి నిమ్మపండు
గుట్టున నేఁదీసుకొంటి గుఱుతులడుగరె
[14-79

అరచేతి మణి
తెలుగుల నీ పతికి తెల్లని నవ్వులు చల్లి
అఱచేతి మణివైతి వలమేలమంగా
[17-512

అరచేతి మోక్షము
గరిమ మా పుట్టుగు నీ గర్భవాసములోనే
అరయ మా మోక్షము నీ యరచేతిదే
[8-11

అరతగట్టిన తాళి
హరిపురముపై సొమ్ము అరతఁగట్టినతాళి
సరిలేని దేవుని సంసారఫలము
సిరులకుం బుట్టినిల్లు సింగారములవిత్తు
మెరుగుఁబోడి యలమేలుమంగ
[14-84

అర్రువంచి తడుక అల్లు
వెఱ్ఱులాలమీకు వేడుకగలి(గి?) తేను
అఱ్ఱువంచి తడుకల్లంగరాదా [7-260

అసలుగంథము
అసలుఁగంథము యాశాదోషము
విసిగిననూరక విడువదిది [5-122

అసలుచొచ్చిచొచ్చి అలసినట్లు
వసలేని యీ్రదుకు
అసలు చొచ్చిచొచ్చి అలసినట్టాయె
[11-3-74

అహమాదిశ్చమధ్యమ్
మెండగు యీజీవులను మీరుగారన
వెఱతును
వుండెడి వీరలు నిత్యులు వొగి నహ
మాదిశ్చమధ్యముగాన
[6-121

ఆకటి కడుగని శిశువు
ఆఁకటి కడుగని శిశువుకుఁ దల్లి
యదచిపాలు ద్రాగించిన రీతి
యీ కడఁగోరిక అడిగిన యోగికి
నీశ్వరుఁడే రక్షకుఁడు
[5-216

ఆకటికి గుక్కిళ్లు ఆసయినట్లు
చీఁకటి నోటికిఁ గడిచే యేకొంట
వచ్చినట్టు
ఆఁకటికి గుక్కిళ్లు ఆసయినట్టు [6-96

ఆకటి కోలదే ఆహారము
చెందివి తిన కొలఁదే మొలచేటిపైరు
అంది ఆఁకటికొలఁదే ఆహారమెల్ల
[8-96

ఆకటివానికి అన్నమె బ్రహ్మము
ఆఁకటివానికి నన్నమె బ్రహ్మము
లోకమె బ్రహ్మము లోలునికి
[5-282

ఆకలి గుక్కిళ్లు దేరునా
ఆఁకలి గుక్కిళ్లఁ దేరునా
గుత్తపుటాకలి గుక్కిళ్లఁదేరునా
[15-113

ఆకలివేళ విరులింపవునా
మచ్చిక నాకలివేళ మంచివిరు
లింపవునా
హెచ్చిన రతులఁగాక యిందువల్ల నేమిరా
[15-42

ఆకలి హెచ్చితే అన్నము రుచిగోరు
ఆఁకలి గడు హెచ్చితే నన్నము
రుచిగోరును
జోకఁ బాపము హెచ్చితే
సుకృతము గోరును [10-37

ఆకసపు చంద్రునికి నాసపడు
ఆకసపుఁ జంద్రునికి నాసపడఁగానేమి?
వాకైరానిపతికి వలవఁగానేమి [15-66

ఆకసము మోవచల్లు
పూవుల తెప్పలమీఁద పొలఁతులు
నీవునెక్కి
పూవులాకసము మోవఁబూఁచి చల్లుచు
[7-237

ఆకాశ మడ్డమా అవ్వలయు నడ్డమా
ఆకాశమడ్డమా అవ్వలయు నడ్డమా
శ్రీకాంతు భజియించు సేవకులకు
[5-191

ఆకాశముపొడవు ఆకాశమే యెరుఁగు
ఆకాశము పొడవు ఆకాశమే యెరుఁగు
ఆకడ జలధిలోఁతు ఆ జలదే యెరుఁగు
[10-121

ఆటలో బ్రాహ్మణుడు
అన్నికర్మములుఁజేసి ఆటలో
బ్రాహ్మణుఁడనైతి
నన్ని వేదములనేటి యంగడివీధి
[6-6

ఆడబోయిన తీర్థమెదురైన జాడ
ఆడఁబోయిన తీర్థమది యెదురైన
జాడఁ గృష్ణుని గని సంతసించుచును
[అష్ట-1841

ఆడినదే ఆట
ఆడినదేయాటా అకెఁజక్కఁ జూడరాదా
వీడుదోడు వయసులు వేడుకోవెట్టో
[13-328

ఆడుదనము అంగడివేయదగునా
అయ్యో ఆఁడుఁదనము
అంగడివేయఁదగున
యియ్యెడనేఁ బ్రియమైతె యింత
వచ్చిగలదా
[17-283

ఆడేటిమాటలకు ఆదిఅంతములేదు
ఆడేటిమాటలకెల్ల నాదినంతములేదు
వీడని కర్మములకు విధిలేదు
[9-280

ఆబోతుకు బందెలేదు
భూమెల్లా మేసినా నాఁబోతుకు బందెలేదు
నేమపుఁ బ్రపన్నునికి నిందలేదు
[6-29

ఆరిచితే మూరడెక్కు
ఆరిచితే మూరఁడెక్కునదే నామకీర్తనము
కూరిమి శ్రీవెంకటేశ కొననాలికకును
[8–248

ఆవటించు సూర్యునికి అంధకారమెదురా
భావించి యన్నినేరాలు పరిహరించునతఁడే
ఆవటించు సూర్యునికి నంధకారమెదురా
[6–72

ఆవుగొంటే ఆవువెంట దూడ
ఆకడ నావుఁగొంటే నావువెంటదూడయును
జోకలఁ గొన్నట్టివారి సొమ్మేకాదా
[7–207

ఆసగలిగినచోట ఆడినదే సరసము
ఆసగలిగినచోట నాడినదే సరసము
వేసటలయ్యినచోట విచారములె
[17–126

## ఇ

ఇంటగెలిచి రచ్చగెలుచు
ఇంటగెలిచికాపీవు యిఁకరచ్చగెలిచేది
వెంటనే ఆనతీరాదా వినవలె నేను
[14–4

ఇంటిలోన కొక్కుదెచ్చిపెట్టుకొను
యింటిలోనఁ గొక్కుఁ దెచ్చి యిరవుగబెట్టుకొంటే
దంటయై గోడలువడఁ దవ్వకేలమాను
[5–301

ఇంటిలో నిధానము
గక్కన శ్రీవెంకటేశ కలసితివి
యిక్కువలన్నియు నింక వింటిలో నిధానము
[15–154

ఇంటిలోనిపోరు
వన్నివ వగల వెలుపటి వారికంటెను
ఎన్నరాని వగగదా యింటిలోనిపోరు
[12–198

ఇత్తడిదెచ్చి అపరంజిజేయు
ధరలోన వతిపాతకుని నమ్మనిట్లు
అరయవి త్తడిఁదెచ్చి యపరంజిఁజేసెఁ
[5–185

ఇనుపగుగ్గిళ్లు
ఇఁదువల్ల నేమిగద్దు యినువగుగ్గిళ్లింతే
ఇందిరారమణు వేవే యరపైనపదవి
[7–34

ఇనుము అడిచేవారిని తగరము అడువమనుట
యెనలేక యెదిరికి యినుమడిచేవారికి
తన తగరమడువఁ దడవయ్యనా
[8–161

ఇనుము గుడిచిన నీరు
అనిశము దేహమున కన్నపానములిడిన
యినుముగుడిచిననీరు యెందుకెక్కెనదో
[5–311

పడిఁబడి కుడిచిన కుడుపెల్ల నినుము
గుడిచిన నీరై కొల్లఁబోయె [11–3–58

ఇనుము దాగిన నీరగు
వూహల నాభోగమెల్లా వొళ్ళఁబడ్డైనంటానుంటె
దాహముతోడ నినుముదాగిన నీరాయఁగా
[8–41

ఇరుగింటిపని ఎరగక పొరుగింటి పనికి పోవు
[అష్ట–3040

ఇలకుమింటికి సూత్రమెసగించు
ఇలకు మింటికి సూత్రమెసఁగించి మంచి
వెలఁది చల్లనియేటి వెలదినిగాంచి
[వ. యో. వి–3–1840

ఇల్లరికి పేరటముచెప్పు
ఇల్లరికి పేరటము వేళచెప్పవచ్చేవే
వల్లదాన నీవు గొంతపైకొనరా
[13–97

ఇల్లులేనిముంగిలి
వెల్లిగొను మమతపై విసిగేవు యీ
యిల్లులేని ముంగిలి నీవేమి సేసేమే
[12-195

ఇసుకలెక్కపెట్టితే ఎంతైనా కలదు
యిసుకలెక్కవెట్టితే నెంతైనా కలదు
అసముదించని పుణ్యాలటువంటివే
[9-279

## ఈ

ఈతకంటె లోతులేదు
యిందుకు నందుకునీడె
యీతకంటె లోతులేదు
[15-163

ఈతకు లోతుగలదా
బలిమి సేసీనతడు పట్టి పెనగనేల
యెలమినీతకు మిక్కిలిక లోతుగలదా
[13-68

ఈతలేని చల్లులాట
పూతమాటల సొలపు
బొంకులనెదూరేవు
యీతలేనిచల్లులాట యేమిసేసేవే
[12-195

ఈనగాచిన పిదప కుక్కల కిచ్చినట్లు
వేచందమున గృపావివశు యీన
గాచినపిదప గుక్కల కిచ్చినట్లు
[ప. యో. వి-2-248

ఈపీగ వ్రణాలుకోరు
తెగని కర్మములు దేహములుగోరు
వగల యీపీగ వ్రణాలుగోరు
[10-107

ఈరుదియ్య పేనువచ్చు
హెచ్చి నేనేమనినాను
యీరుదియ్య పేనువచ్చు
కుచ్చితముగాదు లోనగూచుండేనేను
[17-336

ఈలకూరకు ఉప్పు అడుగుట
తలపులో నీవలెతాలిమి మాకున్నదా
దొలిసి యీలకూరకు నుప్పడిగేవారము
[14-131

ఈలకూరకు వుప్పుచాలదు
అయ్యరో నీవేకాదు ఆలినొల్లనివారు
వొయ్యనె యీలకూరకు
వుప్పుచాలదందురు
[13-50

ఈలగద్దమూకలో కోడిపిల్లకు
తలారికమా
ఈలగద్దమూకలోన యించుక కోడిపిల్లకు
మూలమూలల దలారికములు చెల్లునా
[16-33

ఈవెంత పొగడూ అంతే
పురిగొన్న యీవెంత పొగడూ నంతే
నరపతి చనవెంత నగవూ నంతే
[11-3-84

## ఉ

ఉంకువపట్టిన మీద ఒడబాట్లున్నవా
[13-68

ఉట్టులతో తెగకోసికొను
ఒగియతీశ్వరు పొల్కినుట్టులతోడ
దెగగోసి కొన్నాడా తెగువతోమున్నె
[ప. యో. వి-4-408

ఉప్పమ్మేవాడు చిట్లు కనడు
చేరివుప్పమ్మేవాడు చిట్లువేగనడట
వూరకే శ్రీవేంకటేశ వోపికతోడ [6-39

ఉప్పు ఒలికి ఇనుమడి
అప్పటికప్పటి మాటలంటి మింతే
వుప్పొలి కినుమడాయ
నూరకేవుండవయ్య [15-168

ఉప్పుచింది ఇనుమడించుట
చెప్పరాదిందాకనైతె చిలియున్నభావము
వుప్పుచిందినుమడించె నుండనుండగాను
[17-128

ఉప్పుచింది యెత్తితే వొకటి రెండవు
తప్పుగాదు రావయ్యా, దానికేమి దోసమా
వుప్పుచింది యెత్తితేను వొకటిరెండవుఁగా
[13-463

ఉప్పుదినుటా ? కాక ఉపతాపమా?
చెప్పనేల నీ గుణాలు చెలువుఁడ
చాలుఁ జాలు
వుప్పుదినుటాఁగాక వుపతాపమా
[13-303

ఉప్పుదిని ఉపతాపమందనేల
ఒక్కమాటే వుప్పుదిని వుపతాపమందనేల
చక్కజాడఁ దగినంతే చవిగొనరాదా
[11-131

ఉప్పువేసి పొత్తుకలియుట
పోనిపోని వుప్పువేసి
పొత్తుగలయ వచ్చీని
నేనోపఁగ యింతేనికి నిద్దురవచ్చీని
[15-138

ఉప్పువేసి పొత్తు గలయు
వినరె మాటల నుప్పువేసి పొత్తుగలనేని
పెనఁగి యెక్కడనైనా పెద్దచావఁగాదు
[17-355

ఉప్పువేసి పొత్తుగలియుట
పోతరించి వుప్పువేసి పొత్తుగలయవచ్చేవు
చేతులఁ బట్టగరాదు చెలికూచైతేను
[17-174

ఉరిసినయందుపై ఉడుకు చల్లినట్లు
వన్నివురిసినయందుపై నుడుకుచల్లినట్లు
యెన్నమాలో మేకు సేసేవిఁక నేలనయ్యా
[15-33

ఉలికి కాలగ కొఱవుల జూడినట్లు
మలినమై దేహమెల్లమఱచినఁ దలఁపించి
వులికి కాలఁగ గొఱవులఁ జూడినట్లు
[4-167

ఉలిసిన మీద ఉడుకులు
నెరజాణ విన్నిటాను నీవేడ నేనేడ
వులిసిన మీఁదనింక వుడుకులునా ?
[13-303

ఉల్లిదిన్న కోమటి వూరక వున్నట్లు
వుల్లి దిన్న కోమటి వూరక వున్నట్టు
జల్లెడ నావాలు జారిపోయినట్టు
[7-260

## ఊ

ఊకొంటే పైడికత
ఊరకుండితే మేలు వూఁకొంటేఁ
బైఁడికతౌను
బారపెట్టితే వలపు వచ్చి దేరెనందువు
[13-478

ఊదర బలిసినట్లు
వరదేశి పట్టణమున వదుగురుఁ
నేగురుఁగూడుక
తరఁగఁగ వరిచెద నూదరబలిసినట్లాయ
[11-3-6

ఊరుకున్నవారితో ఊరు ఓపదు
దూరినదాన నేనింతే తొల్లినీవు
కొంతుఁదవు
వూరుకున్నవారితోడ నూరోపదు
[13-85

ఊరుకున్నవారితోడ ఊరోపదు
ఊరుకున్నవారితోడ వూరోపదన్నమాట
వేరుచుకొంటినేను నీవేమిసేసేవే
[17-229

ఊరువాడెడు చెలమ
ఒడలిపై నీ చెమట వూరువాడెడు
జడియు నీ తమకంబు చెలమ సంతతగరు
[12-75

# ఎ

ఎంగిలి బూరె కడుగుట
జడియక నీవేసేసిన చేఁతలు
సర్వమును నిలుపఁగవలదా
కడుగఁగ నేటికి నెంగిలి బూరెట
కడవేయనేల (?) నారాయణా
[8-257

ఎంగిలి బూరె కడుగనేల
చిబికివేసిన గింజచేతఁబట్టఁగనేల
గబుకకెంగిలిబూరె గడుగఁగ మరియేల
[7-260

ఎంచగ పంచగనెడమేది
చేచేతనే చేసినవెల్లా శ్రీపతి నీయాజ్ఞవిధులే
యేచాయలఁ బుణ్యపాపములకును
యెంచఁగఁబంచఁగ నెడమేదయ్యా
[10-76

ఎండకన్ను నీడ కన్నెరుగని
నెటినెండకన్నును నీడకన్నెపుడు
నెఱుఁగని వాఁడయ్యె నెలరాలనెండ
[ప. యో. వి-3-1860

ఎండకన్నును నీడకన్నునెరుగని
కన్నియతుదినెండకన్నును నీడ
కన్ను నెఱుంగని కమ్మపూఁబోఁడి
[ప. యో. వి-4-142

ఎండకు నీడకుతీయు
పండిపొల్లవోయినా పట్టరానిమనసు
యెండకు నీడకుఁదీసి యింతకోవఁగలనా
[14-49

ఎండగాసె బయట యెక్కువ
వెన్నెలగాసె
యెండగాసే బయట ఎక్కువ
వెన్నెలగాసె
దిండు రేయిఁబగలొక్కదినమైనట్లు
[10-93

ఎండదాకక నీడ హితవెరుగరాదు
బండుసేయఁగ హరికిఁబంతమా
యటుగాదు
యెండదాఁకక నీడ హితవెఱుఁగరాదు
[5-11

ఎండనిచెట్టు పూస్తేనేం? కాస్తేనేం?
పొనిగియెండనిచెట్టు పూచేనేమి కాచేనేమి
ననుచని పతి యెంత నవ్వినానేమి
[15-66

ఎండపొడచూపు అక్కడనే వెన్నెలగాగు
పూనివొకచోట నెండ
పొడచూపునొక్కడనే
నానిన వెన్నెలగాను నానారీతులౌను
[9-263

ఎండబడ్డ నీడగోరు
యెందు యెండఁబడ్డఁగాని
యింపునీడఁగోరఁడు
కందువ సంసారియైనఁగాని
మోక్షము గోరఁడు
[10-37

ఎండమావులచెరువులు
చెప్పేనామాట వినుచిత్తమా
చిప్పిలు నెండమావుల చెరువులు నున్నవా
[16-12

ఎండమావులుతాగ దగ్గరపోవు.
దప్పికి నెండమావులుదాగ దగ్గరఁబోవుట
తప్పఁ జదువులలోఁ దత్త్వము నెంచుట
[6-49

ఎండమావులెల్లా నీళ్లంటానమ్మినట్టు
నీచుయెండమావులెల్లా నీళ్లంటా నమ్మినట్టు
చూచిచూచి యింద్రియాలె సుఖమనవలనె
[9-151

ఎండమావుల నీళ్లు ఏరులంతు నుండినట్టు
నిండిన నీకలపోక నేనెరఁగఁగా నావద్ద
సుండుగా నావాడవని వుంటిఁగాని
యెండమావుల నీళ్లు యేరులంటానుండినట్టు
కొండవంటి యాసచేత కూళదాననైతి
[17-51

ఎంతతొండమున్న దోమ ఏనుగవునా?
వంతములన్నియు నేరువరచేటవే వోసి
యెంత తొండమున్నా దోమ
యేనుగవునటే
[13-191

ఎంతవడి కెంతవడి
ఇంతయేఁతురా సతుల నెందాఁకను
యెంతవడి కెంతవడి యిప్పుడా నీవలపు
[14–31

ఎంతవెలుగునకు అంతేచీకటి
యెంతవెలుగునకు నంతేచీకటి
యెంతసంపదకు నంతాపద
[9–277

ఎంతసంపదకు అంత ఆపద
యెంతవెలుగునకు నంతేచీకటి
యెంతసంపదకు నంతాపద
[9–277

ఎందోకోకలువేసి కొక్కెరలవెంట
బారాడుట
యిళనరుల గొలుచు టెందోకోకలువేసి
బలుకొక్కెరలవెంటఁబారాడుట సుండి
[8–169

ఎక్కనెక్క హొడవు
ఘాతలఁ గర్మకర్మగతులు
యీ సంది వింతే
పోతరించి యెక్కనెక్కఁజూడవే
[10–9

ఎక్కితే ఏనుగు గుజ్జు
యేలీలాగెలువరాదు యెక్కితే
యేనుగుగుజ్జు
లోలోన మమ్మునింక లోఁచి చూడనేఁటికి
[13–222

ఎద్దుతన్నినని గుర్రముచాటుకేగినయట్లు
బూటకములనెల్ల బొరలి సంసారంబు
పాటుదెచ్చిన యీ బ్రదుకు
పీటుగ నెద్దుదన్నినవి గుఱ్ఱము
చాటుకేఁగిన యట్టి చందమాయె
[11–3–74

ఎద్దులెప్పటివే గోనెలే కొత్తలు
కొల్లయెద్దు లెప్పటివే గోనెలేకొత్తలైనట్లు
చల్లని నేనొకఁడనే జన్మములే వేరు
[7–284

ఎద్దేమెఱుగు నడుకుల చవి
ఆఁపఁగ నెద్దే మెఱుఁగు
నడుకులచవి మాట
మోపరివి నీకు నా ముదము ముద్దా
[11–3–21

ఎనిపినతెడ్డు చవు లెరుగునా
పనిలేదేమియునాకు పంపుడు నీబంటనింతే
ఎనిపిన తెడ్డు చౌ లెరుఁగునటవయ్యా
[11–1–101

ఎనుపోతుతో నెద్దునేరుగట్టినట్లు
ఎనుపోతుతో నెద్దు నేరుగట్టినయట్లు
యెనసి ముందర సాగదేఁటి బ్రదుకు
[5–98

ఎరుకే జ్ఞానము మరపె సమాధి
పొరినెరుకే జ్ఞానము పొంచిమరపె సమాధి
సొరిది నేఁడింతకంటె సుఖమున్నదా
[10–246

ఎరుకలేని మరపు
తెరవ నీకితనికిఁ దియ్యపుఁగూటముల
యెరుకలేని మఱపునేమి సేసేవే
[12–195

ఎర్రిమానిబంక వెర్రిమాననేలయంటు
నాఁకునేనడిగే సొమ్ము
నాకుఁదెచ్చియిచ్చెనంటా
వాఁడిమి నీవేలయింత వాదించేవే
వేఁడ యెఱ్ఱిమానిబంక వెఱ్ఱి
మాననేలయంటు
పోఁడిమిఁజేసినవారి పుణ్యమింతేకాక
[17–30

ఎసరెత్తుకొని లేళ్లు ఏవనితోలు
ఎసరెత్తుక లేళ్లేవనితోలక
వసఁదన నిధిఁగల పాటే సుఖము
[9–256

## ఏ

ఏనుగుచేతి చెఱకు గైకొను
చెలఁగి యేనుఁగుచేతి చెఱకుఁగైకొనఁగ
నలవియే యెవ్వరికైనా నాకరణి
[అ. మ. క–518

ఏనుగుదిన్న వెలగపండు
లలినేనుగుదిన్న వెలఁగపంటిబేసము
వలెనే పోఁగల వెల్లవడిఁ దానేపోవురే
[6–140

ఏనుగునెక్కి దిడ్డుదూరుట
హరినీకు నిచ్చునట - అనుమానమేల
తెరలి యేనుగునెక్కి - దిడ్డుదూరెదరె
[మ–35

ఏనుగమీదవాని సున్నంబడుగు
వరుసనేనుగమీద వాని సున్నంబడుగ
వచ్చునా నీకిట్లుఁ గర్మమా
పరమ పురుషోత్తముని భ్రమతఁబడి
నీవిట్ల బట్టబయలైతిగా కర్మమా
[5–187

ఏనుగులతోడ యేలాటలు
ఏనుగులతోడ నేల యేలాటలు
కానుకలిచ్చె గుట్టు గనుకొనెను
[17–131

ఏనుగుతోడి ఏలాటలు
యేమయ్యా యేనుగుతోడి
యేలాటలిఁక నీకేల
కామించి నీకు నీవే కరుణించేవుగాక
[18–122

ఏనోరుపెట్టుకు కావుమందును
ఏనోరు పెట్టుక నిన్ను నేమని కావుమందును
నేనిన్నుఁ దఱఁచినది నిమిషములేదు
[8–60

ఏరితే మలిగండ్లు ఎందులోలేవు
ఓరుపు గలవారికి వోరుచుకొంటేనేమేలు
యేరితేను మలిగండ్లు యెందులోనులేవు
[13–194

ఏరుగుడిచి కాలువ పొగడనేల
కాలము నేరు గుడిచి కాలువ పొగడనేల
పాలించ నీవుండఁగాను పరచింతలేల
[9–124

ఏరుగుడిచి కాలువబొగడబోతే యెరవెరవే
గరిమ నేరుగుడిచి కాలువఁబొగడఁబోతే
యెరవెరవేకాక యితవయ్యీనా
[8–67

ఏరుగుడిచి కాలువపొగడుట
ఈతని నెఱఁగకుంటే
నిలస్వామిద్రోహము
ఘాతల నేఱుగుడిచి కాలువపొగడుట
[9–247

ఏరులైన ఎదురెక్కు
యేరులైన నెదురెక్కు
యిట్టివీనిఁబొడగంటే
యీరీతి మనము వచ్చేదేమి సోద్యమే
[17–161

ఏలితేనే బంటు
యేమను శ్రీవెంకటేశయేలితేనే బంటందురు
పాడేటివారము నిన్ను బత్తి చేకోవయ్యా!
[14–155

## ఒ

ఒకటి సహస్రమగు
అలరుచు నొకటి సహస్రమై పెరిఁగి
చలిమిటి శాఖోపశాఖలై నెగడి
[ప. యో. వి–4–99

ఒక్కకొలికికి తెచ్చు
అలవి మీఱిన ముత్తెంబులనొక్క
కొలికికిఁ దెచ్చు నీకొమ్మ పల్వరుస
[అ. మ. క–2522

ఒక్కటంటె రెండగును
వొక్కటంటే రెండయ్యీనూరక
వుండనియ్యరే
వెక్కసమైతే దనలో వెలయించేగాని
[13–235

ఒక్కదినమే మూడుగాలములు
ఎండఁగాఁపురము సేతు నేదినిజ మేదిగల్ల
మందర నొక్కదినమే మూఁడుగాలములు
[10–47

ఒట్టిన అపరాధము వొడ్డించుకో వశమా!
[సు. 2–15

ఒళ్లబెట్టిన సొమ్ములు ఒద్దికెకూడుండు
యిల్లిదె శ్రీవేంకటేశ యిటు నన్నుగూడితివి
వొళ్లబెట్టిన సొమ్ములు వొద్దికేఁగూడుండవా
[13–254

ఒక్కరు నోచిన సొమ్ము
లొకరి కేలవచ్చు
[17–30

ఒగరుగారపు విడెముబ్బించినట్లు
నగయించు నొకవేళ నలఁగించునొకవేళ
వొగరుఁగారపువిడె ముబ్బించెనట్లు
[7–189

ఒద్దనేకాలమునుండు ఉండుండీ
దవ్వయిపోవు
వొద్దనేకాలమునుండు వుండుండీ
దవ్వయిపోవు
నిద్దపుఁగల్లందమో నిజమందమో.
[9–270

## ఓ

ఓకల పులుసు కలువులబుచ్చు
యేఁకట దీరనీకు నెందరుగలరని
వోఁకలపులుసు కలువులఁ బుచ్చవలెనా
[12–1

ఓడగట్టిన దూలము
వొట్టుకశ్రీవెంకటేశ వోడఁగట్టినదూలము
అట్టునిట్టుఁ బొరలినా నండవాయ దెపుడు
[8–97

ఓడకు దూలమైనక్రియ
ఓడకు దూలమైనక్రియ నోడక
కూడము వెంకటేశ్వరా
[శృం. ౫–31

ఓడలు బండ్లవచ్చు
ఈడనే శ్రీవెంకటేశ యింతి
గూడితివి నీవు
నోడలు బండ్లవచ్చు వుండవయ్య నీవు
[13–328

ఓడపెడిచి వదర ఊరకేల పట్టు
ఓడపిడిచి వదర వూరకేల వట్టేల
గోడగడుగ నడుపే కురిసేనో మనసా
[8–196

ఓడవిడిచి వదరు
ఇంటివేలుపు వెంకటేశుఁ గొలువకపతుల
వెంటఁదిరుగుట వోడ విడిచి వదరిడుట
[11–3–38

ఓపితే దానే తగిలి ఓపకున్న దానే
మాను
ఓపితేఁదానే తగిలి వోపకున్నఁ దానేమాని
మాపురేపు నలయించే మాయ మాకేలా
[8–190

ఓపితేనే కైకొంట ఒల్లకుంటే మానుట
ఆపదలులేని సుఖమదియెపోవిరతి
వోపితేనే కైకొంట వొల్లకుంటేమానుట
[10–223

ఓరుపే నేరుపు
ఓరుపే నేరుపు సుమ్మీవువిదలకు
మాటకోకు మగవాని మనసు మెత్తనిది
[13–248

**ఓవరిలోననే ఉండి ఒడబాట్లు**
నీవు నాతఁడొక్కఁడేనేమునీవావమె
వోవరిలోననే వుండి వొడబాట్లేమిటికె
[17-40

# ఔ

**ఔషధ మపథ్యమును సరి**
అంతటా నౌషధ మపథ్యమును సరి
ఇంతే మిగిలెను వేసటేకంది [9-277

# క

**కంచము కాలదన్ని**
పెంచేటి ఓలి వంద్రులు ప్రియమై
వడ్డించఁగాను
కంచము కాలఁదన్ని సంగతియాబిడ్డలకు
[8-20

**కంచము లోపలికూడు**
ముంచిన వేడుక తోడ మెక్కఁటగాక
కంచములోపలి కూడు కాలఁదన్ననేఁటికే
[5-322

**కంట వత్తిపెట్టికాచు**
గంటవెంటలో తగులు కాఁపురమా
కంట వత్తిపెట్టి కాచేకాఁపురమా
[6-34

**కంటికి కంటిరెప్పకాచుకవుండు**
కంటికిఁగంటిరెప్పకాచుకవుండినయట్టు
వొంటిదేహమెల్లా జేవొడ్డుకొన్నట్టు
[6-96

**కంటికిచూపు వేరయ్యీనా**
కాంత నీవుగూడఁగానేఁ గంటినేలలోఁగేవు
వింతగాఁ గంటికిఁజూపు వేరయ్యీనా
[15-153

**కంటే సుంకము కానకుంటే బింకము**
కంటే సుంకము మరి
కానకుంటే బింకము
యింటికాఁడ మాతో మాయకేలి
సేసేమికను
[17-88

**కందిగింజను కాపువానిని వేచకచవిగాదు**
కేనమేటికి గందిగింజను గాఁపు
వానిని వేచకెవ్వలఁ జవిగాద
[వ. యో. వి-7-763

**కందువ బోయిన నీళ్లు కట్టగట్టు**
ముందే తొలఁగవలె మోహపోకసంగమెల్ల
కందువఁబోయిన నీళ్లు కట్టగట్టవచ్చునా
[10-66

**కందువెళిగి చీకటి దవ్వుకొను**
ఎందరివెంట నెట్ల దిరుగవచ్చు
కందువెళిఁగి చీఁకటి దవ్వుకొనుఁగాక
[11-3-72

**కట్టినఓడ దూలము**
కట్టినవోడ దూలము కాయపు సంసారము
దట్టమైన ప్రాణులకుఁ దనివేడదయ్యా
[10-24

**కట్టువదలిన క్రేపు**
ఒదలిపై నీచెమట వూరువాడెడి చెలపు
జడియు నీతమకంబు సంతతగరు
కడగంటి నీచూపు కట్టువదలినక్రేపు
పడినిన్నుఁ గరఁగింపవశమానాకు
[12-75

**కడనున్న గొడ్డలి కాలిమీద వైచుకొను**
కడనున్న గొడ్డలిఁ గాలిమీఁదటికిఁ
దొడిఁబడవైచుకోఁ దొడరినయట్టు
[వ. యో. వి-4-1501

**కడలిలో ఉప్పు అడవిలో ఉసిరికాయ**
కడుచిత్రమిదిగాదె కడలిలో నుప్పు
నడవిలో నుసిరికాయయుఁగూడినట్టు
[వ. యో. వి-2-285

**కడలుడిపి నీరాడు**
కడలుడిపి నీరాడఁగాఁ దలచువారలకు
కడలేని మనసునకుఁ గడమ యెక్కడిది
[11-3-97

కడుపులో గాళ్లుండగా
కడపటఁ గడుపులోఁ గాళ్లుండఁగాను
పుడమిపైఁ బుట్టకప్పుటైఁ బొమ్మనుచు
[వ. యో. వి–3–1864

కడుపులో చెయిపెట్టి కలచినట్లు
చెడుగుకోపంబింత సేసెఁగా యనుచు
గడుపులోఁజెయి వెట్టి కలఁచినట్లగుచ
[వ. యో. వి–4–1020

కడుపులోనుండగానె
కలవి నుదుటవ్రాయు
కడుపులోనుండఁగానె కలవి నుదుటవ్రాసె
తడవిదైవముచేఁత దాఁటవసమా
[5–214

కడుపులోపలి చల్ల కదలకయుండు
అడవులఁ దరుల మహాశైల వరులఁ
గడుపులోపలి చల్లఁగదలకయుండ
[అ. మ. క–1981

కడుపు నిండదు కన్నూతనియదు
కడుపునిండదు కన్నూఁదనియదు
కడఁగిలోని యాఁకలియుఁబోదు
[11–3–58

కడుపెంత తాగుడుచు కుడుపెంత
కడుపెంత తాఁగుడుచు కుడుపెంత దీనికై
పడనిపాట్ల నెల్లఁబడి పొరలనేలా
[5–205

కడుపే చెరువగు
పుడమిఁ బుట్టితిమి బుద్ధినెరిఁగితిమి
కడుపే చెరువవుత గానమయ్యా
[10–136

కతకు కాళ్ళడుగు
కదిసిచెప్పే కతకుఁగాళ్ళడిగితిఁగాక
యెదురుమాటాడ నీతో నెంతదానను
[17–460

కనకము కనకమే ఇనుమినుమే
కనకము కనకమే కడునినుమినుమే
వెనకసరి దూఁగితే వెలువకురాదు
[8–119

కనకాద్రికి పైడివలెనా
విహితకర్మముసేసి వెదికేటి హరినిట్టె
సహజమై కొలచేటి సరసునికి
గహనపుఁ గర్మలు కడమవై ననేమి
మహిఁగనకాద్రికి మఱిపై డివలెనా
[6–68

కనిగుడ్డు విని చెవుడు
కనిగుడ్డును నదె విని చెవుడును నదె
ననిచె జగత్తు నడచీనదివో
[8–185

కన్నదే కందికుడుము
పయ్యెద దొలగగానే పట్టేవుకుచముల
నెయ్యపు విటునికెల్ల నేర్పుగా యిది
గయ్యాళిరతిఁ గన్నదే
కందికుడుమన్నమాట
నియ్యందే శ్రీవెంకటేశ నిజమాయనేడు
[13–261

కన్నదేటిదో విన్నదేటిదో
కన్నదేఁటిదో విన్నదేఁటిదో
కాఁగల దిఁకనేదో
నన్నుంగానను నిన్నుంగానను
నడమ బట్టబయలు
[9–29

కన్నప్పుడు మొక్కులు
కానకున్న దక్కులు
కన్నప్పుడే మొక్కులూను
కానకున్నఁ దక్కులును
వన్నియింత నేయ నీకుఁ బగదాననా
[17–452

కన్నవారిదే కందికుడుము
కన్నవారిదెకాదా కందికుడుమన్నమాట
యెన్నఁడునుఁ జెప్పఁగ విని యెరఁగవోన్
[17–30

కన్ను దెరచుటొకటి కనుమూయు
టొకటి
ఇన్నియుఁ జదువనేల యింతా వెదకనేల
కన్ను దెరచుటొకటి
కన్నుమూయుటొకటి
[10–64

కన్నుమూయ ప్రొద్దులేదు
కాలుచాచ ఇమ్ములేదు
కన్నుమూయఁ బ్రొద్దులేదు
కాలుచాఁచనిమ్ములేదు
మన్నుద్రవ్వి క్రిందనైన మనికిలేదు
[5–67

కన్నులలోని కళంకు తెలియలేక
చందురు నలుపణకించు
కావించి కన్నులలోని కళంకు దెలియలేక
ఆపలఁజందురు నలుపణఁకించినట్లు
[8–192

కన్నులుమూసితేనే లోకము మరగు
సన్నలనేఁ దిట్టేదాన సాదించ
వెన్నడూనీవు
కన్నులు మూసితేనే లోకము మఱఁగు
[13–68

కన్నులుమూసి పాలుతాగుట
పైకొని కన్నులుమూసి
పాలుఁదాగఁబోతేను
జోకగా నింటివారు చూడకమానేరా
[16–45

కన్నులెంత పెద్దవైనా కలిమే
చన్నులెంత పెద్దవైనా జవ్వనమే
మన్నించే యతనికి మరిగొందరు రానీలే
కన్నులెంత పెద్దవైనా కలిమేకదా
మున్నింటి వారికతడు
మొక్కులెల్లా మొక్కనీవే
చన్నులెంత పెద్దలయినా జవ్వనమేకదా
[13–84

కన్నెరుగకున్న కడుపెరుగు
కన్నెఱుంగకున్నం గడుపెఱుంగు
నండ్రు లోకులు
[వై. వ. మా. గీ–4

కప్పురము కస్తూరిగా మూకొను
వొప్పుగా నందరి పూర్వులొక్కటై
నందుకు గురి
కప్పురమదేకాక కస్తూరిగా మూఁకెనేరా
[7–233

కప్పురము తిన్ననోట కడు దప్పిగలదా
చెప్పినట్టు సేయవే చెలువుని
కప్పురము దిన్ననోటఁ కడు దప్పిగలదా
[13–68

కప్పురవిడెములోన కారమెంచచోటేది
కప్పురవిడెములోన కారమెంచచోటేది
గుప్పేటి వీకౌగిలిలోఁ గొసరేది
[13–270

కర్ణధారుడులేని జలధినడిమియోడ
నెట్టనఁ గర్ణధారుఁడులేని జలనిధి
నడిమియోడవంటిది
బట్టబయటనే పరమేశ్వర నీపై భక్తి
లేనివానిబదుకు
[7–86

కర్మమెంత చేతయు నంతే
తనకర్మమెంత చేఁతయునంతే
గొనకొన్నపనియెంత కూలినంతే
[11–3–84

కలగన్నచోటికి గంపయెత్తినట్లు
కలగన్నచోటికిని గంపయెత్తినయట్లు
అలవుమీఱినదెట్లనమ్మా
[12–64

కలగన్నవాడు మేలు కనినటువలె
కలగన్నవాఁడు మేలు కనినటువలెనే
తలఁగి ప్రపంచమెందో దాఁగితేదాఁగె
[5–256

కలచిచిందనేపట్టె కడవనించగపట్టె
కలఁచి చింద నేపట్టెఁ గడవ నించగఁబట్టె
కలుషపు దేహబాధఁగలకాలము
[5-14

కలలోన గంజి
కలలోనగంజియేకాని మాయ త్త
పిలిచి యొకింతైనఁ బెట్ట దన్నంబు
[అ. మ. క-5990

కలలోని రతులు
తలఁచి చూచితేనే తప్పులుఁదారులె
కలలోని రతుల యాఁట వంటిది
[16-12

కలిగిననాడే చుట్టరికంబుల తిరుగు
కలిగిననాఁడే చుట్టరికంబులఁ దిరుగునివి
వలుగడనివి సతమని
మతినమ్మట పాపమయా
[9-68

కలలోపలి సంభోగము
కలలోపలి సంభోగము ఘనమగు
సంపదలిన్నియు
వలలోపలినిడి పరువులు
వన్నెలనిభవములు
[6-133

కలిమిలేని గర్వము
ఫలములేనియట్టి పనులేలాకడు
కలిమిలేనియట్టి గర్వమేలా
[7-180

కలి ముదిరి మేడిద
మీలోనే కలిముదిరి మేడిదాయను
జాలిదీర నెటువలె నరసమాదేనే
[14-231

కల్లందమో నిజమందమో
కలలోన నిట్లనే కాఁపురము నిట్లనే
నిలుపు గల్లందమో నిజమందమో
[9-270

కల్లతో నిజమోపదు
చెల్లఁబోనీ చెప్పినట్టు సేయనై తినావోరి
కల్లతో నిజమోపదు కలదింతేకాక
[17-253

కల్లలాడనేల ఆనలువెట్టుకోనేల
అట్టికల్లలాడనేల ఆనలు వెట్టుకోనేల
యెట్టివారికైన యివి యెడ్డతనమే
[17-253

కస్తూరి నలుపే తెలుకపిండీ నలుపే
ఆనికస్తూరి నల్లనంటెఁ దెలుకపిండీ
యీనెపాన నల్లనంటె నేమందునే
[15-58

కస్తూరైనా మేదించక యెనయదు
మేకాని కస్తూరైనా మేదించక యెనయదు
ఆకడ నీవువోరి అటువంటివాఁడవు
[13-8

## కా

కాగక మీగడ కట్టదు
రాఁగదె పాయము రచ్చలఁబెట్టక
కాఁగక మీఁగడ గట్టేనటవె
[14-255

కాగిన యినుముమీది జలములు
పొదలి వంచితంబులు వడిఁబెరుగును
పొలియును జీవుని పుణ్యముఁ జాలక
యెదిగిన పుణ్యం బిగురును కాఁగిన
యినుముమీఁది జలముల వలెను
[5-199

కాడిన పోట్లలో కత్తిగోసినట్లు
వేడుకలన్నియు మాని
వేదనల నుండఁగాను
కాడిన పోట్లలోన కత్తిగోసినట్లు
[4-167

కాకతాళన్యాయము
చేకూరు నింద్రుఁ బూజించిన మీఁదఁ
గాకతాళ న్యాయగరిమ వర్తించు
[అ. మ. క-1971

కామధేనువుమాని యెద్దుపిదుకుట
గద్దరిజీవుఁడు కామధేనువుమాని
యెద్దుఁ బిదుకఁ జొచ్చె నేది దెరఁగు
[11-2-65

కాలినపుండ్లలోన ఉప్పులుచల్లు
తప్పినఁబోవు నేఁతలు కాలిన పుండ్లలోన
నుప్పులు చల్లక తలరో సతులు
[12-33

## కి

కిందపడి మరికాని గెలుపెరుగరాదు
ఇంచుకొఅకె యిందఱును నిట్లయిరి
కిందుపడికాని మఱి గెలుపెఱుగరాదు
[5-11

## కు

కుందమునకు పరిమళమందిన క్రియ
కుందమునకుం బరిమళ
మందినక్రియ వృత్తపదము
లలరుచు మండన్
[నం. ల-30

కుక్కకాటు చెప్పుదెబ్బ
యెక్కువైన తిరువేంకటేశునిఁదలఁచలేక
కుక్కకాటుఁ జెప్పుటా(దె ?)బ్బైకూడె
నెన్నిరోఁతలు
[11-3-77

కుక్కతోక బద్దలువెట్టి కట్టినా చక్కనా
పాయఁదీసి కుక్కతోఁక
బద్దలువెట్టి బిగిసి
చాయకెంత గట్టినాను చక్కనుండేనా
[5-190

కుక్కనోట కళాసము
అక్కడ నా పాట్లువడి యిక్కడ
నీ పాటువడి
కుక్కనోట కళాసమై
కొల్లఁబోయ బదుకు
[11-3-24

కుడిచేదన్నము కోకచుట్టెడిది
కుడిచేదన్నము కోకచుట్టెడిది
నడుమంత్రపుపని నాఁటకము
[9-287

కుమ్మరవాడు లేకే కుండ దా పుట్టునా
కుమ్మరవాఁడు లేకే కుండ దాఁబుట్టునా
నెమ్మినీవు పుట్టించక నేనే పుట్టితినా
[6-130

కుమ్మరావమున చెంబువెదకు
కుమ్మరావమునఁ జెంబుకోరి వెదకనేల
నమ్మిన శ్రీపతిఁ గొల్చి బదుకరో ప్రజలు
[10-135

కుమ్మరికి ఒకయేడు గుదియకొకనాడు
కుమ్మరికి నొకయేఁడు
గుదియకొకనాఁడేను
నమ్మి తలఁచిన విష్ణునామంబుచేత
[5-64

## కూ

కూకులు వత్తులగుట
చేకొని యొకతెయుంటె సిగ్గువడి వెళ్ళివచ్చి
కూకులు వత్తులుగాను కూళదాననా
[17-189

కూడుచీరగానిచోటు
కూడు చీరగానిచోటై కొరగానిపాటై
వాడివాడివేసారితి వదిలివేసారితి
[11-3-22

కూడులేక ఆకటికి కూరదిన్నట్లు
కూడులేక యాఁకటికిఁ గూరదిన్నట్లు
ఆడనీడ మోవి చిగురాకు దినేరయ్యా
[5-137

కూడువండుట గంజికొరకా
కూడువండుట గంజికొరకా-తనకు
వేడుకలో గల సుఖము వెదుకుటకుఁగాక
[11-3-49

కూడు వేడైతే కూరాకు నంజినట్టు
కుంగక కూడవేఁడై తే కూరాకు నంజినట్టు
పొంగుచు నీనా సందిపొందు వెల్ల నిదివో
[17–444

కూడు వేడైతే పెదవులోరుచునా
బెడసికూడు వేఁడై తే పెదవులోరుచునా
జడిసీ దగుపాపైతేఁ జవివుట్టుఁగాక
[13–81

కూర ఎంతైనను కూడు గాదు
వరగనుల్కలు నూఱుబండి మోఁకిలఁగాదు
కూర యెంతైనను గూడుగాదు
[సి. క–70

కూరవండి కసవేరగోరు
యీరీతి శ్రీవెంకటేశ యిన్నిటాళరణని
కూరవండి కసవేరఁగోరినాజీవుఁడు
[8–175

కూలిచ్చినవారు పనిగొనక విడువరురా
బాలకినై యెంత సిగ్గువడినాను నీకేమి
కూలిచ్చినవారు పనిగొనక విడుతురా
[14–184

## కొ

కొంకితెంచి ముడిగొంటే కురుచే కాదా
ఇంకా నో దైవమా యేల వెట్టిదవ్వించేవు
కొంకితెంచి ముడిగొంటె కుఱుచేకాదా
[8–175

కొంగుపసిడి
తెమ్మలుగా మోవి తేనె లొసఁగుదువు
కొమ్మలపాలిటి కొంగుపసిడివి [18–86

కొంగుపైడి
చేరి కొల్చినవారికిఁ జేవట్టు గుంచమవు
కోరి నుతించినవారి కొంగుపైఁడివి
[6–173

కొంగు బంగరువు
కోరిన కోర్కెయు కొంగు బంగరువు
సారె విష్ణుదాస్యము లోకులకు [5–264

కొంగుభత్యము
ప్రేమపు నీ యధరమే పెట్టరాని జీతము
కోమలి నీ తమ్మలమే కొంగుభత్యము
[12–205

కొండంత కనకము వెచ్చపు పోకకు వెలఇడినట్టు
కొచ్చికొచ్చి యొక కొండంత కనకము
వెచ్చపుఁబోఁకకు వెలయిడినట్లు
[9–285

కొండ తలనెత్తుకొను
పొలసుపై వఁగ నిదె పోపొమ్ముకొండ
దలనెత్తుకొన నీకుఁ దరమె యింతేల
తొలఁగరా యీమెరతోఁపు లేమిటికి
[వ. యో. వి–4–956

కొండతో దగరు డీకొను చందము
కొండతో దగరు డీకొనిన చందము
నండజాధిపుతోడ నహి పోరునట్లు
[వ. యో. వి–7–1179

కొండదవ్వి ఎలుకబట్టు
ఎంత వెట్టిఁ గొండదవ్వి యెలుకఁబట్టెదనేను
వంతపు శ్రీహరి నాశ్రమ నాటవే
[11–49

కొండదవ్వుట ఎలుక కొరకా
కొండదవ్వుట యెలుకకొరకా-తాఁ
గొండ యెక్కుట దిగుట కొరకా
[11–3–49

కొండదవ్వుట ఎలుకపట్టుట
కొండదవ్వుట యెలుక కోరి పట్టుట దీన
బండాయ సంసార బంధము
[11–3–109

కొండల నునుపులు
కొండల నునుపులు కొనకొన మమతలు
అండలకేగిన నదవదలు
[5-24

కొండల నున్ననిచూపు
యెండమావులనీరు యేకతపు పొలయలుక
వండఁగ వండఁగ నట్లు వలపులెల్ల
కొండల నున్నని చూపు
గానకొన్న వెదయాన
అండనుండే విభుని నలయించనేలే
[13-231

కొండలమీద పిడుగు పడ్డట్లు
సరిలేని దుష్కర్మ సంఘములు రాసులై
పెరుగఁజేయుచుఁ బ్రాణి పెంచుఁగాకేమి?
బెరసి కొండలమీఁదఁ బిడుగుపడ్డట్లేను
తిరువెంకటాచలాధిపునిఁ దలఁచినను
[5-64

కొక్కుతెచ్చి పెట్టుకుంటె గోడలు
తవ్వక మానునా
యింటిలోనఁ గొక్కుదెచ్చి
యిరవుగ బెట్టుకుంటే
దంటయై గోడలు దడఁదవ్వ కేలమాను
[5-301

కొట్టగొన కెక్కించు
కోరి మొదలికి దించు
కొట్టఁగొనకెక్కించుఁ గోరిమొదలికిదించు
చుట్టులే దింతింతని మరియు నీ మాయ
[9-251

కొట్టిన పిండి
కూడినవారికి రతి కొట్టినపిండి వంటిది
కూడనివారికి కలగూరవంటిది
[13-204

కొత్తజవ్వనమునకు గురుతులేదు
[13-196

కొనుట వెగ్గళము దాతినుట అల్పము
కొనుట వెగ్గళము దాఁ దినుట
యల్పము మీఁదు
గనుట వినుటలే కదా కడచన్నభవము
[5-49

కొమ్మిమాకు నీడలు
గుత్తమైన మేడలు కొమ్మిమాకు నీడలు
కొత్తసున్నపుటిండ్ల కొరయాలమాకును
[17-344

కొలిమిగూటిలో సూదులమ్ముట
కొమ్మచూడవె కొలిమిగూటిలో
నమ్మేడి సూదులె యిదెవీడు
యెమ్మెలు నెరపుచు నెక్కడ దిరిగో
నమ్మిక బొంకుల ననుసొలసి
[3-72

కొలుచుండి పొల్లుకడబడు
చెంది వీచే గాలొకచే చేనిపంటా నొకచే
పొందిగట్టు కొలుచుండి పొల్లుకడఁబడును
[8-14

కొలుచు దంచుట పొట్టుకొరకా
కొలుచుదంచుట పొట్టుకొరకా-తాఁ
కులజుఁడై మూఢుఁడౌ కొరకా
[11-3-49

## కో

కోక చాకి ఇంటవేసి కొక్కిరాల
వెంటబోవు
కోక చాకి యింటవేసి కొక్కిరాల
వెంటబోతే
అకడ పురుషార్థమునందీనా జీవుఁడు
[8-175

కోకపెట్టిన గంజి
చేఁతబట్టిన యట్టి బిడ్డు లెక్కకురాదు
కోకఁబట్టిన గంజి కూర్చరాదు
[సీ. ౮-71

**కోటికి పడగెత్తు**
గాటమైన సంపదల కడలేని పుణ్యాల
కోటికిఁ బడగెత్తక కొంచెపడనా
[5–202

**కోటికి పడగయెత్తు**
కోటికిఁ బడగయెత్తి కొంకనేల
యీటులేని పదమెక్కి యిఁకనేల చింత
[10–40

**కోటికి పడిగె**
వలచని వట్టి శిగ్గు పదారువేలకుఁబారె
బలిమినిఁ గోటికిఁ బడిగెత్తవయ్యా
[14–276

**కోటికి పడెగె**
మేటియైన గొంతిదేవి మేనల్లుఁడీతఁడా
కోటికిఁ బడెగె గానుకొండ యెత్తెను
[10–6

**కోటికి పడిగెత్తు**
యెమ్మెల శ్రీవెంకటేశ యిద్దరితో
మొగమోట
యమ్మల కోటికిఁ బడిగెత్తెను నీ రతుల
[14–66

**కోటియైనా ఆటది**
కక్కురితికి జొచ్చునా
ఏటిజాణతనమే యేమే నీవు
కోటియైనా యాఁటది
కక్కురితికిఁజొచ్చునా
[7–51

**కోటివిద్యలు కూటికొరకె**
కోటివిద్యలునుఁ గూటికొఱకె పో
చాటున మెలఁగేటి శరీరికి
[11–44

**కోడికి తవ్వబొయ్యేది తిప్పపెంటలే**
మక్కువనింకా నమృతమయమైనఁగోడికి
తెక్కులఁదవ్వబొయ్యేది తిప్పపెంటలె
[6–33

**కోతికి వెర్రెత్తినట్లు**
యెడమియ్య కుండవలె
యెడమిచ్చితె గోపము
విడివడ్డ కోతికి వెఱ్ఱెత్తినట్లు
[2–369

**కోపగించుకొననేల కోరి వేడుకొననేల**
[7–253

**కోమటిండ్ల పొరుగు**
ముద్దుముద్దు నేసి నిన్ను
మోవఁబెంచె మీతల్లి!
పొద్దుబొద్దుఁ గోమటిండ్ల
పొరుగాయ బదుకు
[15–73

**కోమటి మేనరికము**
కులికి నేఁ గొసరఁగఁ గోమటి
మేనరికమా
నెలపై సుఖాన నుండు నీవే వొక్కఁడవే
[17–305

**కోవిల భూతాన్ని పలికించుట**
వాలాయించి నేనైనా నావల్లఁగల్ల లేకుండా
బాలకోవిల భూతముఁ బలికించేగాని
[13–181

## గ

**గంటవెంటలో తగులు**
గంటవెంటలో తగులు కాఁపురమా
కంటవత్తివెట్టి కాచేకాపురమా
[6–34

**గంతివంటిగుణము గాలివంటిప్రాణము**
గంతివంటి గుణమింతే గాలివంటి
ప్రాణమింతే
యింతరట్టునేయ నింద నెదమున్నదా
[11–158

గంపెడు ఉముక తినగా నొక్కవరిగింజ గలిసితే తెలియునా

గంపెఁడుముకదినఁగా నొకవరిగింజ
తెంపునఁ గలసితే తెలియనెట్టువచ్చు
[7–260

గజదంత పరీక్ష

నిర్మితము నీదింతే నెరసులెంచఁగనేల
ధర్మమందు నింక గజదంత పరీక్షేఁటికే
[5–322

గజస్నానము

హరిఁగొలువని కొలువులు
మఱి యడవిగాసిన వెన్నెలలు
గరిమల నచ్యుతుని విననికథలు
గజస్నానాలు
[7–1

గజ్జలపేరు దొంగిలితే వినబడుతుంది

దొంగిలి గజ్జలపేరు తొలఁగఁ బెట్టఁబోతే
వెంగలితనమేకాక వినక మానేరా
[16–45

గడకు కట్టినపాత

గడకుఁగట్టినపాఁత గతిఁదోఁచె మనసు
అడుసులోపలి కంబమై తోఁచె మనసు
[11–3–125

గడిరాజు బదుకు

గడిరాజు బదుకాయ కడలేని మనసు
నడివీది పెసరాయ నయమైన మనసు
[11–3–125

గడ్డపార మింగితే ఆకలి దీరేనా

గడపారమింగితే నాఁకలి దీరినా యీ
వొడ్డిన భవము దన్ను వొడకమ్ముఁగాక
[5–119

గతజలముల కట్టగట్టు

గతజలములకెల్లఁ గట్టగట్టునొకయోగి
తతిఁబూవుల మాటల దడిగట్టుయోగి
[6–125

గతజలంబుల అడ్డకట్టు

పోయినప్రాణంబు పొదపెట్టితే రాదు
గతజలంబుల నడ్డకట్టరాదు
[నీ. శ. 18

గతజల సేతుబంధం

అన్నియు నిన్న వెనక ననఁగానేమి
చెన్నుమీరె గతజలసేతుబంధాలు
[15–154

గతిలేనికూటికి కన్నదేకూడు

పతిలేని భూమికి బలవంతుఁడేరాజు
గతిలేనికూటికిఁ గన్నదేకూడు
[6–63

గరివడ్డగింజ ఉడుకబొయ్యనా

మోనాన నూరకుండరే
మొన్నటివాఁడుగాఁడా
పూనిగరివడ్డగింజ వుడుకఁబొయ్యనా
[16–2–118

గరుడనికి ఎదురా పాములు

కాతరపు జన్మానకుఁ గార్సకారణమేది
యేతున గరుడనికి నెదురాపాములు
[6–72

గవ్వబరయవచ్చునా

గవ్వవారయవచ్చునా నక్కడించ
నిఁకనేల
కువ్వగాఁ బోసిన తన కొలువులోదానను
[13–226

## గా

గాజుగాజే మాణిక్యము వేరే

యీపెతోడిసాటికి నీవేలపెనుగేవునేడు
మాపుదాకా గాజుగాజే మాణిక్యము వేరే
[3–571

గాజుబూస మాణికమంటా కట్టుకొంటు

పొరినితరోపాయానఁ బొరలుట
గాజుఁబూస
గరిమ మాణికమంటాఁ గట్టుకొంటనుండి
[8–169

గాడిదపిల్ల కోమలికము
గాటిదపిల్ల కోమలికమె కలిగినది
వేడుకపడు సంసారమె విసగించువెవక
[16-1-60

గాలి ఇరవు గాలికే తెలుసు
నదుల యిసుకలెల్ల నదులే యెరుఁగును
కదిసిగాలి యిరవు గాలికే తెలుసు
[10-121

గాలిగలనాడె తూర్పెత్తు
వలిపించి వెరఁజుకోవలయును గాలి
గలనాఁడె తూర్పెత్తఁగా దగుఁగాక
[ప. యో. వి. 4-783

గాలిదెచ్చి ముడియగాకట్టు
అఱగాలిదెచ్చి ముడియగాఁగట్టుఁగరాదట
వెలయఁగాలము గంటువేయరాదట
[7-28

గాలిని అణగునా అనలము
అంతకంతకు గాలి నణఁగునా యనలంబు
కాంతనిట్టూర్పు లాఁకలి చెరిచెఁగాక
[12-110

గాలి ముడిగట్టినట్టు
గాలి ముడిగట్టినట్టు కాయము మోచితిమి
కాలము గొలిచితిమి కనురెప్పల
[9-267

గాలి ముడియగట్టు
యేల మాతో నీడువెట్టె వెవ్వరినైనా
గాలి ముడియగట్టితే గట్టివడేనా
[18-388

గాలి ముడెగట్టు
అదె తిల పుష్పం బంత నాసికము
కదిసి గాలి ముడెగట్టెడిని [8-47

గాలిలేక తూర్పెత్తు
నీ రతికిఁ జేయిచాఁచి నిట్టూర్పుల
నిండెఁ జెలి
కోరియాస గాలిలేక తూరుపెత్తెను
[13-402

గాలికి పాపమంటునా
గోవుమీఁదవిసరీఁ గుక్కమీద విసరీని
పావనపు గాలికిని పాపమంటేనా
[6-129

## గు

గుంటిమీదటి వాన
గుంటిమీఁదటి వాన కొనబుసరసపుటాన
వెంటవెంట తోడి నీడ వేడ్కతగులు
[13-231

గుగ్గిళ్లకు కొన్నగుర్రాలు
అగడ్తలు దాటునా
గుగ్గిళ్ల వెలవెట్టి కొనిన గుఱ్ఱములెల్ల
దగ్గరి యగడుతులు దాఁటోయినా
[16-6-33

[అద్దె గుఱ్ఱాలు అగడ్తలు దాటుతాయా అని నేటి సామెత]

గుడికొంచమయిన గుడిలో
దేవునిమహిమ ఘనము
యేమెడగుడిగొంచమయిన గుడిలోదేవుని
కాయడ మహిమ ఘనమందురుగదవయ్యా
[7-273

గుడికొన్నయేరు కొంకరవంకరలైనా
లోఁగొనక పోవునా
గుడికొన్న యేరెంత కొంకరవంకరలైనా
పుడమికి లోఁగొనక పోవునటవయ్యా
[7-273

గుడ్డికన్ను తెరచెనేమి మూసెనేమి
యెదిరిఁ దన్నుఁగానని యెడపుల
గుడ్డికన్ను
మొదలఁదెఱచెనేమి మూసెనేమిరే
[5-281

గుడ్డికుక్క సంతకుబోయి
తిరిగినా దుడ్డుపెట్లే
గుడ్డికుక్క సంతకుఁబోయి తిరిగిన
దుడ్డుపెట్లేకాక దొరకీనా
[11-3-69

గుద్దలిబట్టినకేలి కాయలుచూపి గైకొను
పాయక గద్దలఁ బట్టినకేలి
కాయలుచూపియెఁ గైకొనుచెట్టు
[ప. యో. వి. *5–198*

గుఱ్ఱాలవెంట పొరాడు
యెవ్వరిసొమ్ము గుడిచి యెవ్వని
గుఱ్ఱాలవెంట
కొవ్వుపీరఁ బారాడి కొలిచేది
[*16–6–55*

గుల్లగుల్లే రాయిరాయే
గుల్లగుల్లే రాయిరాయే గురియెంతవేసినాను
అల్లనాఁడే అడియాస లవియేల విడుతు
[*10–83*

## గూ

గూటనున్నపక్షిచేతవేటాడలోగేరా
మాటలాడినవాఁడవు మన్నించకేల
పొయేవు
వాటముగా నీయిచ్చకు వత్తువుగాక
నీఁటుతోడ వేఁకకు నిద్రించితే నీకేమి
గూఁటపక్షిచేత వేటాడ లోఁగేరా
[*14–184*

## గొ

గొడ్డలి నానబెట్టు
రానీవె యెందుకేమిరతిఁ గరఁగించుఁదాను
నానఁబెట్టీ గొడ్డలి సన్నలనింక యేఁటికే
[*14–298*

గొడ్డలి మెత్తనగునా
ముంచిముంచి నీటిలోన మూల
నానఁబెట్టుకొన్నా
మించిన గొడ్డలి నేఁడు మెత్తనయ్యీనా
[*5–190*

గొరియలలోన పులి చొచ్చినట్లు
కొదలేని దురితములు కొండలుఁ గోట్లును
చెదరకెపుడుఁ బ్రాణిచేయుఁగాకేమి?
పొదటి గొరియలలోన పులి చొచ్చినట్లెను
హృదయంబు హరిమీఁదనుండినంతటను
[*5–64*

గొల్లచల్ల పుల్లన గున్నచింత చల్లన
[*13–209*

## గో

గోడ కడుగ బోతే రొంపే
గోడ గడుగఁగఁబోతేఁ గొనదాఁకా రొంపే
ఆడుకోలు తర్కవాదా లటువంటివే
[*9–279*

గోడ కడుగ వచ్చునా
గోడ గడుగ వచ్చునా కొసరఁగ నిఁకనేల
కూడిన తన సతుల గుంపులలోనిదానను
[*13–226*

గోడ కడుగ అడుసు కురియ
ఓడవిడిచి వదర వూరకేల పట్టేవు
గోడగడుగ నడుసే కురిసే నోమనసా
[*8–196*

గోడపై సున్నము గోకితే పనికిరాదు
గోడపైసున్నంబు గోఁకినఁ బనికిరా
దొడలిపై వాసన యూర్చరాదు
[నీ. శ. *1–75*

గోడలేని చిత్తరవులు
జోడుగూడి నీవు నేను
నాడుకున్నమాటలెల్లా
గోడలేని చిత్తరవులై వెంకటేశ
యాడా నా మతిఁ బాయవురా
[*13–22–312*

గోనెబట్టిన బంక
వాన చేతకములవలెనాయ మనసు
గోనెఁబట్టినబంక గుణమాయ మనసు
[*11–3–125*

గోనెలె కొత్తవి కోడెలెప్పటివి
గోనెలె కొత్తవి కోడెలెప్పటివి
నానిన లోహము నయమయ్యీనా
[10–60

గోరగిర ఏరులగును
కేరడానకట్టె గోరగిరితే నేడులవును
నేరనంతేసి యిచ్చలు నిద్దరించే నేను
[17–336

గోరగిరితే సిరగును
గోరగిరితే సిరయ్యగుట్టున నుండనియ్యరే
మేరమీరితే నతని మెప్పించేగాని
[13–235

గోరపొయ్యేదానికి గొడ్డలేల
ఆరీతి నాఋడిఁబెట్టి యంతలో నడుగుకొని
గోరఁబొయ్యేదానికింత గొడ్డలేలమ్మా
[15–140

గోరపోవుటకు గొడ్డలి·దగునా
నారాయణ నీ నామ మహిమలకు
గోరఁబోవుటకు గొడ్డలిదగునా [9–285

గోరుచుట్టుపై రోకటిపోటు
కాఁకల నడుము చిక్కఁగదె
గోరుచుట్టుపై
రోఁకటిపోటాయనమ్మరో తరుణి
[శృం. సం. 12–237

## ఘు

ఘుణాక్షరన్యాయము
నా వుబ్బరితనంబున నీ సంకీర్తనంబులు
నేరుచుకొంటి
నీరీతిఁ బ్రయత్నంబులేక ఘునాక్షర
న్యాయంబున
నాచాతలు నీ దాస్యమునకునెక్క
నీమీది భక్తి పుట్టించితివి।
[వై. వ. 43

## చ

చంకబిడ్డ దించితే పైపైనేపడు
కోపగించి చంకబిడ్డగోరి తల్లి డించితేను
పైపైనే పడుఁగాక పాసిపొయ్యీనా
[7–166

చందమామ వెన్నడిగినట్లు
ఇలలోనఁ బసిబిడ్డ లెఱుఁగమిఁబిలిచి
యలచందమామ వెన్నడిగినట్లయ్యె
[వ. యో. వి–3–2110

చందురులోకందు వెన్నెలలో కలదా
నామలఁ జందురులోనె
వదిఁగందుగద్దుకాక
కాసే వెన్నెలలోనఁ గందుగలదా
[15–75

చక్కముక్క నాలికపై చవి
వొక్కరిఁగొలిచి తిట్టుకొడిగట్టెదెల్లాను
చక్కముక్క నాలికపై చవికింతేలే
[6–69

చక్కెర ఏల తీపుమాను
వింతలేక నన్నును
శ్రీవెంకటనాథుడుగూడె
యెంతనేసినా చక్కెరయేల తీపుమాను
[16–2–118

చక్కెరకు మొదలేది
చక్కెరకు మొదలేది సంతసించుటగాక
మిక్కిలి నీ నవ్వులకు మేరయేది
[13–270

చక్కెరయేదుగానైతే చవిమొగబాటు
మిక్కిలి నీవు మెచ్చఁగా మేనికి
వెంగెమైతోఁచీ
దిక్కులవారు నవ్వేరంతే శాలయ్యా
చక్కెరయేదుగానైతే చవిమొగబాటుగాదా
వొక్కమారే యింతగద్దావూరకుండవయ్య
[13–108

చక్కెర రుచిగొన్న అతడు
వేప చేదడుగునా
రూపింపఁ జక్కెర రుచిగొన్న యతఁడు
వేఁప చేదడుగునే వివరించిచూడ
[ప. యో. వి. 2–1231

చదివించే అయ్యగారు జంకించి జూచు
చదివించే అయ్యగారు జంకించి చూచితేను
వొదిగి చదువుఁగాక వోవననీనా
[7–166

చదివేది వేదములు
ఆచారము మదిబట్టదు
[2–19

చద్దికి వండిన వంటలు
అద్దములోపలి నీడలు అందరి
దేహపు రూపులు
చద్దికి వండిన వంటలు జంటఁగర్మములు
[6–133

చద్దికూటిమీద ఉమియు
మించు చద్దికూటిమీఁద నుమిసినట్టు
మంచిదొకటి చెప్పి మరి చెప్పనేరక
[7–260

చనవు ఎంత నగవూ అంతే
పురిగొన్న యీవెంత పొగడూనంతే
నరపతి చనవెంత నగవూనంతే
[11–3–84

చనువులేని సలిగె
తన కమరని దొరతనమేలా
చనువులేనియట్టి సలిగెయేలా [7–180

చమురుదీసిన దివ్వె
జమునోరిలో బ్రదుకుసంసారము చూడ
చమురుదీసిన దివ్వె సంసారము
[11–3–70

చలిబడనేల సీతుగాయనేల
మెట్టి చలిబడనేల మించి సీతుగాయనేల
పట్టి దలచినవారి భాగ్యమింతేగాక
[17–253

చలువకు వేడికి సరికి సరి
అలయ పథ్యమున కౌషధముగొనుట
చలువకు వేఁడికి సరికి సరి [9–268

చవి వేడితే జప్పనైనట్టు
అనిన సంసారమున నలయికలే పెక్కు-
చానిపిఁ జవివేఁడితేఁ జప్పనైనట్టు
[10–80

## చి

చింతకాయ కజ్జము
వడతుల వేడుకలు వచ్చి వడఁగండ్ల గుళ్ల
కడుమోవి తీపు చింతకాయ కజ్జము
[7–34

చింతకాయతొక్కు చూచితేనే నోరూరు
చింతకాయతొక్కు చూచితేనే నోరూరు
యెంతకెంత దవ్వు యేడకేడ సూత్రము
[6–234

చింతలేని అంబలి చేరెడే చాలు
కంతలేనిగుడి సొక్కగంపంతయినఁజాలు
చింతలేని యంబలొక్క చేరెఁడే చాలు
[11–3–48

చింతామణి చేతిలోనుండగా
గాజు పూసమెచ్చు
సిరులఁ జింతామణట చేతిలోనుండఁగా
సరిగాజుఁ బూసమెచ్చఁగ నదేమిటికి
[8–187

చిగిరించుకోరిక చేతిలో దాగదు
నగుతా శ్రీవెంకటనాధుఁడే తానిన్నుగూడె
చిగిరింపుఁ గోరికల చేఁతదాఁగీనా
[16–2–45

చిగురు చేవయగు
చిగురుఁ జేవయగు శ్రీవేంకటేశుఁడు
అగు వరములొసఁగు నటుగాన
[11–1–38

చిచ్చుకౌగలించుకొంటే చిమిడించు
చిచ్చుఁగౌగలించుకొంటే
చిమిడించకుండునా
గచ్చుఁబరస్త్రీల పొందు కాఁచకుండునా
[8-273

చిచ్చును గాలియు కూడుట
మచ్చిక మానము రేఁగెను
మచ్చరములె మతి మూఁగెను
చిచ్చును గాలియుఁ గూడెను
చీచీ యిఁకనేమే
[4-169

చిడిపిరాయి తెచ్చి చింతామణి చేయు
కడునధముని వేంకటపతి నిను నిటు
చిడిపిరాయిదెచ్చి చింతామణిఁజేసె
[5-185

చిత్తమువచ్చినచోట నేసినదె విన్నపము
చిత్తమువచ్చినచోట నేసినదె విన్నపము
హత్తిపొగఁగనిచోట ననుమానమె
[17-126

చిటికివేసిన గింజ
చిటికివేసినగింజ చేతఁబట్టఁగనేల
గుటుకకెంగిలి బూరె గడుగఁగ మరియేల
[7-260

చిలుకమానీనా గుణము
కక్కరించె నిన్నటి తగవరి తానెకాడా
మక్కువైనా చిలుక మానీనా గుణము
[16-2-118

చిల్లులకడవలోపలి దీపము
తెలియఁ జిల్లుల కడవ లోపలి
దీపమువలెనే
అలరి వెలిఁగిడి చూడఁజూడఁగ
హరి ప్రపంచపు మాయ
[10-115

చిల్లోయంటే పొల్లోయను
చిల్లోయంటే పొల్లోయని సిగ్గు
విడిచినవాఁడు
పెల్లురేగి పరువులు పెట్టెడివాఁడు
[17-235

## చీ

చీకటొకవంక వెన్నెలొకవంక
ధరఁ జీఁకటొకవంక తగ వెన్నెలొకవంక
నెరపేవు నీ మాయ నీకే తెలుసును
[8-43

చీమలపుట్ట చిమ్మిరేగినట్లు
కలగకుండగవలె కలఁగితేను మనసు
చెలగి చీమలపుట్ట చిమ్మిరేగినట్లుండు
[2-369

## చు

చుక్కలకు లెక్కలేవి
చుక్కలకు లెక్కలేవి చూచుటింతేకాక నీ
అక్కజపుసుద్దులకు అవుఁగాములేవి
[13-270

చుక్కలలో చంద్రుడు
నిక్కిదేవుళ్ల ముత్యాల నీపై
వసంతమాడంగా
చుక్కలలో చంద్రుఁడవై చూపట్టితివి
[13-169

చుక్కలలో సోము చందమున
చుక్కలలో నొప్పు సోము చందమున
నొక్కటఁ బరమశిష్యులతోడఁగూడి
[వ. యో. వి. 8-1214

చుక్కలు రాసిపోసినట్లు
అరని రాజాన్నాలు అందుపై
వడ్డించఁగాను
బోరను చుక్కలు రాసిపోసినట్లుండెను
[9-10

చుక్కలు లెక్కించినట్టు
చుక్కలు లెక్కించినట్టు చూడఁగ
మా జన్మములు
వుక్కున గర్మములకు నొడిగట్టితి (మి ?)
[9–267

చుక్కలెంచుకొను
దిమ్మరివిభునితోఁ డీకొనేవాదులేల
యిమ్ములఁ జుక్కలైనా నెంచుకొనేఁగాక
[13–247

## చూ

చూపొక్కచే ఆకలియు ఒక్కచే
అనయముఁ జూపొక్కచే ఆకలియు
నొకచే
పెనఁగేటి గుణముల పెక్కు జాడ
లేలయ్యా
[9–133

## చె

చెంతనున్నతీగెలే చిగిరిస్తవి
ఎంతయినా మీలోన యెర వున్నదా
చెంతనున్న తీగలెకా చిగిరించేది
[13–84

చెట్టడిచితే చేటడు చుట్టరికాలు
చేరి చెట్టడిచితేను చేటఁడు చుట్టరికాలు
యీరీతి నిన్నాళ్లదాఁకా నెందుండిరో
[8–248

చెట్టడిచితే చేటడేసివావులు
నీకేమయ్యా నీకునీవే దొడ్డవాఁడవు
చేకొని చెట్టడిచితే చేటఁడేసివావులు
[13–107

చెట్టడిచిన చేటడు
చెట్టడిచిననిదె చేటఁడుపండ్లు
గుట్టుతెలుసుకొన గురినేను
[6–99

చెట్టున చేటడు
ముట్టితేనె ముయివో నీ మొక్కులు
చెట్టునఁ జేటఁడువో నీ చిక్కులు
[15–116

చెట్టుమీది విరులైనా
చేతుల గోయకరావు
[13–8

చెదలంటునే నిప్పు
ఎలమిఁ బతివ్రత నెవ్వఁడుగోరినఁ
జెదలంటునే నిప్పు నీమలోన
[సి. శ. 58

చెప్పిన బాయును సేసిన పాపము
[2–8

చెరకు కొనయేమి మొదలేమి [15–66

చెరకు తీపని వేళ్లతో తెరలింప తగునె
భూపాలుఁడతి సులభుండైన చెఱకు
తీపని వేళ్లతోఁ దెరలింపదగునె
[ప. యో. వి. 3–914

చెరకున పండు
చనవిచ్చి శ్రీ వేంకటేశ్వర యీకెనేలితివి
చెనకు రతిమెండు చెరకునఁబండు
[13–370

చెరకునకు తీపు చల్లితిమా
యెంతసేసినా యిహమున జీవికి
నెంతనజుడు వ్రాసినకొలఁదే
వంతల ముంటికి వాఁడి వెట్టితిమా
కొంతతీపు చెఱకును జల్లితిమా
[5–275

చెరకున బండు పండినట్లు
చనవై శ్రీవెంకటేశ శరణను టొక్కచే
పనివడి చెఱకునఁ బండుపండినట్లు
[10–80

చెరకు పండిన పండు
చిక్కెను నాకుఁ దొల్లి చెరకు
పండిన పండు
పెక్కుమారులు మీరు పెనగేరు గాని
[14–269

**చెరకుపిప్పి చవిగొను**

చెయ్యెర నాతని కొప్పుసేయని
భోగములెల్లా
చయ్యనఁ జెఱకుఁ బిప్పి చవిగొనుటా
[5–223

**చెరకుపోలికి వెదురు నమలినట్టు**

కట్టాజీవుడా కటకటా జీవుడా
తొట్టిన పంచ భూతాలతోడి దేహమా
వెట్టఁ జెఱకు పోలికి వెదురు నమలినట్టు
పట్టివ యీ కనకమే బ్రహ్మమనవలసె
[9–151

**చెరువుకు మూకుడు మూయు**

అందాలనే మెరిగితే ఆయములు దాఁచేవు
గొందినే చెరువుకు మూకుడు మూసేవే
[13–206

**చెరువుముయ్యి మూకుడున్నదా**

ఏమైనా నాదే వారి నేమందును
మోముచూచితే చెరువు ముయ్యి
మూకుడున్నదా
[14–67

**చెరువుల నీళ్లుదెచ్చి చేరడుచల్లు**

చెరువుల నీళ్లుదెచ్చి చేరఁ (రెఁ ?) డు
నీవై జల్లి
వరము వడసితిమి వలసినట్టు [8–49

**చెల్లినంతా చేత**

[ఇది 'పట్టినదే పంతము' 'ఆడినదే ఆట'
అనే కోవలోని మాట]
[13–328

**చెవులలోన అమృతము చిలికినట్లు**

చెవులలోన నమృతము చిలికినట్లైన
జివురుగైదువు జోదే చేకొరిఁజిక్కె
[వ. యో. వి. 4–1058

# చే

**చేకొన్నవారి చేతి భాగ్యము**

సేవించి చేకొన్నవారి చేతిభాగ్యము
వేవేగరారో రక్షించీ విష్ణుఁడీడను
[9–222

**చేతకు చేత**

చేఁతకుఁజేఁత నేసితేఁ
చిక్కులెన్నైనాఁ గలవు
నాఁతిరింతే నిలుచుండి నవ్వేదేమేలు
[14–91

**చేతబట్టినట్టి జిడ్డు**

చేతబట్టినయట్టి జిడ్డు లెక్కకురాదు
కోకఁబెట్టిన గంటి కూర్చరాదు
[నీ. శ. 71

**చేతికి లోనైతేచాలు**

చేయగలట్టు ఎల్లాజేయు
ఖాతికి గిలిగింతలా అట్టడి వానిచేతుల
యీతలనన్ను నవ్వించేదేమి సోద్యమే
చేతికిలోనై తేఁ జాలు సేయఁగలట్టెల్లాజేసి
పోతరించి వున్నవాఁడు
పోదమే మాయింటికి
[17–161

**చేతికివచ్చినసొమ్ము చేరి నాచుకొను**

చేతికివచ్చినసొమ్ము చేరినాఁచుకొనుఁగాక
యేతులఁదానొల్లనంటా యీసడించునా
[10–186

చేదు తిననేల పంచదార నంజనేల
[17–253

చేదుతినేవాడు తీపి చవిగొను
వరుసఁజేదు దినేవాడు యెడనెడఁగొంత
సరవితోడుతఁదీపు చవిగొన్నట్టు
[10–201

చేదుతిన్ననోరు చేదే అయివుండు
చెందిచేఁదుదిన్ననోరు చేఁదే
యయివుండుఁగాక
దిందుపడి కొంతైనాఁ దియ్యనుండునా
[10–186

చేనిపంటలకు చేయిచాచు
దీనతలనాఁపెడి తిరువేంకటపతి
చేనిపంటలకుఁ జెయిచాఁచలేరు
[11–2–4

చేపట్టు కుంచము
చేరికొల్చినవారికిఁ జేపట్టుఁగుంచమవు
కోరి నుతించినవారి కొంగుపైఁడివి
[6–173

చేమకూర శైత్యము
చెలువపువినయాలు చేమకూర శైత్యాలు
కొలదిలేని ననుపు గోడమీదిసున్నము
[7–34

చేవలు చిగురువలె చేయు
దైవికమొక కొంత తగుమానుషముకొంత
చేవలు చిగురువలెఁ జేసేను
[5–321

చేసిన కూలికి జీతము సరి
చేసినకూలికి జీతముసరి
పూసిన కర్మభోగముసరి
[9–277

## జ

జడధిలోపలియీత
నడిఁబెట్టి గటకటా సంసారము - చూడ
జడధిలోపలియీఁత సంసారము
[11–3–70

జమునోరిలో బ్రదుకు
జమునోరిలో బ్రదుకు సంసారము-చూడ
చమురుదీసిన దివ్వె సంసారము
[11–3–70

జలధి బుర్రకాయ నిండునా
[2–16

జలపూత బంగారు
చలువలోపలి వేడిసంసారము - చూడ
జలపూత బంగారు సంసారము
[11–3–70

జలువు వెలువలకు సరికిసరి
నిలిచిన పుణ్యము నిండుఁబాపముల
జలువు వెలువులకు (?) సరికిసరి
[9–268

జల్లెడను ఆవాలు జారిపోయినట్టు
వుల్లిదిన్నకోమటి వూరకవున్నట్టు
జల్లెడనావాలు జారిపోయినట్టు
[7–260

## జా

జాజు జాజేకాక దిరిశపు పువ్వౌనా
జాజు జాజేకాక దిరిశఁపు పువ్వౌనా
నీ జాడెంతయిన నీవు మానేవా
[12–367

జాగంటవేసి చాటు
వుప్పటించి యాడకుండా వూరివారికెల్లాను
చప్పుడు జాగంటవేసి
చాటుదము లేవయ్యా
[14–222

**జాతంత నియమము**
నెమ్మది జాతంత నియమము
సమ్మతించినంతే సంతోషము
[10-220

**జాతి నీతెరుగుట**
చలనమందిన మనసు జాతి నీతెఱుఁగునా
కలసిహేయమున కొడిగట్టించుగాక
[6-11

## జి

**జిగురుచుట్టినకండె**
చిఱునవ్వు నీపలుకు జిగురుచుట్టినకండె
తెలివలకు నీమోవి తెరువుపెసరు
[12-75

## జీ

**జీలుగు బెండుకు తరమువెట్టు**
నాఁగువార శ్రీవేంకటనాథుఁడు
మన్నించఁగాను
దాఁగి జీలుగుబెండుకు తరమువెట్టనేల
[16-1-56

**జీవులుపట్టిన కొల్ల చేతిలోనే వుండు**
దైవమా నీవెలితేది తమవెలితేకాని
జీవుల (లు?) పట్టినకొల్ల చేతిలోనే వున్నది
[8-284

## ఝం

**ఝంటీగ కత**
భూమెల్ల మేసినా నాఁబోతుకు బందెలేదు
నేమపుఁ బ్రపన్నునికి నిందలేదు
యీమేర శ్రీవెంకటేశ్వరుని శరణని
సోమరి కర్మమంటితే ఝంటీఁగ కతవును
[6-29

**ఝుత్తుపాపవలెనగు**
చిత్తమెల్లా దక్కఁగొనె సిగ్గులు
ముంగిటవేసె
వత్తివలె దేహమెల్లా వాడఁబారె
కత్తిఁగోసినట్టు వేంకటపతి ఘాతలకు
ఝుత్తుపాపవలెనాయఁ జూడరమ్మ చెలులు
[12-28

## టెం

**టెంకాయకు నీరునించితిమా**
ఘనముగ బుద్ధులు గఱపినదేహికి
మునునోఁచిననోము ఫలంబే
నినుపుఁ టెంకాయకు నీరునించితిమా
వానరవేమునఁ జేఁదునించితిమా
[5-275

## త

**తంగేటిజున్ను**
చెలువంపు నీ చెలిమి చెఱకువండినపండు
కెలపు నీ యలుక తంగేటిజున్ను
[12-75

**తడిపాత మెడకోత**
తడిపాఁత మెడగోఁత తలఁపువిషయాసక్తి
గుడిమీఁది తరువు అలకులము ప్రాణులకు
[11-3-38

**తడిసూళ్ల ఒత్తులు**
తెల్లని కప్పురకాపు తెఱవనవ్వులుగూడి
పొల్లుగానిపుప్పొళ్ళ పోగులాయను
ఘెల్లనె నీవు రూపుల మించుల రవలురేఁగి
వొల్లనె తడిసూళ్ళ వొత్తులాయెను
[13-137

**తనకుకాని రాజ్యము**
ఎండెనేమి పండెనేమి
దండితో తనకుగాని ధరణీశు రాజ్యంబు
యెండెనేమి యది పండెనేమిలే
[5-281

**తన చిత్తము.... నా భాగ్యము**
దయతలఁచేదిఁకఁ దన చిత్తము
నయముగా మాటాడితే నా భాగ్యము
[13-133

**తనుకట్టు త్రాడును తనుతానె తెచ్చికొనునట్లు**
తనుఁగట్టు త్రాడును దనుదానెతెచ్చి
కొనునట్లు నా యవగుణమింతసేసె
[వ. యో. వి. 2-1331

**తరువ తరువ వెన్న**
తచ్చిన పక్వాననంటు తరువఁదరువ వెన్న
యిచ్చట శ్రీవెంకటేశు నిట్టెరమ్మనకె
[15-22

**తలపులు కడుగక వొడలటు తా గడిగిననేమి**
తలఁపులు గడుగక వొడలటు తాఁ
గడిగిననేమి
వెలుపలి కాంక్షలు వుడుగక విధు
లుడిగిననేమి
[6-55

**తలమొలా ఒక్కసరా**
తలమొలా నొక్కసరా తను
వొక్కటేఁగాక
కొలఁది యెరిఁగతనిఁ గొలువరో మీరు
[9-56

**తలరాయి సేసుకొను**
వలచినవేళ నెంతవడి నేఁ గోపించినాను
తలరాయి సేసుకొని తగులుదుగాక
[17-553

**తలవరులు ముగ్గురు వాదులేబైయారు**
తలవరులు ముగ్గురు తగు వాదు
లేఁబైయారు
సొలసి అనాజ్ఞకిందుఁజో ఉదయ్య
[9-175

**తలవాకిటికి తెచ్చు**
తెలిఁగన్నుఁనచూపు దీనిచేఁతలనె పో
తలవాకిటికిఁదెచ్చెఁ దరుణి ప్రాణములు
[4-133

**తలవెంట్రుకలంత (లెక్క)**
తలఁచిమొక్కేసురలు
తలవెంట్రుకలందరు
యిలఁ దన బతుకెంతో యెరఁగరాదు
[9-249

**తల్లికిలేనిముద్దు దాదికిగలదా**
తల్లికిలేని ముద్దు దాదికిఁగలదా మరి
చెల్లుబడి నీవే దయసేయుటగాక
[8-167

**తల్లికిలేనిముద్దు దాదికికలదె**
లేదె యెంతైనఁ దల్లికిలేనిముద్దు
దాదికిఁ గలదె యో ధవళాక్ష యింక
[వ. యో. వి. 4-93

**తల్లిబిడ్డలకు సైతము రాదె వాదు**
చెల్లఁబో యెగ్గెల సేసె నొక్కడను
దల్లిబిడ్డలకు సైతము రాదె వాదు
[వ. యో. వి. 4-994

**తవ్వి తలకెత్తుకొను**
రవ్వలనే నిన్నునిట్టె రతిసేసిన వలపు
తవ్వినతలకెత్తుకొంచె తరుణే భూమిని
[13-27

## తా

**తాటిమాని నీడ**

సతులతో నవ్వులు చందమామ గుటుకలు
మతిపోత లెండమావుల నీళ్లు
రతులలో మాటలు రావిమాని పువ్వులు
తతిఁ విరహపుకాఁక తాటిమాని నీడ
[7-34

**తాడిమానెక్కేటివానిని ఎందాకా తోయుట**

తాడిమానెక్కేటివాని తడయకపట్టువట్టి
తోడఁదోడ నెందాఁకాఁ దోయవచ్చును
[11-3-79

**తాడుపై తపసు**

నీడలోపలయెండ నెలకొన్నబంధంబు
గోడపైనున్నంబు కొదవేని యెఱుక
పాడూరిలో బ్రదుకు పాపకర్మపుబుద్ధి
తాడుపై తపసు తమధనము ప్రాణులకు
[11-3-38

**తామరపాకులో నీరు**

వీఁగని మృత్యువు వెసనన్నుఁజూచి
లోఁగఁ దామరపాకులో నీరువలె
[ప. యో. వి. 4-810

**తామెరపాకులో నీరు**

తామెరపాకులో నీరు తగనందునంటునా
ఆమేర శ్రీవెంకటేశుని దాసుఁడుభూమిఁ
[7-211

**తాళ్లకు తలబంటి ఎంపటి చెట్లకు ఎంతబంటి**

లంపటఁ బడఁగఁ దాళ్లకుఁ దలబంటి
యెంపటి చెట్లకు నిఁక నెంతబంటి
[ప. యో. వి. 5-251

## తి

**తినక చేదును తీపు తెలియరాదు**

మునుప వేల్పులకెల్ల మ్రొక్కించి మటికదా
తనభక్తియెసఁగు వంతటదైవము
ఘన వెంకటేశునకుఁ గపటమా అటుగాదు
తినక చేఁదునుఁ దీపు తెలియనేరాదు
[5-11

**తినగనదే వేమైన తీపవును**

పిలిచిరాఁగదె తన బిరుదెట్టి చెల్లికో
పిలుచునామేనాకి వెట్టినాఁడు
వెలయఁదినఁగనదె వేమైనఁ దీపవును
కలఁగక యిఁకనైన దగ్గరి రమ్మననె
[15-22

**తినదిన వేమైన తీపవును**

మనమరానివైన మంచివి చేసుకొంటే
తినఁదిన వేమైనఁ దీపవును
[5-242

**తియ్యనినోర చేదుమేయు**

గరిమల నెరఁగరుగాక మానవులు
సిరులఁ దియ్యనినోరఁజేఁదు మేసేదా
[9-167

**తిట్టు తిట్టేకాక దీవెనగా వినేరా**

యెప్పుడు నిందరివిని కేశమైనందుకు గురి
తిప్పితిట్టు తిట్టేకాక దీవెనగా వినేరా
[7-233

**తినక చేదును తీపు తెలియనేరాదు**

ఘన వేంకటేశునకుఁ గపటమా అటుగాదు
తినక చేఁదునుఁ దీపు తెలియనేరాదు
[5-11

**తినతిన వేములేకా తీపులు**

పనివడివోరుచుక పలుమారు సాదించితే
తినఁదిన వేములేకా తీపులయ్యేవి
[13-84

తినదిన వేమెల్లా తీపి
వెనకఁ దలఁచుకొంటే విజ్ఞానములేపెక్కు
తినఁదిన వేమెల్లాఁదీపైనట్టు
[10–80

## తీ

తీగెకు కాయ వినోదమే
కౌఁగిటఁ గూడినవారు కడమవెట్టుదురా
వీఁగక పెనఁగితేనే వేఁడుకగాక
ఆఁగెను నెమ్మురము పైనబ్బె
శ్రీవెంకటేశుఁడు
వేగా తీగెకుఁగాయ వినోదమేగాక
[13–81

తీవని మీసాలమీది తేనె నాకుట
శ్రీపతి యాతఁడుండగాఁ
జిక్కనవారి వమ్మట
తీవని మీసాలమీఁది తేనె నాకుట నుండి
[8–169

తీపు చెఱకుకు చల్లు
యెంతసేసినా యిహమున జీవికి
చెంతనజుఁడు వ్రాసినకొలదే
వంతలమింటికి వాడివెట్టితిమా
కొంతతీపు చెఱకుకుఁ జల్లితిమా
[5–275

తీపు తీపేకాక చేదుగా చేకొనరు
అందరి రుచులు వొక్కచైనందుకు గురి
చెంది తీపుతీపేకాక చేఁదుగాఁ జేకొనరా
[7–233

తీపు నంజేవేళ తేటబులుసింపు
తీపునంజేవేళ నట్టే తేటఁబులుసింపౌను
పైపైఁ బుణ్యమయితేఁ బావమింపౌను
[6–158

తీపునీరు వట్టుగొంటే
తేటనేయి మందవునా?
రేపు వవ్వుదువుగాని
రేయి నా కొంగంటకురా
దాపుల వరసములఁ దనివయ్యీనా
తీపునీరు వట్టుగొంటె నేయి మందవునా
పైపైఁగలయక యీ వచ్చిచేఁత లేలరా
[15–42

తీపు పిప్పిలోన గలదా
తన కలిమెంచుకోక తగనిమురిపెముల
పెనఁగఁబోతే తీపు పిప్పిలోనఁగలదా
[8–96

## తు

తుమ్మెద చేపట్ట కీటము
చేకొన్న తుమ్మిద చేవట్ట కీటము
లాకడఁ దుమ్మెదలయ్యీనట
[5–215

## తూ

తూరినంతే వాకిలి
తోఁడురాఁగా పలవుల తూరినంతే వాకిలి
[14–200

## తె

తెగక పరమునకు తెరువులేదు
తెగక పరమునకుఁ దెరువులేదు
వగయెల్లా విడువక భవమూఁబోదు
[8–203

తెగదు పాపమును తీరదు పుణ్యము
తెగదు పాపమును తీరదు పుణ్యము
నగినగి కాలము నాఁటకము
[9–287

తెగిన గాలిపడగ
కన్నచోట్లఁ దెగిన గాలిపడగవై నీవు
వన్నిమాటివేవవిక్తై బ్రదుకవయ్యా
[5–563

తెరచి రాజను
తిరముగ ధ్రువునికి దివ్యపదంబిచ్చి
తెరచి రాజన్నట్టి దేవుఁడు [12–243

తెరవే పోయే సుంకరి తెలిపినట్లు
అరసి తనకుఁదానే అనుమానించుకొనెనా
తెరవే పోయే సుంకరిఁ దెలిపినట్లవును
[6–29

తెరువు పెసరు
చిఱునవ్వున నీపలుకు చిగురు చుట్టినకందె
తెఱవలకు నీమోవి తెరువుపెసరు
[12–75

తెలుకపిండి కస్తూరిచేయు
ఠక్కులెఱుఁగఁగ నష్టదేహివన్నుఁదెచ్చి
గక్కునఁ దెలకపిండి కస్తూరిచేసె
[5–185

తెల్లనివెల్ల పాలు
బంకిని తెల్లనివెల్ల బాలంటూ
చవిగొన్నట్లు
రంతుల బాపలు నమ్మి రాపుదావనైతి
[17–51

తెవులువడినవాడు తినబోయి
పులుసులు చవిగోరు
తెవులువడినవాడు తినబోయి మధురము
చవిగాక పులుసుల చవిగోరినట్లు
[5–15

## తే

తేనియలో బడినట్టి యీగలు
లోఁగక తేనియలోఁ బడినట్టి
యీఁగల చందాన నెడఁబాయఁగలరె
[వ. యో. వి. 4–220

తేనెలోన తీపులేల
తానాకె మానితినని తారుకాడించఁబిలిచి
తేనెలోనఁ దీపులేల తెలిపెనమ్మా
[13–309

తేనెలోపలి యీగ
మానఁజిక్కిన కోల మతమాయె మనసు
తేనెలోపలియీఁగ తెఱఁగాయె మనసు
[11–3–125

తేపలేని సముద్రము
తేపలేని సముద్రము తెఱఁగువకర్మమెల్లా
మాపురేపు ముంచఁబొచ్చె
మతిలోని ధైర్యము
[8–32

తేరినసీళ్ల వండు తేరినట్లు
కూరుదైన వాఁడేఁడఁబొచ్చిన వద్దములేదు
ఆరీతి జ్ఞానికి విధులడ్డములేవు
కారణాన నప్పటినీఁ గలిగెనౌ వదిమతి
తేరిన నీళ్ళ వండు దేరినట్లవును [6–29

తేలుదెచ్చి కోకలో పెట్టుకొనుట
కూరిమితోఁ దేలుఁదెచ్చి కోకలోన
బెట్టుకొన్నా
సారెసారెఁగుట్టుగాక చక్కనుండేనా
[5–190

## తో

తోచినదే హితవు
వేసవి వానికిగా విచ్చానవిడినవ్వుల
దోసమెల్లవివానికి తోఁచినదే హితవు
[14–129

తోటకూర దొంగలు
తోఁటకూర దొంగలాల కొయ్యలాల
కాఁటకపు మీ మోహముల నమ్మనెట్ల
వచ్చును
[11–6–53

**తోడునీడలు**

కమ్మిన నీ కనులును కలువ పూవులును
నెమ్మదిని వొక్క తోడనీడలందురు
[13–266

**తోపుతిత్తి దాపురాలు**

తోలితే మా కాఁపురాలు తోఁపుతిత్తి
దాఁపురాలు
తిలకించి మావాడి సోదించకువయ్య
[17–344

**తోవగాని తోవబోవు**

వేవేల మొక్కులేల వెస నానాటికినెల్ల
తోవగాని తోవఁబోతే తుదకెక్కఁగలదా
[8–96

## త్రో

**త్రొక్కినచోటెల్ల దున్నకపండు**

త్రొక్కిన చోటెల్ల దున్నకపండు
దిక్కులఁ బసిఁడి విత్తిన పైరుగాఁగ
[వ. యో. ఎ. 3–766

## ద

**దంచనున్న రోలిపిండి**

పొంచిన యాసలవెంటఁ
బొరలఁబోయెదమింక
దంచనున్న రోలిపిండి తలఁపాయె బదుకు
[11–3–24

**దక్కినది ధర్మము తప్పనిది భాగ్యము**

దక్కినది ధర్మము తప్పనిది భాగ్యము
లెక్కించ నుదుటివ్రాలె లిఖితములు
[7–259

**దప్పికి నెండమావులు తాగు**

దప్పికి నెండమావులుదాగ దగ్గరఁబోవుట
తప్పఁజదువులలో తత్త్వమునెంచుట
[6–49

**దప్పికి నెయ్యి తాగుట**

చిప్పిలు మోవి చేకొంటే బింకదీమెగదవే
దప్పికి నెయ్యిదాగేటి తగవరి తాను
[13–72

**దప్పికి నేయి తాగినట్లు**

నిప్పులమీఁదఁజల్లిన నూనెలు
నిగిడి తనివిలేని యాసలు
దప్పికి నేయి దాగినట్లు
తమకములోని తేలిమి
[5–1

**దప్పిగొన్న యతడు**

జలములు వెదకుచో
భాగీరథ జలంబబ్బినయట్లు
[వై. వ. 21

**దవ్వులకొండలు నున్నన**

కోరిదవ్వులఁజూడఁ గొండలు నున్నన
చేరి దగ్గటినను జెట్లురాళ్లు
[వి. శ. 79

**దక్షిణలు చాలని యజ్ఞము**

సందడి వన్నియుఁ జేసి దక్షిణాలు
చాలని యజ్ఞమువంటిది
యిందిరారమణ నీవెక్కడనుచు
నిన్నిటఁ దెలియనివాని బదుకు
[7–86

## ది

**దిక్కులేనివారికి దేవుడే దిక్కు**

దిక్కులేనివారికెల్లా దేవుఁడొక్కఁడేదిక్కు
చిక్కినవారికెల్లా శ్రీపతేగతి
[9–2

# దీ

దీపము పట్టి నూతబడు
వున్నతి దీపమువట్టి వాగినూతఁబడనేల
వన్ని నీ దాష్యముగల్గ బహుకర్మమేల
[9–124

దీపము పట్టుక నూతబడిన మత్తునివలె
చెదరిన జనవము దుఃఖరూపమని
చెప్పఁగక భ్రమయుచు గన్నచోటునే
వెదకియుఁగానక అనుమానించేటి
వేఁదురవయ్యా నేను
[8–85

# దూ

దూపకు నేయి తాగు
పోపోయి దౌడనుద్ది పొద్దువోదా తనకు
దూపకు నేయిదాగేటి దూరుగాకా
[17–505

దూరపు పేర్లు జలధుల కూడవా
[15–49

దూలచుట్టాల పోరాటాలు
కొయ్యరాచవాఁడవు కోరి నీకు వచ్చెనయ్య
వుయ్యక దూలచుట్టాల పోరాటాలు
[15–9

దూలమూతకోల
[13–479

# దే

దేవరలేనిపూజ
వట్టిజోలిలో మారక దేవరలేని
పూజవంటిది
..................
..................
బట్టబయటనే పరమేశ్వర నీపై
భక్తిలేనివాని బదుకు
[7–86

దేవర వరమిచ్చితే చెన్నాడు పూజారి
[17–30

దేవుడిచ్చినా పూజారి వరమీడు
పొసఁగ దేవుఁడిచ్చినా పూజారి వరమీఁడు
విసిగి నే విడిచినా విడువరు లోకులు
[8–220

దేహమునకు నీడ తిరిగిన యటువలె
దేహమునకు నీడ తిరిగిన యటువలెనే
శ్రీహరికిని కళావిధమై జీవుఁడటుదిరుగు
[10–99

# దొ

దొంగల ధర్మాసనం
ధీరతచెడి తాను జీవుడు తెలియఁగ
నేరకయుండిన
ధారుణిలోపల దొంగల ధర్మాసనమాయె
[11–3–6

దొంతిపెట్టే వుట్టియాలు
ఎంతలేదు నీదత్తి యెఱఁగరా యిందరును
దొంతిపెట్టే వుట్టియాలు దొరకుదాఁకాను
[7–57

దొంతులపై గుదియపెట్ట
పన్నిన దొంతులపైఁ బదనొక్క
గుదియపెట్టు
వున్నతి మోఁదినయట్టు హరి
శరణుగతి యది యొక్కఁటే నాకు
[10-77

దొడ్డిగంప లప్పేడు తొలిపాలు చిప్పేడు
[13-209

దొనపంటికి యినుపకట్టెలా
[16-1-56

## దో

దోమటి సంసారికి ఊరదొర దైవము
యేమి నెఱఁగనివారి కింద్రియముల
దైవము
దోమటిసంసారి కూరదొర దైవము
[5-323

దోమ దంతితో సరిగా తలచు
తలఁచుకుఁడీ దోమదంతితోను సరిగా
జలజనాభుఁడె నుండి సకలలోకేశుఁడు
[10-183

దోమ యేనుగ అవదు
పంతములన్నియు నేను పేవేవోసి
యెంత తొండమున్నా దోమ యేనుగవునటే
[13-191

## న

నక్కలకు బొక్కలు
కొంచక సింహముండేటి గుహ
నుండవచ్చునా
పొంచి నక్కలకెల్ల బొక్కలేకాకా
[6-17

నగరిడాగు పసురానికి బందెలేదు
పాయిచు నగరిడాగు పసురమెవ్వనిచేవి
పైరుమేసినా నందు బందె లేదు
[9-173

నడివీది పెసరు
గడిరాజు బదుకాయ కడలేని మనసు
నడివీది పెసరాయ నయమైన మనసు
గడకు కట్టిన పాఁత గతిదోఁచె మనసు
అడుసులోపలి కంబమై తోఁచె మనసు
[11-3-125

నదుల యిసుకలెల్ల నదులే యెరుగును
నదుల యిసుకలెల్ల నదులే యెరుఁగును
కదిసి గాలియిరవు గాలికే తెలుసు
[10-121

నరుడులేక యెద్దే దున్నునా
యేవల నరుఁడులేక యెద్దే తా దున్నునా
నీవు సేయించక వేరే నేఁ
బుణ్యము పేవేనా
[6-130

నల్లితిండి
వెల్లిగొను సురతపువేళ మరపులయింపు
కొల్లలాడుటొ కొనగోరి తాఁకులు
నల్లితిండొ మరి మీఁదమరిగితే రోతలొ (?)
వుల్లమిచ్చే వేంకటేశు వొద్దికిటువంటిది
[11-3-60

## నా

నానాటి బదుకు నాటకము
నానాఁటిబదుకు నాటకము
కానక కన్నది కైవల్యము
[9-287

నానించి ఇనుపగుగ్గిళ్లు నములుట
నానించినుపగుగ్గిళ్ల నములుట బలిమిని
ధ్యానించి మనసుఁబట్టి దైవముసాధించుట
[6-49

**నానుడిబాసలు**
నానుడిబాసలు
మానకురా యిటు మాటాడీని
నానుడిబాసలు నమ్మితిని
[18-57

**నారపేర పిలచు**
నారపేరఁ బిలిచితే నారాయణయనేవంటా
చేరికాచినటువంటి శ్రీపతివిగా
[9-162

**నారబేరుకొన్నవానిగాచు**
కోవిదుఁడ నారఁబేరుకొన్నవానిఁగాచినట్టు
నా వాదయ హరిహరి నమోనమో
[11-127

**నారికడపు గాయకు నీరువచ్చినయట్టు**
యిల నారికడపుఁ గాయకు
నీరు వచ్చినయట్టు
తలఁచి రాగలమేలు తమ్మదానే వచ్చురే
[6-140

**నారికళపు కాయకు పైనె గట్టికాక లోనూ అట్టేనా?**
అంది నారికళపుఁ గాయకుఁ బైనె గట్టిగాక
తందువలోనూ నట్టి గట్టి యయ్యీనా
[15-75

**నారికళము పైన గట్టిగాని లోన గట్టా**
అంది నారికళపు గాయకుఁ బైన గట్టికాక
తందువలోనూ నట్టి గట్టి యయ్యీనా
[15-75

**నాలితోవండినకూడు ననుబాయె**
ఏఁకొనఁబెట్టేవే యెందాఁకామాటలు
నాలితో వండినకూడు ననుఁబాయేకాదా?
[13-241

**నాలిమింటి విత్తుపెట్టుట**
గాలిముడియగఁట్టి కలఁగుడి గుట్టుయోగి
నాలిమింటివిత్తువెట్టి నగు నొకయోగి
మూలనిధానము గని ముందుగానఁ
దొకయోగి
నేల దలకిందుసేసి నిక్కు నొకయోగి
[6-125

## ని

**నిండిన సంపద**
నిండిన సంపదవలె నెలఁత నిన్నంటితేను
అండనోరె త్తలేవైతి వదేమయ్య
[15-23

**నిండుచెరువుండ చెలమతేల**
యింతలోని వనికిఁగా యిందు
వందు తొరనేల
చెంత నిండు చెరువుండ చెలమతేలా
[5-291

**నిజమాడితే నిష్ఠూరము**
నీకు నే నిజమాడితే నిష్ఠూరమై తోఁచునా
[17-284

**నిజము నిష్ఠూరము**
వుండిన దున్నట్టేకాని వూరకే
కల్పించనోప
విండగరితెలాడితె నిజము నిష్ఠూరము
[14-185

**నిద్దురించువానిచేతి నిమ్మపండు**
నిద్దురించువానిచేతి నిమ్మపంటివలెనే
బుద్ధితోఁ గర్మములు గొబ్బునజారిపోవును
[11-119

**నిప్పుదెచ్చి వొడిలోన పెట్టుకొను**
నిప్పుదెచ్చి వొడిలోన నియమానఁ
బెట్టుకొంటే
యెప్పుడును రాఁజుఁగాక యిదియేలమాను
[5-301

**నిప్పులమీద జల్లిన నూనెలు**
[2-1

**నిప్పులమీద చల్లిన నూనెలు**
నిప్పులమీఁద జల్లిన నూనెలు
నిగిడి తనివిలేని యాసలు
దప్పికి నేయిదాగినట్లు
తమకములోని తాలిమి
[5-1

నిప్పులమీద నేయిచల్లు
ఒప్పదు మానుపరమ్మ
ఉప్పతిలఁ బలుమారు
నిప్పులమీఁదటఁదెచ్చి నేయిచల్లీఁదరుణి
[4–163

నిమ్మకు పులుపు నిలిపితిమా
కలదిగలట్టే కర్మఫలంబు
నిలిపితిమా నేను నిమ్మకుఁ బులుసు
[5–275

నిరుపేదయైనవాడు నిధానము వొడగను
నిరుఁబేదయైనవాఁడు నిధానము వొడగని
గరిమ భ్రమసియట్టి కాచుకున్నట్టు
[8–107

నిలువునూరు పండుట
వెలయనాతఁడె విన్నువెల్లవిరిగాఁగూడె
నిలువు నూరూఁబండె నీకేలె వెరపూ
[17–335

## నీ

నీ చిత్తము నా భాగ్యము
నేరుపేదో నేరమేదో నిజముదెలియదు
శ్రీరమణుఁడవు నీ చిత్తము నా భాగ్యము
[11–102

నీటముంచు పాలముంచు నీ చిత్తమికను
[15–39

నీటి నడుమడిచితే రెండౌనా
నీటి నడుమడిచితే నేడు రెండౌనా
యేఁటికింక గొంకేవు యింతిఁజేకోవయ్యా
[15–75

నీటిపై వ్రాత
[7–34

నీటిలో నానబెట్టినా గొడ్డలి మెత్తనగునా
మంచిమంచి నీటిలోన మూలనానఁ
బెట్టుకొన్నా
మించిన గొడ్డలి నేఁడు మెత్తనయ్యీనా
[5–190

నీడలోపల యెండ
నీడలోపల యెండ నెలకొన్నబంధంబు
గోడపై సున్నంబు కొదలేని యెఱుక
[11–3–38

నీరడిచితే రెండు కాదు
రావే అక్కచెల్లెండ్లమురవ్వయైతిమేవోసి
నీవు నీరడిచితేను నేఁడు రెండౌనటవే
[13–191

నీరుకొద్దీ తామర
నీరుకొద్దీ తామరవై నీతో బొందుసేసేను
[14–200

నీరుకొలది తామర
వెలకొన్న దెఱఁగవా నీరుకొలది తామర
చెలియరో నేనేమని చెప్పేనే నీకు
[18–423

నీరుకొలది తామెర
ఈరీతి వారివారికిం దగినయట్ల
నీరుకొలంది
తామరవై నిండుకుండుదువు
[వై. వ–28

నీరుకొద్ది దామెర
మీఱిన నీరుకొద్ది దామెర యింతే
యెంచిచూడ
జాఱవిడిచి దేవుని శరణను జీవుఁడా
[6–157

నీరుకొలది తామెర
నీవలనఁ గరతేలేదు మరి నీరుకొలది
తామెరవు
ఆవల భాగీరథి దరిబావులం ఆ జలమే
పూరినయట్లు
[7–159

నీరుబుగ్గ రాతిబరణిపెట్టు
పొంచిపొంచి యిందుకుఁగా
పొడిఁబడ వేటికి
పంచనీరుబుగ్గరాతిబరణిఁబెట్టనేలా
[16-1-56
[ఇది 'దొసపంటికి యనువక ట్టేలా?'అనే కోవలో పామెత]

నీరు మునుకల పొలము
పదునాలుగవది బ్రహ్మలోకమును
కడిని నీరుమునుకల పొలము [9-23

నీరువంకతుంగ
చేరి పదారువేలకు నేసలు పెట్టఁగా
ఆరీతిఁ బడినకానీ అన్ని చేఁతలు
కోరికలు మించినట్టి కొలనివతులచేత
నీరువంక తుంగైనవి నీ గుణాలు
[14-151

నీరువట్టుకు నేయిమందా
తీపునీరు వట్టుగొంటే తేటనేయి
మందవునా
[15-42

నీరువట్టు నేతదీరునా
నీరువట్టుగొన్న చోట నేతఁదీరునా
సారెనాతని పొందులే చలిమందులు నీకు
[18-242

నీరువట్టువేళ నెయ్యిపోయుట
పేరుకొని వన్నతడు పిలువఁగవ దివికి
యీరీతి నీవే వలికే విదిమేలే
నీరువట్టుగొన్నవేళ నేయివోసే వాతనికి
అరచు సిగ్గులేనియాఁటదె వసురమా
[17-174

నీరువేడైతే తామర వోరుచునా
తచ్చి నీరువేఁడైతే తామరవోరుచునా
చెచ్చెరఁ జల్లనైవుంచేఁ జిగులించుఁగాక
[13-81

నీరైపారి గాలిబోవు
యిల గరుడధ్వజుపై నెక్కునా విషములు
కలఁగి నీరైపారి గాలిఁ బోవుఁగాక
[8-1

నీరుగప్పిన నిప్పుక
తారియెవ్వారికిఁ గానరాకుండ
నీటఁగప్పిన యట్టి నిప్పుకమాడ్కి
[వ. యో. వి. 2-450

నీరుపయిగవినివున్న నిప్పులు
నూటఁబదులనఁగ నెలసవ
నీటపయింగవినియున్న నిప్పులనంగ
[రేఫ. 87

నీళ్లడిచితే రెండయ్యానా
నీకెరవుగాను నేను నీవు నాపెఁగూడితేను
రేకగా నీళ్లడిచితే రెండయ్యీనా యెపుడు
[13-254

నీళ్లలో నీడ కనపడక మానదు
పెక్కురతులలో నేల పిరినీకు పేయించేరే
గక్కున నీళ్ల నీడ గానరాక మానునా
[13-194

నీళ్లు గంపను తెచ్చుట
మెల్లనె ఓపేకాదు మేలుమేలు అంటే నీళ్లు
బల్లిదులైనవారు పాటిగంప తెత్తురు
[13-50

## ను

నుడుగులు దప్పినాను నోముఫలము దప్పదు
అడిగిరావె విభుడందుకేమనినో
యెదయని జాన నీకిచ్చినాఁడు
నుడుగులుదప్పినాను నోముఫలముతప్పదు
తడవి యింతటనైన దగ్గరి రమ్మనవే
[15-22

నుడుగులు దప్పినా నోముఫలమిచ్చినట్టు
నుడుగులు దప్పినా నోముఫలమిచ్చినట్టు
కడఁగి వేఁడుకొన్నాఁ గావిమ్మనరులోకం
[8-220

## నూ

**నూటికి సెలవుగాగ నూలిపోగే అందురు**
నూఁటికి వెలవుగాగ నూలిపోఁగేయందురు
యేఁటికిక మాఁటలెల్లా నిందులోనే వున్నవి
[17–435

**నూతులు దవ్వగబోతే బేతాళములుపుట్టు**
నూతులు దవ్వఁగఁబోతే బేతాళములుపుట్టె
కాతాళపు లోకులార కంటిరా యీ సుద్దులు
[6–8

**నూనెకొలచే కుంచం నునుపు**
నూనెగొలచే కుంచము నును పెక్కు
మీఁదమీఁద
ఆనక మైదిగువారి నాయనాయనయ్యా
[13–108

**నూనెగొలిచి కుంచము నునికిలినట్లు**
పూని హరిఁ జేతులారాఁ బూజించు
బోకచే
నూనెగొలిచి కుంచము నునికిలినట్లు (?)
[10–80

**నూరిటి రుణమొక నూలిపోగు**
తీరుచు నతఁడే దినకర్మంబది
నురిటి రుణమొక నూలిపోఁగునా
[9–170

## నె

**నెలమూడు శోభనాలు**
నెలమూఁడుశోభనాలు నీకుఁ నతనికిఁదగు
కలకాలము నిచ్చకల్యాణమమ్మా
[13–280

## నే

**నేతిబీరకాయ**
నేతిబీరకాయ నేయి అందులేదు
రాతిపీరునకు బీరము యించుకాలేదు
[7–260

**నేతిబీరకాయయంతే నేయి వెదకగనేల**
[15–104

**నేతి బీరనెడి చందము**
అక్రూరుఁ డక్రూరుఁడని యదరంద
నక్రూరునేతి బీరనెడి చందమున
[అ. మ. క. 3341

**నేయిచల్లిన అనలము**
అన నేయి చల్లిన యనలంబు కరణిఁ
గనలి చోళుండు కింకరులరావించి
[ప. యో. వి. 8–1456

**నేయెల్ల ద్రావు దంతిమెసగు వెలగ కాయలగతి**
నేయెల్లఁ ద్రావు దంతిమెసంగు వెలఁగ
కాయలగతి రిత్తకడవలే చిక్కి
[అ. మ. క. 836

**నెయ్యని పోసుకోరాదు నీళ్లని చల్లగరాదు**
[14–35

**నేరమెల్లా జీవునిది నేరుపెల్లా దేవునిది**
నేరమెల్లా జీవునిది నేరుపెల్లా దేవునిది
దారిదప్పి విఱ్ఱవీఁగఁ దనకేల [8–132

**నేరేడు బండులమ్మి**
ముచ్చట నేమడిగితే మెఱుఁగు
మాటలాడేవు
బచ్చించి యాలనేరేడుఁ బండులమ్మవే
యిచ్చకానకాతనితో యిన్ని నియ్యకొని
వచ్చి
కచ్చునాకు మాముందర తగవులాడేవు
[13–206
['చెరువుకు మూకుడు మూయడం' అనే
వలుకుబడి కోవలో ఇదీ ఉన్నట్టుంది.]

**నేలా తడియదు నీరూ తవియదు**
నేలాఁదడియదు నీరూఁ దవియదు
తోలఁది త్తికే కొలఁది దరకొన్నమాయ
[9–14

## నౌ

నౌపల వ్రాసినవి నోమించు
 నౌపల వ్రాసినవి నోమించుఁగా కతఁ
 దెవగిన శ్రీవెంకటేశ్వరుఁడు
 [5-320

## ప

పంచదార అద్దుకు తిన్నా ముష్టిగింజ చేదే
 అరయఁబంచదార వద్దుకతినఁబోతే
 చేరరాని ముష్టిగింజ చేఁదేలమాను
 [5-301

పంచనీకు బుగ్గరా బరణి బెట్టనేలా
 [16-1-56

పంటపండిన పొల్లు
 గుంటిమీద వాసికొనబుపరసపుటాన
 వెంటవెంట తోదిపీడ పేడ్కతగులు
 పంటపండినపొల్లు పాసిపుండినకాక
 బంటఅయిన పతివింత పడిఁబెట్టనేలే
 [13-231

పంచేదు పాలలో నొక చల్లబొట్టు
 చెంతఁ బంచేదుఁ పాలలో నొక చల్లబొట్టు
 చేమిరిపెట్టినట్టు
 అంతటికిని శ్రీహరి శరణాగతి యది
 యొక్కటే నాకు
 [10-77

పండిన పసిడి
 అందమున్న హరినాత్మఁ దలచిన
 పండిన పసిఁదే బ్రతుకరో వ్రణులు
 [11-3-35

పండిన మామిడిపై చిలుకవలె
 నిందుదొరకాదు నీ గుణముమేలు నిన్ను
 నమ్మవలెఁబో
 పండిన మామిడిపై చిలుకవలె వచ్చిదేర
 నేలకిందేవయ్యా
 [16-2-106

పంది పల్లపోవు
 పంది పల్లవోయినా పట్టరాని మనసు
 యెందకు నీడకుఁదీని యింత కోపఁగలవా
 [14-49

పగవారికైనా నిట్టి పాటు వద్దయ్యా
 [14-25

పచ్చిపాలలో వెన్న
 పచ్చిపాలలో వెన్న పరమాత్ముఁడు
 బచ్చన వ్రాసిన రూపు పరమాత్ముఁడు
 [5-235

పచ్చివడగండ్ల గుళ్లు
 పడతుల వేడుకలు పచ్చి వడఁగండ్ల గుళ్లు
 కదు మోవితీపు చింతకాయ కజ్జము
 [7-34

పట్టపట్టి పాములు
 పట్టఁబట్టఁ బాములాయ పంతపుఁ
 గోరికలెల్ల
 పట్టినదే చలమైతే పలుకనేమున్నది
 [14-50

పట్టపగటి వెలుగు
 పట్టినవారి చేబిడ్డ పరమాత్ముఁడు
 బట్టబయటి ధనము పరమాత్ముఁడు
 పట్టపగటి వెలుఁగు పరమాత్ముఁడు
 యెట్టనెదుటనే వున్నాఁడిదే పరమాత్ముఁడు
 [5-325

పట్టినదే చలము
 పట్టఁబట్ట పాములాయ పంతపుఁ
 గోరికలెల్ల
 పట్టినదే చలమైతే పలుకనేమున్నది
 [14-50

పట్టినదే పంతము
 పట్టినదే పంతమా పడతిఁ బిలువరాదా
 చుట్టమవో నీవు లేక సూడుబంటవో
 [13-328

పట్టినదే వ్రతము
 పట్టినదే వ్రతము పడతులకుఁ జలము
 అట్టి పతులకుఁ జేయకపోరాదు
 [14-205

**పట్టినవారి చేబిడ్డ**
పట్టినవారి చేబిడ్డ పరమాత్ముఁడు
బట్టబయటి ధనము పరమాత్ముఁడు
[5–325

**పట్టినవారికి బలువగు కొమ్ము**
యిట్టి శ్రీవెంకటేశ్వరు కృపయిది
పట్టినవారికి బలువగుకొమ్ము (మ్మ ?)
[9–275

**పట్టినవారి చేతిబంగారము**
నెట్టనఁ దలఁచేవారి విందునిధనమవు
పట్టినవారి చేతి బంగారమవు
[9–219

**పట్టెనామములు ఫాలభాగమున**
పెట్టిన పెద్దరికము వచ్చునా
పట్టెనామంబులు ఫాలభాగమునఁ
బెట్టిన వచ్చునే పెద్దరికంబు
[ప. యో. వి. 5–243

**పట్నము చెడగా మాలవాడఘనమైనట్లు**
తడఁబడు విజ్ఞానముఁ గతిదప్పఁగ
బలుపగు పట్నము
కడుఁజెడఁగా మాలవాడఘనమైనట్లాయ
[11–3–6

**పడగపడగ పరచినట్లు**
విడిచెటి వేఁటవి విడువవి వేఁటివి
పడఁగఁ బడఁగ వవి పరచినయట్లు
[9–266

**పతిలేనిభూమికి బలవంతుడే రాజు**
పతిలేనిభూమికి బలవంతుఁడే రాజు
గతిలేనికూటికిఁ గవ్వ దేకూడు
[6–63

**పత్తిముదుగు చేనిముదుగు**
చేవలఁ బత్తిముదుగు చేనిముదుగూలేదు
వావిరిఁబోఁగెత్తేటివారి నేరుపు
[6–90

**పదుగురాడినమాట.**
పదుగురాడినమాట పాటియై ధరఁజెల్లు
నొక్కఁడాడినమాట యొక్కఁడెందు
[వే. శ. 53

**పనిలేని పనులు**
పనిలేని పనులకు పంతము లెక్కించుకొని
చనవువ నవునంటా సాదించేవు
[13–263

**పనిలేని పరాకు**
పలుమారు వచ్చేఁదానే పనిలేనిపరాకు
వళచుకొన్నది తానే పట్టిభీతి
[8–225

**పనివడినంత బడబాగ్నియారునా**
[2–16

**పన్నపన్న పందిలిబయలు**
పన్నబన్న పందిలాయ బయలు శ్రీవెంకటేశ
నిన్ను నాపెఁ జూచుకొంటే వేరము
లేమున్నవి
[14–50

**పన్నీరు చల్లైతే పచ్చిచాదు పూసినట్టు**
పన్నుల నాపెతో యొక పక్కేలకు
వేమోకాక
యెన్నఁడైనా మాయింటికి నిద్దేవత్తువా
పన్నీరుగడుఁబల్లైతే పచ్చిచాఁదు
పూసినట్టు
యెన్నంగ నీ నాపొందు విన్నియు నిట్టెపో
[17–444

**పనియధికము కూలియల్పము**
పనియధికంబు నల్పంబు కూలియగుచుఁ
జనుఁగాకయని ఘనశాపంబువిచ్చె
[ప. యో. వి. 539

**పరమూ తడవము భక్తి తడవము**
పరమూఁ దడవము భక్తిఁ దడవము
ఆరిది ధనముమీఁది ఆసలేకాని
[8–58

**పరుసమంటితే నదియే బంగారము**
అట్టి పరుసమంటితే నది బంగారందురు
పెట్టనిచోట్ల పెట్టి పెద్దపెయ్యవయ్యా
[14–155

పరుసమంటి లోహము పైడైనట్లు
చొక్కపు పరుసమంటి సొంపుగాని
లోహము
నిక్కఁబై డైనట్టు నెరుసెల్ల దొలగును
[11-119

పరుసము చేతఁబట్టుక తిరిసెటి
భ్రాంతునివలె
దరిచేర్పగ హరినామము గలిగెయు
దైన్యమునొందితి సంసారములో
పరుసము చేతఁబట్టుక తిరిసెటి
భ్రాంతునివలెనయ్యా నేను
[8-85

పరుసము సోకక పసిడౌనా
పరుసము సోఁకక పసిఁడౌనా
పురుషోత్తముఁడే బుద్ధిచ్చుఁగాక
[8-75

పరుసవేది చేతిలోనే వుండగా
దొంతరవిద్యలతోడి దోవ
చెంతలపరుసవేది చేతిలోనే వుండఁగాను
దొంతరవిద్యలతోడి దోవ మాకేలా
[8-190

పళ్లెములో కూడు
పూఁత నీ గర్వముల చూపులే వారకములు
లేఁత నీ నగవులే పళ్లెములో కూడు
[12-205

పసిడిచూచి ధర్మము మరచు
తగఁ బసిఁడిచూచి నే ధర్మము
మరచేవాఁడ
జగతి విజ్ఞానము నర పెరిఁగేనా
[8-108

పసిడి వి త్తిన పైరు
త్రొక్కినచో చెల్ల దున్నకపండ
దిక్కులఁ బసిఁడి వి త్తినపైరుగాఁగ
[ప. యో. వి. 3-767

పసిరికాయ నట్టనడిమి పురుగునడక
చుట్టుకొంటిఁ గర్మముల నొరిదిఁ
బసిరికాయ
నట్టనడిమి పురువు నడకవలె
[9-49

## పా

పాతచీరమాని కొత్తచీర కట్టినట్లు
గుదిఁబాఁతచీరమాని కొత్తచీరగట్టినట్టు
ముదిమేనుమాని దేహి మొగిఁ
గొత్తమేను మోచు
[7-185

పాటిగంప నీళ్ల మోయు
మాఁటిమాఁటికి జూచి మరపులేవె
నీటునఁ బాటిగంప నీళ్లమోచేవా
[16-1-14

పాపిల్ల పట్టెడు గూటికొరకు
వడవిపాట్ల బెక్కుపనులఁ దిరుగుచెల్ల
కుడిచే పట్టెఁడు గూటికొరకింతేకా
[11-49

పాముకు విషమెప్పుడు పండ్ల బెట్టుకుండు
పాముకు విషమెప్పుడు పండ్లఁ
బెట్టుకుండేటి
భూమిలో సహజమే పోరినెంతైనా
[8-71

పాముపిల్లకు పాలువోసి పెంచు
చెల్లఁబో మోఁదెఱుంగదు చెప్పరమ్మ
పెనుఁబాము
పిల్లలకుఁ బాలువోసి పెంచఁజూచీఁ
దరుణి
[4-168

పారవేసిన పుల్లాకు బండి కల్లై మించి
నట్లు
పారవేసిన పుల్లాకు బండి కల్లై మించినట్లు
కోరి నీ ముద్రలు మోచి కొండ గొంటి
నిదివో
[9–177

పాలంటే గుటుక
అఁక శ్రీవెంకటేశ పాలంటే
గుటుకన్నమాట
యేఁకట నీ జాడలాయె నిఁక నేఁటి
మాటలు
[15–273

పాలను పెరిగిన పసిడి టెంకాయ
[అ. వ. 3

పాలలో పులుసేల
మూల నాకె చేత నాకు మొక్కించఁ బిలిచీని
పాలలోనఁ బులుసేల పదవమ్మా
[13–309

పాలుదాగినమీద బైకుడుపులా
ఈలాగుననె లోకమింతాఁ గాతువుగాక
పాలుదాగిన మీఁదఁ బైకుడుపులా
[5–183

పాలు నీరు కలసినట్లు
గరిమఁ బాలును నీరు గలసిన యట్లాయ
[17–550

పాలు నీరువలె నైక్యమగు
యిత్తల శ్రీవెంకటేశ యిటుగూడిన
నీ పొందు
హత్తి పాలు నీరువలె నైక్యమాయఁ గాక
[15–95

పారే బండికి కాలు చాచు
అబ్బురపు వేడుకల నలసేవు పలుమారు
గబ్బివై పారే బండికిఁ గాలుచాఁచేవా
[16–1–14

పారే బండికింద పాదము చాచు
పారే బండికింద పాదమేల చాఁచవలె
జారుపడి మరియాల జడియవలె
[16–1–49

పాలుపెంచినదాది పోయగా
గక్కున మింగు
చెక్కుమీటి పాలు పెంచినదాది
పోయఁగాను
గక్కున మింగుట గాక కాదనీనా
[7–166

పాలువోసితే ఓకిలింతలు
వొక్కటై పాలువోసితే వోకిలింత
లన్నమాట
మిక్కిలి నీవల్లనె మెరసేనే వేఁడు
[17–310

## పి

పిండి అంతే ఇప్పటి
పేరబెట్టితే వలపు పిండంతే నిప్పటి
[14–200

పిండి కూరలో నలుపులు యేరు
పిండికూరలో నలుపులు నేఁ చెనఁగి
యేరఁగనోవ
వండి సేయఁగరాదు నరుగఁ గూచుండు
మనవేయమ్మ
[17–449

పిండికూరలో నలుపెంచు
భోగించకేలపోవుఁ బుట్టిన జన్మఫలము
లోఁగుచుఁ బిండికూరలోన నలుపెంచనేల
[10–135

పిండెంత నిప్పటి నంతే
తులఁదూఁచ బైఁడెంత తూఁకము నంతే
నెలకొన్న పిండెంత నిప్పటి నంతే
[11–3–84

పిండెంతే నిప్పటి
పెనఁగ నేఁటికే నీవు పిండెంతే నిప్పటి
దినదినము నెంతవి తెలిసేని నీకు
[18–423

పిచ్చుకపై బ్రహ్మాస్త్రము
వరగిన పిచ్చుకపై బ్రహ్మాస్త్రము
దొరకొని పూరకె తొడిగిన యట్లు
[9–285

పిప్పి చవి అడుగుట
పిప్పి చవి యడుగుట పెక్కు దైవాలఁ గొలిచి
తప్పిన శ్రీ వేంకటేశు శరణ సాధించుట
[6–49

## పు

పుండ్లుప్పులు పెట్టించు
ఒప్పులరమా పురిసిన పుం
డ్లుప్పులు పెట్టించె నుద్దవుఁడా
[12–56

పుక్కిటి పురాణము
గ్రక్కన శ్రీ తిరువేంకటపతిఁగానక
పుక్కిటి పురాణమయి పోయెఁ గాలము
[5–48

పుచ్చినట్టి పండు బూజిలోననే వుండు
పుచ్చినట్టి పండు బూఁజిలోననే వుండు
బిచ్చపు కవితలు బాఁతిగావు యెందు
[7–260

పుచ్చిన పోక
తెచ్చుకోలు తాలిముల దిట్టతనకు చీచీ
పుచ్చినపోకరో చీచీ పోయెగానీ కాలము
[11–3–66

పుట్టుటయు నిజము పోవుటయు నిజము
పుట్టుటయు నిజము పోవుటయు నిజము
నట్టనడిమి పని నాఁటకము [9–287

పుట్టులేక చావులేదు
సహజమై పుట్టులేక చావులే దెవ్వరికి
విహిత సుఖదుఃఖములు వేఁడినంతే యుండి
[10–93

పిలువక వచ్చిన పేరంటము
పిలువక వచ్చిన పేరంటమునకుఁ
తొలయక చెప్పక పోవుటే లెస్స
[అ. మ. క. 5384

పిలువని పేరటము
పిలువని పేరటము ప్రియునివద్దికి వచ్చి
చలముకొనేటి దాని చలమేఁటి చలమే
[17–297

పురుడు పెట్టుకోబోతే పోలికలు రావు
తెరమరఁగుల కర్మదేహాలెల్ల వీరితోఁ
పురుఁడు పెట్టుకోబోతే పోలికలు రావు
[8–119

పురుగుకుండే నెలవు భువనేశ్వరమై తోఁచు
పురువుకుండే నెలవు భువనేశ్వరమై తోఁచు
పెరచోటి గుంతయైన ప్రియమై యుండు
[10–264

పులుకడిగిన ముత్తెము
[18–525

పులును తీపును కలపి భుజియించినట్లు
ఫలము లివె యీ రెండుఁ బాపములు పుణ్యములు
పులుసుఁ దీపుఁ గలపి భుజియించినట్లు
[7–189

పువ్వు ముదిరి పిందె యైనట్లు
కైకొని పువ్వు ముదిరి గక్కనఁ బిందెయైనట్లు
నీకు శరణనఁగాను నే నీదేరితిని
[7–294

పువ్వుమొన వాడిచేయు
నవ్వులు వేసుకొనక నాతులతో జగడించి
పువ్వుమొన వాఁడిసేసే పురుషుఁడూ
గలఁడా
[13–54

పువ్వులకు వాసనలు కట్టుదురా
ఆవటించి వీటు నేఁ బ్రియాలు చెప్పఁ
జెల్లునా
.... .... ....
వావిరిఁ బువ్వులకును వాసనలు గట్టుదురా
[15–156

పువ్వులవలన నారపొదవి తలకెక్కినట్లు
పువ్వులవలన నారపొదవి తలకెక్కిన
ట్లెవ్వరును నినుఁగూడి యేపు
మిగులుదురు
[4–158

పువ్వుల వేయ-నిమ్మపంట వేయు
పువ్వులనే వేయఁగాను పూఁచి
నిమ్మపంట వేసీ
దవ్వులనుండి యాతని తగువులుచూడకా
[17–470

పువ్వుల వేసిన వారిని పూవల వేయుట
పువ్వులవేసినవారిఁ బూవల వేతురటవే
నివ్వటిల్ల మీలో మాట నీవే యెఱఁగవా
[14–96

పువ్వుల వేసినవారి బూచి కాయలవేయు
పువ్వులవేసినవారిఁ బూఁచి కాయల
వేతురా
నివ్వటిల్లఁగ గ్రవమైనా నించుట గాక
[18–416

పువ్వుల వొగరే తేనెలవుతాయి
పొగరుమాలమీఁది పువ్వుల వొగరే కావా
తెగడి పెరఁబెట్టితే తేనె లయ్యేవి
[13–84

పువ్వుల లోపలి పొల్ల
నవ్వు నవ్వి యాతఁడె ననుపులు
వేయఁగాను
రవ్వలఁ బెట్టఁగనేలే తామలకును
జవ్వనపు కళలుబ్బె నమ్మతులు మతికబ్బె
పువ్వులలోపలి పొల్లపూఁచి చెప్పఁగలవా
[74–290

పువ్వులు పిసికి కంపు చూచిన భంగి
తగదనరతి చెడుఁబువ్వుల
నొగమడు గంబినికి కంపుచూచినభంగిన్
[సం. ౬. 59

## పూ

పూచిన తంగేడు
పూచినతంగేడువలెఁ బొలతి నిలుచున్నది
కూచుండు మనరాదా కోరి నీవద్ద
[18–177

పూచిన వెన్నెలలంటే పుప్పొడి వెదకనేల
[15–104

పూటకూటిమీద తమ్మ ఉమియు
ముమ్మడించినట్టి పెద్దమొగపుల
మొలనూలు
యిమ్మైన పిరుఁదుమీఁద వింత
భారమేఁటికే
బొమ్మరపోయెడి నవ్వులఁ
బూఁటకూటిమీఁదఁ
దమ్మ వుమియఁగదా తరుణి
[12–237

పూటయు నంకెలయు రెండునేల
కినుకఁ బూటయు నంకెలయు రెండునేం
నవిచియుందుటు నిన్ను నవ్వేరునమ్మి
[10–203

పూపలే పిండలు
ఇయ్యకోలై నడచితే నెందరిఁ
గూడవు నీవు
నెయ్యానఁ జెండ్లాడేవారినేమనౌకాక
కొయ్యపై శ్రీవేంకటేశ కొడిశిని
నన్నునిక్లే
యెయ్యెడఁ బూఁపలే పిండలేలవయ్య
మమ్మును
[13–256

పూరిపుల్ల మేరువు సేయు
చెల్లఁగాకిటు నీకే చింతింపఁగా పూరి
పుల్ల మేరువు సేయ భూమిలో నివుడు
[5–124

పూవక పూచిన వెల్లా పూపలయ్యీనా
పూవక పూచినవెల్లాఁ బూపలయ్యీనా
చేవదేర దగ్గరనే చింతలెల్ల దీరునా
[15–42

పూవుగాక పిందెగాక పోది
బెట్టుకొన్నవారు
నీవు మోహించిన పతి విన్నేమనినాఁజెల్లి
అవటించి నీవాపె నేమనినాఁ జెల్లు
పూవుఁగాక పిందెఁగాక పోదిఁబెట్టుకున్న
వారి
దీవెన మాటలాడినాఁ దిట్టుదురు మమ్మి
[15–294

పూవును బరిమళమువలె
శైవవమై యీ దేవుఁడె యిటు వనుఁ
గరుణింపుచు రక్షింపుచునుండగ
పూవునుఁ బరిమళమునువలెనే పొదలుచు
నుండెదనయ్యా వేము
[8–85

పూవులపై గానే ముండ్లపై గానేని
పూవులపైఁ గానేఁబోరి ముండ్లపైగానేని
అవల వెన్నెలకేమి హాని వచ్చీనా
[6–129

పూవులమాటల దడిగట్టు
గతజలములకెల్లఁ గట్టగట్టు నొకయోగి
తతిఁ బూవులమాటల దడిగట్టుయోగి
[6–125

పూవులుముడిచిన సిరసున
కట్టెలు మోచుట
మునికొని పూవులు ముడిచిన సిరసున
కనలు కట్టెలుమోచి కాకయ్యేదా
[9–167

పూవులవల్ల తుంగ తల కెక్కినట్టు
దోపుచుఁ బూవులవల్ల
తుంగదలకెక్కినట్టు
దాపగు నాలిక నిన్నుదలఁచగవలెనె
[9–151

పూవులవేసిన వారిని రాలవేయుట
శ్రీవెంకటేశ్వరుఁడు చేయి
నీపై వేయఁగాను
నోవదనక వాడిచన్నులనొత్తేను
పూవులవేసినవారిఁబొంచి రాలవేసినట్టు
భావము నీయందేకంటి [illegible] గుణములు
[17–310

పూవువంటి చిత్తము పొల్లువంటి కాయము
పూవువంటి చిత్తమింతే పొల్లు
వంటికాయమింతే
భావించనిందులఁ బనవున్నదా [11–158

పూసగుచ్చినట్టు
పూసగుచ్చినట్టు నీకు బుద్ధులు నే చెప్పితేను
ఆసతో నామోవి మోవినందుకొవేవు
[17–564

పూసగొండిమాటలు
వొగరుఁదీపుగా నీవు వోరగండ్లఁజూచినా
మగటిమిఁబూసగొండిమాటలెల్లావాడుదు
[18–34

పూసలలో దారము
ఘనమునకును మరి ఘనమైయుండే
కడుసూక్ష్మమునకుఁ గడుసూక్ష్మంబై
యెనసిన పూసలలో దారమవని యెన్నఁగ
పరమ రహస్యంబు
[11–155

# పె

పెంచినచెట్టు పెరికివేయరెవ్వరు
పెంచి తమపెట్టుఁజెట్టు పెరికివేయ
రెవ్వరు
మంచివాఁడఁగాకున్న మన్నించకుండేవా
[8–70

పెట్టనికోట
సొలసియాడెటిమాట సుమాళము
మీఁదిపాట
పెలుచుఁగామినులకుఁ బెట్టనికోట
[17–526

పెట్టువాని జీతము
ప్రేమపు నీ యధరమే పెట్టరానిజీతము
కోమలి నీ తమ్ములమే కొంగుభత్యము
[12–205

పెట్టిన దైవమెరుగు బీరకాయలోని
చిక్కు
పెట్టిన దైవమెరుఁగుఁ బీరకాయలోని
చిక్కు
దిట్టకూళప్రాణులమై తిరుగుతగాకా
[9–24

పెదవులచేటింతే పేదవానికోపము
చిదుమనా నిన్నిపుడే సెలవీఁడుగాకతఁడు
పెదవులచేటింతే పేదవానికోపము
[10–110

పెనగితే దిట్టుట—బెరసితే మెచ్చుట
పెనగితే దిట్టేది బెరసితే మెచ్చేది
వనితలకిపాటి వలెనమ్మా
[17–10

పెనుగాలికి చింపిచాటులడ్డమా
[2–16

పెనురాతిపై కడవ పెడితే కుదురైనట్టు
పెనురాతిపైఁ గడవపెట్టగాఁ గుదురైనట్టు
తనుఁదానే చింతింపఁ దలఁపు నిలుచురే
[6–140

పెరుగుతో పెట్టు
పెరుగుతోడఁ బొదిగి పెట్టిరి దుష్టుఁదనము
పెరుగఁ బెరుగనాఁడి ప్రియురాండ్లా
[13–415

పెరుగు వడ్లును గలిపినరీతి
పెరుగు వడ్లును గలిపిన రీతినుండ
నరనాథుఁడెంత చింతాస్వాంతుఁడయ్యె
[వ. యో. వి. 5–185

# పే

పేదవాఁడు నిధానము గన్నట్టు
కడుఁ బేదైనవాఁడు కాలకర్మవశమున
అడుగులోనె నిధాన మటు గన్నట్టు
[10–201

పేరని పాల తోడంటుపెట్టితే పేరునా
సారెఁ బ్రియము చెప్పినా సవతుల
నమ్ముదురా
పేరనిపాలఁ దోడంటుపెట్టితేను పేరునా
[13–254

పేరితే పాలే పెరుగు
మొకమోడితిఁగా నేను మంచి నీవు
గూడఁగాను
వొకవేళనైనాను వొద్దికైతిఁగా
వెకలినై నన్నును శ్రీవెంకటేశ యేలికిని
ప్రకటమై పేరితే పాలే పెరుగవుఁగా
[13–463

# పై

పైడికత వంటివి

ఒక్కరికిఁ జెప్పరాదు వూఁకొనరాదు
పక్కన నేమనినాను పైఁడికతవంటిదే
[13-235

పైడికొండలో బచ్చుబేరాలు

నేరుపులు చలించ నీతోడఁ జెల్లునా
వూరెల్లాఁ జుట్టాలఁ జేసుకుండఁగాను
భారపు పైఁడికొండలో బచ్చుబేరా
అమరునా
వూరకే నీ మేలు గోరుకుండు టింతెకాక
[15-156

పైడెంతే తూనికె

అడరి శ్రీవెంకటేశు డంతలోనే నన్నేలె
యీ
యెడఁబైఁడెంతే తూనికేమనెనే నీకూ
[18-423

పైరు విత్తగా గాదము మొలచినట్లు

గక్కునఁ బైరు విత్తగా గాదము
మొలచినట్టు
చిక్కిన కర్మములెల్లాఁ జెలఁగెఁ గాక
[6-170

# పొ

పొదచాటు మృగము

ఎదురు చూచి చూచి యెలయించి యెల
యించి
పొదచాటు మృగమైపోయెఁ గాలము
[5-48

పొద్దు పొడవక ఎండకాయు

వెదుకుతానే నిన్ను వెలఁది కాఁకలబొందె
యెదుటఁ బొద్దువొడవ కెండగాసెను
[13-402

పొద్దొక చాయఁ బొరలు

పొలసి పొద్దొకచాయఁ బొరలేటి మనసు
కొలఁదిలేని యాసఁ గుదురైన మనసు
[10-39

పొల్లకట్టు దంచ దంచ పోగులైనట్టు

వుల్లములో నెంచ నెంచ నుద్యోగములే
పెక్కు
పొల్లకట్టు దంచ దంచఁ బోగులైనట్టు
[10-80

పొల్లకట్టు దంచి పోగుచేసుకొను

బల్లిదుఁ డాతనిమాని పరుల వేఁడేదెల్లా
పొల్లకట్టు దంచిదంచి పోగు సేసుకొనుటా
[5-223

# పో

పోకకు పుట్టెడు

చనవు లెవ్వరిపాలో చాపలు రెంటాఁ
దోఁచి
పొనిఁగి పోఁకకు నీపై పుట్టెడమ్మి వలపు
[14-66

పోకకు వెలయిడినట్లు

కొచ్చి కొచ్చి యొక కొండంత కనకము
వెచ్చపుఁ బోఁకకు వెలయిడినట్లు
[9-285

పోగు పోగు పొందినట్టు

కాఁగిటి నీ రతుల గావించి వెదకఁబోతే
మాఁగిన చవులేకాక మానఁబోయీనా
సాఁగిన శ్రీ వెంకటాద్రిపతి నన్ను కూడితివి
పోఁగువోఁగుఁబొందినట్టు పురిగొంట కాక
[17-369

పోగు పోగు పొందు

కాఁగిటఁ గూడితివిదె కైకొనె నలమేల్‌మంగ
ఆఁగి పురమెక్కెఁ జుమ్మీ ఆపె నిన్నంటి
పీఁగము శ్రీవెంకటేశ విన్నవించేమిఁక నీతో
పోఁగు వోఁగు బొంద మమ్ముఁ బొందించుమీ నీవు
[14-241

పోది కూడగా పొదవు ఇంతే

యేది చూచినా నెరవేరవే
పోదిఁ గూడగా పొదవింతే [9-253

పోదిమాని కన్నగతి

వీదుల వీదులనెల్లా విష్ణుఁడు సంచరించీని
పోదిమానికన్న గతైపొండి మీరసురలు
[7-253

## ప్రా

ప్రాప్తమైనది తగిలికానిపోదు

అనుభవమునకుఁ బ్రాప్తమైనది
తనకుతానె వచ్చి తగిలికాని పోదు
[2-8

## ప్రే

ప్రేమము లేనిమాట పెదవిపైనె వుండు

ప్రేమము లేనిమాట పెదవిపైనె వుండు
కామించని చూపులెల్ల గడల నుండు
[17-14

## ఫ

ఫలములేని పంటలు

వట్టిజోలితో నూరక దేవరలేని పూజ వంటిది
వొట్టుక ఫలములేని పంటలకు వొడిగట్టే యటువంటిది
నెట్టనఁ గర్ణధారుఁడు లేని జలనిధి నడిమి యోడ వంటిది
బట్టబయటనే పరమేశ్వర నీపై భక్తి లేని వాని బతుకు
[7-86

## బ

బంగారము కరగక వన్నె లేదు

కచ్చుపెట్టి బంగారము కరఁగక వన్నెలేదు
అచ్చముగ నోరి నీవు అటువంటి వాడవు
[13-8

బంగారునకు మణి దొరకినట్లు

అంది బంగారునకు నపురూప మగు మణి
దొరకినట్లాయఁ గాదో తరుణి
[12-237

బంగారు పెంకును ఇనుమును సరియను

పెట్టిన బంగారు పెంకును నినుమును
అట్టే సరియను టదియు నీ పూజ
[9-31

బండి బాట

చెల్లెఁజెల్లె నీవు సేసేచేఁతలెల్లాను నీ
పల్లదాలిన్నియు బండి బాటాయఁ దగవు
[15-73

బండ్లకు కాళ్లు చాచు
యేరీతి దమిరేఁచిన నీరుదియ్యఁ జేనువచ్చు
భారపు బండ్లకుఁ గాళ్లు పైఁ జాఁచనేలే
[17–458

బంతి సాగి వుండు
పట్టపు దేవుళ్లఁ దాను బంతి సాగి
వున్నవాఁడు
అట్టె సేయరో పులుగ మారగింపులు
[9–9

బందుకట్టు దుఃఖములు
ముందు సిరులిత్తువని మోక్షము నీ విత్తు
వని
బందుకట్టు దుఃఖములఁ బాపుదువని
[7–234

బందె ఎద్దు మోర
పంగించ నీ నోర బందె యెద్దు మోరాయ
కంగులేక కడుపునఁ గలవఁగవలెనా
[13–185

బందె పసులకు మెడ పన్నించనేలా
[16–1–56

బందె లేని నోరు
మందలించి లోకులతో మంచి మాటాడి
తేను
బందెలేని తన నోరే భావించ మంచిది
[9–163

బచ్చన రూపులు
బచ్చన రూపులు పచ్చల కొలుపులు
విచ్చల విచ్చల నెయ్యములు
రచ్చల వేంకటరమణునిఁ గొలువక
చచ్చియు చావని జన్మములు
[5–24

బచ్చన వాసిన రూపు
వచ్చిపాలలోని వెన్న పరమాత్ముఁడు
బచ్చన వాసిన రూపు పరమాత్ముడు
[5–235

బచ్చుచేతి వొరగల్లు
వచ్చిపాలలోని వెన్న పరమాత్ముఁడు
బచ్చన వాసినరూపు పరమాత్ముఁడు
బచ్చుచేతి వొరగల్లు పరమాత్ముఁడు
యిచ్చకొలంది నాఁడువో ఈ పరమా
త్ముఁడు
[5–235

బచ్చుర పణములోని బచ్చన
ముచ్చట మమత చీచీ ముచ్చు మురిపెము
చీచీ
బచ్చుర పణములోని బచ్చన చీచీ
తెచ్చుకోలు తాలిముల దిట్టతనము చీచీ
పుచ్చిన పోకరో చీచీ పోయెఁగా మీ
కాలము
[11–3–66

బట్టగు త్తలైనవారు ఫల మందకుందురా
ఇట్టె సేసపెట్టి నీవు యేమరేవా నీ పనులు
బట్టగు త్తలైనవారు ఫల మందకుందురా
[11–184

బట్టబయటి ధనము
పట్టినవారి చేతిబిడ్డ పరమాత్ముఁడు
బట్టబయటి ధనము పరమాత్ముఁడు
[5–235

బట్టబయటి పెసరుపంట
గుట్టున నిన్ను గూడితి గోర నిన్ను
నూఁదితేను
దిట్టయై యెవ్వతె వచ్చి తేరి చూచుకో
పట్టి శ్రీ వెంకటేశ్వర భ్రమలఁబెట్టకు
వచ్చు
బట్టబయటికి పెసరుఁ బంటవంటి వాఁడవు
[15–5

బట్టబాయటి ఈత
పటుచు పీనునుఁజేఁత బట్టబాయటి యీఁత
తటి నిన్నుఁ బైకొనఁగఁ దరమా నాకు
[12–75

**బలిమిలేని పంతము**

బలిమిలేని యట్టి పంతమేలా శౌరి
వలఁచలేని యట్టి తనువది యేలా
[7–180

**బలువు కొలది పంతము**

బలువు కొలఁదియే పంతము
తొలఁగర (క?) యితరుల దూరఁగనేల
[10–220

## బి

**బిడ్డ లేమిచేసినాను ముద్దుచేసుకొను**

పేరడిఁ దల్లిదండ్రులు బిడ్డలేమి సేసినాను
వోరుచుక ముద్దుసేసుకొందురు లోకమున
[8–97

**బియ్యం దంచితే తవుడు వెళ్ళకుండదా**

గోరు మేన నుండదంటూ గురుతు లేమి చూపేరే
తరి బియ్యము దంచితే తవుడు వెళ్ళకుండునా
[13–194

**బిరుగాలి ముడిగట్టుట**

సరుస గురుకు మాయించకే కెనురట్టు సేసి
బిరుగాలి ముడిగట్టే ప్రియుఁడ గలఁడా
[13–54

## బీ

**బీదగరచిన బూరె ప్రియమగు**

గాదిలి వెంకటపతిఁ గానఁగ బోయెద మింక
బీదగరచిన బూరె ప్రియమాయ బ్రదుకు
[11–3–24

**బీరకాయ చిక్కు**

పెట్టినదైవ మెరుఁగు బీరకాయలోని చిక్కు
దిట్టకూళ ప్రాణులమై తిరుగతగాకా
[9–24

## బూ

**బూడిదిలో కచ్చక**

చూడఁగల వహ్నియను చూడనీ యోగీశ్వరుఁడు
బూడిదిలో కచ్చకయై పొరయఁడెందు
[2–374

**బూడిదిలో హోమము**

ఏడ సుజ్ఞాన మేడ తెలివి నాకు
బూడిదిలో హోమమై పోయెఁ గాలము
[5–48

**బూరుగుపండు కడుపులోన దూది**

ఘాత బూరుగుఁ బండు కడుపులోన దూది
యేతుల నుడుగులు యెక్కునా హరికి
[7–260

**బూరుగు మాకున చెందిన కీరము**

బూరుగు మాకున చెందిన కీరము చందమున
అరయ నిష్ఫలమగు మరి యన్యుల జేరినను
[11–3–65

## బె

**బెండ్లు ముంచి గుండ్లు తేలించు**

తెంకి బెండ్లు ముంచి గుండ్లు దేలించేది నీ విద్య
వంకలొత్తి యాటదాని వంచేది నీ విద్య
[3–213

# మ

మంగలాన జాజులు పేచు
సంగతెఱగవు చీ జాణ నందువు
మంగలాన జాజులు నేమారు వేఁచేమ
[12–4

మంచముపై ముసుగులు
మనసులో విసుగులు
[13–53

మంచము కిందే నుయ్యి
మారుబాణము లెంచితే మంచము కిందే నుయ్యి
నేరుపుతోఁ బరాకున నెత్తమాడనియ్యరా
[17–3–56

మంచము నీడ
చంచలమతులకుఁ దెలియునె సాత్విక ధర్మములు
మంచము నీడవలె బహుమార్గములై తోచున్
[16–1–15

మంచమెక్కి వావి
పొంచినట్టి రతివేళ బొమ్మల జంకించేవు
మంచమెక్కి వావు లింకా మానవేఁటికే
[14–100

మంచుకు పెట్టిన కుళ్లాయలు
మంచుకుఁబెట్టిన యట్టి మైనపుఁ గుళ్ళాయలు
అంచెల లవుడిపెట్టు లానఁబోయినా
[16–1–33

మంచు కుంచాన కొలుచు
మంచుగుంచానఁ గొలిచే మరఁది వీఁడే
పించెపు శిరసుపొంగ పిన్ననాఁటి మరఁది
[12–259

మంచునీరు కుంచాల పోయు
మాయలఁబెట్టుచు నీవు మంచునీరుకుంచాల
బోయుచు వన్నెఁ్రపక పోయేవో పోవో
[12–284

మంచు విచ్చినట్టు
ఘనుఁడు వేంకటేశుఁ గని శరణన్న చాలు
వెనకపాపాలు మంచు విచ్చినట్టు విచ్చుతే
[6–140

మంటచేసిన బొమ్మ
మంటఁజేసిన బొమ్మ మనికి సంసారంబు
రెంటికిని గాని వీరిడి కొలువు బ్రదుకు
[11–3–38

మంద మిరియాలు చల్లు
మంద మిరియాలు చల్లే మరఁది వీఁడే
మందు నూరీ మాటలనే మరఁది
[12–259

మందావు కల్లలు-
మాకు లెల్లా మొల్లలు
[18–259

మగడులేని మనువు ఉందా
మక్కువ మగడులేని మనువు గలుగునా
లెక్కించి యంతర్యామిని లేని నేనున్నాడనా
[6–130

మగడు విడిచినా మామ విడువనియట్టు
మగఁడు విడిచినా మామ విడువని యట్టు
నెగడినవేమి సేయునేనేరోయఁగాని
[7–242

మడుగులోపల మైల
కడు వేంకటేశ్వరుని కౌఁగిటను పరవశము
మడుగులోపలి మైల మానదీ చెలికి
[4–70

మట్టులేక వడ్డించు
నెట్టన శ్రీవెంకటాద్రి నిలయుఁ డారగించీని
మట్టులేక వడ్డించరో మంచియారగింపులు
[9–9

మదించిన యేనుగను మావటీడుదిద్దినట్టు
మదించిన యేనుగను మావటీఁడు దిద్దినట్టు
త్రిదశవంద్యుఁడ నీవే తిప్పఁగదే మనసు
[8–107

మనలోని మాట మనసులో తీట
మనలోని మాఁటా మనసులో తీఁట
వెనకఁజెప్పేగాని విడువుమీ పూఁటా
[15–91

మనసంతే మంగళము
మనసంతే మంగళము మరి యెంత
పొరలినా
తనువు కొలఁదియే సత్వము లెల్లాను
[8–96

మనసున పాలుదాగితే మట్టులేదు మేర
లేదు
మనసునఁ బాలుదాగితే మట్టులేదు మేర
లేదు
అనుగు సంసార భోగా లటువంటివే
[9–279

మనసు నమ్మనేర్చితే మనుజుఁడే
దేవుడేను
మనసు నమ్మనేర్చితే మనుజుఁడే దేవుఁ
డేను
తనలోనే వున్నవాఁడ తాఁ కొని దైవము
[7–118

మనసులోని నెప్పికి మందులేదు
[13–196

మనసెరిగినకల్ల మానుపరాదు
[14–45

మన్నున బుట్టిన కాయము మన్నున
అణగు
మన్నున బుట్టిన కాయము మన్నున
నణఁగు
మిన్నుల మీఁదికి బోవదు మెరయుచు
నెంతైనా
[9–115

మరువమునకు బరిమళము చేసితిమా
యిరవుగ శ్రీవెంకటేశుఁడే ప్రాణికి
తెరలి భాగ్యమొసఁగిన యంతే
మరువమునకుఁ బరిమళము సేసితిమా
పెరిగేటి యడావుల పెంచితిమా
[5–275

## మా

మాకులకు మొదల బోసిన నీరు
ముఖరమై మాఁకులకు మొదలఁ బోసిన
నీరు
శిఖలకుఁ దనువెక్కి చిగిరించినయట్టు
[11–45

మాటొకటి చేతొకటి
ఓకొమ్మ ! నీదు మాటొకటి సేఁతొకటి
కాకుండ పంతంబుఁ గడతేర్చికొంటి
[ప. యో. వి. 4–707

మాడకు వేగురిదెచ్చు
చూడు నిట్టున్నాఁడవు సోదించి చూచితేను
మాడకు వేగురిఁదెచ్చే మతక మెరగను
[14–178

మాన జిక్కిన కోల
మానఁ జిక్కిన కోల మతమాయ మనసు
తేనెలోపలియఁగ తెలఁగాయ మనసు
[11–3–125

మాలవాడ ఘనమైనట్లు
తడఁబడు విజ్ఞానము గతిదప్పఁగ బలు
పగు పట్నము
కడుఁజెడఁగా మాలవాడ ఘనమైనట్లాయ
[11-3-6

మానినదే మణుగు
వేసరి యిన్నిఁటికి శ్రీవెంకటేశుఁ గొలిచితి
మానినదే మణుఁగాయ మాకు నేది
జన్మము
[8-86

# మి

మిడుగురు పురువుల చీకట్లు గడచునా
తీపుల అల్పపు చదువుల తెలివేలా కలుగు
కాపై మిడుఁగురుఁ బురువులఁ గడుచునె
చీకట్లు
[16-1-15

మితిలేక పెట్టుకొంటే బంగారైనా వేగు.
మేఁటిమై మేనినిండా మితిలేక పెట్టు
కొంటే
నీఁటున బంగారైనా నిండా వేగు గాదా
[13-241

మిణుగురు పురువు దీపము పెట్టు
హెచ్చి గిజగాండ్లు సయితమెంతో గూఁడు
వెట్టు
తెచ్చి మిణుఁగురుఁ బురువు దీపము వెట్టు
[9-179

# మీ

మీసమదరితే గగ్గులకాడు
ఘాత మీసమదరితే గగ్గుల కాడవుదురు
యీతఁడు దలచూపితే నెదిరించరరులు
[8-186

మీలకు ఈతలు గరపు
నాతిరో చూడవె నవ్వుచు మీలకు
నీఁతలు గరపీనిదె వీఁడు
[12-124

మీల పిల్లలకు పాలుపోసి పెంచుతారా
ఏమి సేసేనే విభుఁడు యేటికి వేగిరించేవే
భామిని మీలపిల్లలకు పాలుపోసి పెంచురా
[13-182

# ము

ముంగారు ముంపులు
ముసిముసి నవ్వుల ముంగారు ముంపులు
వసివాడుఁ జెమట వానలు
[15-230

ముంగిలెల్లా మోక్షము
అంగపు శ్రీవెంకటేశుఁ డంతలో
మన్నించఁగాను
ముంగిలెల్లా మోక్షమాయ ముచ్చటె
యిట్టాయను
[11-165

ముంగిటి నిధానము
ముంగిటి నిధానమై ముదిత పూఁకొనఁగానె
అంగలించి మాటలాడ నదేమయ్య
[15-23

ముంగిటి బంగారు
ముద్దుల నవ్వులు ముంగిటి బంగారు
అద్దములోఁ జిగురంటినది
[12-353

ముంజేత పెట్టిన సొమ్ముల కద్దమేల
[481-2

**ముంజేతి కంకణము**
అందరిని గన్నతల్లి ఆదిమూలమైన లక్ష్మి
కందున నీ ముంజేతి కంకణమాయను
[13–3

**ముంజేతి చిలుక**
చెలరేఁగే ముంజేతి చిలుకవో వలపు
నిలువున నూరువండేటి మొలకవోవలను
[13–212

**ముక్కున ఉసురులు చెక్కుల అసరులు**
[15–91

**ముక్కున కోపము**
అయ్యో యేమే తనకు నేనంటే నెంత
సదరమే
కొయ్యగదే ముక్కుననే కోపమున్నది
[17–248

**ముక్కున వయ్యంగ తిను**
పెక్కసాన రేపల్లె వెన్నలెల్లా మాపుదాఁకా
ముక్కున వయ్యంగఁ దిన్న ముద్దులాఁడు
[4–144

**ముక్కుమోము ఎరుగకపోవు**
ముక్కు మోమెఱుగక మోమోటపడక
మొక్కవీడను చందము విడనాడు
[అ. ప. క. 2–2351

**ముగ్గుపిండి అట్లకు మొదలా**
దగ్గరికి మిద్దరము శరవాయి వచ్చిగాక
యెగ్గులు నెమ్మెలుఁ బట్టనేవే నాకు
బగ్గన శ్రీవెంకటాద్రిపతి నన్నుఁగూడెనిఁక
ముగ్గుపిండి అట్లకు మొదలయ్యీనా
[17–160

**ముచ్చుగన్నతల్లి చేరి మూలకు నొదిగి నట్టు**
ముచ్చుఁగన్నతల్లి చేరి మూలకునొదిగినట్టు
తెచ్చిన సంబళమెల్లఁ దీరుఁబో లోలోనె
[5–143

**ముచ్చు గన్నతల్లి మూలకొదిగినట్టు**
ముచ్చుఁ గన్నతల్లి మూలకొదిగినట్టు
ముచ్చి మినుతులేల మొక్కరో హరికి
[7–260

**ముట్టితేనే మూయి పట్టితేనే పంతమగు**
ముట్టితేనే మూయిఁ బట్టితేనే పంతమయీ
యిట్టె మమ్ముఁగావవే యిందిరారమా
[11–87

**ముడిచి వేసిన పువ్వు**
ముచ్చటఁ బదారువేలు ముడిచివేసిన పువ్వు
తెచ్చి నే దాఁచుకొంటి దేవర యెరఁగదా
[14–79

**ముదిసిన గొరమానె ముంజ లంజెయును**
బ్రదుకెల్ల ముదిమిచేఁ బడకుండ నాఁడె
ముదిసినఁ గొరమానె ముంజ లంజెయును
[ప. యో. వి.–4–772

**ముదుకగుల్లలోన ముత్తియంబున్న చదురున**
ముదుక గుల్లలలోన ముత్తియంబున్న
చదురునం బెక్కు పాషండులలోన
[ప. యో. వి. 7–1200

**ముప్పిరిగొంటే మోపెడు**
చెప్పరాదు నీ సిగ్గరితనము
ముప్పిరిగొంటే మోపెడు గాదా
[3–92

**ముమ్మారు నాటితే ములుకు వంగవును**
చిగురించిన వలపు చేవ లెక్కవి(?)
యిపుడు
మొగి ముమ్మరు నాటితే ములుకు
వంగవుఁగా
[13–463

**ముట్టి బాలలో బుట్టు**
వెట్టి మానుప రెవ్వరు వేదురు నాయంత
యంత విడువదు (ను?)
ముట్టిఁ బాలలోఁ బుట్టిన ముంచిన
వెట్టియ్యా
[8–72

ముయికి ముయి అనుట
ఇకనేలయ్యా మాయెడ మాటలు
మొకమొక మొదుటనే ముయికి
ముయాయ
[15-24

ముల్లుదీసి కొఱ్ఱు మొత్తినట్టు
కల్లసుఖములచే కనలి కమ్మర
ముల్లుదీసి కొఱ్ఱు మొత్తినట్టాయ
[11-3-74

ముల్లు ముంటగాని పోదు
అంట మొట్టరాని తాప మగ్గలమైనది
ముల్లు
ముంటఁగాని పోదు మేను మాయరమ్మా
[12-168

ముల్లు ముంట దీయు
బల్లిదుని హరినాత్మ భావించు టొకచే
ముల్ల (ల్లు?) ముంటఁదీసి సుఖమున
నుండినట్లు
[10-80

ముల్లు ముంటనే తీసి మోసపుచ్చినట్లు
చెల్లనంటా నన్నుఁగూడి శ్రీవెంకటేశుండు
ముల్లు ముంటనే తీసి మోసపుచ్చినట్లు
[4-167

ముష్టిమానున ముష్టిపండ్లయిన పండ
కుండునా
పుడమిలో ముష్టిమానఁ బొడమిన శాఖలు
బడి ముష్టిపండ్లై పండకుండేనా
[7-155

ముసుగువెట్టిన వాడు ముగియదు
వసుధ శ్రీవెంకటేశ్వర నీవు గావు మిఁక
ముసుగువెట్టిన వాడు ముగియదెంతైనా
[9-281

# మూ

మూడా మంచులు
మునిముని నవ్వుల ముంగారు ముంపులు
వనివాడుఁ జెమట వానలు
ముసుఁగుల సిగ్గుల మూడా మంచులు
కుసుమై వలపులె కురిసేఁ జెలియా
[15-280

మూడు మాట లాఱు తప్పులు
మీటి ఎన్నఁగ వశమే? మూడు మాట
లాఱు తప్పులు మిమ్ము నభినుతింపగ
[వ. యో. వి. 2-868

మూతిమీది కత్తికోత
మోఁత నీటిలోని యీఁత మూఁపున
బుట్టినమేత
మూఁతిమీఁది కత్తికోఁత మొన గోరి వాఁత
[12-274

మూపున బుట్టిన మేత
మోఁత నీటిలోని యీఁత
మూఁపునఁ బుట్టిన మేఁత
మూఁతిమీఁది కత్తి కోఁత
మొనగోరి వాఁత
[12-274

మూపులు మూడగు
యెవ్వరైనా నాపెను నేఁడిటు పేరు
కొంటేఁ జాలు
అవ్వల మూపులు మూడు అవుదువు నీవు
[17-417

మూలనుండి నొక వావి
ముంగిటు నొక వావి
[17-452

**మూలనున్నది ముంగిట వేయు**
మూల నున్న యాపె నింక ముంగిటను వేసితివి
ఆలివేల రట్టుసేసే వాదరించవయ్యా [13–170

## మే

**మేదిని దిరుగాడ మెట్లు**
ఆదైన చదువులు అఱచేతి వతనికి
మేదినిఁ దిరుగాడ మెట్లువలెనా [6–68

## మై

**మైనము సూలమవదు**
దానికేమే మాటవేల దగ్గరి రావే వోసి
మైనము సూలమౌనటే మాపుదాఁకను [13–191

**మైలగొంత మఱుగూ గొంతా**
మైలగొంత మనసూ మఱుఁగ గొంతనాయ
తాలిమి నా విధి యేమి దలఁచీనో కాని [9–243

## మొ

**మొగము అద్దము ఇదే**
తెగువలేమి గల్లాను తెగమరఁగునఁగాక
మొగము నద్దము నిదే ముంద పెత్తు వేఁటికే [14–109

**మొగములో బిగువు**
మోవిమీద తగవు [15–91

**మొదలుండ గొనలకు మోచి నీళ్లువోయు**
మొదలుండ గొనలకు మోచినీళ్లవోయనేల
యెదలో నీ వుండఁగా నితరము లేలా [5–291

**మొలచిన దేహము ముదియుటకును సరి**
మొలచిన దేహము ముదియుటకును సరి
తలఁచిన దైవము తనలోను [9–277

**మూసిన ముత్యము**
మూసిన ముత్యమై ముంగిట నున్నదాన నేను
యేసుద్దు లెఱఁగ దైవమెరిఁగితేఁ జాలును [18–9

## మో

**మోత నీటిలోని యీత**
మోత నీటిలోని యీఁత మోఁపునఁ బట్టిన మేఁత
మోఁతిమీఁది కత్తికోఁత మొనగోరివాత [12–274

## య

**యద్దృష్టం తన్నష్టమ్**
యెదుటఁగను యీ జగము యిది నీవన వెఱతును
అది విపరీతజ్ఞానము యద్దృష్టం తన్నష్టము గాన [6–121

**యద్భావం తద్భవతి**
ఇదివో సుజ్ఞానము సూత్రమణిగణా యివగొన
మది నితరమే లేదు మాయల యద్భావం తద్భవతి [6–121

## యా

**యాచకునకు ధర్మాధర్మము లేదు**
ధరలో యాచకునకు ధర్మాధర్మము లేదు
సిరులఁ గామునికి సిగ్గులేదు [8–121

## ర

**రత్నాకరాన పచ్చిగుల్ల లుండవా**
మోవనాడి యతని మర్మములేల తలఁపించేరే
భావించ రత్నాకరానఁ బచ్చిగుల్ల లుండవా [13–194

రాచవారి పసులకు బంది లేదు
పనివాడి రాచవారి పసులకు బందేది
నను శ్రీవెంకటగిరి నాథుఁడు రక్షించఁగా
[16-25

రాజువద్దనున్న బంటు
రాజువద్ద నున్న బంటు రాజే తానేనా
రాజసపు చనవరి రచనే కాక [6-139

రాజు వలసినది దేవులు
పరిగాఁడు వీఁడనవలదు జగమున రాజు
వలసినది దేవులు
యిరవుగ నందరు లోకము లోపల
యిది నానుడి మాఁట
[7-64

రాజు వలచినదే దేవి
నేసవెట్టి రాజు వలచినదే దేవులందురు
[14-155

రాజు సేసినయాజ్ఞ రాజుకంటె నెక్కుడా
రాజు సేసిన యా (యాఁ?)జ్ఞ రాజుకంటే
నెక్కుడా
వోజతో వజ్రాయుధాన కోపునా పర్వతాలు
[6-72

రాజు నెరగని వెట్టి
కమ్మరను జీవునికిని యిది కారణ
మేమియు లేదట
యిమ్మల రాజుఁ నెరఁగని వెట్టెట్ట
యెవ్వరి కెక్కును నారాయణా
[8-257

రాట్నము నిలువక గుండ్రలు నిల్చునా
వమ్ముల రాట్నము నిలువక గుండ్రలు
నిల్చునా
వమ్మి నీ యప్పణ లేక భవములుమానునా
[6-130

రాతిపై నార
చనవరినై వుండితే సరసమాడుదురుగాక
యెవని శ్రీవేంకటేశు నెగ్గుమోతురా
గునిసి మందలవారి గుణము రాతిపై నార
నను పెంత గలిగినా నాలి మానీనా
[13-479

రాతిమీద కడవ వెట్టిన కుదురగు
అది యెట్లనిన రాతిమీదఁ గడవ వెట్టినఁ
గుదురుగాదె
[వై. వ-24

రానున్నా అది రాకుమన్న బోదు
మానుషముగాదు మఱి దైవికము గాని
రానున్నా అది రాకుమన్నఁ బోదు [5-6

రానున్నది రాక మానబోదు
[2-6

రాపు సేసి మోపుకట్టు
ఏఁపుచు నా కాశ్రితఁ డేల వచ్చెనె
రాఁపు సేసి నాకుఁ బెద్ద మోఁపు గట్టినట్లు
[4-167

రాలుదింటా మలిగండ్లను
మలసి రాలుదింటా మలిగండ్ల ననేల-
నొలసితేఁ గైకొంట వొల్లకుంటే మానుట
[10-223

రాళ్ళకోపని గుద్దలి వాడిచేసే వాళ్లున్నారా
మిక్కిలి రాళ్ళకోవక మెత్తనైనందు
గుద్దలి
యెక్కువ వాఁడిచేసే యెడ్డలు గలరుగా
[17-181

రాళ్ళలో మలిగండ్లేరు
అట్టె సర్వాపరాధి నపరాధా లెంచనేల
గట్టి రాళ్ళలో మలిగండ్లేరనేల [7-220

రాళ్ల చక్కచేసి మలిగండ్లు ఏరుట
కుప్పలుగాఁ దన్ను దూరి కోపగించె
యందులోఁ దా
కప్పువట్టీ నిది లెస్స తగవాయఁగా
చెప్పనేల రాళ్ల చక్కఁజేసి మలిగండ్లేర
నిప్పుడిట్టే నే నించు కేమందునే
[15-58

రావలెనన్నవి రాక మానవు
రావలెనన్నవి రాకమానవు
పోవలె నన్నవి పోకుండవు [9-273

రావి జిగురగు
రావె రావె మగువా రతికెక్క తెగువ
మోవులు సోఁకితేఁ గదా మొనచూపేది
రావి జిగురైన వాఁడు రచియించీ తరితీపు
యేవి వరమోకందము యింత కోపఁగలనా
[14-49

రాచిమాని పువ్వులు
రతులలో మాటలు రావిమాని పువ్వులు
తతి విరహపుకాఁక తాటిమానినీడ
[7-34

రాసి దంచ దొరకొంటే రాయే పిండి
వేసరక నిలిచితే వేఁడైనఁ జలువే
రాసిదంచ దొరకొంటే రాయే పిండి
[14-193

## రె

రెంటికిని గాని వీరిడి కొలువు
మంటిఁజేసిన బొమ్మ మనికి సంసారంబు
రెంటికినిగాని వీరిడి కొలువు బ్రదుకు
[11-3-38

రెండు చేతుల వెలంకాయలు
వలుకు లొక కొన్ని నాపై జల్లు తా నవల
వలపు లొక కొన్ని నివ్వటిలింతువు
తొలగకిటు రెండు చేతుల వెలంకాయలై
తళుకొత్త జేతు వెందలి వాడవూ
[13-596

## రే

రేపల్లెవాడలో పాలమ్మ
తమిరొఁచేమని నిన్ను దగ్గరగఁ జెల్లునా
గములైన సతులతోఁ గరఁగఁగాను
భ్రమని రేపల్లెవాడఁ బాలమ్మితే సరకౌనా
ప్రమదాన నీకు మొక్కి బ్రదుకుటగాకా
[15-156

## రొ

రొంపిలోని కంభము
దక్కియందే సుఖమైతేఁ దానే విఱ్ఱవీఁగు
గక్కున రొంపిలోని కంభమాయఁదనువు
[11-122

రొట్టెకు రేవేది
రొట్టెకును రేవేది రుచిగొనుచె కాక
[13-270

రొమ్మున కుంపటి
మగవాఁడు చెనకఁగా మాటలాడకుండి తేను
ముగుదా అది రొమ్మునఁ గుంపటే గాక
[18-398

రొయ్య కొవ్వు
వొల్లని సంసారములో నూరకె గర్వించేవు
చెల్లఁబో రొయ్య కొవ్వేలె జీవుఁడా
[16-1-14

## రో

రోకటి పోటు
పక్కన నీ విచ్చినట్టి బాసలు నమ్మి
రొక్కమైన నా పొందులు రోకటఁ బాడిరిగా
[16-2-33

రోగికి పథ్యము చవిగానట్లు
హరిలాంఛనపు భక్తి కందుకు నొడఁబడరు
సరిరోగికిఁ బథ్యము చవిగానట్లు
[8-53

ఱా

ఱాతికి గిలిగింతలు

ఱాతికిఁ బుట్టునే కొఱకొఱక గిలిగింతలు
నీవు నట్లనే
[శృం. శ. 57

ఱాలుదింటా మలిగండ్లేరు

ఱాలుదింటా మలిగండ్లేఱడి రాసిగానేరము
తేలుచు శ్రీహరి నీవే దిక్కౌటగాక
[10-61

ఱాలుదింటా మలిగండ్లేరు

ఱాలుదింటా మలిగం డ్లేఱఁగనేల హరి
మన
పాలఁబెట్టుక కొలిచి బ్రతుకరో ప్రజలు
[10-135

ల

లక్క పూసక పురులు

లలన జవ్వనాలు లక్క పూసక పురులు
నెలకొని సేసేబత్తి నీటిపై వ్రాత
[7-34

లే

లేతనవ్వులు సేసపాలు

చెంగట లేతనవ్వులు సేసపాలవంటివి
కొంగులు వట్టుచు నీవు కొసరేటివేళ
[7-58

లో

లోపల గడుగక వెలికడుగు

వేగమె లోపల గడుగక వెలిగడిగిననేమి
యోగము దెలియక పలుచదువులు
దెలిసిన నేమి
[6-55

వ

వంటయింటి కుందేటి కరణి

ఎందుబోయెదు వంటయింటిలో మెలగు
కుందేటిగ కరణి గ్రక్కున జీరి తిపుదు
[ఉ. క.-1211

వండగా వండగా అట్లు

నిండుకొన్న విరహాన నిన్నటునుండిఁ జెవి
యొండనుండ నాడించే వెడమాటలు
వండవండ నట్లాయ వలచిన వలపెల్ల
గుండె రాయి సేసుకొంటేఁ గొనరి
నేమున్నది
[14-50

వండదరిగిన కూరవలె నగు

ఉండగిలి నరకాల నుడుకఁ బోయెద మింక
వండఁదరిగిన కూరవలెనాయ బదుకు
[11-3-24

వంతలముంటితె వాడిపెట్టు

యెంత నేసినా యిహమున జోలికి
చెంతనజుడు వ్రాసిన కొలఁదే
వంతలముంటికి వాడి పెట్టితిమా
కొంత తీపు చెఱకుకుఁ జల్లితిమా
[5-275

వచ్చినంతే లాభము

వలచిన వలపులు వచ్చినంతే లాభము
[14-200

వట్టిమాకులు ఇగిరించుట

వట్టిమాకు లిగిరించు వనిత నీ మాటవింటే
నెట్టన ఆ గుణములు నీకు నీకే వలదా
[14-5

వట్టిమాకుల నిగురువెట్టు
గుట్టున నూఁదిన పిల్లఁగోవినీరవమున
వట్టిఁ మాఁకులు నిగురు వెట్టీనట
[12–150

వట్టిమోపు మోయనేల వడిములుగగనేల
వట్టిమోపు మోయ నేల వడిములుఁగగ నేల
పట్టిన నేమముతోడ బ్రతుకఁగ వలదా
[8–54

వత్తిలోపలి దీపము
వత్తిలోపలి దీపము వంటిదీ జీవనము
విత్తుమీదటి పొల్లు విధము దేహంబు
[11–3–116

వననిధి గురిసిన వానలు
వైకుంఠుని నుతియించని వినుతులు
వననిధి గురిసిన వానలు
ఆ కమలోదరుఁ గోరని కోరిక లందని
మాని ఫలంబులు
[7–1

వనములో వసంతము
వనములో వసంతమువంటిది వో వలవు
మనసులో నెలకొన్న మర్మము వో వలపు
[13–212

వన్నె బంగారుపై వాసనలు పుట్టు
వన్నె బంగారుపై వాసనలు పుట్టెనే
[శృం. దం.]

వరత గలిపిన చింతపండు
నారాయణుని భక్తి ననిచెనా ధనమెల్లఁ
బారఁ జల్లిన దాన ఫలమదియ పో
కోరి యివి లేకున్న కోటి దానములైన
పేరుకొని వరఁతఁ గలిపిన చింతపండు
[11–3–150

వరి గురుమతో జొన్నగింజ సరిదూఁగు
చుట్టి వరి గురుమతో జొన్నగింజ
సరిదూఁగు
తెట్టెలైయేలొకటికి తీలొకటి కాయ
[8–14

వసంతపునీటు దైలు పోయు
మొగము నేము చూచితే మోనులు
వార నవ్వేవు
తగు వసంతపు నీట దైలువోనేదే
[13–206

వహ్నికడ నున్న వెన్న
జడియక యెట్లుండుఁ జర్చింప వహ్ని
కడనున్న యీ వెన్న కరుఁగకేలుండు
[ప. యో. వి. 2–291

వలలో పరుగులు
కలలోపలి సంభోగము ఘనమగు
సంపద లిన్నియు
వలలోపలి నిడి పరువులు వన్నెల
విభవములు
[6–133

## వా

వాకిటి తంగెటి జున్ను
వన్నెల మాటల వాకిటి తంగెటి
జున్నుకు వడగాలి సోకినది
[12–353

వాకులేని వరము
రాకపోకలచేఁత రాగిన పెనుఁబుండు
వాకులేని వరము వలవని వలపు
[11–3–5

వాడుజేనవానగురిసి వరద చాలించునా
[14–184

వానచేతకములవలె
వానచేతకములవలె నాయ మనసు
గోనెఁబట్టిన బంక గుణమాయె మనసు
[11–3–125

వాన పలుమారులైతే వరదలు
[13–484

వానలేని వరద
చెలి నీకడకు రాఁగా చెమటలఁ దొప్ప
దోఁగె
వలపులు వానకాని వరదాయను
[13-402

వావిచెడ మందు గలదా
వడిజుట్టాలముగాను వావిచెడ మందు గద్దా
కడు మమ్ము మన్నించితే కానిదా యేమి
[15-144

వావిరి బువ్వులకు వాసనలు గట్టుదురా
[15-156

# వి

విత్తినకొలఁదే పైరు
చెంది విత్తినకొలఁదే చేరి మొలచేటి పైరు
అంది ఆఁకటికొలఁదే ఆహారమెల్ల
[8-96

విత్తొకటి చెట్టొకటి యౌనా
అది యేల తా మాను మాయందు
నిష్ఠురమే కాక
చెదరి విత్తొకటి చెట్టొకటి యౌనా
[7-155

విత్తొకటి పెట్టగా వేరొకటి మొలచునా
విత్తొకటి వెట్టఁగా వేరొకటి మొలచునా
యెత్తి హరి నీవు నను నీడేర్తుగాక
[10-42

విత్తుమీదటి పొల్లు
వత్తిలోపలి దీపమువంటి దీ జీవనము
విత్తుమీదటి పొల్లు వంటి దీ దేహము
[11-3-116

వినవిన వీనుల విందు
వినవిన వీనుల విందు లయ్యేటిని
వినుపింపు, నాకు సవి స్తరంబుగను
[ప. యో. వి. 5-1099

విరిపందెల దారి
వెగటైన విషయాల వేడుక వడకు మవి
జిగురుఁ గండెలు సుమ్మీ చిత్తమా
పొగరు మూఁపుఁదనాలఁ బొరలకు మవి
యెల్ల
తగలు విరిపందెల దారివంటివి.
[16-12

విషము మింగితే తలకెక్కకుండునా
తచ్చి విషము మింగితే తల కెక్క-
కుండునా
వచ్చి సతుల వలపు భ్రమయించకుండునా
[8-273

విషములోన బొడమిన కీటము
పొరి విషములోనఁ బొడమిన కీటము
అరిది విషము తీపని తినును
[11-109

విసనకర్రల వన్నె
విసనకర్రల వన్నె విడిచిన నిల్వదు
బచ్చినగచ్చు చొప్పడదు తివియ
[సీ. శ. 71

# వీ

వీడని గంటు
యెగ్గువట్టేటి దానవు యేల రమ్మంటివే
ముందు
వొగ్గి వీడని గంటవై యుండఁగరాదా
[13-239

వీడెములో కప్పురము
ఏడనుండా నా సొమ్ము యెందువొయ్యీనే
వీడెములో కప్పురమే వీని వలపెల్లను
[14-79

వీపు కానరాగా దాగుట
వీఁపు కానరాఁగా దాఁగే విధమేఁటికే
తోఁపు నూకుడించునేది దొరసాని విపుడు
[14-101

# వె

**వెంటిక పట్టుకపోయి వెసగొండవాకుట**

ముంటిపై సుఖమందుట ముక్కైన
నూరుపు వట్టి
దంట వాయువు గెలువఁ దలఁచేదెల్లా
వెంటిక వట్టుకపోయి వెసఁగొండ
వాఁకుట
వెంట గర్మమార్గమున విష్ణుని సాధించుట
[6–49

**వెట్టికి వింటె వేగుదాక చెప్పుట**

వట్టిమాకు విగిరించు వాఁడు మాట
లాడితేను
యిట్టే నన్నుఁ గరగించుటేమి సోద్యమే
వెట్టికి వింటేఁ జాలు వేగుదాఁక జెప్పిఁ
దాను
బట్టబయలీఁదకోపఁబరవే మా యింటికి
[17–161

**వెట్టికి వెలయేది**

రొట్టెకు నురెవేది - రుచిగొనుటే గాక
వొట్టిన నీ కోరికల కొడియేది
వెట్టికిని వెలయేది వివరించి చూడబోతే
గుట్టుకు నీ విద్యలకు గురియేది
[13–270

**వెట్టిజెఱకు పోలికి వెదురు నమిలినట్టు**

వెట్టిఁజెఱకు పోలికి వెదురు నమిలినట్టు
పట్టిన యీ కనకమే బ్రహ్మమనవలనె
[9–151

**వెదకనేటికి నేయి వెన్నచేత బట్టుకొని**

వెదకనేటికి నేయి వెన్న చేతఁ బట్టుకొని
మొదలఁ గలిగితేనే ముందరాఁగలుగుట
[7–272

**వెనకనుయ్యి తగరు ముందట**

తలఁప వెనకనుయ్యి తగరు ముందట (?)
దీనఁ
దొలఁగ నాకుఁ దెరువు దోఁప దేమిసేతు
[11–3–98

**వెన్నకు పండ్లు వచ్చినట్లు (?)**

వసగల తిరువేంకటగిరిపతి నా దేహపుఁ
బురి నీ
వసమై వెన్న(న్ను?)కుఁ బండ్లు వచ్చి
నట్లాయను
[11–3–6

**వెన్నకొద్దే నెయ్యి**

వేడుక శ్రీవెంకటేశ వెన్నకొద్దే నెయ్యీ
[14–200

**వెన్న చేతఁబట్టి నేయి వెదకనేల**

వెన్నచేతఁబట్టి నేయి వెదకఁగ నిఁక నేల
నిన్ను లోన నించుకొని నిజమేదో
యననేల
[9–124

**వెన్నతో పెట్టు**

వెన్నతోఁబెట్టిరి నీకు వేడుక కరితనము
చిన్ననాడె గొల్లెతలు చెప్పగనేల
[13–415

**వెన్నదీసిన చల్ల వేడు**

కన్నుల నొకతె నిన్ను కాఁతాళించి
తిట్టితేను
వెన్నెలరేకు నవ్వులు వెదచల్లేవు
నిన్నువంటి చేఁతలు నేఁడు మాకు నున్నవా
వెన్నదీసినట్టి చల్ల వేడ నెంతవారము
[14–131
['ఈలకూరకు ఉప్పడుగు' అనే
కోవలో మాట]

**వెన్నవేసిన వారిని రాత వెయ్యరాదు**

కన్ను సన్నలేఁటికి కడు సిగ్గునను నీ
మన్ననఁ గూడి యేమని మాటాడుదువో
వెన్న వేసినవారిని వెసరాత వెయ్యరాదు
అన్నిటా జాణఁజేసితినటు మీరవద్దురా
[13–58

వెన్న సన్నముగ నూరుట
మిన్ను నూయి చేఁతాటఁజేది
మెచ్చుమింగు నొక యోగి
వెన్న సన్నముగ నూరి వీఁగు నొక
యోగి
[6–125

వెన్నుకు పండ్లు వచ్చినట్లు (?)
పసగల తిరువేంకటగిరి పతి
నా దేహపుఁ బురి నీ
వసమై వెన్న(న్ను?)కుఁ బండ్లు
వచ్చిన యట్లాయ
[11–3-6

వెన్నుచూపిన పోల్కి వీపు వంగు
పంచేంద్రియములకుఁ బరఁగనోడితి నని
వెన్నుచూపిన పోల్కి వీఁపు వంగు
[సి. శ. 90

వెట్టిదెలిసి రోకలి వెస జుట్టుకొన్నట్టు
వెట్టిదెలిసి రోఁకలి వెసజుట్టుకొన్నట్టు
యిట్టిదీము భోగముల నెననేయు
[8–174

వెట్టిదెలిసి రోకలి వేతెచుట్టు
వెట్టివాఁడ వెట్టివాడ వినియుఁ
గనియుఁ మరి
వెట్టిదెలిసి రోఁకలి వేరె చుట్టెఁగాక
[8–6

వెట్టిదెలిసి వేదురు దవ్వ
వెట్టిదెలిసి వేఁదురు దవ్వేమునేము
ముట్టుఁబాల మంకువాడ మూలమా శరణు
[8–177

వెలలేక తెచ్చుకొన్న వెట్టివాఁడు
చెలఁగి నీవు కర్మము సేయించఁగా జేసేటి
వెలలేక తెచ్చుకొన్న వెట్టివాడను
[7–108

వెల సులభము ఫల మధికము
వెక్కసమగు నీ నామము వెల
సులభము ఫల మధికము
దిక్కై నన్నేలితివిఁక నవి తీరని
నా ధనమయ్యా [7–104

వెలిపించబోయి వెలిచినట్టు
వెలిపించబోయి మరి వెలిచినట్టయీ
జామ్మీ
నెటి నాకోడి యలుక నీతిగాదు సుమ్మీ
[15–26

వెట్టి చేరాయి
కావిరి వెట్టిచేరాయి కాఁపురమా
కావలసినట్లయ్యే కాఁపురమా [6–34

వెట్టిదెలిసి రోకలి చుట్టు
వెట్టిదెలిసి జగము వెస రోఁకలి చుట్టెను
వొట్టెదేవతల పరాలొగి నెందు కెక్కనీ
9–54

వెట్టివాని చేతి రాయి [6–157

## వే

వేడుకకు వెలలేదు
వేడుకకు వెలలేదు వెన్నెలకుఁ కటువోదు
ఆడ పీవే తనమాట కడ్డములేదు
[13–226

వేడుకకు వెలలేదు
దాడితో నెడతెగదు తనమీఁది తలపోఁత
వేడుకకు వెలలేదు విన్నవించరె
[17–117

వేదములు చదివేటి నోర
పరులమీది పదాలు పాడు
సరవితో వేదములు చదివేటి నోరను
పరులమీఁది పదాలు పాడేదా [9–167

వేదు విడువని కూడు
గాదెఁబోసిన కొలుచు కర్మి సంసారంబు
వేదు విడువని కూడు వెడమాయ బతుకు
[11–3–116

వేపమాను చేదుమానీనా
నీవె కాచుటగాక నేరుపు నాయందేది
చేవల వేఁపమాను చేఁదు మానీనా
[11–50

వేపమాను పాలువోసి పెంచినా చేదే
ఘారమైనవేఁపమాను పాలుపోసిపెంచినాను
తీరని చేఁదే కాక తియ్యనుండీనా
[5–190

వేపచేదు వండితేను వెసనేల బెల్లమవును
వేపచేఁదు వండితేను వెసనేల బెల్లమవును
పైపై బలిమిసేసే భ్రమయింతేకాక
[8–123

వేపమానికి చేదు సహజమే
వేపమానికిని చేఁదు విడువక వుండేది
యేపొద్దు సహజమే యెంతైనాను [8–71

వేము దియ్యనగు
పోసీ పోసీ వీరి వారి బుద్ధులైన వినెఁగా
అని వేముదియ్యనైతేనా దెవ్వారి మేలు
[15–105

వేమును చేదనుచు
ఘనముగ బుద్ధులు గఱపిన దేహికి
మును నోఁచిననోము ఫలంబె
నినుపు టెంకాయకు నీరు నించితిమా
వొనరవేమునఁ జేదునిచితిమా [5–275

## వై

వైకుంఠము అరచేత నిలచు
వడిగా శ్రీ వెంకటేశ్వర మీ శరణనఁగా
అడరి వైకుంఠము మా యరచేత నిలిచె
[8–12

## వ్ర

వ్రతముచెల్లిన వట్టికట్లు
ధృతిహీనులకు నెల్ల దిక్కాయి కాతువుగాక
వ్రతముచెల్లిన వింత వట్టగట్లా
[5–183

వేయిటిమీద జవ్వాదికొమ్ము
పాయముపేఁగని యిట్టె బడనివుందెనాపై
నీయడమాట మూటలేల యెత్తేవు
చాయల వేయిటిమీఁద జవ్వాదికొమ్మరీతి
ఆయముల సోకించే వవునయ్యా
[15–33

వేసరితే లేదు విచారించితే గద్దు
వేసరితేనే లేదు విచారించితేఁ గద్దు
మూసినదిదేకిలు ముంచి వివేకులకు
[9–239

వేసవి యెండలుండునా వేరె
వాన కాలానను
[1–4–59

వేసాలెల్ల గ్రాసాల కొఱకె
ఎఱుగుదుము మీ విద్యలెల్లను మేము
గరిమవేసాలల్ల గ్రాసాలకొఱకె
[సు. శ. 264

వేళ్ళపై నీళ్లుపోసినా కొనలకే
నేరుపుతో వేళ్ళపై నీళ్లాఁ బోసితేను
కూరిమి నాతనివెల్లాఁ గొనలకే కాదా
[17–533

## వ్రా

వ్రాలకు ముదిమీ లేదు
వక్కాణ ముదిమీ లేదు
వ్రాలకుముదిమీలేదు వక్కాణముదిమీలేదు
పాలించేటి విద్వాంసుల బుద్ధిలోని నేరుపు
[6–90

## శ

శతాపరాధములు సహస్రదండన
శతాపరాధములు సహస్రదండన లేదు
గతి నీవని వుండఁగ కావకుండరాదు
[5–326

# శి

శిరసుండ మోకాలికి సేసలు చల్లినయట్లు [14-171

శిరసుండగా మోకాల సేసవెట్టు
కమ్మి శిరసుండఁగా మోకాల సేస
వెట్టఁబోతే
సమ్మతి నిందరిలోన జాణౌనా జీవుఁడు [8-175

శిరసు ముడవబట్టి చిక్కు తియ్యగబట్టె [5-14

శిరసు వంచితే చేతలు మానునా
ఎరవు సేసుకొనేవు యిఁకానేలా
శిరసు నీవు వంచితే చేఁతలెల్లా మానునా [17-204

# స

సంత కూటమి
యింతుల మిద్దరమును యిరువంకలా
నుండఁగా
సంతకూటమా యను చక్కని నీమేను ]13-404

సంత తగరు
ఒడలిపై నీ చెమట వురువాడెకు చెలమ
జడియు నీతమకంబు సంత తగరు [12-75

సంత ముద్రకోలు
చందమైన నీ పాదము సంత ముద్ర
కోలాయ
యిందుకు నేనూ లోనై యిరవుకోవలెనా [13-185

సందైతే చావడి సంక పెట్టుకొనుట
చాయ సందైతే చంకబెట్టుకొన్న మాట
యీయెడ నీయందె వున్నదిఁక
నేఁటి మాటలు [15-272

సతి లేనివానికి జరిగినదే యాలు
పతిలేని వానికి జరిగినదే యాలు
కుత దీరుటకు రచ్చకుట్టమే యిల్లు [6-63

సదసచ్ఛాహమ్
పొదలుచుండేటి యీ జగము పొసఁగ
నీవు గావన వెఱతు
యిది విపరీతజ్ఞానము సదసచ్ఛాహం
బంటివి గాన [6-121

సముద్రము గడిచి ఇనుము తెచ్చినట్టు
కదిసి సముద్రము గడచి వోడలో
జిదిసి యినుము దెచ్చిన యట్లు [9-285

సముద్రము చొచ్చితే లోఁబడు
తెగి సముద్రము చొచ్చితే లోఁబడ
కుండునా
మొగి నింతుల మాటలు ముంచకుండునా [8-273

సముద్రములో వానలు
నన్నుఁ జూచేవారు లేరు నవ్వేటివారు లేరు
వన్నెల సముద్రములో వానలాయ బ్రతుకు [6-6

సరికిసరె బేసిగాదు
చనవు సేసుక నీవు సఁగులు చల్లితేను
ననుపు సేసుక నతఁడు నవ్వునవ్వెనవ్వేను
పెనచి సరికి సరి బేసి గాదు [15-110

సళుపుగోరి సొమ్ములు
సిరుల నవ్వు గందాలు చెమటల పన్నీరు
దొరక నేఁడు నీకు తొయ్యలివల్ల
సరసముఁబొంకనాలు సళుపుగోరి సొమ్ములు
నిరతి నాపెకుఁ గూడె నీవల్లను [14-58

## సా

సానఁబట్టిన వయసు సటలబెట్టు
పూవి పురాకృతములు పోనీక తిరిగీని
సానఁబట్టిన వయసు సటలఁ బెట్టేని
[9–194

సారెసారె చవిగొంటే
పంచదార మొగచాటు
వొక్కమాఁటె సారెసారె నొట్టుకొని
చవిగొంటే
మొక్కలానఁ బంచదార మొగచాటుగాదా
[13–241

## సు

సుఖము కలిగినను
గర్భము నిలువక మానునా
కలదివో సుఖము కలిగినను గర్భము
నిలువక మానునా
మలసి కామ్యకర్మములకుఁ జొచ్చిన
మగుడఁ బుట్టువులు మానునా
[6–22

సుమాళముమీది పాటు
సొలసి యాడెటిమాట
సుమాళము మీఁది పాట
పెంచుఁ గామినులకు పెట్టనికోటా
[17–526

## సూ

సూత్రేమణిగణా యివ
ఇదివో సుజ్ఞానము సూత్రేమణిగణా
యివ గాన
మదినితరమేలేదు మాయల యద్భావం
తద్భవతి
[6–1121

సూదుల మూటల సుఖములు
యేది దలంచిన నేకాలంబును
సూదుల మూఁటల సుఖము లివి
[11–3–15

సూదిపిరిది తాడు
పెనఁగి నీవాడా నీడాఁ బిలువకుమయ్య
నన్ను
తనిసి సూదిపిరిఁది తాడువంటివాఁడవు
[15–5

సూర్యునికాంతి ప్రతి సూర్యుడౌనా
నిన్నూ నన్నూ నెంచుకోని నేరమిగాక
పన్నిన సూర్యుని కాంతి ప్రతిసూర్యుడౌనా
[6–139

సూర్యునిఁ జూడ దీపాలు
నెలకొని యాతఁడన్నియునుఁ జేసినవాఁడె
తెలిసి సూర్యునిఁ జూడ దీపాలు వలెనా
[6–68

సూర్యునిదెస దుమ్ము చల్లిన తనపై పడు
దుష్టు సూర్యుని దెస దుమ్మెంత చల్లిన
దనపైన పడుఁగాక దానికేమి
[సీ. శ. 1–66

సూర్యోదయము రేతిరయ్యీనా
యీరీతి నిందరి చిత్తమేకమైనందుకు గురి
మేరతో సూర్యోదయము మించి
రేతిరయ్యీనా [7–233

## సే

సేసవెట్టి పెండ్లాడు
సేసవెట్టి పెండ్లాడి చేతికి లోనైన వేళ
వేసరుకొంటే నాదెస విన్నవించ వచ్చునా
[14–33

## సౌ

సొర్ణాంటంకము చెల్లినట్లు
యెన్నఁగ సొర్ణాంటంక మింతటాను జెల్లినట్లు
సన్నపుఁదోలు బిళ్లలకు సరిగాఁజెల్లునా
[6–170

## సొ

సోదించ నేటికి సొట్టులెంచ నేటికి
ఏది నీవు సేసినాను యిన్నియును
నియ్యకోతే
సోదించనేఁటికి యందు సొట్టలెంచ నేఁటికే
[5-322

## హ

హంస చేతి పాలు నీరు
యింసవిన్నియుఁదీరె నిందరుఁ
జుట్టములై రి
హంసచేతి పాలు నీరు నట్లాయ బ్రదుకు
[6-6

హవ్యము కుక్కల కిచ్చినట్లు
పుడమి దేవార్హమై పొలుచు హవ్యంబు
కడు మొక్కలమునఁ గుక్కల కిచ్చినట్లు
[ప. యో. వి. 3-258

హస్తిమశకాంతరము
ఆతనికి మీకును నంతరాంతరము
మతి నెన్నుచో హస్తిమశకాంతరంబు
[ప. యో. వి. 7-1186

## క్ష

క్షీరోదక న్యాయము
గరిమమై క్షీరోదక న్యాయమెసఁగ
నిరువురునుండి రనేకకాలంబు
[ప. యో. వి. 2-851

# పలుకుబళ్లు - పదప్రయోగాలు

# అ

**అంకిత బిరుదు**

అంకిత బిరుద శ్రీవేంకటాద్రి నివాస
ఓంకారరూప రామ పురు సత్యకామ
[6–220

**అంకు**

అంకులచేఁతలు వట్టి యాసలేల పెట్టేని
సంకె లేని కొయ్యకాఁడు జాజరకాఁడు
[13–134

**అంకు**

చిత్తములో మంకులు చేతు వెల్లా అంకులు
బత్తితో మమ్ము బలిమిఁ బట్టకువయ్య
[17–344

**అంకె కత్తె**

అగ్గలమై నీతోడి అంకెకత్తెనా నేను
వగ్గరినంకాఁ గలిగె తగులా నాకు
[17–295

**అంకెకాఁడు**

శంకనేలా నాతోడ నింత సేయ
అంకెకాఁడ వౌర శేషాద్రినాథా
[16–2–100

**అంకెకు వచ్చు**

అంకెకు రాకున్న వేళ నాఁడువారు
మగవానిఁ
గంకి సేసి కన్నచోటఁ గాకు సేతురు
[17–477

**అంకెకు వచ్చు**

చిత్తములో విజ్ఞానము శ్రీ వేంకటేశ నీవే
హత్తించి చూపినఁగాని యంకెకు రాదా
[8–275

**అంకెతో పాడు**

మోదపు బ్రహ్మాండాలు మోచే
వుదరముఁ బాడి
ఆదరానఁగంబు కంఠ మంకెతోఁ బాడి
[17–125

**అంకెలకు వచ్చు**

అందుకు నీ వెఱుంగక అంకెలకు
రాకుండితే
విందులు చెప్పి పిలిచీ వినవయ్య
[15–161

**అంకెల చూచు**

చెంతల శ్రీవేంకటేశ జీవుఁడనే మేడలోన
అంతర్యామివి నీవు అంకెలఁ జూచినను
[7–40

**అంకెలు చెల్లు**

లంకెల సుగ్రీవునికి లలిఁ బ్రధానివైతివి
అంకెలెల్లా నీకుఁ జెల్లె హనుమంతురాయ
[9–232

**అంగడి కెక్కు**

ముంగిట నొకఁడున్నాడు మూల
నున్నదాన నేను
అంగడికెక్కె వలపులవుఁగదవే
[17–350

**అంగడి చుట్టరికాలు**

ముంగిటనేనుండఁగాను మోహించిచెనకేవు
అంగడి చుట్టరికాలు అవియాల
[15–231

**అంగడి పడు**

ఆవల భయపడ్డవా రంగడిఁబడితే దొర
లోవ(వు?)ల విచారించి వూరడింతు
రంతలోనె
[8–70

**అంగడి వేయు**

అయ్యో ఆఁడుఁదనము అంగడి
వేయఁ దగున
యయ్యెడనేల బ్రియమైతే యింత
వచ్చి గలదా ?
[17–283

**అంగపు రతి**
అంగపురతులఁగూడి అలసి వుండెడివేళ
అంగనమోవి తీపులే యారగింపులు
[13–129

**అంగమచ్చము**
కంటిమిన్నాళ్ళకు గక్కన దొంగను
అంటినోరనదే అంగమచ్చము
[17–450

**అంగము**
అంగడికెల్లా నెక్కెను ఆ సుద్దులు
అంగన అందరు విన్నారా సుద్దులు
అంగమానా కాదుకోను ఆ సుద్దులు నీకు
అంగద లన్నియుఁ బాసెనా సుద్దులు
[14–94

**అంగరంగ గతి**
గమనచేష్టలేయంగ రంగ గతియట
తమిఁగల జీవుఁడే దాసుఁడటా
[6–82

**అంగలావ**
అరుదు గోహత్యలు సేయఁగ దూఁడ
లంగలావ
సరి ధర్మదేవతెట్టు సమ్మతించెనో
[11–1–133

**అంగవించు**
చెంగలించి నీవు రచ్చ సేయఁగానీతో వలిగె
అంగవించి వుండరాదా ఆ కింటాఁ గొంత
[13–106

**అంచ**
యెంచఁగ శ్రీవెంకటేశ యింపు
లెట్లాయ నీకు
అంచల మోవి గంటికి నందుకో
నీఁ గోవము [41–40

**అంచలఁ బరఁదుగొను (?)**
అంచలఁబరఁదు (?) గొనే యట్టి
సంసార మిదియు
అంచుమోచి తానెందు అణఁగుండెనో
[8–268

**అంచుముట్టు**
అంచుముట్టంగ జాజియంతలో శిరము
వంచిన శంభుడవ్వల నుండి నవ్వ
[ఉ. క. 365

**అంచుమోచు**
అంచుమోవ నొరఁగఁగ ఆనుకోనైతిన
నేను
నించిన కొండలు మోపనీయంతవారమా
[13–17

**అంచె పొందులు**
మంచముపై వాఁడె మనమిందరము
కొంచక వొక్కొక్క గురుతు సేయరే
యెంచఁగ శ్రీవెంకటేశునకు మనకు
నంచెఁ బొందులాయ నట్టేకని
[17–450

**అంజనగాఁడు**
చనవున జలధిలో సంపదింద్రునికిఁ జూపె
అనుసరివాఁడివో అంజనగాఁడు
[16–1–22

**అంటుపారు**
అంటఁబారి పట్టుకోరె అమ్మలాల యిదే
వెంటఁబార నీదు నన్ను వేదమాయ
తురుము
[11–3–56

**అంటి ముట్టి**
వంటిన శ్రీవెంకటేశ నను నీ కౌగిటఁగూడి
అంటిముట్టి నన్ను నెంత ఆదరించేవయ్యా
[13–161

**అంటిముట్టి వెదకు**
వంట వంటుకొనే విటమీఁద
నంటి ముట్టి వెదకితేనాతుమలోనున్నది
[6–222

**అంటి ముట్టు**
యింటికి వచ్చెనంటాను యియ్యకొన
వచ్చునా
అంటిముట్టాలేని సుద్దు లడుగకా
[17–507

**అంటుముట్టు**
ఆతలను అంటుముట్టనెడి భావనలెల్ల
బాతిపడి యెఱఁగనోపని వెలితే తనది
[6-136

**అంటు ముట్టు**
దంటనై నేఁజలపట్టి దగ్గర కుందాననా
అంటుముట్టు గలదాన నాడనుంటి నేను
[15-125

**అంటు ముట్టులు**
సరిలేని తమకాన జలకేళి సేసేవు
అరిది శ్రీవెంకటేశుఁ డంటే నంటా
గరగర కల నిన్నుఁ గలసెనాకఁ నెట్టి
అరయఁగ నంటుముట్టులవి దీరెఁగదవే
[15-57

**అంటువాయు**
గెంటకయే పొద్దును కేలు గేలుఁ గీలించుక
అంటువాయ వదివో ప్రహ్లాదవరదా
[11-20
అంటుదాయఁ జెమట సీరాడవా నీవు చి
ట్టంటు నీచేఁతలు నా మైనంట వలదా
[15-48

**అండ కాచు**
మెండుగాఁ బరకాంతల మీఁది తమి
వుట్టితేను
అండకాచందుకు భ్రమయకుండుచే బుద్ధి
[6-195

**అండు కాచు**
పొదిగి పాదాలు గుద్దే బొమ్మఁ
జూచి గోలయై
ఆదెవ్వతో వున్నదని అండు కాచీ
[16-2-93

**అండుకొను**
అండనుండుమని నన్ను నంత
వాలాయించకువే
అండుకొని మరుఁదేడ నాయమేసునో

**అంత** [=వరకు]
వెదకితి మాపునంత వేగించితి వేగునంత
యిదిగో విచ్చేసితివి యేడనుండో యీడకు
[15-226

**అంతకంత**
చింతలేల మాకును నీచేఁతలే చూచుకొంటా
అంతకంతే చాలుననే దది మేలుగాక
[17-369

**అంతను ఇంతను ఉండు**
చెంతల చేరిన వారిని చెక్కులు నొక్కేవు
అంత నింతానుండ వారి నాదరించేవు
[14-121

**అంతరాత్మకుఁడు**
ఆతుమనున్నాఁడు అంతరాత్మకుఁడు
ఆతుమ మరచిన నాతఁడు మరచును
[9-89

**అంతరుమాలు**
అంతరుమాలిన యట్టి అధములాల
పొంత సంతకూటమి పోరీ చూపుగాదా
[16-17

**అంతేసి వారలు**
అంతేసి వారల కటువలె నుండఁగ
వింతజీవులకు వివేకమెట్లొకో
[9-46

**అందగారి మాటలు**
అందగారి మాటలెల్ల నాడి నన్ను నమ్మించి
కందువకు తీసితివి గదవయ్యా
[17-114

**అందదుకు మాను**
కొందరు చుట్టాలు కొందరు వగనే
అందదుకు మానుటదియే నీపూజ
[9-31

**అందరిపెట్టు చెట్టు**
దక్కితి సారెసారెకుఁ దడవకువయ్య
మమ్ము
చిక్కితి నీవందరిపెట్టుఁ జెట్టువంటివాఁడవు
[15-5

అందా చెందా
అక్కరదీరచ నందాఁ జెందా
యెక్కడ నైనా నితఁడే
[11-2-12

అందిన పొందినవి
అందపు శ్రీవేంకటాద్రీశ అన్నిటా
నందిన పొందిన నెల్లా హరి నీ యనుమతే
[9-255

అందు
విందువంటి వినయాలు వేఁడివంటి జంకెనలు
అందుక రెండు నడపేవొనే నీవు
[13-40

అందు
మిక్కిలిరాళ్ళ కోవక మెత్తనైనందుగద్దలి
యెక్కువ వాఁడిచేనే యెద్దలు గలరుగా
[17-181

అందుమీఁదట
హరియందు మీఁదటను ఆయితమై యున్నాఁడదె
అరులనెల్లా గెలిచి అమరులఁ గావను
[8-274

అంబారాసులు
లంపటాలుసంపదలు లలినంబారాసులాయ
యింపుల ముంచి తలల కెత్తుకోరో
[8-170

అక్కిలి వొయ్యని మాటలు
అక్కిలి వొయ్యని మాటలాడి పేరుకొని తిద్ది
మక్కువ దలంచి మేనుమఱచు టెన్నండురా
[4-147

అక్కున పోయు
ఎంతవాఁడవయ్య నీవుయేమనిపొగడుదును
పొంతనే నీ మే లక్కునఁ బోసి చూపవచ్చును
[13-140

అక్కున బోయు
వట్టిదీమసము లేలే వనిత నీకు
గుట్టుతోడి నీ గుణ మక్కునఁ బోసి చూపేవా
[13-176

అగడుఁ గోరికలు
తగు నీ తత్వము తపఃఫల మొసఁగ
అగడుఁ గోరికల ఆస లిఁకేలా
[9-152

అగడు సేయు
పగటున నీతో పలుకక వుండితేను
అగడుసేసి యిట్టి అలిగితి వనవా
[15-162

అగపడు
జిగితో నేనేకతానఁ జేసేటి చేఁతల వేళ
అగపడితా నప్పు డద్దాలు వచ్చీనా
[14-46

అగవు
తగుఁదగు నీకు నాకుఁ దలవయ్యా
తగవు లగవులాయఁ దమకించకువే
[15-59

అగవూ తగవు
మృగరూపై గద్దెమీఁద మెఱసీ వాఁడదిగో
అగవూఁ దగవెఱిఁగి యహోబలేశుఁడు
[11-193

అగ్గమైన వాఁడు
వెగ్గళించి వీరివారివెంటనె పెట్టుక వచ్చి
అగ్గమైనవాఁడ నంటా నానవెట్టేవయ్యా
[17-585

అగ్గళిక
వెగ్గళించి ఆతనిపై వేసితివి చేయి నీ
అగ్గళిక వెల్లఁజెల్లె నాయఁగదె పనులు
[15-26

అగ్గిబాస
అడరి పుత్తమురాలి నగ్గిబాస గొన్నవాఁడు
నడిఁబెట్టి మేనమామఁ జంపినవాడు
[17-235

**అగ్గువ**
అనువై అట్లానైతి అగ్గువాయబో
[16-2-42

చనరపు సరసాలు చాలుమూల నడవఁగా
గుదిగొన్న నగవు లగ్గువ లాయను
[14-276

చేముట్టి నాతో నవ్వటి చేరి సరసమాడేవు
అమని తాలముగాఁగా నగ్గువాయ వలపు
[13-83

వేడఁజూచినా నీకు నేమి బాఁతి
ఆడనీడాఁ దిరుగఁగా నగ్గువాయ వలపు
[14-237

**అచ్చనలాడు**
సైరింపలేక అచ్చనలాడు తమిని
గూరిన చింతఁ గూర్కొనుచుండు తఱిని
[ప. యో. వి. 3-2055

**అచ్చము**
కచ్చుపెట్టి బంగారముకరఁగక వన్నెలేదు
అచ్చముగ వోలి నీకు అటువంటివాఁడవు
[13-8

**అచ్చలము**
నెచ్చెలింటికి రమ్మంటే నీవు నన్ను
ముట్టితివి
అచ్చలానఁగుబ్బు నేసేవదేమయ్యా
[14-232

నిచ్చలు సేవలుసేసి నేనే వేసరితి
అచ్చలానఁ దనకంటే అలసితిని
[14-234

ఇచ్చగించుకొంట గాళ యింపులేకలిగితేను
అచ్చలానఁ బెనఁగితే నది జాణతనమా
[15-246

**అచ్చి**
అక్కరతో నవ్వులెల్లా నవి మాకుం
దా మచ్చి
చిక్కి యెందుచొచ్చినాఁ జేరు నీ రుణము
[5-294

**అచ్చికము**
భువి నొక రాజును బొందుగఁ గొలిచిన
యివల నచ్చికం బెరఁగఁడట
[11-59

ఆ యాలు సోఁకిన పని కచ్చిక మేలా
చాయలు సన్నలు నేచవులు గాక
[14-75

**అచ్చి వచ్చు**
అచ్చి వచ్చిన చోటికి ఆ యాలు దాఁకించు
కొన్న
మచ్చికఁ గళలు రేఁగే మర్మము లౌను
[17-394

**అచ్చుగ కాచు**
యేపున శ్రీ వెంకటాద్రి నిటు నేను
నా గురుఁడు
చూపఁగాఁ గొలిచే నచ్చుగఁ గావవే
[6-73

**అచ్చుత**
అచ్చుత నామము అనంత నామము
ఇచ్చిన సంపద లిందఱికి
[5-8

**అచ్చుతుఁడు**
అచ్చుతుఁడవు పీ యచ్యుత పద మది
యిచ్చట శ్రీ వెంకటేశుఁడవు
[9-23

**అచ్చుపడు**
అచ్చుపడ నటువంటి హరి నిన్నుగొలిచి నీ
మెచ్చువడయఁగ లేని మేలేఁటి మేలు
[11-2-25

అచ్చుమోపు
ఇచ్చట శ్రీవేంకటేశ యిహమందే
పరమిచ్చి
అచ్చుమోపి యేలఁగా నే నన్నియుఁ
దెలిసితి [6-15

అచ్చుమోయు
ఏపున శ్రీ వెంకటేశ యిది వినేవో నేను
మూపున నీ యచ్చు మోచి ముందర
నిలచితిని [2-15

అచ్చువాయు
అలరి చెలి నీవద్ది కంపినదే ఆ వాహనము
వాలసి యచ్చువాసిన వురమే నీ పీఠము
[18-273

అచ్చు వాసుకొను
అచ్చువాసుకొన్న దానినట్టి నీవు గూడినట్టి
యచ్చల నన్నుఁ గూడితివేరా వోరి
[17-373

అచ్చు వేయు
జక్కవకు చాలమీఁద చందురల నించె
నంటా
చొక్కుచుఁ జెలులకేల చూపేవే నీవు
అక్కరలో నాకై తే అచ్చువేసియేలినాఁడు
[13-214

అటమటమగు
ఆసలబెట్టే పాయమే అటమటమే నట
సేసే సంసారమే జ్ఞానిఁ జేయునట
[7-25

అటమటము
ఎటువంటి దొరవైతి వేమయ్య నీవు
అటమటముల నీకు నాచారమేల
[16-2-91

అటమటములు
ఇటువలెనేవో సకలము యించుకగన
భావించిన
అటమటముల సంతోషము అసలు
సేయుటలు
[5-209

అటమటాలు
అటువంటి వాడువో హరిదాసుఁడు
అటమటాలు విడిచి నాతఁడే సుఖి
[5-309

అటమీఁద
అటమీఁది పనులకు హరినీవె కలవు
సటలైనా నిజమైనా జరపేము గాక
[10-248

అట్టలదరించు
ఆడిన నీ మాటలెల్ల అట్టలదరించీ నన్ను
కోదెకాఁడ నీకు నెంత కొలయైతినో
[17-230

అడచు
వద్దువద్దే మీఁదడవకురే మీరు వా
రిద్దరులోన నుండఁగ నేలే దోసము
[17-328

అడపము వెలది
వెనక నాయడపము వెలది మోవానితివి
అనువుగ నేఁగంటి నద్దములోన
[16-2-91

అడిచిపడు
బెదరి యెదుగురికిని భీతిఁబొందుచుఁ గడుఁ
జెదరంగఁ జూతువే చిలుకా
అదయులైన శత్రు లాఱుగురికిఁగాక
అడిచిపడుదువే నీవు చిలుకా
[5-50

అడిబండఁడు
చిడుముడి గొల్లెతల చీరలు దొంగిలినట్టి
అడిబండనికి నేటి యాచారమే
[15-102

అడిబరవు
అడిబరవుగ మాయ అందు నిండా
నించుకొని
యెడతాఁకె జీవుఁడనే యీ మరకాఁడు
[9-99

అడియాలము
ఇమళి సరసమాడ చన్నుల కస్తూరి పూత
అమరి నీ వురమున కడియాలమాయను
[13–132

అడియాలములు
అగపడ్డందుకు మేని అడియాలములుగ
[14–64

అడుగడుగుకు
యీ విభుఁడె కలసె నిఁక నేమిననక
ఆవటించు ముద మడుగడుగునకు
[14–6

అడువు
యీవలను శ్రీ వెంకటేశు శరణాగతుల
కావటించిన పుణ్య మడువుగాదు
[6–114

వదరుఁ బెదవులెండ వాదు లడుపఁగ నేల
అదన నావద్దనుంచే ఆదేరా నిన్నును
[17–186

అడ్డకట్టు
ఆ సముద్రములైన నడ్డకట్టైదవు
తలఁగా కిట్టె తలఁచితివేని
[అ. మ. క. 2394

అడ్డపావఁడు
నడ్డి ముక్కుతోడ వెట్టి నవ్వులు
నవ్విన వాఁడు
అడ్డపావఁడై యున్న ఆకుమీఁది వాఁడు
[4–43

అడ్డపాటు
ఆరీతి నతని భక్తులైన చనవరులకు
ఆరితేరి పుణ్యపాపా లడ్డపాటులేదు
[7–277

అడ్డపెట్టు
కట్టలక్క నెండలోఁ గమలంగ నడ్డ
పెట్టిన నయ్యెడ్డపెట్టు చాలించి
[వ. యో. వి. 4–1322

అడ్డమాడు
అమర శ్రీ వెంకటేశ అలమేల్మంగను
నేను
అమరిన రతి కడ్డ మాడమయ్య
[14–154

అడ్డాఁక
ఆసపడ్డ చూపులకు నడ్డాఁకలేల
[14–75

అడ్డాఁకు
యిరవై శ్రీవెంకటేశుఁ డిన్నిటా
మాకుఁ గలడు
అరయ దాసులము మా కడ్డాఁకే లేదు
[7–20

అడ్డాలు, దుడ్డాలు
వొడ్డినందుకెల్లా నాతడోపికతో నుండగాను
అడ్డాలు, దుడ్డాలు వచ్చే వప్పటి నీవు
[17–74

అతికీ నతుకదు
అకఁడే యెరుఁగును మముఁ బుట్టించిన
యంతరాత్మ యగు నీశ్వరుఁడు
అతికీ నతుకదు చిత్తశాంతి యిదె
ఆత్మవిహారం బిక నేదో
[11–147

అత్తల
అత్తల నిత్తల నీకుఆపె నేను నుండఁగాను
పొత్తుల నవ్వు నవ్వేవు పోపో నీవు
[15–271

అత్తవిత్తలసేయు
మత్తిల్లి తనతోడ మలసిన యాతని
నత్తవిత్తలసేసి నతఁడువో యితఁడు
[11–2–8

అత్తు
మఱి యే పురుషార్థము మావంకలేదు మీకు
అఱువడము మా కెంత అత్తువో నీవు
[8–59

**అత్తుగడ**
చిత్తము వచ్చినచోట సేవలెల్లా నీదేరు
అత్తుగడయితే మాట లనువు లేను
[18–295

**అదనఁ గాచుకొను**
వడిలము కోట వగవారు
అదనఁ గాచుకొందు రాఱుగురు
[5–61

**అదరంట పట్టు**
అచ్చట హిరణ్యు నదరంటఁ బట్టి
యిచ్చలఁ దొడపై నిడిచించి
[8–239

**అదవద చెందు**
ముదుకఁడై యిట్లు కాముక బుద్ధితోడ
నదవదఁజెందు యయాతి చందమున
[వ. యో. వి. 2–1142

**అదవదలగు**
అదరీ బెదరీ నంత నంత
అదవదలై మాయామృగము
[11–2–24

**అదిబిదుకు**
పొదిగేవు వొకవేళ పొరలేవు వొకవేళ
అదిబిదుకు వలపులవియాల
[15–226

**అద్దమ రేత్రి**
కదిసి యద్దమరేత్రికాడ నేఁడు
వుదయించెఁ గృష్ణుఁడు చంద్రోదయాన
నేఁడు
[10–179

**అద్దరిపాటు**
అద్దరిపాటు సేని ఆయములు ముట్టిని
[illegible]ద్దినగోళ్ళ ప్రసన్న తిరువెంగళప్పుడు
[16–2–29
ఏల తలవంచుకొనే రిద్దరుమ నన్నుఁజూచి
తాలిమి నద్దరిపాటు తగదు నావల్ల
[13–7

**అద్దుకొని వుండు**
వొద్ద నుండినట్టి నీడవుడివోనియట్టి నిద్ర
అద్దుకొని వుండుఁగాక అదియేల మానును
[10–24

**అద్దో**
అద్దో నాతో నీవు అలిగి యండు చేరిన
పొద్దుగాని పొద్దనక పొందులు సేసేవ
[13–30

**అద్దో !**
అద్దో ! మానవుగా అదేమే నీవు
గద్దించి నీవు చూచితే కాళ్ల వణకేనా
[17–194

**అనంతకోట్లు**
జ్ఞానము నీవో అజ్ఞానంబే బలువో
నీ నామంబులు అనంతకోట్లు
నిలుకడగాఁ గాను
[9–29

**అనలు గొనల కెక్కు**
చెనకితే వితఁడు పైఁజేయి చాఁచకలొల్లె
అనలుఁగొనల కెక్కేవ సేమె నీవూ
[14–291

**అనుము మినుమగు**
కననీ కననీ కనకదల చుట్టరికాలు
అనుమే మినుమైతే నదెవ్వరి మేలు
[15–105

**అద్దలించు**
పొద్దువొద్దు తనలోన భోగకాంక్ష
ఉండఁగాను
అద్దలించి కర్మమెల్ల నను చే పాషండము
[5–256

**అద్దిగో**
ముద్దుల మొగము వాఁడు ముత్తేల
నామము వాఁడు
అద్దిగో శంఖచక్రాల హస్తాల వాఁడు
[13–116

**అద్దుకొని మిగులు**

పొద్దువోదమటయును పొరిఁగూఁగుటయె
కాని
అద్దుకొని మిగులఁగ నందేమి లేదు
[7-37

**అనలుఁ గొనలు**

అక్కట మొదలొకటి అనలుఁ
గొనలు వేరు
యెక్కడని తగిలేది యేమి సేసేది
[7-13

**అనరుహాలు**

మునుప శ్రీపతికి మ్రొక్కిన చేతుల
అనరుహాలకు దండమనుట యెట్టు
[9-167

**అనుచరణ**

వుద్దండీఁడవు మాతో నూరకను చరణేల
[17-580

**అనుభవత**

ఎవ్వరికిఁ గలదురా యిటువంటి యనుభవత
యివ్వల నీవాకె వలెనిటు నోమవలదా
[15-151

**అనుభవన**

అనుభవనవలన మోహాంధకారము గలిగె
తనివిదీరమి వలన తలపోఁత గలిగె
[5-71

**అన్నమదము**

అన్నిటా నిష్టేకాని యగపడదు
అన్నమదమునఁ జిత్త మగపడదు
[10-120

**అన్నువ**

సన్నలనె యాసరేఁచి జంకెన బొమ్మలు
వంచి
అన్నువతోఁ గొసరీని యలమేలుమంగ
[13-21

**అన్నువట్టు**

యిది పుణ్య మిది పాప మెట్టని
తెలిసేమయ్య
అదన నన్నపు నామే యన్నువట్టైను
[10-253

**అపలాపించు**

యిపుడె శ్రీవెంకటేశ యిట్టె
ననుఁ గూడితివి
అపలాపించే నాన నట్టే మెత్తుఁగాక
[13-245

**అప్పఁడు**

అప్పఁడిదె శ్రీవెంకటాద్రిపతి నన్నుఁగూడె
దప్పివోఁబొరుగువారు తన్ననే పొగడరా
[17-283

**అప్పటి [అయిననూ అనే అర్థం]**

అప్పటి మానవు బీరాలదేమే నీవు
యిప్పుడేమి దప్పిపోయ నిశఁ జూడరాదా
[17-313

కొప్పు పువ్వులదె కందె గురుతు
చెమట చిందె
అప్పటి నాతో బొంకే వౌరా నీవు
[17-292

నెలపై శ్రీవెంకటేశ నిన్నుఁగూడె
తన్నుఁదానె
అలమిపైకొనవయ్య అప్పటిని నీవు
[17-298

**అప్పటిని**

యియ్యెడ సతులలోన నెమ్మెలుమెరనేసీకు
అయ్యజియ్య వెట్టినాను అప్పటిని మేలు
[14-44

**అప్పణ**

వమ్ములరాట్నము నిలువక గుండ్రలు
నిల్చునా
వమ్మి నీ యప్పణ లేక భవములుమానునా
[6-130

అప్పణ దెచ్చు
నీకడ నిన్నే కొలిచి నీ యప్పణదెచ్చి వాని
బైకొని చీఁపుటగాక బలిమారాచాజ్ఞతో
[7-209

అప్పణి
అప్పణిచ్చేనిదె నీకు ననుమానించకుమిఁక
చిప్పిల మోహించిన నీ చేతిలోని దానను
[14-88

అప్పణి ఇచ్చు
చెప్పఁగ నా పాలి దేవరా శ్రీవెంక
టేశుఁ డతఁడే
అప్పణిచ్చి మిము సమ్మతిసేయుచు నట
మముఁగావగ దానే కర్త
[7-60

అప్పన చేయు
నెచ్చెలులార నా నేర్పు లేమిటికి
నని చెలిఁ జెలులతో నప్పనచేసి
[శృం. మం. 217

అప్పనము
ఆవల నీ కర్మములు కప్పనము నత్తు
మయ్యా
ఆపటించి కామాదుల కాన మీరమయ్యా
[9-16

అప్పలప్పలను
అద్దపుం జెక్కులతోడ నప్పలప్ప లనినంత
గద్దించి యశోదమేను కౌగిలించు శిశువు
[4-7

అప్పసము
తప్పిన నీ సేవవలె గన్న నిధానమువలె
అప్పసమై నిలిచె బ్రహ్మానందము
[11-53

అప్పు దిద్దు
దిద్దరాదా అప్పేమైనఁ దీసుకొంటేఁ గనక
[15-4

అబకముంచినట్టి వేడి
ఆతల నబకముంచినట్టివేఁడి చెయ్యంటదు
జాతిదేహము మోఁచిన సహజ మింతే
[7-54

అబ్బిన కొలఁదులు
తలఁచి శ్రీవెంకటాద్రి దానేయవతారమందె
అలసంతోషమందరో అబ్బిన కొలఁదులు
[10-27

అమరకం బొసఁగు
అర్థముల్ ధేను సహస్రముల్గాను
అర్థితో భూసురుల కమరకం బొసఁగె
[సు. క. 106

అమ్మఁగారు
అంగమెల్లఁ జెమరించె నమ్మఁగారికి
అంగజరసములబ్బె నయ్యఁగారికి
[15-297

అమ్మవారు
అమ్మవారు నయ్యవారు నందనె
కూచున్నవారు
యమ్ముల నిద్దరూ జాణలేమందమే
[15-293

అయఁగారు
ఆపె నిను దిద్దుకొన నయఁగారుగా
మాపుదాఁకా నూరకున్న మత్తుఁడై
వుందుగా
[15-167

అయ్యవారు
అమ్మవారు నయ్యవారు నందనె
కూచున్నవారు
[15-293

అర
అరలోనఁ బవ్వళించుమనరే విభుని నేను
పొరిఁదూగు మంచానఁ బొరలేఁగాని
[17-493

అరగన్ను మొగుచు
అక్కరైన మోహముతో నరగన్ను
మొగిచినందు
కిక్కువంటితేఁ గోపించే నేమాయనె
[16-2-26

అరగొర
నిరతముగా నిఁక నిను నుతియింపుచు
అరగొరతని నిను నడిగే దేదో
[11-23

అరగొరలు
అడిగేనేననఁగానె అరగొరలెల్లఁ దేర్చె
కడమలు మాని నవ్వగదవె యిఁక
[15–280

అరచేతికి అందు
విందై యిహము వెనకకుఁ దీసీ
అందీ వైరాగ్య మరచేతికి
[8–46

అరచేతికి దొరకు
యిలపై శ్రీ వెంకటేశ్వర యిహపర
మలవడి దొరకెను అరచేతికిని
[8–118

అరచేతిది మోక్షము
శ్రీవైకుంఠుని దాసులమట
యరచేతిది మోక్షము మా కిదిపో
పావనగంగా జనకుని బంట్లము
పాపము లన్నిటఁ బాసితిమి
[9–82

అరచేతి దైవము
వింత వింత విభవాల వెంకటేశుఁడిదె మా
యంతరంగమున నుండే అరచేతిదైవము
[5–114

అరచేతి ధనము
పరగ నంతరంగాన పాఁతినట్టి ధనము
హరినామమిదియపో అరచేతి ధనము
[8–27

అరచేతి మాణికము
అంతనింత గొల్లెతల అరచేతి మాణికము
వంతమాడే కంసునిపాలి వజ్రము
[9–288

అరజాఱు
పయ్యెద యరజాఱఁ బాలిండ్లమీఁద
నొయ్యన హారంబు లుయ్యేలలూఁగ
[వ. యో. వి. 2–1167

అరత
హరివురముపై సొమ్ము అరతఁగట్టిన తాళి
సరిలేని దేవుని సంసార ఫలము
[14–84

అరదు
ఎవని నన్నుఁగాచు టేమియరదు నీకు
ననఘుఁడ పరమతత్త్వానంద
తిరువేంకటాధిప
[5–35

అరమరచు
అరసియాత్మఁ గనుటదియే విజ్ఞానభక్తి
అరమరచి చొక్కుటే ఆనందభక్తి
[7–235

అరమరపు
పరదేవుఁడ శ్రీవెంకట భూధరపతి
నీకే శరణనుచు
అరమరపులనేఁ జొక్కితి తనిసే
దది యిఁక నెన్నఁడొకో
[6–127

అరమరపు
కరఁగి కరఁగి కొంత కౌఁగిలించినకౌఁగిలి
అరమరపించి ఆయాలంటకుండీనా
[15–200

అరమఱచు
జంకెలబొమ్మల జరసేనని సతి
అంకెల నినుఁగని అరమఱచె
[15–188

అరమఱపులు
అరమఱపుల సుఖమందిన పిమ్మట
మొఱఁగకు మొఱఁగే మొయిలై పోవు
[11–44

అరలేక మ్రొక్కు
సురముని యేతెంచె-సుదతి పూజించె
అరలేక మ్రొక్కగా-నపుడు ద్రౌపదిని
[సు. శ–7

అరవాయ బ్రదుకు
విమల మూరితియైన వెంకట గిరిపతి
అమరఁజేరక యరవాయ బ్రదుకు
[5–153

అరవాయి గొను
అరిది యరవాయి గొనక
ట్లరగిలి యనవెలితిరేఫలనఁదగుఁ గృష్ణా
[రే. అ. 6

అరవిరిఁజేయు
నరహరి నిత్యానందము నినుఁదగ
నరవిరిఁజేయు సమారాధనము
[7–135

అరవెర మాటలు
దురిత పుణ్యత్రిదోష జ్వరము వట్టి
అరవెర మాటలాడీని
[5–203

అరసుకొను
వెనక మమ్మనవద్దు వెతలఁ బొరలవద్దు
అనుమానమెల్లఁ దీరె అరసుకోవమ్మా
[17–466

అరసుకోను
కరుణెల్లా నీ సొమ్ము కఠినచిత్తము నాది
నరుఁడఁగనక అట్టి యరసుకోను
[8–147

అరిగోరువెట్టు
అట్టి కర్మములకు నరిగోరు వెట్టేము
నట్టుకొట్టి (ట్టే?) జీవులకు నరకము
లేలయ్యా
[9–198

అరివెట్టి
అంచల నింద్రియముల కరివెట్టి పెట్టలేక
మంచి నీ పాదాలకు మొరవెట్టితి
[11–65

అరుహాలు
అయమ లెఱఁగనేము అరుహాలము
గామా
[13–18

అర్తము
ఆడినప్పటి మాటలో నర్తము నీవెరఁగవా
యాడకు వచ్చుండఁగాను యింతెరఁగవా

అర్ధనిక్షేపము
అనువొంద మీవార లర్ధనిక్షేప
మునిచిరి నాయొద్ద నున్నది నీకు
[ప. యో. ఏ. 8–407

అఱచేత నుండు
అచ్చట వీరి ప్రసాద మమృతపానములు
అచ్చమై తెలిసే వారి కఱచేత నున్నది
[5–304

అఱచేతివారు
రామ నేటివారమా రతిలోని వారము
ఆమీఁదటి పనులకు నఱచేతి వారమూ
[18–33

అఱచేతివి
ఆదైన చదువులు అఱచేతి వతనికి
మేదినిఁ దిరుగాడు మెట్లు వలెనా
[6–68

అఱమఱ
అఱమఱలేక యిచ్చకము లాడినఁ
జిత్తము వచ్చు భర్తతో
[శృం. శ. 55

అఱమఱపులు
ఎఱఁగరాదు మీగుట్టు యిట్టుండవలదా
అఱమఱపులే కంటి మవ్వల తెలియదు
[17–550

అఱిముఱి
అఱిముఱిఁ జూడబోతే నజ్ఞాని నేను
మఱఁగు చొచ్చితి మీకు మహిలో
నారాయణా
[8–127

అఱిముఱిఁదానె సాదు అందరికిఁ
జూడఁ జూడ
యెఱుకతో నేను వెట్టి నేమిసేతునమ్మా
[17–320

అఱిముఱిఁ దిరువెంకటాద్రీశు వీథుల
వొఱపుల మెఱయుదువో వో చక్రమా
[5–125

అఱిముఱి హనుమంతుఁ డట్టి బంటు
వెఱవులేని రఘువీరునికి బంటు
[10–278

తఱిలో వరుసవారు దగ్గర కాచుకుండఁగా
నఱిముఱిఁజేయవట్టే వంతే కాదా
[13–2

నా మాట విని యప్పు డాగోష్ఠి పూర్ణుఁ
డా మౌనిఁ జేరంగ నఱిముఱి వచ్చి
[ప. యో. వి. 8–1157

విఱిగిరి దానవ వీరులదే
అఱిముఱి దేవత లాడేరదే
[6–91

ఆఱువడము
మఱి యేపురుషార్థము మావంక లేదు మీకు
అఱువడము మాకెంత అత్తువో నీవు
[8–59

ఆఱవఱలగు
అఱవఱలై యఱుకట ను
క్కఱ యఱిముఱి యఱచు ననఁగ
నఱువుడు జోళ్ళ
[రే. ఱ. 56

ఆఱువుడు జోళ్లు
అఱవఱలై యఱుకట ను
క్కఱ యఱిముఱి యఱచుననఁగ
నఱువుడు జోళ్ళ
[రే. ఱ. 56

ఆలబలము
వెలినున్న చైతన్యవిధుల దొరలచేతి
యలబలముగాన మాహామేలు
[6–124

ఆలమట కలుగు
అన్నముతోడి రుచుల యలమటగలదాఁకా
పన్నిన సుజ్ఞానము పదిలము గాదు
[8–203

అలమటలు
దించక తిరిగే తిమ్మట లన్నియు
అంచలవెఱ్ఱుల అలమటలు
[8–137

అలమట పడు
వావిరిని దెఱఁగక వట్టియలమటఁబడి
జీవులేల బడలేరు చింత లిట్టే పాయరో
[6–94

అలమటఁ బెట్టు
తగవులు దిద్దించ తగ నలమటఁబెట్ట
తగులు ననేకబంధము లెల్లాను
[6–183

అలమట సేయు
ఆసపడ్డవారికి నలమటసేయకిఁక
[14–248

అలయింత వలపులు
పొలఁతి నాకేలే యీ పొందులు వీని
అలయింత వలపుల నలియుచును
[4–130

అలవోక
సొలసి సొలసి చూచే చూపులే వేడుకగాక
అలవోక లవియెల్లానాసరేఁచీనా
[14–115

అలికిపూసి కుడుపు
ఆరగించ వేలుపుల అలికిపూసి కుడిపి
కూరిమి శ్రీవెంకటాద్రి గోవిందుఁ డమ్మా
[6–165

అలిగించు ములిగించు
అలిగించు ములిగించు నంతలోనె
భ్రమయించు
కొలఁది సంసారపు గుణమిది
[10–223

అలుకదేరు
చలమునం బగవారు నైతము నొకవేళ
నలుకదేరేరట యంతకంచేనా
[4–139

**అలుకుడు సేయు**
అచ్చపు శ్రీవెంకటేశు నలమి కౌగిటఁబట్టి
కొచ్చి కూడేవేల అలుకుడు సేసేవే
[18–525

**అలుగు**
పలుకులే వాఁడైతే పట్టవచ్చునా మఱి
అలుగులైనా వారల నట్టుండుఁ గాక
[13–98

**అలుచు**
చూడఁజూడఁ గొత్తలాయ
చుట్టమొకఁడు లేఁడాయ
వీడుఁబట్టుఅలుచాయ వేడుకలుడివోయను
[5-128

**అలుగులను కిట్టి మించుట**
నట్టనడువనేనైనా ననల యలుగులను
కిట్టినా నిజము మించగెలిచేఁగా
[13–181

**అల్లారుముద్దు**
తగినట్టిందరితోడఁ దరితీపులేసేసు
వగకాఁడల్లారుముద్దు వానికేమె
[16–2–31

**అల్లిదామెర**
తల్లివె మాకెల్ల నీవు తగునీకు చెలులము
అల్లిదామెరలై నీ వాతని జొక్కించను
[13–66

**అల్లిబిల్లి**
బిల్లుఁడుఁ లలమేల్మంగపతి శ్రీవెంకటేశుఁడు
అల్లిబిల్లై యున్నాఁడమ్మ యశోదమ్మా
[10–161

**అల్లిబిల్లి యగు**
తనువాయ్యని విరిపాదము మీఁద వైచి
పినతండ్రి తా నల్లిబిల్లియై యుండి
[అ. మ. క. 2258

**అల్లిరము లారగించు**
అన్నిచోట్లానుండి అల్లిరము లారగించ
వెన్నుఁడవై వేడుకతో విచ్చేసినట్లు
[9–144

**అల్లెఁడు నాలుక**
నారవంటిదే నల్లెఁడు నాలుక
తీరవు రుచులివె తెప్పల కొలఁది
[9–40

**అవలయివలచేయు**
తివిరిజలధిదాటి దీపించి లంకయెల్లా
అవలయివల సేసె హనుమంతుఁడు
[6–207

**అవసరము**
ఏమి భాగ్యముననో యిటు విచ్చేసితి గాక
వోమి నీ యవసరము వొకరికి నబ్బునా
[13–22

చవులు సేసుక నీవు సారెసారెకు
అవసరములతోడ నారగించవయ్యా
[14–166

**అవసరము ఇచ్చు**
చిన్నిలేఁత సిగ్గులను శిరసెల వంచేవు
వన్నెల నేకతాన కవసరమీరాదా
[14–20

**అవసరములు చెప్పు**
సంగతిగా నాపె యవసరములు చెప్పఁగాను
అంగీకరించి యట్టె ఆదరించవయ్యా
[13–110

**అవిసరి (?)**
అతఁడు సేసే చేఁతకవిసరి దాఁకితేను
యీతల నేనిందరిలోనిది వెంగెమాడుటా
[15–286

**అవుఁగాదను**
అడ్డము చెప్పఁగరాదు అవుఁగాదనఁగరాదు
వొడ్డిన దనుభవించే దోపిక జీవు లది
[7–256

**అవుగాములు**
అచ్చపు నీకతమున నవుఁగాములెంచఁగద్దు
వచ్చిగా యేమూర్తినైనా భావించగలదు
[7–160

అవ్వల
ఎవ్వరింత సరి నీకు నేమిటికిని
యివ్వలను నవ్వలను నిద్దరికె తగును
[15–290

అసదు
అతను సంపదకంటె నసదా చెలిరూపు
[4–7

అసలు
కసరెక్కఁగద దీని కస్తూరిచెమట
అసలుఁ గుంకుమతోడ నలరీని మేన
[4–13

అసము
అసముననండ వారు అందాలు నేసేమంటే
విసికితే పసురై విప్పిరేఁగఁ జొచ్చును
[13–19

కొసరి యశోదానంద గోపులకుఁ
బుత్రోత్సవ
మసమున నిచ్చిమించె నన్నిటా
మేలాయను
[8–161

అసము ఇచ్చు
ఎంత గట్టువాయతన మిదేమే వీఁడు
అంతకంత కేమన్నా నసమీఁదే వీఁడు
[17–182

అసముదించు
యిసుక లెక్కవెట్టితే నెంతై నాగలదు
అసము దించని పుణ్యా లటువంటివి
[9–279

పొసఁగ బాదరసముఁ బోలిన నా మనసు
అసముదించక సదా అల్లాడీఁగాన
[7–161

అసము దిగు
యెసగి శ్రీవెంకటేశ యింతలో
నన్నుఁ గూడితి
అసము దిగితేఁ గనక కప్పుడనరాదా
[17–234

అసొదలు
తొయ్యలి నిన్నొకమాటు తొంగిచూచె
నేమంటివి
యియ్యెడకుఁ దానెవచ్చె నేమంటివి
పయ్యదజారఁగ నిల్చె భ్రమియించ
నేమంటివి
అయ్య అసొదలు వెట్టె నందు కేమంటివి
[14–12

అసురుసురు
వసముగాని పనివడిఁ దలకెత్తుక
అసురుసురు గానిదది సుఖము
[9–256

అహోబలము
పూని యహోబలమునఁ బొంచి
శ్రీ వెంకటేశుఁడ
అనకమైరెంటాఁ బెండ్లెయంటెఁగా
మీ వలపు [14–141

అక్షంతలు
సుదతి నీకు నొసఁగే సోబనపక్షంతలు
అదన నీవు మీఁజేత నందుకొంటివి
[14–19

## ఆ

ఆందోళము
ఆతుమలోకరిమీఁది ఆందోళమే వలె
చేతికిలోఁగాకుంటేను చింతించవలె
[8–228

ఆఁక
చీఁకటివైరి యతఁడు చెలియమనసులోని
చీఁకటి వైరివి నీవు చేచేతనే
ఆఁక జక్కవలఁగూర్చు నతఁడు
నీ వీడనైతే
కాఁక చనుజక్కవల గలపఁగ వలదా
[15–41

ఆఁకలు సేయు
ఆఁకలుసేయక నీకు నట్టి నే లోనై తిఁగాక
పూఁకొననైన రతికి నుద్యోగము పుట్టునా
[17–59

ఆకడిమోము
ఆకడిమోమైతేనే యీకడిమోవ కాకగదా
[15–49

కంటే నిందు వచ్చే నాకడిమోమైతే రావు
[17–173

ఆకడి యీకడి కర్మాలు
చేకొని యాతనిరూపు సేవించినఁ జాలు
ఆకడి యీకడి కర్మా లాకఁదెరుఁగు
[11–116

ఆకతాలు
పట్టి యాకతాలు చెప్పి వద్దికి దగ్గరే విడె
ఆట్టె వుండరాదా అన్నినయ్యా గాని
[15–242

ఆకలొత్తు
నీకు వలచిన వలపు లాకలొత్తె నా మతిని
వాసన నేఁ జెప్పఁజాలరా వెంకటేశ
లోకమెల్లా నెరిఁగినదే
[13–223–23

ఆకాశ నది
ఆకాశమువంటి మేన నమరేమూర్తివిగాన
ఆకాశ నదియే నీకు నభిషేకము
[7–46

ఆకాశపాతాళము
ఆకాశపాతాళమాయెఁ గోమలి నడుము
పైకుంతవతి పొందుపడిఁ దెలుపుకొలకు
[4–100

ఆకాశపాతాళ మరుదైనకూటంబు
లోక రంజకంబు తమలోని సమ్మతము
[11–3–116

ఆకాసము మోయు
రాకాసులనెల్లా గొట్టి రావణుని భంగపెట్టి
ఆకాసము మోచె నదే హనుమంతుఁడు
[8–143

ఆకునలములుఁ దిను
కలకాలమెల్లను గానలో నాకు
నలములుఁ దిని తిని
యలయ నేమిటికి
[వ. యో. వి. 2–256

ఆకుమేలువాఁడు
మొగము చూచినదాన ముంచినే
రా వెంచేనా
జగిఁదాను చెప్పినట్టు నేనేఁగాక
తగని సిగ్గులచే వేలో నాకు మేలువాఁడు
అగపడీ రమ్మనవే అల్లనాఁటి వలపు.
[13–99

ఆఁగిచ్చు
నగవులు మానెఁడైతే ననువులడ్డెఁదేళాయ
నిగిడె నన్నిచోట్లా నీ జేరము
అగడుగానాఁగిచ్చి అంగనలకెల్లాను
జిగివడ్డిగొంటివి సిగ్గులెల్లా నీవు
[13–107

ఆఁగు
కౌఁగిటఁగూడిన వారు కడమవెట్టురువా
పీఁగక పెనఁగితేనే వేడుకగాక
ఆఁగెను నిన్నురముపై నట్టె శ్రీ వెంక
టేశుఁడు
వేఁగా తీగెకుఁగాయ వినోదమేకాక
[13–81

ఆచమనాలు రచించు
అవ్వల నెవ్వని కేశవాది నామములే
రవ్వగా నాచమనాలు రచియింతురా
[9–69

ఆటదానితనము
పోపీ పూరకుండవే యే పొద్దుదాఁకఁ
గెలసేవు
దానికేమి నీయాటదానితన మించుకా
[7–264

ఆటలో పతిమ
ఎవ్వరివాఁడో యెఱుఁగరాదు
అవ్వలివ్వలి జీవుఁ డాటలో పతిమే
[5–297

**ఆటలో బ్రాహ్మణుఁడు**
అన్నికర్మములుఁజేసి ఆటలో
బ్రాహ్మణుఁడ నైతి
నన్నివేదముల నేటి యంగడివీధి
[6-6

**ఆటవాఁడు**
పాటి నా కర్మమే క్రియాభాషాంగము
ఆటవాఁడు నింతే నేను అవధారు దేవ
[6-150

**ఆడిక**
యేడో వున్న శ్రీ వెంకటేశుఁడే
యింటికి వచ్చె
ఆడికో వాడికో అంగన నీకు
[14-1

**ఆడికఁబడు**
అన్నిటా నిందటి చేతి ఆడికఁబడుదుగాక
సన్నలఁజాయల మాతో చలమేలా
[17-268

**ఆడినదే మాట**
ఆడినదేమాట అంగనలు పంతమూన
[14-205

**ఆఁడు సొమ్ములు**
మేరతో ఆఁడుసొమ్ములు నీ మెడఁ
బెట్టుకొని వచ్చి
సారెఁ గౌఁగలించఁగా బోచలమెక్కీ
[13-238

**ఆడుకోలు**
యీడుకుఁగా మాతోను యింత సేయఁ
బనిలేదు
ఆడుకోలు గలిగితే ననరాదా
[15-193

గోడగడుగఁగఁబోతేఁ గొనదాఁకా రొంపే
ఆడుకోలు తర్కవాదా లటువంటివే
[9-279

యీడనె శ్రీవెంకటేశయెనసినిన్నిదెయీపె
ఆడుకోలు చెల్లించె నందు మీదను
[17-19

**ఆడుకోలు మాటలు**
అనుగు శ్రీవెంకటేశ ఆడుకోలుమాటలేవో
తనివి నిట్టె పొగడఁదగవా యీవేళను
[17-525

ఆడుకోలుమాటలు ఆయములుగరఁగించు
యీడైన వయసులు యేఁకరింపించు
[18-250

**ఆడుమన్నటువలె నాడు**
నీడయపోలె నన్నిట వశుం డగుచు
నాడుమన్నటువలె నాడుచునుండు
[వ. యో. వి. 3-877

**ఆణికాఁడు**
ఔనయ్యా మేలెరిఁగిన ఆణికాఁడవు
తానకమైన నీ దొరతనమెల్లా గంటిమి
[16-2-98

**ఆతల**
పాతకములెల్లాఁబోనుబహుదానములొసఁగి
ఆతల నొడులఁబోయి అడిగేము నేము
[8-177

**ఆతలి**
ఆతలి మోమైవుండఁగా నట్టే చేతులు
చాఁచితే
చేతులనే సన్నసేసి చెనకుదువు
[13-154

**ఆతలీతలి సుద్దులు**
ఈతఁడే ద్రిష్టవరము లియ్యఁగాఁగాఁక
ఆతలీతలి సుద్దులవి నమ్మఁగలమా
[10-111

**ఆతుమ**
అంగనకిట్టెకా ఆతుమెల్లజల్లనాకు
సంగతిగా రతిగూడి చనవియ్యఁగా
[17-129

కాతరించి తిట్టఁగానె కౌఁగిట బిగించితివి
ఆతుమగా మాటలాడి ఆదరించవయ్యా
[13-190

ఆతుర బంధుగుఁడు
ఆతురబంధుగుఁడవు హరినారాయణకృష్ణ
మా తలఁపెఱఁగి నీవే మన్నింతి విపుడు
[7-43

ఆదట
అదట దయదలఁచి యాదరించినంతేచాలు
పోదించి యాతనినున్ జోలిఁ బెట్టఁజాలను
[13-5

ఆదికి ఆది
ఆదికి నాది హరియొకఁడే
పాదుగఁ బుట్టెడి భవములె వేరు
[9-253

ఆదిగొను
ఆదిగొని వెదకితే నట్టె నాలిక కొన
వేదమై నిలిచినాఁడు వీఁడె వో హరి
[8-57

పాదములు పట్టుకొంటి వంకములు
నీ కిచ్చితి
ఆదిగొనవే నవ్వితి నప్పుడప్పుడే
[14-145

శ్రీదేవు హరినాశ్రిత పారిజాతుని
ఆదిగొని శరణంటి మన్యమునే మొల్లము
[10-87

ఆధరువు బొమ్మ
వెలపై నీలోనివాఁడ నీవే నేనేదునా
పొలవి నీయాధరువు బొమ్మ నింతే కాక
[6-139

ఆనంద చింత
అంగములో వెదకేటి ఆనంద చింత
నింగివలెఁ బొడచూపే నిర్మల చింత
[10-48

ఆనక
నూనెగొలచే కుంచము నునుపెక్క
మీఁద మీఁద
ఆనకమైదిగువారీనాయ నాచునయ్యా
[13-108

ఆనకమగు
ఆనకమై నవ్వవేమె అంగన నీ నగవులు
పూనిన కుత్తికెలోన పుక్కిపోవు జామీౖ
[15-26

ఆనలువెట్టు
ఔనయ్య జాణఁడవు ప్రహ్లాదవరదా
ఆనలు వెట్టకుము ప్రహ్లాదవరదా
[11-202

ఆనవాల పుట్టి
ఆనవాలపుట్టి అడుకులపుట్టి
పానకపు టుట్టి బలిమినే
[8-149

ఆనవెటు
ఆనవెట్టఁగా విచ్చేసేనమ్మ పాదాలమీఁద నే
కానీ కానీలే యెక్కడికో నీవు
[12-27

ఆనాజ్ఞ
అర్థంబు దేహంబు నాచార్య సొమ్మని
యానాజ్ఞ దప్పక యాస్థగలిగి
[సి. ర. 93

తలవరులు ముగ్గురు తగువాదులేబై యారు
సొలసి ఆనాజ్ఞకిందుఁ జొచ్చేదయ్యా
[9-175

దీపనమెక్కుడు నేసు దేహములఁ
గొందరికి
శ్రీపతి ఆనాజ్ఞ లివి చెల్లీ లోకానను
[9-117

జీవుఁడేఁటి వాఁడిందు శ్రీపతి యానాజ్ఞగాక
భావించఁ బాప పుణ్యాలు పనిలేదు మాకు
[9-187

అనిపట్టు
అనిపట్టినేఁ బాపపుణ్యములు
అనుభవించవలె నన్నపుడు
మానుపనొల్లఁడు తాఁబెరరేఁచును
మతి కనుకూలం బితఁడు
[9–17

అనుక
అనుక భాష్యకారులు అట్టైమీరుఁ
జేయరాదా
మానక విన్నపము మా మనవి చనవులు
[8–267

అనుకొను
అనుకున్నది ముదిమి అట్టైజారె శాంతము
నేనెంత విఱ్ఱవీఁగినా నిందేదేమీ
[6–176

జ్ఞానముతో మేలుకొని సంసారినైన వేళ
అనుకొని యెందుండి అంటుకొనె నయ్యా
[9–174

నానాభరణాలువెట్టి నమ్మిన దాసులనెల్ల
అనుకొని రక్షించఁ బ్రత్యక్షసింహము
[10–146

నే నిన్నిటా సిగ్గువడి నీ మరుగుచొచ్చితిని
అనుకొని శ్రీవేంకటాధిపుఁడు కావవే
[8–74

అపసోపము
చూవరే నాయకుని సుదతికి మేనెల్ల
అపసోపము రేఁగె నద్దిరా చెలికి
[4–35

అపసోపాలు
కోపమేమిసేయునె గురియైయీవిరహము
అపసోపాలె రేఁచి అలయించగాను
[16–2–12

అపోశనించు
నీరధులాపోశనించిన యతఁడు
కారించి యరకాలఁ గను చూపి నతఁడు
[వ. యో. వి. 2–122

ఆమంచు (?)
ముసిముసి నవ్వుల ముంగారు ముంపులు
వసివాడుఁ జెమట వానలు
ముసుఁగల సిగ్గుల మూడామంచులు
కుసుమై వలపులు కురిసే జెలియా
[15–230

ఆమనిచేల పచ్చలగు
ఏమిసేయువార మింకను
ఆమనిచేల పచ్చలాయ బ్రదుకు
[5–153

ఆమని భోగము
నీ మర్మమెట్టాఁగెనో నెలత నీ రతులకు
వేమాడుఁ బైకొనుఁగాని వేసారదు
నేమపు శ్రీవేంకటేశ నీ వెంత
చొక్కించితివో
ఆమనిభోగమె కాని అలయ కెరగదు
[17–83

ఆముకొను
ఆముకొన్న తాళ్ళపాకన్నమాచార్యుల
వేమరు మెచ్చిన శ్రీవేంకటనిలయ
[6–24

కామితఫల శక్తుఁడు ఘనమహిమ
యుక్తుఁడు
ఆముకొన్న లోకరక్షణ సక్తుఁడు
[10–168

కాముని గన్నతండ్రివి కడుఁ
జక్కఁదనమున
ఆముకొన్నయట్టి చక్రాయుధుఁడవు
[8–202

నేమమున లోభించితిని మంత్ర
మన్న్యుల కియ్య
ఆముకొని మోహించితి హరి నీరూపునకు
[6–215

రాముని మెప్పించి మధ్యరాతిరి
సంజీవిదెచ్చి
ఆముకొని యున్నాఁడు హనుమంతుఁడు
[8–143

సేమముతో భూపతైన శ్రీవేంకటేశుఁడు
మాకు
ఆముకొని వుండఁగా మాయంత వారు వేరి
[8-34

**ఆయ** [అయ్యకు రూపాంతరం]
ఆ ముద్దులేల తడవే వాయలేవయ్య
[15-154

**ఆయఁబోయ**
యెఱఁగక పుట్టితివి యిన్ని
యోనులందు దొల్లి
తటీ పీఁటికాయఁ బోయ దానికేమి
[9-42

**ఆయపుఁగర్మము**
కాయములోపలి నిన్ను గవిమని కొలువక
ఆయపుఁ గర్మమె బ్రహ్మమని వుంటిని
[7-176

**ఆయము**
ఆపపడినట్టివాఁడు ఆయములె అంటుగాని
వోపరించి గుట్టుతోడ నూరకుండఁడు
[17-145

**ఆయమంటు**
ఆయమంటి వెతకితే నాతుమలోనాలేవు
కాయముతో వెంటవెంట కర్మమే మిగిలెను
[10-221

**ఆయములంటు**
కాయపు మదములు తప్పఁగ గప్పఁగ
ఆయములంటే వదె మాయ
[8-118

**ఆయము వొడుచు**
అరుదైవ యానల ఆయము వొడిచితేనే
ఆరని యాకంతగుండా నందవచ్చుఁజూడి
[9-110

**ఆయ మెఱుఁగు**
ఆయమెఱిఁగితేఁ జాలు నాయుష్యము
గరవా
కాయపు టూపిరిలోనే గవి వున్నది
[6-7

**ఆయాలు దాఁకు**
అతివల చూపులే ఆయాలు దాఁకేఁ జుండి
జితమైన పులకలఁ జిల్లులేఁ జుండి
[5-319

అలుగులపైఁబడితే నాయాలుదాఁకకుండు నా
కలికి సఖులచూపు వేఁడకుండునా
[8-273

**ఆయాలు మోవనాడు**
పాయక నేఁజేసినట్టి పాపము లెంచుకొనక
ఆయాలు మోవనాడితి నదివో నిన్ను
[8-192

**ఆయిత్తము**
అల్లదె సీరమణి ఆయిత్తమై వున్నది
వెల్లిగ జాజవాడఁ బిలిచీఁ బోవయ్యా
[17-172

**ఆఁరఁగపండు**
అరుదై తూరుపుఁగొండ నారఁగఁ
బండిన పంటు
యిరవై శ్రీవెంకటేశు నింటిలోని వంట
[11-47

**ఆరంగూరు**
ఆరంగాఁగిన పాలన
నారంగూరెనన రేఫలయ్యెను గృష్ణా
[రే. అ. 7

**ఆరజము**
ఆరజాన నాపె నీకు ఆకుమడి చిచ్చి యిచ్చి
యారసానఁ గోపగించె నేఁటికేగాని
[17-205

**ఆరతులెత్తు**
ఎత్తరే ఆరతులు యియ్యరే కానుకలు
యిత్తల నేఁగి వచ్చిని యిందిరానాథుఁడు
[10-31

**ఆరిచితీరుచు**
అగపడి యెవ్వరైనా నారిచి తీరిచేమంటే
[13-19

**ఆరితేరు**
అదన శ్రీవెంకటేశ ఆరితేరినట్టి నన్ను
వదలకు రక్షించుకో వన్నెగా సర్వేశ్వరా
[6-36

క్షీరాబ్ధిశాయి నిట్టి సేవింపుచు నున్నవాఁడు
ఆరితేరి తాళ్ళపాక అన్నమయ్య
[6-100

**ఆరుపులు నూరుపులు**
ఆరుపుల నూరుపుల నందరిఁబారఁగఁదోలె
ఔరా సంజీవికొండ హనుమంతుఁడు
[9-13

**ఆరు మతాలవాఁడగు**
వా డిక నారుమతాలవాఁడై తిరుగుకంటే
యీడనే శ్రీపతివారై యీడేరరో
[9-279

**ఆరుమూరు సేయు**
ఆరుమూరు సేసి విద్యలందరికేఁ బారఁజల్లి
పారితెంచి వోలలాడెఁ బాలవెల్లి
[12-48

**ఆరెఁదేరు**
చేరినన్ను నిటుగూడె శ్రీవెంకటేశ్వరుఁడు
ఆరెఁదేరెఁ బిలువవే ఆతని మాయింటికి
[17-161

**ఆర్చు తీర్చు**
ఇప్పుడా గిన్నెయ యీపాటి యనుచుఁ
జెప్పిననేమి యార్చెదవా తీర్చెదవా
[వ. యో. వి. 4-1280

**ఆర్పులు బొబ్బలు**
ఆర్పులు బొబ్బలు నవె వినుఁడు
యేర్పడ నసురల నిటువలె గెలిచే
[6-108

**ఆవగింజంత**
నీవు గట్టించు మన్నియల సాలముల
కావగింజంతకు నవి యీడురావు
[వ. యో. వి. 7-1306

**ఆవటించు**
నీవల్లనేకాదా నే మిద్దర మొక్కపైతి
మావటించి యిఁకఁ బాయమట్టికా నీవేకా
[17-311

**ఆశకుఁడు**
అలరి నీవై తేను ఆశకుఁడవూఁ గావు
నెలవైన నీ సుద్దులు నీకె తెలుసు
[16-1-41

ఏమి సేయఁగల యెంతాశకుఁడను
తామసపు మనసు తనియదు నాకు
[9-40

**ఆశ్చరియము**
గోవింద హరిగోవింద గునిసి యాడుదం
బిటు రావో
ఆవటించి మనమెట్టు గడచెదము
ఆశ్చరియం బిది హరిమాయా
[8-109

**ఆసగించు**
ఆడియాస చూపులకు నాసగించితిఁ గాని
వెడమాయలని లోను వెదకలేనైతి
[5-30

నేనె యనఁగనేల నీ మనసూ నెరఁగదా
ఆసపెట్టి చెప్పేఁజూమ్మీ ఆసగించు నేనూ
[16-2-76

**ఆసచేయు**
పంకజములోని యింతిం జంకంబెట్టి
యంతఁబోక
అంకులచేతుల వారి కాస చేసేవాఁడు
[4-156

**ఆసపాటు**
వేసరకుమీ జీవుఁడా వెదకివెదకి దైవమును
ఆసపాటుగా హరియున్నాఁ డిదె
అందుకుఁ బ్రహ్మాదుఁడు సాక్షి
[6-41

**ఆసపెట్టు మోసపెట్టు**
ఆసపెట్టు మోసపెట్టు నంతలోనె వాసపెట్టు
గాసిల నీ నిరులకుఁ గలదది
[10-223

ఆసరేఁచు
సరి నిన్న భుజియించి చాలునన్న
యన్నామే
అరిది నేఁడప్పటిని నాసరేఁచీని
[9–63

ఆసలాసలు
నేసవెట్టినట్టివాఁడు చేరి కౌగిలించుఁగాక
ఆసలాసలె లేచి అట్టెవుడీనా
[17–98

ఆసలాసలఁ దిప్పు
అంచెల నీ చిత్తమేకా ఆసలాసలనుఁ దిప్పి
చంచుల నాకే పొద్దు చనవరియయ్యెది
[8–288

ఆసలుబ్బు
తోరమైన ఆసలుబ్బితోవ గానిపించదాయ
కోరి రాకపోకచేత కొల్లఁబోయఁ గాలము
[5–128

ఆసలు మెడఁగట్టుకొను
ఆసలు మెడఁగట్టుక అన్నియుఁజదివినాను
దోసములెల్లా మాని దొరనయ్యేనా
[8–250

ఆసా బాసా
దాసులపాలిటి నిధానమై వున్నాఁ డదిగో
ఆసా బాసావితఁడే అహోబలేశుఁడు
[11–193

ఆసాసలు
అమరని సరసాలు ఆసాసలై యుండు
[17–14

ఆసోదము
కాయము నొక్కతెమీఁద కనుచూ
పొక్కతెపై
ఆయనాయనెంత నీకు ఆసోదము
[14–38

కూడిన నీకూటములే గురుతులు సేతువుగాక
యాడనే మా యాసోదా లేమున్నవి
[14–155

నవ్వుతా నేనుండఁగానె నంటునగిలిగించేవు
అవ్వల నీ కింకా నెంత ఆసోదమోయి
[15–225

ఆసోదకత్తె
వాసితోడ సేవలు సేయంగా
ఆ సోదకత్తె నీయందువుగా
[3–126

ఆసోదకాఁడు
ఆసోదకాఁడవో అన్నిటా జాణవో
నాసితోనే నుండితేను వలచి వచ్చేవూ
[15–155

కదు నాసోదకాఁడవు కౌఁగిలించుకో రాదా
అడియాలమైన నీ యాఁటదానను
[17–105

తమకపుఁజూపె కాని తలపు దెలియనీవు
అమరిన రతులలో ఆసోదకాఁడ
[16–2–83

ఆస్తియుఁబాస్తి
ఇదివో నా సంపదా ఆస్తియుఁబాస్తి
నీవు యితరంబు నాకుఁ బనిలేదు
పదిలంబుగ నా బ్రతుకెల్లా నీవే
పాలించఁగదే నారాయణా
[7–106

ఆహికము
ఆహికముగ నిట్టి అధమవృత్తికి నే
సాహసమున నెట్టు చాలుదునయ్యా
[5–138

ఆహివెట్టు
పిలిచి రాఁగదె తన బిరుదెట్టు చెల్లీనో
పెలుచుమే నాహి నాకుఁ బెట్టినాఁడు
[15–22

వెదకి కామునికి విషయములకు నే
అదివో నావయసెల్ల నాహివెట్టితిని
[10–142

ఇ

ఇంగితాకారము
ఇంగితాకారములెల్ల నెరిఁగినవాఁడవు
సంగతాయఁ బనులెల్ల జయ వెట్టేమయ్యా
[17–96

ఇంచుముంచు
అప్పుడు నవ్విన మోము
అలిగిన మారు మోము
యెప్పటిదె కాదా యించుముంచాయె
[14–253

ఇంటు కాణాచి
కందువ నీవే నా యింటఁ గాణాచై
వుండఁగాను
చెందెనా మనవి నీతోఁ జెప్పనేది
[17–529

ఇంటి మూలధనము
అంతరాత్మే మా ధనము హరిదాస్యమే
ధనము
యింతటా లక్ష్మీకాంతుఁడింటిమూలధనము
[7–223

ఇంటిలోని పంట
అరుదై తూరుపుఁ గొండ నారఁగ
బండిన పంట
యిరవై శ్రీవెంకటేశు నింటిలోని పంట
[11–47

ఇంటివేలుపు
కంటిమి నేఁడిదె గరుడాచలపతి
యింటివేలుపగు యీశ్వరుఁ డితడు
[11–209

ఇండులు [ఇంటికి బహువచనం]
యిండులు దాఁటొరగాను యింతులు
పైకొనఁగాను
బండుకు లోనాయను గోపాలకృష్ణుఁడు
[15–173

ఇండెవట్టు
రెండుఁజూచి పగయుఁ గూరిమి
దోఁచె నింతలోనె
యిండెవట్టె నిన్నిటికి నేమిసేతురా
[12–172

ఇంతకు అపుడె [ఇప్పటికే]
ఇంతుల నెంతదూరునో యింతకపుడె
యింతట రావమ్మ హెచ్చు నింత కపుడె
[15–34

ఇంతటి మీఁదట
ఏగతి నుద్దరించేవో యింతటి మీఁదట
మమ్ము
భోగపుఁ గోరికలఁచే బొలిసె
బోప (గ ?) తులు
[11–16

ఇంతలోని పని
ఇంకనేల వేగిరము యింతలోని పనికిఁగా
తెంకి నే పానుపుమీఁద దిద్దుకొనేఁగాని
[15–63

ఇందరు నిందరే
మందగొల్లెతలకెల్ల మరఁది దానై నాఁడు
యిందరు నిందరే వీరి కెన్నటి
సంబంధమో
[7–275

ఇందుకంటే
ఇందుకంటే మరి యిఁకలేదు
హితోపదేశము వో మనసా
అంది సర్వసంపన్నుఁడు దేవుఁడు
ఆతనికంటే నేరుతుమా
[8–101

ఇందుమీఁద
శ్రీ పతికి రచనలే చేకొన్న రుచులెల్ల
యీసుతోఁద నిందుమీఁద నెట్టు రోసేది
[10–148

ఇందులోపల
ఇందులోపలఁ దనకు నెంచువారమె నేము
[13–34

ఇందువంక
ఇది నమ్మలేఁడు పుణ్యాలేమే మోచేసీ
దేహి
పొదలి యిందువంకనే పొడచెకూ లేఁడా
[9-86

ఇంబు
బింబాధరుఁడాతఁడు పికవాణిని నేను
యింబుదర నిద్దరికి నేఁటి పొందులే
[15-281

ఇక్కువ చేసుకొను
ఇక్కువచేసుక యిందులో నొకటి
పక్కనేనొక మరి పలుకుటగాకా
[7-71

ఇక్కువ తెక్కువలు
చక్కఁదనముల వారసతులాల
యిక్కువ తెక్కువల మీరేమి సేసెద
రిఁకను
[11-3-37

ఇక్కువలంటు
ఎక్కడకైనా విచ్చేసి యేరా నీవు
వెక్కసమాడేవు వెఱవక
ఇక్కువ లంటగ వచ్చేవేరా నీవు
విక్కపు నీ ప్రేమ నెరపుచు
[3-59

ఇక్కువెఱఁగు
చిక్కి శ్రీవేంకటేశుఁడు జీవులకంతర్యామి
యిక్కువెఱిఁగితే నీడకిదే సూత్రము
[6-234

ఇగ
మరిగేమీ నెఱఁగను మంకు గొల్లదాననేను
వరిలేని నవ్వులతో సరసమాడుదును
[13-26

ఇగిరించు
మొగము నేఁ జూచితేనే
ముచ్చటలతో భ్రమసేవు
అగడుగా నేఁగూడినా నందుకోలేవు
తగిలి శ్రీవెంకటేశ తమితో మన్నించితివి
యిగిరించేవు పైపైనె యిట్టిదివో వలపు
[13-90

ఇగురువెట్టు
పగగొన్న మోహతాపము వేరుగ విజ్ఞాన
మిగురు వెట్టకమానె నేఁటిబ్రదుకు
[5-98

ఇచ్చకుడు
చావుఁబుట్టుగులవేళ సతము నీతఁడే
సావి భోగములకు నిచ్చకుఁ డీతఁడే
[10-205

యెక్కువ నాతో రమించె నిచ్చకుఁడా తాను
[14-159
ఆరీతి మాటాడఁగా నిన్నేఁ గాదనరాదుగాక
కూరిమి నీ పతి యిచ్చకుఁడె కాఁడా
[15-283

ఇచ్చకాలు
పచ్చిగా వేంకటగిరిపతి యింతిఁగూడఁ
గాను
ఇచ్చకాలె గనమాయె నింక నేఁటిదే
[4-16

ఇచ్చకురాలు
చెచ్చెర నీ వ్రతమే చెల్లెఁగాక
యిచ్చకురాల నేను యింకా నేడ సుద్దులు
[17-75

గతిగా శ్రీవెంకటేశ కలసితివిటు నన్ను
యికవరి యిది యెంత యిచ్చకురాలనరా
[17-447

యెత్తలఁ జూచినాను ఇచ్చకురాల నీకు
పొత్తులమాటల నెంత పొదిగేవయ్యా
[18-292

ఇచ్చకొలఁది
వచ్చదాలుగాఁ గుట్టి బలు వేంకటపతి
ఇచ్చకొలఁదుల నమ్మె ఇంటిబేహారి
[5-178

ఇచ్చకొలఁదులు
తచ్చి రావణాసురుని తలలు చెండాడినాఁడు
ఇచ్చకొలఁదుల నిట్టి యీ రాముఁడు
[11-207

ఇచ్చరేఁచు
మాయఁగట్టి విడిచిన మలినపుఁ గోకలు
యీయెడ నుదికితేనే యిచ్చరేఁచీని
[9–63

ఇచ్చలాడు
అన్నిటా యిచ్చలాడి సుద్దాత్మురాలనైతేను
వున్నతి వోజకు వచ్చి వుబ్బున మెచ్చేవు
[13–102

ఇట్టాయ నట్టాయనను
అటుగాన నిట్టాయ నట్టాయ ననవేల
యిటు నీ చిత్తము కొలఁదింతే కాక
[11–71

ఇట్టిక పీఁట
గట్టిగాఁ బుండరీకుఁడు కడువేడుకఁ బెట్టిన
యిట్టికపీఁటపై నున్నాఁడీ విట్ఠలుడు
[6–217

ఇట్టే
కలసితి నిట్టే వచ్చి ఘను శ్రీవెంకటేశ్వరుఁ
గొలచి యిట్టేవుండే గుఱ్ఱెందాఁకనే
[14–22

ఇంతయేటికి చాలు నిందరూ వినేరు
రంతుసేయ కిపు డిట్టే రావచ్చు లోనికి
[14–41

ఇడుమ పొట్లు
పొడవైన మమతతోఁ బొదలఁబొదలమాన
మిడుమపొట్లఁబడె నేఁటి బ్రదుకు
[5–98

ఇడ్డెనలు
మేరుమందారలవలె మెరయు నిడ్డెనలు
సూరియ చంద్రులవంటి చుట్టుఁబళ్ళేలు
[9–10

ఇతవరి
గతిగా శ్రీవెంకటేశ కలసితి విటు నన్ను
యితవరి యిది యెంత యిచ్చకు రాలనరా
[17–447

ఇత్తల
అత్తలనిత్తల నీకు ఆపె నేను నుండఁగాను
పొత్తుల నవ్వు నవ్వేవు పోపో నీవు
[15–271

తత్తరపు నీలోని తాపము మానితేఁ జాలు
యిత్తల మీఁదటి పను లెట్టయినా గాని
[17–330

ఇత్తల నత్తల
ఇత్తలనత్తల యిరువుర కౌఁగిటి
జొత్తుల రతులకు శుభమంగళము
[5–273

ఇత్తల మోనుగు
బత్తితోడ తనమీఁది పాటలు వాడితేను
యిత్తలమోమై తిరిగె నీ విట్ఠలుడు
[6–217

ఇద్దరును ఇద్దరే
ఇంకనేల రావయ్య యిద్దరము నిద్దరమే
సంకె దేరేఁ బనులెల్ల సరికి బేసాయను
[15–285

ఇనాము
యెంచఁగ నీ దాస్యము నా కినామిచ్చితిగాన
పంచల నా పుట్టుగు సఫలమాయ నిదివో
[9–177

ఇనుప గుగ్గిళ్లు నమలుట
నానించినుప గుగ్గిళ్ల నమలుట బలిమిని
ధ్యానించి మనసుఁబట్టి దైవముసాధించుట
[6–49

ఇనుమున నిరిగిన నీళ్లు
మనసుఁ దాగిన పాలివి మదిగల
కోరిక లిన్నియు
యినుమున నిరిగిన నీళ్లు యిల నాహారములు
[6–133

ఇప్పల్లేరు
యెప్పటి కెప్పటి సుద్దులేమోయి-నీపై
నుప్పరా లెగసీఁ జున్ను లేమోయి
యిప్పల్లేరులాయ మోని యేమోయి
వొప్పన గొనుమీ నేఁడు వోవోయి
[13–250

ఇముడుకోఁబడు
అరసి నాకుఁ బ్రత్యక్షమైన ఫలమున నన్ను
యీరీతి శ్రీవేంకటేశ యిముడుకోఁబడెను
[8–59

ఇమ్ము
ఇదివో నీ ప్రతాపము యెక్కడ చూచినాఁ
దానే
యెదిటి బ్రహ్మాండము యిమ్ము చాల
దిందుకు
[7–80

ఇరవు లెరుఁగు
సిరులు చనకుండినాఁజేయిచాఁచఁ బరులకు
యిరవు లెరఁగరాదు యిదివో మాయ
[9–1

ఇరవెఱుఁగు
యిరవెఱఁగీతని నిందరి లోపల
సరిగా మొక్కుట సహజపు వెట్టి
[9–269

ఇయ్యకోలు
యేది నీవు సేసినాను యిన్నియును
నియ్యకోలే
సోదించనేఁటికియందు సొట్టులెంచనేఁటికే
[5–322

ఇరుగడ బంట్లు
బలిమిని వేదాంత పట్టభద్రులకు నిల
బలు రాజ్యపదవు లిరుగడ బంట్లు
[6–114

ఇరుమేలు
సారథియల్ల వాఁడె చాలి రణభేరి యదె
ఆరయ నిరుమేలా బ్రహ్మాదులు వారె
[8–274

ఇరుమొనసూది
నగవు నాతో కొంత నవ్వుతానే ఆవల
బిగటు మరియు గొంత వచరింతువు
మొగచి నీ మనసు యిరుమొనసూదియై
యిపుడు
తగిలీని నీవు యెందలి వాఁడవో
[13–596

యిరుమొనసూదివి యెవ్వరివాఁడ వందుము
దొరవై నన్నుఁ గూడితి తొల్లె నీవు
[15–174

ఇరువు కొను
సిరులు మించఁగ మించ
శ్రీ వేంకటేశుఁడ కూడి
యిరువుకో వలదా యిచ్చకము లిపుడు
[14–150

ఇట్టివలె యెలయించు
వొట్టియై ప్రకృతి వొరసి వేఁటలో
యిట్టివలెనే యెలయించీని
[8–224

ఇలవు
జలధిఁదాపముచేసి సాధించె బాతాళము
నెలఁత నీ రమణుఁడు నీకుఁగానె
యిలవెల్లా హరించె నెనసెఁ గొండ
గుహలు
యెలమి నిన్నిటాను నీ కితవుగానె
[15–300

ఇలువెళ్ళరాని యిల్లాలు
బలిమి నీ వంతలోనె పైకొనఁగా లోనాయె
యిలువెళ్ళరానియట్టి యిల్లాలు సుమ్మీ
[15–248

ఇల్లిందాఁకా
పెల్లున నప్పటి నన్నుఁ బిలువకురా నీవు
యిల్లిందాఁకా కాకఁబెట్టి యిఁక నేలా
ప్రియము
[17–333

ఇల్లిటము
చల్లనిచూపుల సతికి వలచిపోయి
యిల్లిటమున్నా వాఁడీతఁడు
[12–224

ఇల్లిదే
వెల్లివిరై హరి నీవు విషయాలఁజిక్కించితే
యిల్లిదే నిన్ను దలఁచి యిటుదూరే నేను
[7–22

ఇల్లు ముంగిలాసపడు
యిల్లు ముంగిలాసపడే నెప్పుడే
యీ గుణము
తొల్లి జనించనినాఁడు తొలఁగి
యెందుండెనో
[9–139

ఇల్లు ముంగి లొక్కరిది
వెల్లవిరిగి నడిమెంత విచారించనిది యెంత
యిల్లుముంగి లొక్కరిది
యెరవు వొక్కరిది
[6–92

ఇల్లురికి మాటాడు
యిద్దె నా యింటనుండి యిల్లురికి
మాటాడేవు
తిట్టేనంటా నాపె నిదె సందుగా [17–321

ఇల్లురుకు
ఇల్లురికి మాతోనేల యీనడించ వచ్చేవు
చెల్లుబడాతని మీఁదఁ జేయవే నీవు
[13–252

ఇవల
చవిగంటే విడువఁడు సారెసారె నేపనులు
యివల నీతని పొందు లెట్టు సేసేదే
[13–87

ఇవ్వల
ఎవ్వరింక సరి నీకు నేమిటికిని
యివ్వలను నవ్వలను నిద్దరికె తగును
[15–290

ఇసిళ్ళపుట్టు
మదనజలంబుల కాలువ మీపెద్దల
పూర్వంబులు (?)
పొదలిన పుత్రుల యిసిళ్ళపుట్టులువెట్టిదము
[9–51

ఇసుక గుళ్లు
బాలులు యిసుకగుళ్లు వసఁగట్టు కాడినట్టు
వీలి వెట్టివాఁడు గంతువేసినయట్టు
[6–37

ఇసుకపాతర
ఇసుకపాతర యిందుకేది కడగురుతు
రసికుఁడ నన్ను నింత రవ్వశాయ నేఁటికి
[13–222

ఇసుకమీఁదగు
వెసఁగాఁగిలించుదాఁకా వేగిరించి
కొసరుదు
యెసగి నన్నుఁగలయ కేల మానేవు
కొసరి శ్రీవెంకటేశ కూడితివి నన్ను నీవె
యిసుకమీఁదైన చేఁతలేల మరచేవు
[15–263

ఇసుమంత
గట్టి నా చెవు లిసుమంత
కథలు నీకవి యెన్నో
పట్టవు నేనెట్టు విని భజియించేనయ్యా
[9–166

ఇసుమంతలు
కడు నిసుమంతలు కన్నుల చూపులు
ముడుఁగక మిన్నులు ముట్టెడిని
[8–47
పిసికి పూతకి చన్ను బిగియించి పట్టిన
యిసుమంతలు చేతులివియపో
[5–108

ఇహపరనాయకుఁడు
యిందిరావల్లభుఁడు యిహపరనాయకుఁడు
కందువ శ్రీవేంకటాద్రిఁ గాపున్నవాఁడు
[7–275

## ఈ

ఈ [తద్ధర్మార్థక క్రియాప్రత్యయం]
విన్నవ మేఁటికి వేమారు
పన్నిన కరఁగులఁ బవరీ చెలియా
[15–230

ఈఁగు
వుప్పతిల్లు వలపెల్ల నొక్కమాటె రేఁగఁగాను
నిప్పువంటి తమకము నీఁగఁగ రాదాయను
[14–25

**ఈఁతలు మోఁతలు**

లేఁతనాకుఁ గొనగోరు లేఁత నీ వయసు
యీఁతలుమోఁతలు నికనేలయ్యా
[15-35

**ఈఁతలేల మోఁతలేల**

ఎంతలేదు చిత్తమా యీఁతలేలమోఁతలేల
వంతులకుఁ బారనేల వగలించనేల
[11-131

**ఈఁతో మోఁతో**

అప్పుడు వేంకట విభుఁ డలరించె నిదె
యిప్పుడె యీతని కృప యీఁతో మోఁతో
[12-340

**ఈఁదించు**

నినుపై శ్రీవెంకటేశ నీదాసుల నంటదు
యెనసి పరులనైతే యీఁదించీని మాయ
[11-11

**ఈచవోయిన కాళ్లు**

తప్పకన్నును బట్టతల గూనిపీఁపు
పుప్పిగోళ్లను నీచవోయిన కాళ్లు
[ప. యో. వి. 4-754

**ఈటాడు**

ఈటాడఁ దిరువేంకటేశుఁ గన కిన్నాళ్లు
కోటకొమ్మల కెగసి గుంపించ వలసె
[11-2-27

**ఈటు**

మాట వొడఁబడికైతే మనసులుగరఁగును
యీటుకుఁ బెనఁగితేను యిచ్చకమౌను
[14-86

వాటమై వరతవచ్చె వనిత కోరికలు
యీటువెట్టుకొన నేను యెవ్వరిఁబోలుదును
[14-121

తేటలుగా నీ నిజాలే తెలిసేఁ జెలులకెల్ల
యీటుతోడి కుచ్చితాలు యిఁక నేలయ్యా
[14-157

యేఁటవెట్టి శ్రీవెంకటేశుఁ డిదె
నిన్నుఁ గూడి
యీటుగానే మన్నించె నిఁక నెదురేదే
[14-169

నీటమునుంచు పాలముంచు నీ చిత్త మిఁకను
యీటున నీ పతి భావ మిది గలది
[15-39

నాటకపు నవ్వులే నవ్వి నాతో వేగించఁగ
తాఁటలుఁ దూటలు కాక తాపము మారీనా
కూటమి గలిగెనంటా
కోరిన సంతోషముతో
యీటున నుండినదెల్లా నిందుకొరకా
[17-366

మాఁట నీతో నాడితిని మనసు దెలిసితిని
యేఁటికి నన్నుఁ బిలిచేవేరా నీవు
యీటుతో బెండ్లాడితివి యిట్టి నేసవెట్టితివి
వాఁటమాయె వలపులు వద్దనేనుందానను
[17-377

చీటికి మాటికిఁ దొల్లి చేసన్నకె వచ్చేవాఁడ
నీటున రాజసాన నీవెవ్వరిగైకొనవు
[17-386

ఈటున శ్రీవెంకటేశుఁ డింతలో
విచ్చేసి కూడె
పాటించి తా నేమనీనె పంతము లీడేరెనూ
[17-439

తేటలఁ గతలు చెప్పి దిష్టపు మన్నన లిచ్చి
యీటునఁ గోపముదీర్చె నిదివో విభుఁడు
[17-500

[వ్యర్థము,శూన్యము అని శ.ర.లో అర్థాలు. ప్రయోగాలు ఇవ్వలేదు. సూ. ని. ఇవే అనువదించారు. అర్థం చిత్యం]

**ఈటుకు చేయు**

నాటకపు తొంటివారు నడచిన మార్గముని
యీటుకుఁ జేసేఁగాక యిందేమి గలదు
[6-74

ఈటువెట్టు
పాటెల్లా నొక్కచో నుండు
భాగ్యమొక్కచో నుండు
యీటువెట్టి పెద్దతనా లెంచఁబనిలేదు
[6-182

ఈటువెట్టి శ్రీవెంకటేశుఁడిదెనిన్నుఁగూడె
మాఁటు దానవా నీకు మతకము లేఁటికే
[14-76

ఈటువెట్టుకొను
ఏఁటికయ్య మాఁటలు యింకా
తాఁటతూఁటలు
యీటువెట్టుకొని నిన్ను నేమనేమునేము
[15-233

ఈడగిలఁబడు
వోడుపోయినట్టి వుంగిటి బతుకుల
యీడగిలఁబడే మేమొకో [16-5

ఈడుకు చేయు
బేడిదపుఁ బెద్దలెల్లాఁ బెట్టిన తిట్టములంటా
యీడుకుఁ జేసేఁగాక యిందేమి గలదు
[6-74

ఈడుకు నీడు
చేచేతఁ బెనఁగకురే నిసినట్టే సేయనీరే
యేచి నేనే సేవసేసే నీడుకు నీడు
[17-168

ఈడు తోడు
తొయ్యలికిఁజేసన్నఁ దోరణపుఁజిగురాయ
యెయ్యెడఁదొయ్యలి మోహ మీడుదోడాయ
[15-24

ఈడుజోడు
యీడుజోడు గూడుక మీరిద్దరు
బదుకరయ్యా
యేడ సుద్ది మిమ్ము నేము యెరవు సేసేమా
[15-298

ఈడుజోడగు
కొంచిపెనఁగినమేను గొబ్బునఁగూడినమేను
యెంచఁగ నిదియె కదా యీడుజోడాయ
[14-253

ఈడు జోడాడు
సురగిరితో నీడుజోడాడు హేమ
గిరి శేఖరంబు నిక్షేపంబు సేసి
[ప. యో. వి. 2-787

ఈడువడు
నీడలనింతా నీ రూపములనె
యీడువడని తెలివియ్యఁగదే
[11-146

ఈడువెట్టు
చక్కని కన్నుల సూర్యచంద్రులుగాఁ
గలవాడు
యెక్కుడుగాకిందరిలో నీడువెట్టేదా
[9-56

యీడనె శ్రీవెంకటేశ యెనసితి నిదె నేను
యీడువెట్టి మెరయించు మిన్నిటా నీవు
[14-262

యేల మాతో నీడువెట్టే వెవ్వరినైనా
గాలి ముడియగట్టితే గట్టిపడీనా
[18-388

ఈడువెట్టుకొను
యేడకీడ నాగుణ మెఱఁగనివాఁడవా
యీడువెట్టుకొనేనంటే నెలతదాన నేను
[18-191

ఈడెఱుఁగు
ఈడెఱుఁగక వెంకటేశుఁడ నినుఁ గొని
యాడుట యది నా యపరాధము
[5-174

ఈడేరు
వీడని తలఁపుతో శ్రీవెంకటనాథునిఁగొల్చి
యీడేరి బదుకుటె యెన్నికింతె కాకా
[16-35

ఈడేర్చు
విత్తొకటి పెట్టితేను వేరొకటి మొలచునా
యెత్తిన శ్రీహరి నీవే యీడేర్చవయ్యా
[9-189

ఈతల [ఇవతల]
ఆతఁడె నామీఁది బత్తిఅవునట యిఁక నీవు
యీతల వెంగెములాడి యేమిసేసేవు
[17-353

ఈతల ఆతల
యీతల నాతల నేనెవ్వరి నేమనలేను
చేతనుఁడ నింతే నేను చిక్కిన వేమెఱుఁగ
[9-248

ఈతలికి
ఘాతలఁ దానొక్కఁడే లంక
సాధించి వార్ధిదాఁటి
యీతలికి వచ్చినాఁడు ఇదివో వాఁడే
[11-206

ఈదగాలి
అలజడి చేతఁబాయనె యీదగాలి
యలజడి చేతఁ దా నందంద వొణఁకి
[వ. యో. వి. 4-611

ఈనము
మున్ను నీకరణి సొమ్ములును వస్తువులు
నెన్ని గైకొనినారొ యీనంబు లనుచు
[వ. యో. వి. 4-1196

ఈని [తద్ధర్మార్థక క్రియాప్రత్యయం]
అప్పటి నన్నె కొసరీనది వో ఆపె
నెప్పున నన్ని పనులు నీకె తెలుసును
[15-223

నినుపై శ్రీవేంకటేశ నీ దాసుల నంటదు
యెనసి పరులనైతే యీఁదించీని యాయ
[11-11

ఈపారి
యీపారి నేనైతే నిహపరాలకుఁ జిక్కె-
పై ఘాతలేమిగానఁ బాలించ వో గురుఁడా
[9-153

ఈరనపు పగ
శౌరి నీ చక్రము నా భుజము మీఁద
నుండఁగాను
యీరనపుఁ బగలేదు యెదురూ లేదు
[9-242

ఈరసము
యీరీతి శ్రీవెంకటేశ యిటునన్ను గూడితివి
యీరసము మానెఁబాయకిఁక నుండేనేను
[13-255

అరజాన నాపె నీకు అకు మడుపిచ్చియిచ్చి
యీరసానఁ గోపగించె నేఁటికో గాని
[17-205

ఈరికె లెత్తు
చెలిచెమటలనాని చిత్తములో వలపులు
పులకలై మొలచెను బుజ కలిగె
యెలమి కోరికలై యీరికె లెత్తెనవే
బలుపంట లిఁక నీ భాగ్యము కొలదయ్యా
[17-442

ఈరుచు
శిరసునెరులునీవుచిక్కుఁదియ్యఁగావిభుఁడు
కరఁగి నీమోము చూచి కగ్గిరుపఁగా
[15-278

ఈల కరచు
గాలపుఁ జిక్కుల కర్మపు తొడసుల
యీల కరచే మేమెకో [16-5

ఈలకొను
యీలకొని మాయామృగ మెమ్ముల
నొరసినమ్ము
రాలించె నుత్తర గోపురముపై గొడుగులు
[8-133

యీలకొన్న యెముకల యింటిలో
కాఁపురమింతే
యేలమాయ వెంటబెట్టేవేమి గద్దు నీకును
[9-45

ఈసడము
లాసిన శ్రీవెంకటేశులాగులెల్లఁగనుఁగొని
యీసడము దీర వ్వర మెక్కినైతినా
[15-32

ఈహి
ఈహి శ్రీహరిఁగంటే యింతలేదుగా వట్టి
దాహపుటాసల వెట్టిదవ్వటింతే కాకా
[6-69

ఉంకువ
గబ్బి బొమ జంకెనలు కళల మేనుంకువలు
అబ్బెను నేఁడు నీకు నంగనవల్ల
[14–58

అంకెల రతుల గెలిచె నలమేలుమంగ దన
లంకెలనుఁ గూడి నిను లాలించెను
వుంకువలు శ్రీవెంకటోత్తముఁడనీకొసఁగె
యింకా నిట్ల మీకు నిద్దరికె తగును
[15–290

జంకెల బొమ్మల జరనేనని సతి
అంకెల నినుఁగని అరమఱచె
సంకెలేని నీ చాయలలోనె
వుంకువ నీ వెట్లుండితివో
[15–188

ఇంకాఁ బెనఁగనేల యింతచాలదా
ఉంకువగా నింతపని కోరిచిన దానవా
[17–276

మంకులుదీరినాఁ దీరీ మాటలూఁకొనేవు
సుమ్మీ
వుంకువగా రాతిరింటి వొట్లకును
[17–434

ఉంకువలిచ్చు
వొల్లనే చేతులు చాఁచి వుడివోని వలపులు
చల్లి వుంకువ లిచ్చేవు చతురుఁడవు
[14–148

ఉంగిట
కొంగువట్టే విట్టె నీవు కొలఁదిమీరేను నేను
వుంగిటాయ సరసము లుండవయ్యా
[17–142

ఉంగిటఁ గలుగు
కుంగేటి భోగములకుఁ గొనచింత
వుంగిటఁ గలిగె మాకు నోహో యీచింత
[10–48

ఉంగిటి
సంగడి నేనే నిన్న సాదించ నేరక
వుంగిటి మొగమోటాన నుండితిఁగాని
[15–194

చెంగట నిందరిలోన సిగ్గువడి వుందానను
వుంగిటి దీరనివేళ నూరడించవలదా
[17–87

కొంగువట్టి తియ్యగాను కోమలి మేనుమరచి
వుంగిటి నీ మేనిమీద నొరగున్నదా
[17–300

కొంగువట్టి తీసే నిన్ను కొమ్మదానె
యిందు వచ్చి
వుంగిటిఁ జిన్నఁబోయి వున్నాడవంటా
[17–392

ఉంగిటి బతుకు
ఓడుబోయినట్టి వుంగిటి బతుకుల
యీడగిలఁబడే మేమెకో
[16–5

ఉంగిలి
కొంగువట్టితియ్యకుర కూచున్నదానినన్ను
వుంగిటి నే రానోప నొళ్ల నొచ్చీని
[17–265

ఉంచము
మించు జక్కవలు తీఁగెమీఁద
వాలి వుండఁగాను
అంచెల నీ రమణుఁడు అది చూచి
వుంచానఁబయ్యెద జార నొగివిరులగోసెటి
చంచని తాలేచివచ్చి సరి గాఁగిలించెను
[15–67

వుంచపు గోరితాఁకులె వుంకువ సొమ్ములు
ముంచిన పలు సోఁకులె ముయికిములు
[15–129

అంచెల నీ వానలేఁగా అట్టె విని
చొక్కకొంటా
వుంచముతో సారెసారె నూఁకొను చెమేలు
[17-84

ఉంటవిల్లు
ఉవిద చన్నులు నీవు వుంటవింట వేసితేను
తవిలి పూబంతిఁ గొప్ప తరుణి వేసె
[13-124

ఉంట వింటవేయు
ఒంటినున్న నవ్వ వచ్చీ నో యమ్మా
వుంటవింట వేయుమనీ నో యమ్మా
[17-170

ఉండబట్టుకొను
అంది వుండఁబట్టుకుంటే
అతని నిన్ను గూర్చినా
సుందరి మదనికే మొరవెట్టవే
[13-252

ఉండినట్టే ఉండు
యెడే నెడఁజేఁదుగాదు యింతలో నేతీపుగాదు
వొడలితోడవే యివి వుండినట్టే వుండును
[9-252

ఉంబళి
మెంచి నడచే కాలమే యిందరికి నుంబళి
తెంచి యెచ్చుకుందు లిందుఁ దెలుప
నేమున్నది [7-76

జ్ఞానమే మాకు ధనము సర్వ వేదములు
పూనిన వైరాగ్యమే వుంబళి మాకు
[8-63

ఉంబళ్లు ఊళ్లు
పంచిన భూకాంతపతిఁ బాయక సేవించరో
వుంబళ్లు ఊళ్లునిచ్చే వున్నతుఁడు నతఁడె
[10-238

ఉక్కఁబట్టు
వుక్కఁబట్టి షట్టిమీఁద నునిచి రోలుదీసే
బొక్కితా నెందున్నాఁడో చొప్పయిదే
కంటిమి
[6-166

ఉక్కిపోవు
అనకమై నవ్వవేమె అంగన నీ నగవులు
పూని నీకు త్తికెలోన వుక్కిపోవుఁ జుమ్మీ
[15-26

ఉక్కిన కూడు
వుమురఁబెట్టఁగనట్టె వుక్కిన కూడయే మిం
తమకము చెల్లఁబెట్టె దగ్గరి రమ్మనవే
[14-57

ఉక్కుమీరు
చక్కనివాఁడవు మరి చంద్ర సూర్య
నేత్రుఁడవు
వుక్కుమీరి నీవెట్లా నుండినా నమరును
[8-202

చుక్కలు మొలపూసలు సూదులవాఁడి
రోమాలు
వుక్కుమీరెఁ జూడరమ్మ వుగ్ర
హనుమంతుఁడు
[10-85

నిక్క కలశాపురిని నిండి శ్రీ వెంకటాద్రిని
వుక్కుమీరి హరిఁగొల్చి వున్నాఁడు
వెడుకల
[10-141

గక్కన నహోబలాన కంబములోన వెడలి
వుక్కుమీరి హిరణ్యుని నొడిసిపట్టి
[10-162

వొక్కొక్క రోమకూపాన నొగి
బ్రహ్మాండకోట్లు
ఉక్కుమీరి భరించక ఉన్నాఁడవట
[7-96

ఉగము దిప్పు
ఊరు దిప్పినట్టి యాస వుగము
దిప్పిన యాస
చేరవచ్చి దైన్య మందించిన యాస
[11-161

ఉగ్గువలేని ప్రసాదము
యెగ్గులేదు తగ్గులేదు యిఁక నీదాసులలోన
వుగ్గువలేని ప్రసాద మూనినది వొడల
[9–171

ACC NO. 531

ఉగ్గువెట్టు
పాపపుణ్యము లొల్లక పరగ నాకెట్టువచ్చు
తేపఁ దల్లి వుగ్గువెట్టఁ దినకుండ వచ్చునా
[10–248

ఉచితము సలువు
అసదృశ రత్న ధనాది వస్తువులు
నొసగి తక్కినయట్టి యుచితముల్సలిపి
[వ. యో. వి. 3–2139

ఉచ్ఛిష్టపు దిడ్డు
తనువిది మలమూత్రంబుల దాకొని
యుంటిన పట్టము
దినదినము పుచ్ఛిష్టపు దిడ్డం దూరెదము
[9–51

ఉట్టిగొట్టు
ఆనుక కోలల నంది యంది కొట్టి
తేనెవుట్టి (?) గొట్టీ దేవకి సుతుఁడు
[8–149

ఉట్టిపడు
అట్టె శ్రీవెంకటేశ నీవంతరంగుఁడవుహరి
వుట్టిపడి కానకున్న వొచ్చము దేహికిహరి
[5–245

వుట్టిన భ్రమవంటిది పొదిగిన మచ్చరము
వుట్టిపడి నోరూరించు నూరకే ప్రాణులను
[6–211

వుట్టిపడీ మానుషము వొకనాటికొకనాఁడు
వట్టి కోంతుల యెదుట భంగపడే మిదివో
[8–248

అట్టి శ్రీవేంకటేశుఁడ వంతరంగుఁడవు
హరి
వుట్టివడి కానకున్న వొచ్చెము దేహికిహరి
[9–80

తొట్టిన పెంజెమటలుతోడనె ఋసకొట్టులు
వుట్టిపడీఁజూడరమ్మ వుగ్రహనుమంతుఁడు
[10–85

ఉట్టిలేక ఊఁగు
వొగ్గిన సిగ్గులతోడ నుట్టిలేక వూఁగేవారి
అగ్గలపు టాసల వుయ్యాల లూఁచేవా
[17–523

ఉట్లపండు
పై కొనిమూడరో వుట్లపండుట నేఁడు
ఆకడ గొల్లెతలకు నానందము నేఁడు
[8–161

494.813 ARU

ఉట్లు గొట్టు
బాలుఁతో వీధులలోఁ బారాడువాఁడు
కోలలెత్తుక వుట్లు గొట్టేఁ జూండి
[5–159

కోలలువాఁచి వుట్లు గొట్టఁగాఁ బాలుఁబెరుగు
కాలువలు గట్టి పారెఁ గదవమ్మ
[10–161

Rw. 12200

ఉడిబడు
వుడిబడి కోర్కులు నొక సంసారము
బడిబడి మూసలఁ బరగీని
[7–270

ఉడివోయు
ఉడివోసి పెనుమంట లుడువీధి గెంట
నడిదంబు ఝళిపించి హరులఁ జక్కాడి
[వ. యో. వి. 6–409

ఉడివోవు
వుడుగ కన్నిటిలోన నుండుటయులేదు నీ
వుడివోయి యందుండ కుండుటయు లేదు
[5–173

ఒకటఁ గళాపూర్తి కొనరి యుండుదువట
ఒకట నిష్కళుఁడవై వుడివోవట
[11–33

వుడివోని పక్షియై వుండనైనా వచ్చుఁగాక
విడువ కెవ్వరినైనా వేఁడవచ్చునా
[5–222

వుడివోక వనములో వొప్పైన విరులు నే
ముడిచివేసి నంతనే ముద్దరా దాయను
[6-80

వుడివోవురాఁగా రాఁగా నున్నతకర్మఫలాలు
వుడివోదు దేవునిపై నొనరుభక్తి
[7-8

వుడివోఁగల దెన్నఁడు వుడివోఁ గలిగిన దే
కడగడనే తిరుగు కర్మమార్గము
[7-247

తడవి శ్రీవెంకటేశు దాసులఁ దప్పించి
వుడివోని జీవులకు నుపదేశించేరు
[8-13

వుడివోవు కోరికలు వొడుగదు కోపము
కడఁదాకా నీ మహిమ కాదనరాదు
[8-200

వుడివోదే కాలము వొకతతి గావద్దు (?)
చెడని శ్రీహరిభక్తి చెట్టుకట్టితేను
[8-230

చూడఁజూడఁ గొత్తలాయ
చుట్టమొకఁడు లేఁడాయ
పీఁడుబట్టుఅలుచాయ వేడుకఉడివోయను
[5-128

**ఉడుబడి**

చెమ్మఁజెమటలతోడ చేసన్న సేసే నబల
పమ్మి మాకు నుడుబడి పనులు చెప్పేవు
[13-251

**ఉడుమండలము మోయు**

ఉడుమండలము మోవనున్నతిఁ బెరిగినాఁడు
బెడితపు మేనితోడఁ బెనుహనుమంతుఁడు
[11-198

**ఉడ్డ గచ్చకాయలు**

వుడటునఁ బారిపారి వుడ్డగచ్చకాయ లాడే
ముదము వొలఁకఁగాను ముద్దుకృష్ణుఁడు
[10-172

**ఉత్తర గోపురముపై గొడగులు**

యీలకొని మాయామృగ మెమ్ముల
నొరసినమ్ము
రాలించె నుత్తర గోపురముపై గొడగులు
[8-133

**ఉత్తరాలాడు**

సీడనున్న రమణుని నిందలింద రాడఁగాను
యీడ నీ వుత్తరాలాడ కెందువోతివే
[14-136

**ఉత్సవబేరము**

అతులితంబగు భక్తి నా రమాపతికి
నతని యుత్సవబేరమై ప్రకాశించు
[వ. యో. వి. 5-396

**ఉదిలి తొలగు**

ఇదె చిక్కితివిఁక నెందువోయెదవు
వుదిలి తొలగరా దొహో నీవు
[9-108

**ఉదుటులాడు**

సిగ్గువడ బుద్ధిగాదు నేవకురాలఁ గనక
వొగ్గి నీవెంత పచ్చిగ నుదుటులాడినను
[18-322

**ఉద్దండీఁడు**

పొద్దువోదా తనకేమి పోరువెట్టి వేగి లేచి
ఉద్దండీఁడు తనకేమి వూరకుండ బట్టదా
[17-160

పెద్దచేసెనంటాన పెనగొనవచ్చునా
వుద్దండీఁ డీతని మేనివొరపు లరయకా
[17-507

**ఉద్దగళలు**

కూలిన తలలును గుట్టపు డొక్కలు
నేలపై బారిన నెత్తురులు
వోలిఁ జూచుఁడిదె వుద్దగళలీ రణ
కేలిని విష్వక్సేనుఁడు గెలిచె
[6-108

**ఉద్దము**
వుద్దాలువెట్టేయాపె వూడిగము సేయగాను
వొద్దఁ గూచుండు మనుచు వొడివట్టేవు
[13–171

**ఉద్దవిడు**
వుద్దవిడి లంకచొచ్చి వుంగరము సీతకిచ్చి
అద్దివో రాము మెప్పించె హనుమంతుఁడు
[10–272

**ఉద్దువుద్దులగు**
నిద్దురలో తెలివంటా నీడలోని యెండంటా
వుద్దువుద్దులై లేని వొద్దిక నున్నారము
[11–3–7

**ఉద్యోగము**
పడఁతులు సేసినట్టి భాగ్యము కొద్ది
వుడివోనియట్టియెన్నో వుద్యోగాలవాఁడవూ
[14–256

**ఉనికిమనికి సేయు**
కొనమొదలైనవాఁడు గురిదానైనవాఁడు
వునికిమనికి సేయ కూరకుండేనా
[6–119

**ఉనుచు**
వుడివోక తారుమారై వునిచిన వుంగరాలు
[14–278

**ఉనుపు చేఁతలు**
పెనగుచు నీ విట్టి ప్రియములు నెరపేవు
వునుపుఁ జేఁతల వూటుకూరి చెన్నరాయి
[16–24

**ఉనువగు**
కనక మిత్తడితోడ కలయ సరిఁదూచితే
ఉనువవునా అది దోషమవుఁ గాక
[6–17

**ఉన్నతి అంతరంగము**
విన్నపాల కెవ్వరికి వేళగాదు
వున్నతి నంతరంగాన నున్నాఁడు దేవుఁడూ
[15–93

**ఉపకారపు చుట్టము**
చిరజీవి యీతఁడా జితేంద్రియుఁ డితఁడా
సురల కుపకారపు చుట్ట మీతఁడా
[6–223

**ఉపజిహ్వ**
వున్నతి నీకడకు రాకున్న కాళ్లు మరగాళ్లు
సన్నుతిసేయని జిహ్వ సరి నుపజిహ్వ
[7–216

**ఉపమ**
ఉపమల నేనార్జించిన ఉన్నతధనంబు నీవు
తపము సేయఁగాఁగలిగెడు తత్ఫలంబునీవు
[7–106

అపరిమిత దురితాలైనవి యే
ఉపమచేత నన్నుద్ధరించెదవయ్యా
[5–17

ఉపమ గెలిచెననె యొరుఁ జెలుచుటలు
విపరీతపు గుణ విధ మొక రోతా
[5–26

**ఉపారము**
దిండుపడ నుపారము దేవరకుఁజూపినట్టు
ముందరనన్నియుఁబెట్టి మొక్కెదెచాలును
[16–53

**ఉపారమిచ్చు**
దప్పిగొంటివని నీకు గప్పుర ముపారమిచ్చి
ముప్పిరి నీ విరహానను వెంకటేశ
నిప్పనుచు భ్రమసితిరా
[13-223

**ఉప్పటించు**
తప్పక చూచితిఁగాక తడవితినా నిన్ను
వుప్పటించి యంతేసి మమ్మొరసేవే
[17–1+8

**ఉప్పడమగు**
ఉప్పడమయి దేహమనే వూరఁబెద్ద చావడి
ఉప్పతిల్లి దేహి కొలువున్నపుడు
[6–124

ఉప్పతించు
నారుకొన నెన్నికంకణాలు దీఁగట్టుకొనినా
వూరివారి కేమిటికే వుప్పతించను
[13–152

ఉప్పతిల్లు సంపద
యిప్పటికిఁగలపాటి యెంత పేదయినా మేలు
వుప్పతిల్లు సంపద నాకుండినా మేలు
[8–15

ఉప్పరములు మాను
ఉప్పరములు మానియైన నుండలేదు
లోకమందు
నిప్పుడైన నీ విహారమిట్ల నాయెను
[5–67

ఉప్పరా లెగయు
యెప్పటి కెప్పటి సుద్దులేమోయి నీపై
నుప్పరా లెగసీఁ జన్నులేమోయి
[13–250

ఉప్పరిగె
అదివో యుప్పరిగెపై నాకుమడిచి నీకీఁగా
వదనాన నందుకొనె వడినెంత వలపో
[4–2

ఉప్పవడమగు
ఉప్పవడము గావయ్యా
ఉయ్యాల మంచముమీఁద
గొప్పగొప్ప కన్నుల గోవిందరాజా
[4–102

ఉప్పవడము
ఉప్పవడము గాకున్నా రిందఱు
యెప్పుడురేయి నీ కెప్పుడు పగలు
[5–90

దప్పిదేరుతన మోముఁ దమ్మితోడనిదెపీఁడె
వుప్పవడముగఁ బాదాలొత్తరమ్మా
[12–337

ఉప్పునీరును జొచ్చియుండు
ఉప్పునీరును జొచ్చియున్నట్టి మనుజుఁ
ఉప్పరో లోనుగా కతఁదేల యుండు
[వ. యో. వి. 4–431

ఉబ్బడఁచు
పట్టరాని జవ్వనము పరసిపోతే ముదిమి
నెట్టుకొని వుబ్బడఁచీ నీ మాయ
[16–180

ఉబ్బు-సగ్గు
వుక్కున గర్వించి యుబ్బుదు సగ్గుదు
కక్కసమైనది కడగనరాదు
[10–293

ఉబ్బు-సగ్గులు
నెలపై వుబ్బుసగ్గులేనిచ్చటఁబోటునుఁబాటు
బలువైన యాసే బడబాగ్ని
[6–56

యేతుల వుబ్బుసగ్గులు
యిలమీఁదనాతనికి
చైతన్యమొప్పడితఁడు సింగారవిభుడు
[8–114

ఉబ్బలిక త్తె
గుబ్బలనిసారెలంటాఁగూడి పట్టేవౌనంటే
వుబ్బలిక త్తెయనుచు నుప్పటించరా
[18–399

ఉబ్బుఁగవణములు
వుడివోని యాసలే వుబ్బుఁగవణములై
విడువదు మతికేటి విచారమో
[11–75

ఉబ్బు మాను
నిత్తెము వేనీళ్లఁ గడిగినాను
మత్తిలి వుబ్బు మానదేలయ్యా
[5–160

ఉమినాకే చవుతాలు
వోయయ్యాయిదియెల్లావుమినాఁకేచవుతాలు
చాయల శ్రీవేంకటేశు శరణను జీవుఁడా
[6–157

ఉమురఁబెట్టు
వుమురఁబెట్టఁగనట్టె వుక్కిసకూడా యేమి
తమకము చెల్లఁబెట్టె దగ్గరి రమ్మనవే
[14-57

ఉమురు వెన్నెల
వుమురు వెన్నెలకుఁగా కూహింతు
నిన్ను బైకొన
భ్రమసి నీవే నేనని భావించి వూరకుందు
[18-190

ఉమ్మగింత
కమ్మని నీమేనితావికానుకియ్యగానియ్యవే
వుమ్మగింత చల్లెడి నీ వూరుపులకు
[12-220

ఉమ్మగిలు
యెన్నాళ్ళ పాపమొకో యెడతెగగ నాలోన
వున్నతపుఁ గోపమై వుమ్మగిలీని
[6-105

సడిఁబెట్టి సారెసారె సరసమాడుటకంటె
వుడివోని బత్తితోడ నుమ్మగిలుటే మేలు
[18-109

ఉమ్మచెమటలు
వుమ్మచెమటలఁ దోగె నువిదకాఁకలరాఁగె
యిమ్ముల నన్నీకడకంపె నెఱఁగమరి
[17-312

ఉమ్మడి
చిమ్ముచుఁ గొసరఁగాని చేతులు నీపైఁజాచి
ఉమ్మడి నా గోరికొన లొడలెల్లనింతును
[13-26

ఉమ్మిడి
నెమ్మదినిసింహమే నెన్నడుమైవుండఁగాను
వుమ్మడి నాకసముతో వుపమేఁటికే
[13-166

ఉరుటు
గురుమంత్రము నేస్తుమా
గోవిందుఁ డితని నామ
మురుటై లోకాలనెల్ల నుండఁగా గాక
[10-111

ఉరుటుగాఁ జూడరంటా నువిదనేల
జంకించేవు
శిరసు వంచఁగవద్దా చిన్నదానికి
[13-91

ఉరుటునాయఁడు
రొమ్మునఁబొసగల వురుటు నాయఁడంటానే
బిమ్మరపోవుచు మాపై నొరగేవు
[14-194
[ఈమాట 'బలుదొర' కోవలోనిది. ఈ సంకీర్తన తొలిచరణంలో దానినివాడారు.]

ఉరుత మెచ్చు
నీకుఁ దొల్లె యలవాటు నిరుహేతుకపుదయ
జోక నురుతమెచ్చిన సులభుఁడవేకా
[9-162

ఉర్వికి మింటికి నొక్కటుఁ బెరుగు
ఉర్వికి మింటికి నొక్కటఁ బెరిగిన
సార్వభౌమునకు శరణ్యము
[11-81

ఉఱక
మఱియునురతపుఁజెమటలుజొబ్బిలఁగాను
వుఱక నాపైఁ బూనేవు వద్దండాల వోరి
[17-373

ఉఱ్ఱుగొను
వెఱచి బ్రహ్మాదులు వేదమంత్రములో
వుఱ్ఱు గొనియాడేరో చక్రమ్మా
[5-125

ఉఱ్ఱూఁతలూఁచు
తమకముగడురేఁచు తలపు ఉఱ్ఱూతలూఁచు
నిమిష మూరకుండదు నీ మాయ
[9-251

ఉలిపచ్చి
ఉలిపచ్చియై యుండ నొకయింత యూరి
పలకెక్కె గుగ్గిల పదునుగా నిచ్చి
[వ. యో. వి. 4-77

వులిపచ్చినవ్వులతోవున్నాఁడవందుకు నీవు
యెలమి నీమనసాపె యెటులా నెరిగెనో
[16-116

**ఉలివచ్చి**
అలిగి రాకుండఁగాను ఆనలెపెట్టెఁగాక
చెలి నిన్ను దిట్టితే చెల్లదా నేఁడు
వులివచ్చిసిగ్గుతోడ నూరకున్ననుండెఁగాక
చలివాయఁ జెనకితే జంకించేవా నీవు
[15–145

యెలమి జవ్వనమున నెదిగి
వులివచ్చి గోరు మోప కొదిగీ నదివో
[14–68

నెలవికి నవ్వువచ్చె చేరి నీతోమాటాడఁగ
వులివచ్చి సాము నీతో నోపమయ్యా
[15–55

వులివచ్చి విరహాన నుడుకుతా నుందేవారి
వలపుల యెండలనే వడచల్లేవా
[17–523

**ఉలివెచ్చ**
వాగిఁబన్నీరు చల్లితే వులివెచ్చ దోఁచెఁగా
నగినగి ఆపె నీతో నాలినేయఁగా
[17–48

**ఉలుకుట్టుఁ జేఁతలు**
వులుకుట్టుఁ జేఁతలకు నుస్సురంటా
నున్న నాతో
యెలయించి నవ్వు నవ్వేవేరా నీవు
[17–384

**ఉలుగులిగెత్తు**
వలపుపచారాల వనె తము
వులు గులిగెత్తఁగాను వోదువువా నీవు
[14–133

**ఉలుపాపట్టు**
వడఁతి వయ్యెదలోని పాలిండ్లు నీకు నిచ్చె
విడిదలసేపె నిందు విచ్చేయవయ్యా
వుడివోని వలపుల వులుపా పట్టిన దిదె
వెడఁగుఁదనా లేఁటికి విచ్చేయవయ్యా
[14–21

**ఉల్లిపు బంధువుఁడు**
తల్లియై పోషించు తండ్రియై రక్షించు
వుల్లిపు బంధుఁవుఁడై వొడలరయ
[7–183

**ఉవ్వాబు**
జవ్వాది మెఱుఁగు హస్తముల డాలించి
యువ్వాబుగా నూర్పు లోసరింపుచును
[వ. యో. వి. 3–1219

**ఉవ్విళ్లూరు**
పువ్వులదండలు యిరుబుజాలపై వేసుకొని
ఉవ్విళ్లూరగొలువై వున్నాఁడు దేవుఁడు
[11–229

తవ్వగాఁగూడె శ్రీవెంకటరాయఁడిదివాలదా
వువ్విళ్లూర సన్న నేయ వొద్ద నిచ్చేవలెనా
[14–138

నివ్వటిల్ల నీ నవ్వు నేఁడె నాతో వలెనా
వువ్విళ్లూర రేపు గొంత వుండనీరాదా
[17–499

**ఉసికొలుపు**
కదుముక వచ్చేటి బలురోగపుఁ
గుక్కల నుసికొలిపి
వదలక ముదిసిన ముదిమే వాకట్టుగఁగట్టి
[5–201

**ఉసురుగొను**
ఉగ్గున రేపల్లె వుసురుగొనేటి వాని
దగ్గరి తమకాన దడవీనయో
[12–260

**ఉసురుతోడి సుఖము**
వుసురుతోడి సుఖము వుండినపాటేచాలు
కొసరి జన్మము లింకాఁ గోరనోవనేల
[8–7

**ఉసురు మానై పుట్టు**
వుసురు మానైపుట్టి వుండనైన వచ్చుగాక
విసువక నీరి వారి వేసరించ వచ్చునా
[5–222

ఉసురెక్కు
ఉసురెక్కఁగదె దీని యొరపు సూరుపుల
పొసఁగి వేంకటపతి పొందు దెలిపెడిని
[4-13

ఉసురై వుండు
పొసగి లోకములెల్లఁ బూర్ణుఁడవైన నీవు
వుసురై నాలోన నీ వుండు టెంత
[7-217

ఉస్సురను
దప్పము చెడినవాని తరుణి కౌఁగిటఁజేరి
అప్పటప్పటికి నుస్సురనిన యట్లు
[5-143

ఉస్సురస్సురను
తిక్కవట్టి నాకునాకే దేవతలకెల్లామొక్క
వొక్కరి వాఁడగాకుండు
వుస్సు రనుకొంటాను
[8-98

లెస్సబుద్ధి చెప్పరే లేమ లిందరుఁగూడి
వుస్సురస్సు రనఁగానె వొద్దికి నేఁబోదునా
[17-274

## ఊ

ఊఁకు
వచ్చినవూఁకువ నిన్నువడి దమకింతుఁగాని
యిచ్చకురాలనే నీకు నిటు నేను
[15-296

ఊఁకొను
అండఁబేరుకొంట నాది
అందుకు నూకొంట నీది
దండియైన దేవదేవోత్తముఁడవు గాన
[7-199

ఊఁచి విడుచు
తూచిన నిరుదెస దుఃఖసుఖంబులు
వూఁచి విడుచుచే వోపిన తెలివి
[9-50

ఊటచెలమ
కందువ శ్రీవెంకటేశ కరుణించవయ్య
యింక
పొంది వూటచెలమాయఁ బుట్టగులసివము
[11-122

ఊటెత్తు
చినుకుచు జడివట్టి చెమటలవాన
చనుగొండ లూటెత్తె జాలువారంగ
[ఉ. క. 557

ఊడించు
గరిమఁగర్మబంధాలు గట్టినతాళ్లు వూడించ
నిరతిఁగలదుగా నీ భక్తి నాకు
[ ]

ఊడిగేలవారు
పూని వూడిగేలవారు పొంచి వాకిటనుండిరి
మేనులు సోఁకిన రతిమీఁద నేమెరఁగము
[15-278

ఊడిపడ్డవాఁడు
యెంచనేలమమ్ము నీవు యిలజాణలలోనెల్లా
అంచె నూడి పడ్డవాఁడవంత మాతోవలెనా
[17-510

ఊడుచు
అభయ మభయము శ్రీయాదినారాయణ
ఉభయకర్మము నాకు నూడుచుట కొరకు
[11-121

ఉరియై తగులుఁ గర్మమూడిచితే నూడును
ఇరవైన హరిమాయ తెలయింపుచున్నవి
[11-179

ఊతగొను
వుండిసీళరణమను వూతగొని యొక్కతిని
కొండలప్ప నీవనేటి కొన ఫలము కొరకు
[10-200

ఊదర బలసినట్లు

పరదేశి పట్టణమున పసుగురు నేగురుఁ గూడుక
తరఁగఁగవరిచెడ నూదర బలసినయట్లాయ
[11-3-6

ఊదితే పోవు

నేదదేరే చనవులు చిత్తమునఁ దగిలితే
దూదే వయసేమి వూదితేఁబోను
[16-74

ఊను —ను

[కూడా, సైతం అనే అర్థంలో మాట చివర వచ్చేది]

మక్కువ నాపైఁజల్లి మన్ననలు నించితివి
యెక్కుడి సుద్దులు నీకు నేమి చెప్పేము
చెక్కులూనుఁ బులకించె చేతులిట్టె చెమరించె
వెక్కసానవె నిన్ను వెంగమాడ నేఁటికే
[15-234

దొడ్డవాఁడ వౌదువు దొరావూను నవుదువు
[15-240

ఊరఁగల కర్మములు

సారెసారెఁజచ్చిచచ్చి జననమునొందేదెల్లా
వూరఁగల కర్మము లొగిఁజేయుట
[9-271

ఊరఁజుట్టము

ఊరఁజుట్టపు శ్రీవెంకటోత్తముడైన వానికి
యేరీతిఁ దమిరేగి నేమి చెప్పేవే
[13-241

ఊరఁబంచుకొను

వొకని రతిసుఖమంటి యింతయును వొనరఁ బొందవలదా
వొకని దుఃఖ మంతయు వూరఁ బంచుకో వలదా
[7-19

ఊరఁబసులు

కావించిన యల కామధేనువుల
కేవి యూరఁ బసు లీడవునా [9-61

ఊరఁబొత్తు

యీసరినే శ్రీవెంకటేశు డిట్టె నన్నుగూడె
వోసరించితే బువ్వము వూరఁబొత్తుగదా
[7-51

ఊరఁబొత్తులు

అత్తనంటాబిలిచేవు అక్కడ నిక్కడ నీకు
అత్తలెవ్వరోయి వూరఁబొత్తు లల్లుడా !
[17-322

ఊరగాథలు

నాలుకను మంచి హరినామ మొకటుండగా
గాలిఁబోయేటి వూర గాథలేలా !
[8-187

ఊర జాతర బోనాలు

గండపురాకాసి వేఁటకాఁడవు నీ కమరును
దుండగపుటూర జాతర బోనాలు
[15-9

ఊరట మాటలు

సారెకు నోరికిఁ జూడ చవులై నవ్వులై
వూరట మాటలై వుండుగాన
[5-91

ఊరదయివములు

చేరి యీతఁడే శిక్షించ రక్షించ
వూరదయివములు వొగిని తనిసిరా
[9-240

ఊరబావ

పంతపు రమణుఁ డూర బావయై రాఁగాను
యింతేసి బుద్ధులు చెప్ప కెందువోతివే
[14-136

దోవలి వలపుచల్లి వూర బావవైతివి
కావించి మమ్ము నేలి మగఁడవైతివి
[18-540

ఊరమాటలు

నగుతా నిన్నుఁ బొగడ నాలు కిచ్చితివిగాక
అగడుగా నూర మాఁటలాడు మంటివా
[16-40

**ఊరవదినె**
ఇదియేమె వీని గుణ మెటువంటిదే
వదలక నవ్వ నూరవదినె నా నేను
[16-89

**ఊరవిందు**
కిందిచూపుల గిలిగించి ఆల
మంద గొల్లెతల మరగించి
సందడి వలపించి జవరాండ్ల వూర
విందులై నట్టి వేడుకకాఁడ
[16-82

**ఊరవెట్టి**
ధర్మానఁ గొనితెచ్చిన దాసులకు వూరవెట్టి
అర్మిలిఁజేయఁగఁ బని అంతలేదు
[9-173

**ఊరసుద్దులు**
సొలసి నాలుక నూర సుద్దులె తడవఁగాను
యిలపై నిన్ను నుతించే దెన్నఁడయ్యా
[16-36

**ఊరుపుగాలి**
వొప్పుగుఁ బ్రాణములవి వూరుపుగాలి వెంట
యెప్పుడులోని వెలికి నెడతాకును
[5-259

పంచభూతముల చేతి
బంధమొక్క దేహము
యెంచగ నూరుపుగాలి
యిది యొక్క దేహము
[10-47

**ఊర్పుగాలి**
వొక్క చిత్తమేల యోను వూర్పుగాలి
వినరుగా
చిక్కి గుణత్రయముచేఁ జెదరుఁగాక
[10-61

**ఊసివాసిఁ గైకొను**
వేసరి బానిసఁ జవివెదక న దిఁకనేల
వూసివాసిఁగైకొంట వొల్లకుంటే మానుట
[10-223

**ఊహాపోహలు**
మోహ బాంధవములకు మూలంబు తనువు
వూహాపోహలకు వునికి యీ తనువు
[10-42

## ఎ

**ఎంకలి**
కొమ్మ నిన్నంతలోఁ గూడి మోవులనె
చిమ్ముచు విందులు సేయఁగానె
యిమ్ముల శ్రీవెంకటేశ్వర తెంకలి
కమ్మరఁ బెంచేవు కడలేదా
[17-383

**ఎంగిలికిఁ జేతులొగ్గు**
వేవేగ బిడ్డలపేర్లు విభునికిఁ బెట్టరో
హోహో యెంగిలికిఁ జేతులొగ్గరో రక్షించిని
[7-11

**ఎంగిలిపొత్తు**
రంగుగానీవున్నచోటు రాతిరేవింటిమినేము
యెంగిలి పొత్తులమాట లీడనేలా
[15-231

**ఎంగిలిబాయు**
పుట్టినట్టెవున్నవాఁడు పోలేదు రాలేదు
యిట్టె నీ దాసుఁడనైతే యెంగిలెల్లఁ బాసె
[8-8

**ఎంగిలి బుట్టిన మేను**
యెంగిలిఁ బుట్టినమేను హేయమే
వెదకుఁగాక
చెంగలించి పావనము సేసుకొనీనా
[10-186

**ఎంగిలి మనుజులు**
అంగనల రతుల యానల నీఁదేటి
యెంగిలి మనుజుల కెగ్గేది
[5-257

ఎండకన్ను
నిండు రాజసముతోడ నీవాతని వద్దనుండి
యెండ కన్నునీడ కన్ను నెరఁగే నదే
[14–110

ఎండ చూపులు
అందరి యాసల నాఁకలా యిటువంటి
యెండచూపులను దప్పులేలతీరునోయమ్మా
[4–54

ఎండనీడ
యెడపుల నివిరెండు యెండ నీడవంటివింతే
కడనుండి నీమేల (?) కరగేమో నేను
[8–9

ఎండనీడ బదుకు
యింపు సుఖదుఃఖాల యెండనీడ బదుకు
మంపుఁ గామక్రోధాలమాటు బదుకు
[7–163

ఎండపొడ
మట్టమై తలిరు జొంపములతో నొక్క-
పొట్టమై లోనెండ పొడవడకుండ
[ప. యో. వి. 2–164

ఎండమావి బయళ్లు
భ్రమయకుఁ డెండమావి బయళ్ళు
చెరువులంటా
అమర నీకఁడే నుండి హరి వాసుదేవుఁడు
[10–183

ఎండమావుల నీళ్లు
పతులతో నవ్వులు చందమామ గుటుకలు
మతి తలపోఁత లెండమావుల నీళ్లు
[7–34

ఎండలోని నీడ
ఎండలోని నీడ యీ మనసు
పండు గాయ వేయఁ బనిలేదు మనసు
[11–3–125

ఎంతకెత్తుకొను[=ఎంతపనిచేయు]
ఎంతకెత్తుకొంటివి నీవేరా వోరి
చెంతల నవ్వు నవ్వేవు చెల్లురా వోరి
[17–373

ఎంతలేదు మాటలు
ఎంతలేదు మాటలు యేడకేడ సుద్దులు
యింతవాఁడవౌత నిన్ను నెరఁగనా నేను
[15–229

(బహువచన ఏకవచన మిశ్రమవాక్యం)
ఎందాఁక
ఏమి నవ్వేవు మాతోను యెందాఁకా
నీ పంతము
[15–265

ఎకసక్కెఁడు
వికటించి మేనమామ నీటికేగి తానె చంపే
యెకసక్కెఁడు వీనితోనేఁటి చుట్టరికమే
[15–102

ఎక్కసక్యము
మొక్కలే సారెకునైనా మోపులై
వేసట పుట్టు
యెక్కసక్యాలకుఁ బాదమేల పట్టేవయ్యా
[13–31

ఎక్కిరింత
చెక్కుల రేకలునీవి సిగ్గుల రాసులు నావి
యెక్కిరింత పతివైతి వేమనేమయ్యా
[14–237

ఎక్క
నేము నేనేయందు మారు నీవే చేకొంటివి
నేమపు నా పూజలెల్లా నీకు నెక్కెనయ్యా
[10–46

ఎక్కువ
ఘనచక్రముతో గరుడని నెక్కుక
కినిసి మెరయు నలకృష్ణునిని
[9–30

ఎక్కుడు
చెల్లునయ్య నీవు నాకుఁ జేసేచేఁత
యెల్లవారిలోన నిది యెక్కుడా నీకు
[14–139

ఎక్కుడు కెక్కుడగు
మర్మంబు శ్రీహరి నీమఱుఁగు చొచ్చినఁగదా
కూర్మిఁ దనజన్మ యెక్కుడు కెక్కుడౌట
[6–104

ఎగదిగ చూచు
చిగురుటాసఁ దగిలిఁ దగిలి
చింతా జలధిఁబడి
యెగదిగఁజూడఁబోతే యెందుకు నెక్కినది
[9–24

ఎగదిగనాడు
జగతిఁ బ్రాణములు సంసారబంధము
యెగదిగనాఁ డగు నెవ్వఁడనయ్యా
[9–150

జగడాలు మానరాదా సరసమాడేటివేళ
యెగదిగనాడితే యెగ్గులున్నవా
[13–84

ఎగదిగరవములు
యెగదిగరవముల హోలల్ల యనుచు
నగపడి యవి మోచి యరుదెంచి వారు
[వ. యో. వి. 7–443

ఎగపోఁతకాఁడు
సొలయు నీ చలిగాలి సోమరిపోతు
ఎలయించు విలుఁడన్న నెగపోఁతకాఁడు
[వ. యో. వి. 3–2077

ఎగపోయు దిగపోయు
యెదుటనే ఆపె నవ్వు యెగపోసి దిగపోసి
కదిసెందరు నవ్వినాఁ గనుఁగొనవు
[13–158

ఎగసక్కెఁడు
నిగిడి పోపోచాలు నిన్నునెవ్వఁడెఱుఁగును
యెగసక్కెడవు తొల్లే యేమీ ననవోపము
[13–59

ఎగసక్కెఁడవు నినునేమి చెప్పేము
నగితేనే సెలవుల నానఁ చాలుమాపేవు
[13–156

నగువారి నెరఁగడు నీపై నానవాలు వెట్టి
యెగసక్కెఁడు వీనిదెంత నేరుపే
[17–198

ఎగసక్కెము
తగు నీకు నిటువంటి తగవులెల్లాఁజెల్లు
యెగసక్కెలాడ మాకు నేలయ్యానిన్నును
[10–164

నగినగినీతోను ననుపు నటించితేను
యెగసక్కెలి వియంటా నేలదూరేవు
[15–102

ఎగసక్కెమాడితేనే యెంత నేసేవు
మగువతోనె నేఁడు మంకులేల నీకును
[[17–392

ఎగసక్యం
మొగము చూపులే కడు ముంచుకొనునే
పొద్దు
యెగసక్యా లిఁకమీఁద నెట్టుగాఁ గలదో
[14–32
(యత్వయుతం)

ఎగసక్యము
ఎగసక్యపు దాననా యిందరు నెరఁగకుండ
అగడునేయవలసి అనీ నంతెకాకా
[14–225

ఏలోయి మాతోడి యెగసక్యాలు
జాలిఁబడి వున్నవారి నటనేసేవా
[17–523
(యెగసక్కెము, యెగసక్యము అనిరెండు విధాలా ప్రయోగాలున్నాయి. నిఘంటువులు 'ఎక' అనే రూపాన్నేగాని 'వేగ' అనే సరళరూపాన్ని స్వీకరించలేదు)

ఎగువ దిగువ
అగపడి శ్రీవెంకటాధిపుఁ గొలిచితే
యెగువ దిగువ మా కెదురేదయ్యా
[10–260

ఎగువ లోకపతి
నగు శ్రీవెంకటనాథుఁడె మూలము
యెగువ లోకపతి యితఁడే కాఁడా
[9–202

ఎగుసనబెట్టు
తగువులుచెప్పు తా గాఁతాళముగొంకరేచుక
యెగువనబెట్టే రేసు లెవ్వతో యీపె
[17–77

ఎగ్గుతగ్గులేదు
యెగ్గులేదు తగ్గులేదు యిక నీ దాసులలోన
వుగ్గువలేని ప్రసాద మూనినది వొడల
[9–171

ఎగ్గు, తప్పు
సిగ్గరిచెలులము నీ చిత్తము వచ్చునోరాదో
యెగ్గులు తప్పులెంతుము యింతేసికనోవ
[17–11

ఎగ్గుపట్టు
వుడివోని నీమన్నన నుల్లసము లాడినాను
యెడనెడ నందుకుఁగా నెగ్గుపెట్ట నేనూ
[18–377

ఎగ్గువట్టు
మచ్చిక గలిగినది మందెమేళాన సొలయు
యెచ్చుకుందులెంచి మరి యెగ్గువట్టఁదగదే
[18–146

మతి నీచిత్తమురా మాటలాడేనంటా వచ్చి
యెఱుఁగ కేమాడుదునో
యెగ్గువట్టకువయ్యా
[18–258

యెగ్గువట్ట బుద్ధిగాదు యిచ్చకురాలఁ గనక
దిగ్గన నీవే వనితఁ దెచ్చుకొన్నను
[11–322

ఎగ్గులెంచు
వొగ్గివిన్న పాలు పేతువుబ్బునఁజిత్తమెరఁగ
యెగ్గులెంచితే నావల్ల నెన్ని లేవయ్యా
[7–89

ఎగ్గువట్టు
యిందుకుగా నాతడు యెగ్గువట్టినా నిన్ను
విందుల వెరపుజల్లీ వెరపేలమ్మా
[17–10

ఎగ్గుసెగ్గెఱుగు
యెలమి రతిపరవశము యెగ్గుసిగ్గెఱుఁగునో
బలిమిఁ దిట్లకు నొడఁబఱచుఁగాక
[6–11

ఎచ్చరించు
కొంచక బుజియించుమని
కోరి యచ్చరించవద్దు
పెంచిన తనయాఁకలే పిలిచితెచ్చీని
[8–184

ఎచ్చరు
కొండవంటి తనలోనె కోపమురేఁగవచ్చితే
దండనే యెచ్చరి వూరకుండుటే బుద్ధి
[6–195

ఇంతలోనే యెచ్చరేది యింతలో
మోసపోయేది
చెంత వలసినట్లుఁ జేసుకొంట (?) దేహికి
[9–60

ఎచ్చారిక
అచ్చపు శ్రీవెంకటేశ ఆయమెరిఁగి కూడితి
వెచ్చారికతోనుండఁగ యిట్టెమెచ్చనైతిక
[15–251

ఎచ్చు
నిచ్చలు శ్రీ వెంకటేశ నిధానము నీభక్తి
యెచ్చినాఁడ నింతటా నీదేరే జన్మము
[6–172

ఎచ్చుకుందు
ఇచ్చగించి నవ్వు నవ్వే వేమనేవయ్యా
యెచ్చుకుందులేదు మీలోనిఁకనానతీవయ్య
[14–29

యెచ్చుకుందు లేకున్న నెక్కుడై నాసుఖమే
యిచ్చకుఁడైన హరి తన కియ్యవలెఁ గాని
[7–128

ఎచ్చుకుందు అగు
అరిది శ్రీవెంకటపతి ఆలయము లంటితి
నిన్ను
యెరవుగా నిన్నేమనిన యెచ్చుకుందుగాదా
[15–31

ఎచ్చుకుందులాడు
ఇన్నాళ్లు నెఱఁగనైతి నెచ్చుకుందు లాడితి
[13-27

ఎచ్చుకుందులు
మచ్చికతో నీవునేను మాటలాడఁగా విని
యెచ్చుకుందు లెంచవచ్చీ నెవ్వతో యీపె
[17-77

ఖెంచినడచేకాలమే యిందరికి నుంబళి
తెంచి యెచ్చుకుందు లింగుఁ దెలుప
నేమున్నది
[7-76

విచ్చనవిడిఁదమకు వేడుకై తేఁ జాలుఁగాక
యెచ్చుకుందులు వెదక నిఁక నేలే
[18-232

ఎచ్చుకుందు లెంచు
మచ్చిక నీవు గూడఁగ మరినేలోనైతిఁగాక
యెచ్చుకుందు లెంచుకోవా యిందాఁకాను
[17-591

ఎచ్చుకొను
పచ్చి పాపాలణఁచ నీ ప్రసాదమే చాలు
యెచ్చుకొందు వుపాయాలు యిఁక నేల
వెదక
[7-248

ఎడగాళ్లు
తొక్కె యక్షకుమారునిఁ దుంచి
యడగాళ్ల సంచి
నిక్కించెను తోఁక యెత్తి నింగి మోవను
[10-167

ఎడగిలిసి
పరచింతలలోఁ దడఁబడక
పరమార్గంబుల కగపడకా
పరహింసలకును యెన్నడుజొరక
పరదూషణలకు నెడ గిలిసి
[6-127

ఎడతాఁకించు
కొత్త సతులవలెనే గొందులనుండి
నిన్ను
తత్తరానవాడకెడ తాఁకించనైతిరా
[17-331

ఎడతాఁకు
యెప్పుడు నీచులయిండ్ల కెడతాఁకి
పాదములు
తప్పని తపములెల్లాఁ దలఁగిపోయ
[6-61

అడిబరవుగ మాయ అందునిండా
నించుకొని
యెడతాఁకె జీవుఁడనే యీ మరకాఁడు
[9-99

ఉండనెన్నఁడుఁ దనకు ఊర టెన్నఁడు లేక
యెండలకు నీడలకు యెడతాఁకినాఁడు
[11-2-56

యెనయునాసలకుగుఱియెడతాఁకులేచెలియ
[13-35

కడుఁ బసిబాలుఁడవు కటకటా
యెడతాఁకి బడలితి విటువలెఁ గలదా
[17-332

ఎడనవ్వు
పన్నీటి యివము కప్పుమీఁది చలువ
వెన్నెలలో నీతు వెడనవ్వికొనుచు
[వ. యో. వి. 4-341

ఎడపఁ దడప
వెడఁగుఁదనము విడువలేదు
వేదమైనఁ జదువలేదు
ఎడపఁదడప నిట్లనీకు నేమి సేతువయ్యా
[5-67

ఎడపడు
యెడపడకందుకంటే నెక్కుడైనబంధము
కడునాసఁ బొరలించు కనకము
[9-72

ఎడపుఁజావడి
యెలమి స్వప్నమనే యెడపుఁ జావడిలో
వొలిసి జీవుఁడు కొలువున్నపుడు
[6-124

ఎడమ పురిపెట్టు
ఎడమపురిపెట్టె పరకీత వివేకములోన
గుడుసువడెఁ జదువు మెరుఁగులు
వారెఁ జలము
[11-3-103

ఎడమాటలు
ఎడమాటలన్నియును యెనసినందాఁకా
అడియాస కోరికలు అదుకునందాఁకా
[5-152

ఎన్నిక వారిగుణాలు యెడమాటలాడఁగాను
విన్నవారికినూరకే వేడుకలు పుట్టును
[11-185

ఎడలేని యాసలు
యేలమాను దేహ మెప్పటి తనగుణము
యేలమాను మనసెడలేని యాసలు
[10-135

ఎడసావి
యెడసావిగాఁ జూచి యింటిలో నున్న
నడబావిలోనఁ గ్రన్నన నీడఁజూచి
[ప. యో. వి. 5-641

ఎడాటము
యెప్పుడునువింతలేదు యేసతులయడాటాన
మెప్పించుకోనేర్తువు మేలుగా నీవు
[14-162

చాయ సేసుకొనుఁగాక సతుల యడాటాన
సాయపురమణుఁడై తే పంతము గొనీనా
[17-79

చేయుచు నానతిచ్చిన వాక్యసరణిఁ
ద్రోయక భాగవతుల యెడాటమున
[ప. యో. వి. 3-873

ఎడ్డ
ఏల మమ్ముల జనకేవు యెడ్డనా నీవు
వేలజా పేరు నిన్ను నే వినుకొనరాదా
[17-158

ఎడ్డతనము
నడపెడి యీ జగములన్నియును
నటనలు నీవట తొలుతనే
యెడయక యిందే వినోదించెదవు
యెడ్డతనంబా నీకేమి
[8-257

ఎత్తిన యసరు
కనుచూపుల కొసరు గబ్బితనపు టుసురు
దినవలపులకు నెత్తినయసరు
[17-526

ఎత్తెత్తి వెళ్లదియ్యు
అంచెల మా విజ్ఞానమనెడి కామధేనువు
పంచేంద్రియపు రొంపిఁ బడినది
మించివైకుంఠానకేఁగేమేటి తెరువరులాల
దించకయెత్తెత్తి వెళ్ళఁదియ్యరో
[5-331

ఎత్తిన వెట్టులు
అత్తిన శ్రీవెంకటేశ యన్నియు
నీ మాయ లింతే
యెత్తినవెట్టులు లోకులిట్టే భ్రమతురు
[10-251

ఎత్తుకోలు
యెలమినీవేడుకకు యెత్తుకొన్నయెత్తుకోలు
తెలిసినవాఁడ విఁక దించవచ్చునా
[14-128

ఎత్తుసేయు
యేఁపురేఁగి కోరికలకు యెత్తుసేసి
మీఁదమీఁద
తాపమందఁజేయలేని తనువు లేఁటికే
[4-180

ఎదిటి కొలుచులు
పాయని జన్మంబుల కర్మంబులు
పాయక జీవుల ప్రారబ్ధములై
యేయెడఁజూచిన నెదిటి కొలుచులై
యిచ్చట నిటు భజియించఁగను
[5-199

ఎదిరి
యెడయక చూచితేను యెదిరికి సిగ్గువట్టు
[13-31

ఎదు
పెదవిపై సుద్దులు ప్రియముల బద్దులు
ఎదుగాఁ జదివితివి యిపుడు నీవు
[14-275

ఎదురు కట్టులు
నాయెదురుకట్టులని నవ్వఁబోయే వాపెతోడ
యీయెడ నప్పుడె యెంత కెత్తుకొంటివి
[17-321

ఎదురుకట్లు
పైపై నెదురుకట్లఁ బంచదార వుండఁగాను
చేపట్టి యడిగితెచ్చి చేఁదుదిన్నట్లు
[6-103

దానికేమి యిప్పుడేమి తప్పిపోయినా
పూని యెదురుకట్లనె వున్నాఁడుగా
[14-278

గుట్టుతోడ నిందరిలో కొంచి కొంచి
నవ్వఁగాను
యెట్టనెదురుకట్ల నెందుకెక్కెఁ బనులు
[17-134

ఎదురు గాలము
పెదవులెత్తె చెలియప్రియముచెప్పుజూచితే
ఎదురుగాలములైతే నేమినేసును
[14-293

ఎదురుత్తరము
మొదలనాతఁడె ముచ్చటలాడీ
యెదురుత్తరము నీ వియ్యగరాదా
[17-547

ఎదురుబడి మాటలు
పొదిగి నీవనఁగాను పూఁచినిన్నునేనాడఁగా
యెదురుబడి మాటలు యిఁకనేలా
[17-517

ఎదురూఁ గుదురుగా
ఇంకనేలసుద్దులు యెదురూఁ గుదురుగాను
సుంకు మోచిన కళలు సూట్లాయను
[13-32

ఎదురు చేసుకొను
నీవు సర్వగుణ సంపన్నుఁడవు
నేనొక దుర్గుణిని
మానవు నన్నొక యెదురు చేసుకొని
మనసు చూడనేలనయ్యా
[7-280

ఎదురు లేమి
యెదురులేమికిఁ దనకేదైనఁ దలపిఁది
మదమత్తునకుఁ దన మఱపేమాట
[6-63

ఎద్దు ఎనుపోతు
చద్ది సంసారమున వరుస సుఖదుఃఖములు
యెద్దు యెనుపోతునై యేకంబుగాదు
[5-311

ఎద్దుబండి కంటిసంది
ఇద్దరూ నవ్వుతా నున్నా రింతటిలోనె
యెద్దుబండి కంటిసంది యేమాయనయ్యా
[15-295

ఎద్దుబట్టిన సివంబు
ఎద్దుబట్టిన సివం బెఱుకమాలిన ప్రియము
ఒద్దిక విహారంబు లుబ్బుఁ గవణంబు
[11-3-30

ఎద్దువంటి వాఁడు
ముద్దుతోఁ బొరలే మల
మూత్రము మఱచితిఁగా
యెద్దువంటివాఁడ నేను యెఱిఁగేటి దేదో
[9-65

ఎన్నటి సంబంధమో
మందగొల్లెతలకెల్ల మరఁది దానైనాఁడు
యిందరు నిందరే వీరికెన్నటిసంబంధమో
[7-275

ఎన్నికకుఁ జెప్పు
అన్నము భుజించేదియు నాఁకలి
గొనేదె కాని
యెన్నికకుఁ జెప్పి చూప నేదియులేదు
[7–37

ఎన్నిక కెక్కించు
చిన్ని యలమేలుమంగ శ్రీవెంకటేశుఁడా
యెన్నిక కెక్కించి వన్ను నేలుకొంటిరిదిగో
[9–149

ఎన్నిక కెక్కు
చన్నుదాగి రాకాసి పేఁచము హరించితివి
యెన్నిక కెక్క నీ బిరు దిటు వితలేశ్వరా
[10–171

ఎన్ను
జంటల నీ చన్నులు జవ్వనపు టెన్నులు
అంటఁగాఁ బయ్యదనేల అట్టె మూవేవే
[15–249

ఎమ్మె
పలుకఁగనేరుతును భ్రమయించ నేరుతును
యెలమి నాతో నింక యెమ్మెవలెనా
[15–289

ఎమ్మెల సంసారము
నమ్మినదొకటే నాకు నీ శరణము
యెమ్మెల సంసారమింతే యిందేమిగలదు
[6–74

ఎరగలి చిచ్చు
ఎరగలి చిచ్చున నెరియఁగ
నెరగా నాహార మనఁగ నేరికిఁ జిత్తం
బెరయఁగ నన నెర విమ్మన
నెరవనఁ గాలాఁతిరేఫ లెన్నగఁ గృష్ణా
[రేఫ. ల. 13

ఎరగొను
పొరిఁగర్మముఁబొడిచిపోటుగంటులఁదూరి
యెరగొని తిరిగేరు యేకాంగ వీరులు
[6–25

ఎరపరికము
శరణని బ్రదికేరు సరినేడు వైష్ణవులు
యెరపరికానఁ బొయ్యేరిప్పుడూఁ గొందరు
[8–5

హితవుగల సతికి యెరపరికములేదు
పతిమాటే తనమాటై పరఁగుగాని
[14–107

యింతఁ బిలిచితే యెరపరికము లేక
యింతలోఁ బలికీ నీతఁడు
[16–15

ఏమిసేయుమన్న జేసీ యెరపరికము లేల
చేముంచితి నాయడకు శిబ్బితి పడకురా
[17–224

ఎరవు
కరగించే ననఁగానె కాఁగిటగూడి చొక్క
యెరవులేక చనవియ్యవే నీవు
]15–280

నే నీకు వేరుగాను నీవు నా కెరవుగావు
యేనెపమూ వేయ నీపై నింటికిరావయ్యా
[18–253

ఎరవుల వారు
యిరవైన శ్రీవెంకటేశుఁడెతానన్నుఁగూడె
యెరవుల వారెల్ల నేమిసేతురే
[17–462

ఎరవుల నన్ను
వరుసకు వచ్చి యావనిత గాచుకుండగా
యెరవుల నన్నుఁ బతి నేల పిల్చేవే
[7–51

ఎలయింపుఁ గోరికలు
చలమా శ్రీవేంకటేశు సంగతినే వుండవో
యెలయింపుఁ గోరికలకేల పారే విఁకను
[10–14

ఎర వెరవైయుండు
తలఁపులో మెలగిన వెలయు సంతోషంబు
లెరవెరవై యున్న నెడయుభక్తి
[నీతి. ళ. 82

**ఎరిఁగీ నెరఁగదు**
ఎరిఁగీ నెరఁగదు యేమిసేతు మతి
హరి దాస్యం బది యే సుఖము
[11–160

**ఎర్లించు**
దిట్టవై ముచ్చటలుగా తీపులు మాటలాడేరు
యిట్టెతేనెగారీ నెప్ప లెర్లించే పొద్దు
[14–176

**ఎఱిఁగీ నెఱఁగక**
పుట్టితి సన్యాసినై బుద్దెఱిఁగీ నెఱఁగక
అట్టె నడుమ సంసారినైతి నేనూ
[5–290

**ఎఱిఁగీ నెఱఁగరు**
ఎరుగుదు రిందరు నెఱిఁగీ నెఱఁగరు
హరి దానే నిజ పరమాత్మ మనె
[5–156

**ఎఱికెత**
యెఱఁగవా మా గుట్టు యేమోయి మమ్ము
ఉఱక గుట్టరసేవు వోవోయి
యెఱికెతనా నీకు యేమోయి - మాపై
వాఱగుంచేనే మాయనో వోవోయి
[13–250

**ఎఱుక మఱవులు**
అందె నిద్దిరించు వాఁడ
నటు మేలుకొనువాఁడ
బొందితో నెఱుక మఱపులకు నొక్కఁడనే
[9–208

**ఎఱుకమడి**
ఎఱుకమడి విశ్వాస మిఁక నేలా
నెటి నిటమీఁది కీర్తి నీదే కాకా
[17–469

**ఎలగోలు**
వలపులదాడి వచ్చె వనితలారా మరుం
డెలగోలేయంగఁ జొచ్చె నేలాగె
[4–16

**ఎలయించు**
చలివాసినట్టివాఁడు సరసము లాడుఁగాక
యెలయించి యెడమాట లిక నేఁటికే
[17–90

**ఎలయింపు**
యెలమి శ్రీవెంకటేశు నిటునీవె కూడితివి
యెలయింపుఁ జెలులచే నెగపోఁత లేటికే
[17–40

**ఎసకొల్పు**
యిమ్మెయి నెవ్వరే నెసకొల్పి నేఁడు
మిమ్ముఁ జేయించిరో మీరె చేసితిరో
[వ. యో. వి. 3–1036

**ఎసగొను**
యింతి నీపై మోహ మెసగొని యుండు
[సుభ. క. ద్వా. 686

**ఎసపెట్టు**
కపురు, మొకదాకిరి గడించ నీకు వచ్చునా
యిపుడిట్టె నీకుదా యెసపెట్టేనా
[17–577

**ఎసరెత్తు**
కొసరుచు నాతోఁ గూటమి సేసే
ఎసరెత్తుకుమీ యింకాను
[శృం. సం. 12–276

## ఏ

**ఏఁకట**
యిరవై శ్రీవెంకటేశుఁ డితడిట్టెనన్ను నేలె
యెరవుల వారికేలే యేఁకట చూపఁగను
[13–152

యేఁకటతో శ్రీవెంకటేశుఁడె
తా నన్నుఁగూడె
పోఁకె చన్నుమొనలకు జోడు దొడిగీనా
[15–238

**ఏఁకటార**
మూఁక గమికాఁడ నేను మొక్కెద
శ్రీ వెంకటేశ
యేఁకటారఁ గడపేవా నెంచుకో మా
పొఁజు
[6-64

**ఏఁకారు**
వరుసకు వచ్చినాపె వద్దనే వుండఁగాను
యిరుగు పొరుగులాపె యేఁకారఁగాను
సరిఁ గానుకిచ్చినాపె సారెకుఁ జూడఁగాను
గొరబుగ నన్నునేల కొంగువట్టేవయ్యా
[13-161

**ఏఁగివచ్చు**
యేఁగివచ్చి శ్రీవెంకటేశ నన్నుఁగూడితివి
చేఁగదేర మెచ్చితీను చెవిసోఁకెనా
[14-33

వేఁగాక శ్రీ వెంకటాద్రి విభుఁడిట్టె
నన్నుఁగూడె
యేఁగివచ్చి యే యింతుల కిట్టె
పంతమిచ్చెనో
[14-156

**ఏఁగుపెండ్లి**
పైపై నీకిది వో పల్లకి వెట్టం పెనమ్మ
యీపొద్దే తమకు నేఁ దేఁగు బెండ్లా
[13-55

**ఏఁటువెట్టు**
మాటాడఁ దరిలేదా మనసియ్య దరిలేదా
గాఁటముగ దెరవేసి కలయరాదా
ఏఁటవెట్టి శ్రీవెంకటేశుఁడిదెనిన్నుఁగూడె
యీటుగానే మన్నించె నిఁక నెదురేదే
[14-169

మేటినిన్ను మెచ్చఁబోయి
మేనవావి చుట్టుకొంటే
యేఁటవెట్టేఁ దమకము యేమిసేతురా!
[17-455

**ఏఁటేఁటివో**
అంతరాత్మ శ్రీ వేంకటేశ్వరుఁడు
అన్యము భజించఁబోటేది
యింతట నమ్మక దేవతాంతరము
లేఁటేఁటివో మరి చెప్పుదురు
[8-117

**ఏఁతపు మెట్లు**
యితరలోకా లనెడి యేఁతపుమెట్లప్రాణులు
కతలమోక్షమార్గము గంటిమనేరు
[7-27

**ఏఁపు**
మొగమెంతచూచినా మొక్కలె
మొక్కటఁ గాక
యెగసక్యాలకు నిన్ను యేఁపఁదీరునా
[14-266

**ఏఊరి కే ఊరు**
కలువరేకులముంపు కలికి నీ కనుసొంపు
జలజపురూపు నీ చాయలచూపు
యెలమితో నిందు కే వూరి కే వూరు
తొలఁకుగచ్చులుమాని తొలవయ్యా నీవు
[15-17

**ఏకతము ఆడు**
ఈడనేకతమాడఁగానింత నిన్నుగోపగించె
ఆడరాదా అందు గొంత ఆపెతోడను
[13-106

**ఏకతవేళ**
చెక్కుచేతితోడ నింకా సిగ్గువడేవు పతితో
మక్కువ నేకతవేళ మరఁగేఁటికే
[14-100

అమర శ్రీవెంకటేశ అట్టె నన్నుఁగూడితివి
సమమై యేకతవేళ సతమైతి గాక
[17-553

**ఏకాంగ వీరుఁడు**
అదివో నిత్యశూరులు అచ్యుత నీ దాసులు
యెదురులేని వారు యేకాంగవీరులు
[6-25

**ఏకాంతము చెప్పు**

యీడనీకుఁజెవిలోన నేకాంతముచెప్పితిమి
వాడుమోవి చవిగొని వలంబెటేవూ
[శృం. సం. [18-393

**ఏచికాచు**

నానా జంతువులందు నవభ క్తి గలిగితే
హీనాధిక్యములేక యేచి కాతువు
[9-190

**ఏచిన సమయులు**

ఆచార్య పురుషులు అవ్వలఁ గొందరు
యేచిన సమయులై యేర్పడిరి
[5-324

**ఏటువెట్టు**

గూటిలో దవ్వుల వాఁడు
కొండలెల్ల నునుపంటా
యేటవెట్టి యేఁగినట్టీ హీహీ నేము
11-3-28

యీటుతో శ్రీవెంకటేశయీకెనిట్టేకూడితివి
యేటవెట్టే యీలాగు లేమిచెప్పేమయ్యా
[18-285

**ఏటువెట్టుకొను**

మాటలేదా మరి తన మనసుకు రూపుగద్దా
చీటికి మాటికినేల చేఁత చేసీనే
పాటించిన తమకాన పంతమెల్లా తనకిచ్చి
యేటవెట్టుకొంటే యీల యెగ్గురేఁచీఁదాను
[14-69

**ఏటి నడుమ పైరులు**

శ్రీకాంతునిపై జేయని భక్తులు
చెంబుమీఁది కనకపుఁబూత
దాకొని విష్ణుని తెలియని తెలువులు
తగనేటి నడిమి పైరులు
[7-1

**ఏటు**

పోపో మరుని యేటు పూచిన పువ్వు
[14-283

**ఏడ**

యేడగా నాకునిట్టె యిచ్చకా లాడేవు నీ
రాడు వచ్చి ముంతచొచ్చె రారాదా లోనికి
[14-214

**ఏడకేడ**

జోడుజోడు గూడదాయ
చొక్కుఁదనము మానదాయ
యేడకేడ తలపోఁత యెంతసేసె దైవమా
[5-128

కూడపెట్టుఁ దేనెలు గొందులఁ బిల్లలఁబెట్టు
యేడకేడ సంసార మిఁక నెంతగలదో
[9-179

**ఏడు జలధులు**

వేడుక వాల మాకాశవీథితోఁ బెనచినాఁడు
యేడుజలధులు చేసె నిదె మోకాళ్ళబంటి
[7-116

**ఏడేజేనలు దేహము**

ఏదేజానలు యీ దేహంబును
యేడానిఁక మరి యెరఁగము నేము
[9-36

**ఏడుజానల మేను**

యిల నేడుజానలమే నిందులోనివాఁడనింతే
తలఁపు బ్రహ్మాండాలు దాఁటిపోయ్యాని
[7-193

**ఏతరీఁడు**

నీతోడిచుట్టరికాననే మొక్కేతేనన్నుఁగూడె
యీతల శ్రీవెంకటేశుఁ డిచ్చకాననూ
నీతితో నన్నడిగేవు నీ వెఱఁగవటె యిటి
యేతరీఁ డాతఁడు నీతో నేమందునే
[17-459

**ఏతా యాతన**

యెందరొకో యీ దుఃఖ నివృత్తికి
యెడసి మిమ్ముఁ గొలిచినవారు
యెందరొకో సంపదలకు లోనై
యేతాయాతనఁ బడువారు
[6-138

ఏతు

అతఁడు నీవు నొక్కటైతే నొదురుగాక
యేతునమ్మంటకు నేమెవ్వరిలో వారము
[13–23

చేతికి విడెమిచ్చి చెమరించీ మేనెల్లా
యేతున నే మడిగెనో యియ్యవయ్య
[14–248

చాలుఁజాలు నేతులు సటలు నీ రీతులు
[15–133

యేతు నీకు గలిగితే నెందైనాఁజూపుదుగాక
ఆతని నావద్దఁ దిట్టే వదేమే నీవు
[17–313

నీతగులు చూపితివి నెగులెల్లాఁ బాపితివి
యేతు నీకు గనమాయ యియ్యకొంటి వందుకూ
[17–377

[సూ.ని.లో లోపము, దోషము, గర్వోక్తి బడాయిమాట అనే అర్థాలే ఇచ్చారు]

ఏతున

కాతరపు జన్మానకుఁ గార్యకారణమేది
యేతున గరుడునికి నెదురా పాములు
[6–72

ఏతుల

కాతరానమాయింటికి గక్కనఁ బిలిచితేను
యేతులెంత నేనేనని యెట్టుండునో
[13–14

చేతులు చాఁచినది నేసలు వెట్టినది
యేతుల శ్రీవెంకటేశ ఈ పిన్నది
[15–245

ఈతఁడె నీకెంత చనవిచ్చెనో కాక
యేతుల నీగుణముల కిందరూను మెత్తురా
[17–195

దొరతనము గలది యేతుల చిట్టుగందాలది
మురిపేన నీదిక్కు మొకమైనది
[17–204

జాతిగ శ్రీవెంకటేశ చనవిచ్చితివి నాకు
యేతుల నిన్నుఁగూడితి యిఁక నేలమరఁగూ
[17–250

చేతికిలోనై యున్నాఁడు చిల్లరచేతలు మేన
ఘాతలుగ లేవు కదా కనుకోవమ్మా
యేతుల నీ చెప్పినట్టు యేమి సేయుమన్నాఁ జేసీ
యీతల నొరసిచూడు మింకా నోయమ్మా
[17–466

ఏతులు

ఏతులకు వనితలు యెవ్వరేమియాడుకొన్న
నాతఁడు నేను నొక్కటే అంటిగదరే
[13–73

యేతులు నెరపవచ్చు నెమ్మెలాడుకొనవచ్చు
నాతోడి నవ్వులె నయమా నీకు
[14–270

కామించి నగవచ్చేవు కాఁగిట బిగించేవు
యేమిన నని వారితో యేతులా నీకు
[17–223

చేతనిన్ను నంటగాను సిరసు వంచితివింతే
అతఁడె శ్రీవెంకటేశుఁ దందుకేమి
యేతులకుఁ గూడితిరి యిద్దరు నిక్కడనే
నీతితో బదుకవమ్మ నీకేల వెరవ
[17–382

ఏదెసాఁ దానై యుండు

యేదెసాఁ దానై యున్న యీతనికి శరణు
శ్రీదేవి మగఁడైన శ్రీపతికి శరణు
[9–85

ఏపొద్దూఁ గలుగు

దాపై శ్రీవెంకటేశు పాదములందుఁ గాణాచి
యేపొద్దూఁగలుగువాఁడు యెక్కువగాఁడా
[9–68

ఏలాటాలు

యేఁటికయ్యా నీవుమాతో యేలాటాలాడేవు
నాఁటకపు దాననా నవ్వేదానఁ గాకా
[18–278

మెగ్గులేకాతనికవి యేలాటాలై వుండఁగాను
కగ్గి కాంతాళించ నేలే కన్నవారికి
[18–374

ఏలిక బంటు వరుస
మేలి ప్రహ్లాదునికిఁగా హిరణ్యకశిపు నొద్ద
యేలిక బంటు వరుస లిందె చూపితిరి
[8–68

ఏవపుట్టు
అంచలఁ దెరువుకని యడతిఁ బడఁగనేలా
యించుకంత యేవ పుట్టదేమి పాపమయ్య
[11–27

ఏవూరి కే వూరు
వేవేగనరాని విభునితోడి పొందు
యేవూరి కేవూరు యేవూరే
[12–177

ఏవూరికేవూరు ఏనాటి రుణము
సోవల నీ శరణము చొచ్చిన నాకు నివి
యేవూరికేవూరు యేనాఁటి రుణము
[11–126

ఏహీ
నూలికోశఁ గట్టువడి నున్న నేనేమురినేను
యీలాగు నా బదుకెల్ల యేహీ నేను
[7–279

## ఒ

ఒంటికాలనె యాఁగు
కని మీరు చని వరకాల చోరకుని
ఘనరోషమున నొంటికాలనె యాఁగి
[వ. యో. వి. 6–256

ఒంటిన యాసలు
వొంటివాఁడనై వుండివూరఁగలవెల్లాఁగోరే
వొంటిన యాసలతోడ నూహూ నేను.
[7–279

ఒండు
మెండుగఁ జీరలు దీసి మెరసిన చేతుల
దుండగాలెంత నించినా దోసమనేమా
అండనే పదారువేల ఆయాలుమోచిన నీమె
వొండె మా చన్నులు మోవనోవ దనీనా
[13–92

చెక్కున బెట్టినచేయి నేసపెట్టినట్టి చేయి
వొక్కటికాదా మననొండు రెండాయ
[14–253

నిండఁ బన్నీరు చల్లరి నిట్టూర్పు నించి
దండనె విసరరె దప్పిఁ బొందీ
వొండుపచారాలు నేనొకటి నేసినా లోఁగీ
యెండలెల్లఁబాపి తగ నిటు రోడితేవే
[15–266

ఒందిలి
మందావులు కల్లలు మాకులెల్లా మొల్లలు
వొందిలి మాతోడి పొందు కోపుదువా
[13–209

ఇందుకంటె నేమినేతు నిదివో నేను
వొందిలిఁ దాఁబిలిచితే నూఁకొననా నేను
[15–125

ఒక కాసు చెల్లింపకుండు
అకట యెన్నాళ్ళాయె నౌరౌర వగరి
కొకకాసు చెల్లింపకున్నాఁ డటంచు
[వ. యో. వి. 6–210

ఒకపొత్తునఁ గుడుచు
జడిగొని యేకాంత లోకాంతమై
మతిసంగతి నాపుఁ డీతఁడు
పొడలుచు వైదిక లౌకికముల నొక
పొత్తునఁగుడుచును యీతఁడు
[7–158

ఒకమొక్కు మొక్కు
భావించొక మొక్కుమొక్కి భారము
నీపై వేసిరి
పావనపు నీ దాసులే పంతపు చతురులు
[8–49

ఒకటి పదియారగు
వొకటి పదియారై యనుభవింపఁ జేయుంగాని
ముక్తికిం దెరువు చూపనే రావు
[వై. వ. మా. గీ. 7

ఒకరిఁ దడవు
అకటా శ్రీ వెంకటాద్రీశు దాసులు
వొకరిఁ దడవుదురో హరిమాయా
[8–109

ఒక్క కొలికికిఁ దెచ్చు
బలు భూమి దూరి వొక్క కొలికికిఁ దెచ్చినాఁడు
నిలిచి యంతరిక్షము నిండి భేదించినాఁడు
[11–10

ఒక్కపాటు అగు
యెలమి శ్రీ వెంకటేశుఁ డింతలో విచ్చేసి కూడె
పలుకుఁబంతమునొక్క పాటాయఁ గదవే
[15–50

ఒక్కసరి
ఇందరు నీకొక్కసరి యెక్కువ తక్కువ లేదు
చెంది నీసుద్దులు యేమి చిత్రమో కాని
[10–8

ఒక్కు
విందుల నెవ్వరియింత వేఁడిపాలారగించితి
కందువ నీమోవి నొక్కెఁ గటకటా!
[17–332

ఒగరు
నిగిడి శ్రీవెంకటేశ నీ మహిమలే యవి
ఒగరులేక మన సొదఁబడి వుండేను
[11–178

ఒగరువేయు
చిగురుటధరము చిందఁజొచ్చె నింతలోనే
వొగరువేసునో యేమో వోపుదువా నీవు
[14–133

ఒగ్గాలివాడు
ఒగ్గాలివాఁడుగదె వో యమ్మా
సిగ్గున వాకగవడె చిలుకచందమున
[16–2–115

ఒగ్గు
దగ్గరి విన్నపానకు తరుణి గాచుకుండఁగా
వొగ్గకవుంటివి తడవున్న దాఁకాను
[17–144

ఒచ్చముదీర
మెచ్చుమి కానేఁటికి మేకుల నిన్నుఁబొగడి
వొచ్చముదీరా నాతఁడు వుపచరించగను
[15–209

ఒట్టి
వొట్టిననీకాఁగిలయోధ్యలోని పట్టము
నెట్టన శ్రీవెంకటేశ నీ దేవికి
అట్టుగా నీ వింతలో నాఋడి రాజ్యమేలితివి
యిట్టె మరురాజ్యమేలె యింతి రతులను
[15–228

ఒట్టికొను
పూపిరిమోచిననాఁడే వొట్టికొంటి నాసలెల్లా
మాపుదాఁకా వేసరిన మాన్పఁ బొయ్యీనా
[8–53

ఒట్టిన సొమ్ము
వొట్టినసొమ్ముకు వేరొకరు చేయి చాఁచితే
తట్టినీవు వహించుకోఁ దగదా సర్వేశ్వరా
[6–36

ఒట్టుక
వట్టినదే వంతమా పైకొని మాటాడరాదా
గుట్టుతో నీ పతిచెంతఁ గూచుండఁగా
వొట్టుకదోసములేదు వొగినీకుఁబొద్దువోదు
పెట్టే గిలిగింతలకే బెట్టి నవ్వరాదా
[13–101

ఒట్టుకమాటలు
గట్టిన చనుమొనలైతే కరసానఁబట్టేని
వొట్టుకమాటలె తేనెలూరఁగవి
[13–87

ఒట్టుకొను
ఇట్టుండవలదా యిరవైన మోహము
వొట్టుకొనీఁ జెమటలు ఉవ్విళ్ళూరను
[13–118

ఒట్టుదిద్దు
చుట్టైన దివి సోమసూర్య వీథులకు
నొట్టుదిద్దెడు సూర్యసోమ వీథులును
[వ. యో. వి. [3–771

ఒడచూఱలగు
ఒట్టినబొమ్మల్ల నుడచూఱఁగాఁగఁ
బట్టి లేదను సర్వభక్షకులార
[వ. యో. వి. 4–1199

ఒడబడికె
మనసులో నంతలో వొడలుడికె
చేసి మలయుచునేవే నిలుతువు
కనుఁగొన నీవే సుజ్ఞానమార్గము
కైవసముగాఁ దెలుపుదువు
[8–240

ఒడలిమోపు
పాపపుణ్య లంపటాలఁ బరగిన జీవునికి
నోపననవచ్చునా వొడలిమోపు
[10–88

ఒడలి రోఁతలు
కడనుండే విజ్ఞానికిఁ గాదిటువలెను
వొడలిరోఁతలు చూచి వూరకైనా నవ్వును
[9–78

ఒడలుమాను
ఓహో వొడలు మాని(మా వొడలునేః)
వోపికె గడు మేలు
యీహల నీ వుపకార మేమని నుతింతు
[10–41

ఒడలు మోయు
ఒక్కఁడే యీ జీవుఁడు
వొడలు మోవనినాఁడు
యెక్కడికెక్కడి మాయ యేమి
గట్టుకొనెనో
[8–263

ఒడలెత్తు
పశుమృగాదుల వొడలెత్తినప్పుడు
పాయని బందుగుఁ డితఁ డొకఁడే
విశదపు దుఃఖపు వేళలనైనా
విడువని బంధువుఁ డితఁ డొకఁడే
[11–104

ఒడలోము
జడిగొన్నగుక్కిళ్ల చవిగొన్న యందాఁక
వొడలో మూటలు మోహ
ముడుగు నందాఁకా
[5–152

వుడుగని కర్మము లొడలోముటలును
జడులము మా కిది సహజము
[10–15

ఒడలోముకొను
వొడలోము కొనకుంటే వుపేంద్రుఁడు
రక్షించు
పొడిఁబడకుంటేనే పూర్ణభావ మలరు
[8–152

ఒడికపు రాజసము
పడఁతు లిద్దరిమీఁద బాదములు చాఁచుకొని
వొడికపు రాజసాన నొత్తిగిలి
[5–303

ఒడికము
వొడికాన విడెమిచ్చి వున్నతిఁజేతులుఛాఁచి
కడపలోననె వుండి కాంతయదే
[15–248

ఒడిగట్టు
ఎన్నఁడిక యేది గొలఁదిపాటు
వున్నతలపు మాయలకే వొడిగట్టవలసె
[9–151

వేగిలేచి సంసార విధులకే వొడిగట్టి
యేగతిఁ గొసరిసీపై నేఁట (?) వేసేము
[10–2

పాపముఁ బుణ్యము పరగ నొకటనదె
వోపిన వారలు వొడిఁగట్టేది
[10–218

ఒచ్చపుఁబాపాలకెల్లా నొడిగట్టె మనసు
బచ్చనచంచలముల బాటిచెడెమనసు
[11-40

ఒడిగట్టుకొను
వొడిఁగట్టుకొనిన పుణ్యకర్మములు
గడి దాఁటినపుడె కైవల్యము
[9-287

ఒడిపికట్టు
ఒడిపికట్టుకు వంక నొకవంక డిగ్గి
కడు నేమరిల సందుకట్టుగాఁ జూచి
[వ. యో. వి. 7-99

ఒడివటి
వొలిసీ నొల్లని నిన్ను వొడివటి
తీయుటకంటె
అలిగి నేనుఁ బవళించు టదియే మేలు
[17-327

ఒడివట్టి తీయు
వద్దనుండి పీకాపె వలపులు రేఁచఁగాను
బుద్ధిచెప్పితే వినేవా పొరుగువారు
వుద్దండానవె నిన్ను వొడివట్టి తియ్యగాను
కొద్దిమంటి వింతేకాక గుణమెరిఁగేవా
[17-20

ఒడివట్టు
వొడివట్టి నన్నింత వొడఁబరచ నేలయ్య
వుడుకు నిట్టూర్పుగాలి వెళ్ళ సోఁకీని
[18-381

ఆడనుండి గందము పీ కంపఁగాఁ
దెచ్చితి మింతే
వూటిగపు వారి నేల వొడివట్టేవు
[18-398

ఒడులు
ఊరకున్నా నెఱఁగకు వొడులు
సోదించ వచ్చీ
కేరి వొక్కరొక్కరమే గెలువఁగ లేమా
[13-134

ఒడ్డారము
చెప్పినట్టు నేసితేను చిత్తమేపో చుట్టము
యెప్పుడూ వొడ్డారమైతే నెరఁగఁగాని
[14-215

అడ్డమాడకువమ్మ నీ వాతనితోను
వొడ్డార మతఁడు నీతో నొనరించీనా
[17-448

ఒడ్డుఁబొడవు
ఒడ్డుఁ బొడవగు గుబ్బ లొరయుచు
గనరాఁగా
దొడ్డవారికిఁ బయ్యెద తూల నింత యేఁటికి
[4-30

ఒడ్డుకొను
వొయ్యనె ధనధాన్యాలు వొడ్డుకొని
వుండఁగాను
అయ్యో సుజ్ఞానము లల్లాడఁ బడెనా
[అ. 16-21

చేయెత్తియొడ్డుకోకువే చేరియానవెట్టకు వే
బాయల నాతఁడు నీ చల్లలంటీని
[18-385

ఒడ్డుదప్పులు
ఒకరికొకరు వొడ్డుదప్పులనే
పకపక నవ్వు పచరించేరు
[8-162

ఒత్తగిలి బోరగిలి వుండు
వొత్తగిలి బోరగిలి వుండఁజొచ్చెఁ
గృష్ణుఁడు
తత్తరానఁ గూర్మావతారమైన గతిని
[10-262

ఒత్తినచేఁతలు
చిత్తమో కర్మమో జీవుఁడో దేవుఁడో
వొత్తిన యీచేఁత లొకరివి గావు
[5-212

ఒత్తుకోలు
చిత్తమువచ్చి నావద్దచేరి వున్నాఁడవు గాక
వొత్తుకోలు వలపైతే వుండేవా నీవు
[17-337

ఒత్తుకోలుసేయు
వుడివోని యాసలు వొత్తుకోలుసేయఁగాను
యిడియక యీ ప్రాణఁదేల మానును
[16-1-8

ఒదికిలు
ఖిన్నుఁడై వారి వాకిటనున్న పంచ
తిన్నెపై వొదికిలి దేవుఁడా యనుచు
[ప. యో. వి. 4-832

ఒద్దికి
వహికెక్కఁ ద్రిపురాల వనితల బోధించి
మహి నిందర వొద్దికి మరలినట్లు
[9-144

ఒప్పగొను
చెప్పితేఁబానునందురు చేసిన దోసములెల్లా
వొప్పగొని మన్నించ నుచితమా నీకు
[7-77

ఒప్పన
ఎట్టువలసినాఁజేయు మేమీనన నేరమయ్యా
వొట్టిన నామనసు నీకొప్పన సుమ్మయ్యా
[9-16

ఒప్పనగొను
యిప్పల్లేరులాయ మోవి యేమోయి
వొప్పనగొనుమీ నేడు వోవోయి
[13-250

వాటమై యెవ్వరికిని వసముగావు
పాటించి వీటిని వొప్పన గొనవయ్యా
[10-154

ఒప్పనచేయు
అంచల నీవంతర్యామివైన యీదేహము
పంచేంద్రియముల కొప్పన సేతురా
[8-55

అందపు శ్రీవెంకటేశ యన్నియు
నీ మాయ లివి
పొంది నీ కొప్పనసేసి భోగింతమయ్య
[10-253

ప్రాణేశ దయఁజూడు పదరితివేని
ప్రాణము లీసు నొప్పన సేతుమింక
[అ. మ. శ. 23-58

ఒప్పనముసేయు
నీతితో శ్రీ వెంకటేశ నీపాలివాఁడఁ గాన
జాతితో సర్వము నీ కొప్పనముసేసితిని
[9-154

ఒబ్బిడి
వొబ్బిడైన వేదమార్గ మొల్లని
పుణ్యమంటేవు
జిబ్బిటాయ తపమేలె జీవుఁడ
[16-1-14

ఒమ్మ
మమ్మనేల కడువేరు మాటిమాఁటికి
వొమ్మదు మాకు వలపులో చెలులాల
[17-399

ఒరఁగుదిద్దు
ఉరుతరంబగు దీని యొరఁగు దిద్దంగ
వెరవుగల్గిన మాకు వినిపింపుమనిన
[ప. యో. వి. 521

ఒరగోసుకొను
వొడ్డినగర్వాన నాతో వొర గోసుకొన్నది
నడ్డలాడి నీవింత చనవు లిచ్చితివా
[శృం. 16-52

ఒరటు
చెప్పరాని తిట్టుదిట్టి చేయెత్తి మొక్కితేను
వొప్పగొనవద్దా మరి వొరట్లేమిటికి
[13-243

అపకార మింతేకాని వొరటుగాదు
కపటాలు మాని సతిఁ గాఁగిలించవయ్యా
[14-111

యీహలమనసురాక యితవెంతసేసినాను
వూహించి చూచినను వొరటువైతోఁచును
[17-394

ఒరతొమ్మిదిచాఁచు
వొరసేవదేమోయి చోటావ వన్ను
వొరసేఁటో నీకు చాలె వో మరఁదల
వొరకునెత్తుకు వరి వో టావ నీవె
వొర తొమ్మిది చాఁచావో వో మఁరదలా
[15–57

ఒరవరి
వుంటిమి నీ వన్నిటాను వొర వరివోదువు
పెంటవట్టు వరసాలఁ బెనఁగనేలా
[15–231

ఒరవులాడు
ఒరవులాడకవోవె వోని మాయ నాతోఁ
దొరలేవు నినుముట్ట దోసము
[11–3–41

ఒరపోలిక
ఇయ్యంతి మురిపెము యెట్లుండెనే
ఒయ్యారముతో నొఁరపోలికనో యనఁగా
[4–124

ఒరసుదైవాలు
వరుసవారిఁ బిలువ (చలువ?)
బడిబడిఁ బారితెంచి
ఒరసుదైవాల మిండఁ దూళ్ళవెంట
[11–2–69

ఒఱ్ఱి
వొఱ్ఱియై ప్రకృతి వొరసి వేఁటలో
యిఱ్ఱి వలెనే యెలయించిని
[81–224

ఒలపక్షము
ఒలపక్షములే నొక్క దేవుఁడవు
నలినాక్ష హార నమో నమో
[11–97

ఒలయు
కలికి సూడిదవట్టె కమలపు మొగ్గలను
వొలిసి నీ వురమున వొత్తుకొంటివి
[14–19

ఒలసే నొల్లములు
ఎలజవ్వనము కొల్లలీదా వాదా
ఒలసీ నొల్లములనీ వొల్లకుంటె నొల్లవు
[4–119

ఒలియు
బలిమి శ్రీవెంకటేశ పట్టి నన్నుఁ గూడితివి
వొలిసే నీ తలపులోన వుండేరా నేను
[17–260

బలిమిలోనై నమీఁదఁ బంతమాడఁబనిలేదు
వొలిసి కాఁగిట నిట్టి వుండు మనరే
[17–277

ఒలిసీనొల్లములు
ఎంతనడ కెంతవడి యేమిదలఁచు
కొంటివో
యింతవొలసీ నొల్లము లెరఁగదా చెలియా
[17–293

ఒలుగులు వారు
సలిగె మాటాడితే సాదించేవారు గలరా
వొలుగులు వారఁగ నవ్వుదురుగాక
[14–98

ఒల్లనాలు
కమ్మినీకు మోహించి కానుకియ్యఁగానువట్టి
కొమ్మల నిమ్మవండ్లందుకొమ్మందువా
వుమ్మడిఁజూచినవారు వొల్ల నాలుగాఁగాను
యెమ్మెల కిప్పుడితఁ డింత నేసె ననరా
[13–115

ఒళజొత్తులు
జొత్తులుగా గరంగె వొళజొత్తుల
నాడుము వేంకటేశ్వరా
[శృం. వృ. వ. శ. 38

ఒళవు
తనువే వొళవు తలయే దండెకాయ
ఘనమై వూర్పులు రెండు కట్టినతాళ్లు
[9–178

యెలమి శ్రీవెంకటేశ యిట్టి నీవినయాలకు
వొళవుగా సిగ్గుపడ నోపుదునా నేను
[14-202

ఒళ్ళు(దప్పు
యెక్కుడు నీనవ్వులకు నీసడింతు నింతెకాక
యెక్కుడానీవొళ్ళ(దప్పులెంచజోటుగలదా
[17-106

ఒళ్ళుబట్టు
వూహల నాభోగమెల్లా వొళ్ళు(బట్టి నంటానుంటె
దాహముతోడ నినుమ దాగిన నీరాయ(గా
[8-41

ఒళ్ళు(బెట్టు
యిల్లిదె శ్రీవెంకటేశ యిటనన్ను(గూడితివి
వొళ్ళు(బెట్టిన సొమ్ములువొద్దికె(గూడుదవా
[13-254

## ఓ

ఓక
రాసికిమీ(ద మిక్కిలి రాకాసినతులున్నారు
మోసమోక యేలుకో నీ మోహమునను
[14-262

ఓగు నూతులు
ఆయములుసో(క నాత(డానలెల్ల బెట్టుకో(గా
యీయెడ నవ్వులు నవ్వే వేమమ్మ నీవు
వోయమ్మ శ్రీవెంకటేశు(డోగు నూతులలో(గూడె
నీయిచ్చ నాత(డున్నా(డు నీవుమెచ్చరాదా
[17-385

ఓజ(=పాడి, ధర్మం,)
ఇల్లాలికిదె వోజా యిచ్చకమే వలె(గాక
వొల్లని ఆత(డు దానే వొద్దికయ్యా(గాక
[17-286

ఆనవెట్టకుర నీ వన్నట్టే వినే(గాని
మాన వెంత చెప్పినా నీమంకు వోజలూ
[17-317

ఒదన్నా మానవు నీవోజ లిట్టివి
పెద్దరికములు సేయుచు(బ్రియములాడేవు
[17-499

ఓచిక (?)
చూచినయందెల్ల చూపును రూపము
వోచిక (?) బొగడిన వుండునోటను
[8-141

ఓజ
నీవోజ గా దిది నిన్నెఅగవా
బూవపునరసాలేల పూ(చవచ్చేవూ ?
[17-3

ఓజకు వచ్చు
అన్నిటాయిచ్చలాడి సుద్దాత్మరాలునై తేను
వున్నతి వోజకువచ్చి వుచ్చున మెచ్చేవు
[13-102

ఓజ తప్పు
యేజాతి నోరికైన నెంగిలిలేని మంత్రము
వోజదప్పితే(జెడక వుండే మంత్రము
[6-153

ఓజలు దిద్దు
యెగ్గుపట్టిమాటుసేసే నిటువంటివా(డవని
దిగ్గన నీవోజలు దిద్దేనా నేనయ్యా
[17-144

ఓజా(?)
అద్దుక శ్రీవెంకటేశ అంతర్యామివి నీవు
వొద్దికతో రక్షించు నావోజ(?)దోడు
[8-216

ఓటు
తరితీపులవల్లను తమి వుట్టిమీ(ద మీ(ద
కెరలిన వోట్లలో కినరులు వానెను
[14-72

ఓడబేరము
వోపినవారికి వయసోడ బేరమువంటిది
వోపనివారికి వేఁట వుచ్చువంటిది
[13–204

ఓడబేహారి
తగిన సంసారసముద్రములోనఁ దిరిగెడి
బిగువు దేహపుటోడ బేహారివాఁడ
[9–35

ఓడ విడిచి వదరిడు
ఇంటివేలుపు వేంకటేశుఁగొలువక పరుల
వెంటఁ దిరుగుట దోడవిడిచి వదరిడుట
[11–3–38

ఓడికజేయు
ఆడికఁబొందనంచు నిజమాడి మరి
నన్నుఁగూడి జూద మి
ట్లోడి కలంగి సాక్షి సతి నోడికఁ
జేతురె వేంకటేశ్వరా
[శృం. వృ. ప. శ. 44

ఓడుపడు
దొడ్డతన మేదియందు దొరయాడ
నున్నవాఁడు
వొడ్డి హరిఁగొలువక వోడుపడె జీవుఁడు
[6–13

ఓడుపోవు
ఓడుపోయినట్టి వుంగిటి బతుకుల
యాడగిలఁబడే మేమొకో
అ. [16–1–5

ఓఁదానఁబడు
అండనే మోహాంధకార మనెడి
మా దిగ్గజము
దండి మీ దయనేటి వోఁదానఁబడెను
[5–331

జనులలో నుత్తమపు జన్మమే నమ్మితినా
వొనరఁ గర్మమనే వోఁదానఁ బడినది
[6–20

ఓపనోపేనను
వోపనోపే ననరాదు వొద్దిక శ్రీవేంకటేశు
చేపట్టిన మాయలోనఁ జిక్కినది లోకము
[10–193

ఓపిక వోపములు
వోపిక వోపములిదుటు చూపెడిది(వి),
చేపట్టుకయిటు చెలఁగే మిదివో
[10–294

ఓపె
అందివాదులకు వచ్చేవదే మోపె
మందపసులు దవ్వేఁగె మమ్ము విడవోపె
[13–12

ఓమరు
పొల్లవోనిపూవుల పుప్పొడి పొది నేసెనే
వొల్లనన్నఁబోదు దీని కోమరమ్మ చెలులు
[16–2–44

ఓము
ఏమి భాష్యముననో యిటు విచ్చేసితిగాక
వోమి నీ యవసరము వొకరికి నచ్చునా
[13–22

నేమమున మాటాడఁగా నేరకుండినాఁ జవి
వోముచును ముద్దరాలై వుండినాఁ జవి
[13–65

మేమాడుఁ దనతోడ వేసరితిమిన్నిటాను
వోముచు నెన్నాళ్ళదాఁకా వోరుచుక
వుందునే
[17–437

ఓముకొను
యీమురికి దేహమెకా యెంతగాలమైన
నేను
వోముకొంటా భువిమీఁద నుండఁగోరేది
[18–288

ఓరంతప్రొద్దు
వొప్పించె నాసలకు వోరంతప్రొద్దు
తిప్పించె కోరికల తిరిగి నలుగడల
[8–127

ఓరంతప్రొద్దు నొసఁగు
కోరినవారికిఁ గోరిన వరములు
ఓరంతప్రొద్దు నొసఁగుచును
[11-3-108

ఓరపారు
తారుమారు తాఁకు సోఁకు తప్పుఁదోఁపు లిన్నియు
వోరపారులేనివెల్ల వొక్కటికా నిజము
[5-91

ఓరసేయు
భారపు వెంకటగిరి బాపఁడా మమ్ము
వోరసేయక కూడితి వో బాఁపఁడా
[4-90

అందు నున్నందుల కావగింజంత
చిందునేసిన నోర సేసిననైన
[వ. యో. వి. 7-1080

వోరసేయుచు నెంతలేదని వూరకే మీ రుంటిరేనియు
వారికినిఁ గొఱగాను నే నెవ్వరిని నెఱఁగను మిమ్మేకాని
[6-35

ఓరికొట్లు
ఓరిపోయదేడ సుద్ది వుండఁబట్టదా (వోసి)
వోరికొట్లు గొట్టగా వొద్దికి వచ్చితినే
[17-346

ఓలవేయు
యేలుకొన్నవానివలె నెవ్వరుంటా నెరఁగను
వోలవేయవచ్చి నాపై నో యమ్మ వీఁడు
[16-2-6

బాలుఁడు సేసేటి పనులా
ఓలవేయవచ్చి నో యమ్మా
[16-2-81

చెల్లఁబోకె కోకుంటినా సిగ్గున నుంటిఁగాక
వొల్లనె నన్నింత దూరి వోలవేసేవు
[17-252

మిక్కిలి వానికత్తెవు మించి వోరుచు నాతఁడు
వొక్కసైతిరిఁక నీపై నోలవేసేనా
[17-448

ఓలివెట్టు
ఓలివెట్టక మున్న యువిద దా నిన్న
నిన్నదిగా బొడగాంచె నిరతి నో దేవ
[చక్ర. మం. 97

ఓవ
శ్రీవెంకటేశ నీవు చెలియఁ గూడినవేళ
అవటించి నిజలక్ష్మి యనవచ్చును
వోవల నీసొమ్ములలో వురమున మోచువేళ
దేవి యలమేలుమంగ దిష్టమనవచ్చును
[15-56

ఓవ(లు)
ఓవలనె వేగిరించి వూరకె నిందలుగట్టి
శ్రీవెంకటేశ్వరుఁ జూచి సిగ్గువడియున్నది
[17-256

ఓవలు (?)
పూవులనొప్పెల్లజార పుడిసిట నిన్ను నెత్తె
వో వలపతికి లోనై వుండవె కొంతా
[17-176

ఓవలపెట్టు
వోవరిలో నాచేతికి వొంటిఁ జిక్క యిప్పుడిట్టె
వోవలబెట్టెనంటా వొ ట్లెలయ్యా
[14-226

ఓవరి
శ్రీవెంకటేశ్వరునికి చెలి యలమేలుమంగ
వోవరిగా నెలకొని వురముపై నున్నది
[13-198

నీవే నేనైతే నిలుచుందువా ఆడ
వోవరి నామీఁద నొరగుందువు గాక
[15-95

చేవదేర విన్ను వదె చిలుకచేఁ బిలిపించి
వోవరిలోఁ బానుపుపైనుండి మగువ
[15–248

వున్నది నీ రాకగోరి వోవరిలోపల నిట్టె
విన్నపమిదె యింటికి విచ్చేయవయ్యా
[15–265

**ఓవరి నందలి మేలు**
శ్రీవెంకటేశ్వరుని సేవ దనకెప్పుడట్టె
వోవరి నందలి మేలు వొల్లనన్నఁ బోదు
[5–330

**ఓవసేయు**
లావుల నీమన్ననకొలఁదులవారము నేము
వోవసేసి మమ్మునేల వొరసేవు విభుడా
[14–285

**ఓవోయి**
ఇద్దరము నిద్దరమే వోవోయి
వద్దు సుమ్మీ వట్టి పంతాలో వోయి
[13–250

**ఓసరించు**
ఓసరించి యేమిటికి నోపినట్టిదానఁగాను
ఆసలరక్షించు పుణ్యమదేసుమ్మీ యిఁకను
[13–36

**ఓ హరిసాహరి**
ఆకట యీజగతి నోహరిని సాహరిని
యొకఁడు నాతోఁ బోరనోపునే పోర
[ప. యో. వి. 6–465

## ఔ

**ఔఁగాదను**
వెలసినదేహము విషయాధీనము
యిల నౌఁగాదన నెవ్వఁడనయ్యా
[9–150

చాయలనే యెడనెడ నేనేమి చూచినా
సర్వము నీ ధ్యానమే కాక
యీయెడ నీ యర్థములో నితరంబిది
యౌఁగాదన నెడమేదయ్య
[10–76

దైవమా నీకల్పనలు తగవీవే యెరుఁగుదు
వీవల నౌఁగాదన నితరుల వశమా
[10–121

**ఔఁగాములు**
వూరకే మాయింట నీవు వాదవివ పాటి నీ
వొరగించవయ్య చవు లౌఁగాము లెంచకా
[6–60

అతని నడుగవో చిత్రగుప్త నాయందలి
యౌఁగాము లన్నియును
అతఁడే మీకుత్తరము చెప్పెడిని యన్ని
టికిని మముఁ దడవకుమీ
[7–60

ఇదె మున్ను నీవు మా కిచ్చిన పత్ర
మదె సాక్షులున్నార లౌగాములకును
[ప. యో. వి. 7–1072

**ఔభళపు సింహము**
నానాటికిఁ బెరగని నరసింహము
ఆనుక వరములిచ్చీ నౌభళపు సింహము
[8–153

**ఔభళము**
కాఁగలించుక యిందిర కనులవలపు చల్లి
అఁగెను శ్రీవెంకటేశు నౌభళా నను
[14–140

కంకణదారాలు
యిమ్యెడ నాయెడ మీ యిద్దరి సరసములు
కయ్యములు లేని కంకణ దారాలాయ
[15–24

కంకణముగట్టు
నీకంకణముగట్టి నట్టి నెలత నేను
ఆకంటు దీరుచవయ్యా అపరాధి నేను
[14–9

కంకణము కట్టుకొను
గరిమమాటాడితే నాకంకణముగట్టుకొంట
సరుగరావే యేల జాగులు నేనేను
[14–168

కంకణము సూడిగములు
కంకణసూడిగములె కడు నీతోమాటలాడీ
యింక ననుమానము నీకేఁటికే నేఁడు
[15–236

కంకణాలు కట్టు
కందువమాటలనే కంకణాలు కట్టికట్టి
సందడిఁ బెండ్లాడేవు చతురుఁడవు
[14–148

కంకి
కంకిగ బహునరకంబులు చొచ్చితి
నింకా భయము మది యెరఁగను
[9–28

కంకిగఁ జెరువులు కాల్వలనంటా
అంకెల నిర్మితమయ్యీ నివిగో
[9–93

కొంకక నీ రతులకు గులి నీ దేవులేకాక
పంకలొత్తె చెలులము వావిచెప్పేమా
కంకిగా శ్రీవెంకటేశ కంకదానేవచ్చికూడె
లంకెల చుట్టాలము మేలములాడేమా
[14–37

వంకలచంద్రులనించి వాఁడిపెట్టఁగాక నీకు
కంకిగారాతులలో ఘాతనేనునా
[14–112

కంగనాడు
బంగారు మెఱుఁగు చాయ
వడతి నొకతెఁగూడి
కంగనాదేవు నాతో కావియ్యరా
[శృం. సం. 12–51

కంగు
కొంగు జారినంతలోనే కూలెను
త్రిపురములు
కంగి గమనించినంతనే కలి
దోషములు మానె
[6–756

యింగితానగానరాదా యేలమొరఁగేవునాకు
కంగవద్ద ఆపెఁ జూచే కంగనైతిఁ గాక
[13–29

కొంగులేలపట్టను గుట్టున నుండిన వారి
కంగి వున్నవారులేరా కామినులు
[41–207

కంగుదేరు
సింగారించుకొనఁబోతే చీరగట్టవచ్చీఁ దానె
కంగుదేరిన బిడ్డనిఁ గంటివో యమ్మా
[13–188

కంచపు గాలావటించు
కంచపుగాలావటించే కలిమిలోవారమింతే
చంచలపు టాసలు చేయి చాఁచ నేఁటికి
[9–45

కంచపు పంతము
కంచపు పంతపు దానివి మాకత
లాలకించనేవే యీ
పంచల మాయలుమాని పదరాదా
[15–100

**కంచపుఁ బెండ్లి**
యెంచఁగ శ్రీవెంకటేశ యిందిర నీ కూటములు
కంచపుఁబెండ్లి మీకు గలిగెఁగా నేడు [15–129

**కంచపు రతి**
యెంచఁగ శ్రీవెంకటేశుఁడేలె నించుకే
కంచపురతి యొసఁగె కధుమకువే [13–155

**కంచము కూడు**
మంచముపైఁ దలపోతు మందె మేళమని యన
కంచము కూ డర్పింతుఁ గాదననేర [7–89

గట్టిగా నెవ్వరెవ్వరి కంచముకూడో యీ మాయ
దట్టపు సంసారముల ధర్మములై యున్నవి [7–124

కంచముకూడును కట్టిన కోకయు
వంచన మేనికి వలసిన దింతే [10–242

**కంచముపొత్తు**
కంచము పొత్తుకురాగాఁ గప్పురానవేసితిని
యెంచక యెవ్వరిది మేలేర్పరచరే [14–43

కంచముపొత్తువాఁడవు గనక నీ పాదాలకు
వంచనలేక యేల వాడి మొక్కే నేను [14–126

**కంచములోని కూడు**
యెంచరాని సురలవి యెన్నిగలిగినా
కంచములోని కూడే కలిగినది [9–249

**కంచాన నన్నము వెట్టి కాచు**
అంచల దేవతలకు నమృతమిచ్చిన నీవు
కంచాన నన్నము వెట్టి కాచుట నన్నెంత [7–217

**కంచుఁగుత్తిక**
కంచుఁగుత్తికల వారి గానములఁ జొక్కి చొక్కి
కంచుఁబెంచునాయఁబో నాకడలేనిగుణము [5–226

**కంచుఁబదను**
కంచుఁబదనుల కాంకల నేఁడిట్టె
వంచుకొన నీకు వశమా [14–289

**కంచుఁబెంచు నగు**
కంచుఁగుత్తికల వారి గానములఁ జొక్కి చొక్కి
కంచుఁబెంచునాయఁబో నాకడలేనిగుణము [5–226

**కంచునుఁ బెంచును**
మంచిదివో సంసారము మద మత్సరములు మానిన
కంచునఁ బెంచును నొకసరిగాఁదాఁ జూచినను [5–45

**కంటగించు**
ఇంటికి రావయ్యా యిఁకనేఁటికి
కంటగించఁ దొల్లింటి కతలెన్ని లేవు [14–160

**కంటమాల**
కంటిఁగంటి వాఁడెవాఁడె ఘనమైన ముత్యాల
కంటమాలలే పదకములు నవె [5–75

ఇదిగదె తనమేన యెరవుల కంటమాల
బెదరక నామెడఁ బెట్టవచ్చీని [13–48

**కంటువాయు**
యింటికి విచ్చేయవయ్య యేమైనాఁ జేసేఁగాని
కంటువాసి నందుమీఁద కడుఁ దడవేఁటికి [18–31

కంటుదీరుచు
నీ కంకణము కట్టినట్టి నెలంత నేను
ఆకంటు దీరుచవయ్యా అపరాధి నేను
[14-9

కంటువాయు
అరిది శ్రీవెంకటేశుఁడలమేలుమంగఁగూడి
గరుడనిమీఁదనెక్కి కంటువాయనేసెను
[6-107

కండగట్టుకొను
చెనకి నేనె పూజసేయఁగా మెచ్చెకంటే
నేను కొనేవందేమి కండగట్టుకొంటిమో
[16-1-34

కండగట్టుకొంటివా వేంకటరమణుఁడ దీన
బందునేసితివి నన్ను బాపురా లోకానను
[12-62

కండగర్వము
అనియని పంతంబులాడు నాయక్క
కనుగొని యేనును గండగర్వమున
[ప. యో. వి. 4-1500

కందుకుందు
కాకివోటుజముచేత కందుకుందు మరుచేత
మాకా పనిగాదు మనుజులాల
[5-102

కందువలంటు
గక్కనఁ గవించుక కందువ లంటేవు
నేఁడు
[17-272

కందువవేళ
కాటుకకన్నులఁజూచి కందువవేళలుగాచి
చాటిచెప్పేఁగాక యిఁక జాగు లేలే
[14-3

కందువాయు
ముప్పిరి నా కందువాయు ముందటికి
వచ్చితిమి
[17-435

కంబము సాము
కాంతనీతో కౌఁగిటిలో కంబముసాముసేసె
అంతటా నీవు పెన్నుద్ది వందుకైతివి
]శృం. సం. 18-314

కంబానవెళ్లు
మనసున దలఁచితే మాటలఁ బిలిచెనంటా
తనిసి కంబానవెళ్లే దైవమవుగా
[9-162

కకిపికలు
వొకమానఁ జేదూ వొకమానఁ దీపూ
కకిపికలై రెండూఁగలవే తొల్లి
[10-5

కక్కర
నిక్కి తుమ్మిదలవంటి నెఱులెల్లాఁ
దెల్లనాయ
కక్కర మాయమేను కాంక్షలు నుడుగవు
[6-4

కక్కసపెట్టు
కక్కసపెట్టినన వలపుగల్గిన
పాటియెకాక యీగినేఁ
డెక్కుడు వచ్చునే సుదతు
లేఁకరివంత నె వెంకటేశ్వరా
[శృం. వృ. ప. శ. 70

కక్కసమగు
నెక్కొన్న వానలో నిలువక రమ్మ
కక్కసంబైన యిక్కడ నీవు మేము
[ప. యో. వి. 858

వుక్కున గర్వించి యుబ్బుదు సగ్గుదు
కక్కసమైనది కడగనరాదు
[10-293

కక్కూరితి తనము
కక్కూరితి తనమేల కడదాఁకాను
అక్కరత నిఁక నిజమాడి బదుకరాదా
[14-172

కగ్గుదేరు
వెగ్గళించెఁబులకలు వెటుకలు గనమాయ
కగ్గుదేరనేమని కానుకలిచ్చెను
13–275

అగ్గమై నీచిత్తమురానన్నిటనాతఁడుగూడె
కగ్గుదేరి నంచుఁమీఁద గవటము చెల్లునా
[17–340

కగ్గులు ముగ్గులు
నుగ్గుచంబులై నుఱుములై జడిసి
కగ్గులై ముగ్గులై కళవిళలగుచు
[ద్వి. అ. మ. క. 4218

కచ్చు
వచ్చినేతలెల్లాఁ జేసి వదరకుమీ అయ్య
కచ్చుకపెట్టుకవుండే నీ కౌఁగిటిలోదానను
[14–145

కచ్చుపెట్టు
నిచ్చలునిద్రాధ్యాన నిర్మల యోగినైతి
కచ్చుపెట్టి మేలుకొని ఘనకర్మనైతి
[5–290

చొచ్చితి నీకు శరణు సుదులిఁక నేఁటికి
కచ్చుపెట్టిరి వల్లాఁ గలిగేదేమీ
[6–176

కచ్చుపెట్టు శ్రీవెంకటపతి దానుఁడై తే
హెచ్చుకుందేమిలేదు యేలినవాఁడితఁడే
[10–264

కచ్చుపెట్టుకుండవలె కానుక లందుకోవలె
కొచ్చి విన్నవించరే కొలువు వేళాయెను
[18–138

కటారికాఁడు
కక్కనించి పెనఁగేవు కటారికాఁడవావోరి
వొక్కమాఁటె యింతయితేను నరా నేను
[17–237

కటారు పరుజుంబు
వాఁడి పూతంకెరటరే వన్నెలవాఁడు
పైఁడిమోలము కటారు పరుజాలవాఁడు
[13–116

కట్టకానికలు
కడుఁచగవు చెప్పేవు కట్టకానికలు వెట్టి
అడిగితిమా నిన్ను నయ్యో నేడు
[శృం. 16–2–77

కట్టడ
కట్టడలోనే మేనఁ గస్తూరి నేఁ బోయగాను
అట్టె కాఁగిలించుమంటా నానావెట్టేవు
[17–504

కట్టడిమతి
కచ్చుపెట్టి నేనెంత కట్టడి మతి దాననో
యెచ్చి నా జవ్వన దుదమింక నేసె నన్ను
[17–519

కట్టనికట్టు
తగుచుట్టరికాలలో ధనమె చుట్టరికము
జగతిఁ గట్టనికట్టు సంసారము
[9–262

కట్టలక్కనెండ
కట్టలక్కనెండలోఁ గమలాగ నడ్డ
పెట్టిన నయ్యొడ్డపెట్టు చాలించి
[ప. యో. వి. 4–1321

కట్టికవార
కారుకమ్మె నడురేయి గడచెఁ గట్టికవార
సారెసారెఁ బలుకరో జాలిజాలి
[10–166

కట్టణి
యెగసెక్కెపు సవతు లేమేమో
నవ్వఁగఁ జూచి
మొగము చూడక నామోము వంచితి
తగవెఱఁగక నేనే తమకించితి నీ మీఁద
జిగి నన్నింత కట్టణిఁ జేసెగా దైవము
[17–393

కట్టిన ముడుపు
కట్టిన ముడుపగు ఘన కృష్ణ భక్తి
ముట్టిన పాపవిమోచనము
[9–275

చెట్టవట్టి బలిఁగాచిన నీవు నాకు
కట్టిన ముడుపలై కలవుగా నీవు
[11–55

కట్టుకంబము
కట్టుకంబంబులఁ గదియంగ జేర్చి
కట్టునేనుంగుల కరణి మీరలును
[ప. యో. వి. 501

కట్టుకొను
యెక్కువ నాతాపము నీవేలకట్టుకొనేవునేఁ
బుక్కట నాలో నెట్టైనఁ జొరవేఁగా
[15–152

కట్టుగాడి
పనిమిఁ బాపమనేటి బందెలు మేసితిని
వేసరిదేహపు కట్టుగాడి నుంటిని
[10–227

కట్టువగట్లు
కట్టువగట్లు కందువ కుచములు
వట్టు శ్రీ వెంకటపతి మాయ
[9–6

కట్టువడు
అవధారు శ్రీవెంకటాధీశ నా జన్మము
కవిసి యింద్రియములఁ గటువడాఁడ
[6–106

యీ మనసేకాదా యిన్నిటిపైఁ బారినది
కామించి నిన్నుఁ దలఁచి కట్టువడెఁగాక
[10–56

కడకట్టు
ప్రణుతింపఁగ శ్రీ వెంకటపరమణుని
బహుళ మహిమెల్లా
గణనకెక్కఁగా పురాతనులు మును
కడకట్టిన మతము
[5–276

కడకడ నణఁగు
కన్నులు దెరచిన యప్పుడే
కాన్పించును యీ లోకము
కన్నులు మూసిన యప్పుడే కడకడఁ
దా నణఁగు
[9–68

కడకుఁబార
విడిచితే నిటులనే కడకుఁ బారు మనసు
వొడలిలో నణఁచి వొద్దికై వుండును
[7–107

కడగడలు
కాళింగు మదమణఁచి దవ్వుగా
కడగడలకుఁ బోఁజోఁపితివి
గోలపై యజ్ఞఫలము లిచ్చి తివిగో వాళ్ల
నేసేటి పను లివియా
[8–277

కడగను
చెంతల నిన్నాళ్ళదాఁకా చిక్కి
కర్మముల వట్టి
గంతులు వేసితిఁగాని కడగాననైతిని
[8–172

కడజన్మ
కడలేని నీ భక్తి గలిగితేనే చాలు
కడజన్మమయినా నిక్కపు విప్రకులమే
[10–128

కడదాఁగు
కనురెప్ప మూసితేనే కడఁదాగె జగమెల్ల
కనుదెరచినంతనే కలిగెఁదాను
[9–252

కడపరాలు
నేరుపరులకు నెల్లా నీవు నేసినదే పాటి
అరయఁ గడపరాయి అంతవాఁడవౌదువు
[14–148

కడపల
ఈదేహ వికారమునకు నేదియుఁ
గడపల గానము
మోదమెఱంగని మోహము
ముందర గవనీదు
[5–171

కడమ కలుగు
నావంకఁ గడమలేదు నాఁడు నేఁడు
భావించితే నీతో నేను పంతమాడేదాననా
[శృం. సం. 18–409

కడములు
గహనపుఁ గర్మాలు కడమలైన నేమి
మహిఁ గనకాద్రికి మటిపైడి వలెనా
[6–68

కడమాటలు
మాటలెల్లఁ గడమాటలుగాక మాయదు
మలినంబు
కూటంబులు కాలకూటంబుగాక
కొనకెక్కదు భవము
[5–276

కడముండు
నాకున్న మాపాటు కడమున్నదా
నీ కృప వంకనే నిలిచితిఁ గాక
[10–56

కడము కడమ+ఉన్నదా
నీవల్లఁ గడమున్నదా నెరజాణతన మందు
భావ భేదములలోని భాగ్యమి మింతేగాక
[17–368
[సూ. ని. లో కడమ అని ఉత్వరహితం
గానే ఆరోపం ఉంది]

కడలనుద్దులు
వరమాత్ముఁ దలచిన మనసుల్లోపలమ
పరులఁ దలఁచితే నొడఁబడునా
[7-79

కడలి యుబ్బు గిబ్బిన ఱేఁడు
ఉక్కుఱఁగ నక్కడలి యుబ్బు
గిబ్బిన ఱేఁడ
[వేం. ఉదా. 23

కడలుడిపి నీరాడు
కడలుడిపి నీరాడఁగాఁ దలఁచు వారలకు
కడలేని మనమునకుఁ గడమ మెక్కడిది
[11–3–97

కడలుదొక్కు
చోదించి చిగిరించేవు పూచిన
కడలు దొక్కేవు
ఆదిగొని నిన్నెటు గాదనవచ్చును
[15–268

కడలుదొక్కక నా కాఁగిట నుండినఁగదా
అడియాలముగఁ గళలంటుదు నిన్ను
[16–2–56

కడలేని నవ్వు
కడలేని నవ్వుతోడ కడురాజసముతోడ
అడరించీఁ బంతము ప్రహ్లాదవరదుఁడు
[10–163

కడవరగను
కటకటా యేమిటాను కడవర గానఁడిదే
నిటలపువ్రాత యెట్టో నిజము దెలియదు
[8–79

కడవరెండూ లేదు
కప్పిన యీ మాయలకు కడవరెండూలేదు
తిప్పని హరిభక్తికిఁ దిరుగులేదు
[9–280

కడవారిపొందు
కడవారిపొందు నాతోఁ గనిపచ్చుకొనేవిట్టే
అడరి వారితో మాఁటలందు దాకేను
[7–57

కడళ్లు
పాల జలధివంటిది పవ్వళించు నా మనసు
గాలి పూర్పులే కడళ్లు కలదు లోఁతు
[6–149

తగిన గంగాది తీర్థముల నీ కడళ్లు
జగతి దెవతలు నీ జలజంతులు
[7–192

కడిఖండలు
ఖరదూషణాదుల కడిఖండలుగ నేసె
సరుసఁ గుంభకర్ణునిఁ జావనేసెను
[6–107

కడిఁది యిచ్చు
గుట్టున నాకె పొత్తున కోరి
యారగించు కొంటా
అట్టినాకుఁ గడిఁ దిచ్చేవదేరా వోరి
[17–373

కడికండలు
యెదురుగ్గె కొనియొక్క యెడలశాత్రవుల
గడికండలుఁ దలలో గ త్తిరింపుచును
[వ. యో. వి. 6–348

కడిగడి గండము
కడిగడిగండమై కాలము గడపేవు
కడుగఁగడుగ రొంపి కలియుగమా
[11–3–52

కడిగడియగు
విడువక చేతిలో విష్ణుప్రసాదము
కడిగడియైనది కానరు గాని
[6–10

కడిబంటు
కామక్రోధములకు కాణాచికాఁపను
ఆమని యింద్రియముల కడిబంటను
[7–246

కడివోవు
కడివోని జవ్వనము కలిమి లేమెఱుఁగునా
బడినుండి మిగుల రుణపఱచుఁగాక
[6–11

కడుపు కూటికి పోవు
కడుపు కూటికి పోయీఁగాని జీవుఁడ
చెడనిజతము పొంతఁ జేరఁడాయ
[11–2–13

కడుపునించు కొరకు
కడుపు నించుకొరకుఁ గామసుఖమునకే కా
చెడని వుద్యోగాలు సేయఁగోరును
[9–271

కతకరచు
కతకరచిన యీ కన్ను లెదిటివే
మతిఁదోఁచీ నిఁక మఱఁగులు గలవా
[8–244

కతకారి
నీవాళ్లు నేరములెంచి నెరవాది నైతిఁగాక
కావించిత్తినేఁ ద్రోల్లేమి కతకారికా
[16–2–37

కతకుకాళ్లు
కదిసిచెప్పే కతకు కాళ్లడిగితిఁ గాక
యెదురుమాటాడ నీతో నెంతదానను
[17–460

కతగరచు
పతి నలువలుకఁగ బలుమారుఁ గొసరఁగ
కతగరచిన వారు గాని నేరరు
[14–287

కతనడపు
ఎంతకత నడపితివేమి జోలిఁబెట్టితివి
చింతించ లోకములు నీ చేతివే కావా
[7–81

కతలెల్లా గఱచు
యీ తెరువులో నొకటి నేరుపరచుకోలేను
కాతరాన కతలెల్లా గఱచితి నేను
[5–321

కత్తరాలు
కత్తరాలు చిమ్ముచుండెఁ గదలుచుండె
చిత్త(జు?) జనకుఁడైన శ్రీమూరితి
[11–2–61

కదలని కంబము
యెలయించేటి దానవు యేల
మొక్కితివే ముందు
అల కదలని కంబమై యుండరాదా
[13–239

కదియు
లోఁగుచునే నిను లోనికిఁ బిలువఁగ
కాఁగిట తానేల కదిమీనే
[15–254

కద్దుపని
అంతేవో మదిరాక్షి యాడ
మా కెదురు చూచ
ఎంతైనాఁ గద్దు పని యాడనే లోసి
[12–9

కన=[కనుక]
నీకు దొరికితేఁ గన నీవు మానేవా
మైకొని నన్నిన్నిటాను మన్నించు నతఁడు
[14–8

కనతల్లి
[కన్నతల్లిలో జడ్డకు లోపం]
శ్రీయలమేల్మంగ జిరకృపాపాంగ
గాయ జగనతల్లిఁ గాంతామతల్లి
[అన్న-పుట. 1

కనిమని యుండు
యెనయఁగ శ్రీవెంకటేశు మహిమ లివి
కనిమని యుండుటె ఘనవివేకము
[10–173

కనియు కానని
తనుబట్టఁ గమికించు తలఁపు దెందమున
గనియుఁగానని వానిగతిఁ జక్కనిలచి
[వ. యో. వి. 3–2249

ఘన తపోరాశి భార్గవ మౌనివర్యుఁ
గనియుఁగానని దానిగతిఁ జేరవచ్చి
[వ. యో. వి. 2–158

కనియుఁగానని మనసు కడమగాక
యెనలేని హరిమహిమ కిది గుఱుతుగాదా
[5–229

కనియుఁగానరు
కనియుఁగానరు నీ మహిమ కౌరవ
కంస జరాసంధాదులు
మనుజులు దనుజులఁ జంపిరనఁగ
విని మరి నీశరణము చారవలదా
[8–277

కనీఁ గానమి
ఏరా నావద్ద నుండే యిది దగవా
ఆరీతిఁ గనీఁగానమి నది కొంతగాక
[17–387

కనుకలుగు
కనుకలిగి హరిఁ గొలిచి ఘనులైరి
గాక మును
మనుజులే కారా మహాపురుషులును
[5–229

కనుగోర
అవనిని వరకాలుఁడా శైవగురువి
గనుఁగొన లేనవ్వు గనుగోర గదుర
[వ. యో. వి. 17–1170

కనుచూపుకాఁకలు
కనుచూపు కాఁకల గలయుట వెడయాన
లనుభవింపుటగాక యందేమి గలదు
[5–92

కనుచూపు కొనవాఁడు
కనుఁగొని చూచినాను పలుకక మానినాను
పలుకుల కొనవాఁడు పరమాత్ముఁడే
[9–91

కనుచూపులఁ గట్టు
కాంతలు తమ వాఁడంటాఁ
గనుచూపులఁ గట్టేరు
చెంతలఁ గాంచనములు చేయి
పట్టుకొనె నన్ను
[9–41

కనుదిష్టి
నెలఁతల కనుదిష్టి నెరిచుంగులై యుండె
వలఁబెట్టి చలపట్ట వద్దనవే
[15–97

కనుదుదఁబాఱ నవ్వు
తోయజాక్షుఁడు కనుదుదఁబాఱ నవ్వి
యీయలేయందు రే మాయె లెమ్మనిన
[అ. మ. క. [2714

కనుమాటి వినిపించు
అనిశంబు పీతాపహరణంబు పట్టు
కనుమాటి వినిపింపఁగా నొక్కనాఁడు
[వ. యో. వి. 3–1617

కనుమాయ
ఏయెడ వీక్షింప నిట్టిది విష్ణు
మాయయో యిది కనుమాయయోయనును
[అ. మ. క. 881

కనుమాయగావించి యనురక్తి మించి
ఘనగతి నాగలోకమునకు జనెను
[ను. భ. క. ద్వి. 72

కనుమాయలు
పనిలేని ధనవాంఛఁబడి పొరలిన నిట్టి
కనుమాయలేకాక కడనేమి కలదు
[5–92

కనురెప్ప మరఁగ
కనురెప్ప మరఁగునవె కలియును
లేమియును
తన మనోభావనలఁ దగిలి తోఁచీని
[10–73

కన్నపెట్టు
ఇలలోన నొండరు నెఱుఁగరాకుండఁ
గలయ నామడయైనఁ గన్నపెట్టుదము
[ప. యో. వి. 7–532

వన్నెమాటలు వలతువా నీవు నా మనసు
కన్నపెట్టఁగఁ గదా కడుబేలనైతి
[17–212

కన్నకవి
ఇన్నాళవలెనె యంటా నీపెకువరుసియ్యక
కన్నకవిఁ గూడినదె కల్ల నావల్ల
[13–7

కన్నీరువాలిక గోళ్ళ జినుకు
నిలుచుఁదలయూచుఁ గన్నీరు వాలికగోళ్లఁ
జినుకు నివ్వెఱఁగువడుఁ జింతించును
[4–72

కన్ను కొనచూపుల పంట
గొనకొని హరికన్నుఁ గొనచూపుల పంట
వినువీధి నెగడిన వెన్నెలల పంట
[11–47

కన్నుగానక తిరుగు
తడసిమమతల నిరంతరధైర్యమదియొండె
నడుమనే కన్నుగానక తిరుగుటొండె
యెడపకితీరు వెంకచేఁ దలఁవఁగలేక
వడనిపాట్ల నెల్లఁ బడి వేఁగుటొండె
[5–99

కన్నుగిరుపు
కౌఁగలించేవిటు నన్ను కన్నుగరిపేవాడెతో
దాగిలి ముచ్చులాడేవు తగదేలరా
[17–173

కన్నుఁదనియు
గక్కనఁ గడుపునిండె కన్నుఁదనిసె విడె
యెక్కడి పలురుచులు యిఁక నేలయ్యా
[10–79

కన్నుదనియు
అన్నిట నంతర్యామివి నీవే
కన్నుదనియ నను గావఁగదే
[11–169

కన్నుల కట్టినట్లు
పక్కఁబాయని తనపట్టి రూపంబు
గ్రక్కునఁ గన్నులఁ గట్టినట్లైన
[ప. యో. వి. 3–291

కన్నులకు నిధానము
ఉన్నదల్లా నటుండ నీవొద్ద నిలుచుండనీ
కన్నులకు నిధానము గలిగెఁగా నీకు
[17–482

కన్నులకెంపు (=కోపము)
కాతరపు మాటలాడి కన్నుల
కెంపెక్కించేవు
యీతరుణి మదరాగమిది యెమ్మె లనరా
[17–447

కన్నులగప్పు
కంతువికారము కన్నులఁ గప్పిన
పంతపు విరతియు బయలేను
[11–106

కన్నులచేఁ జవిగను
నాలుకచే రుచులెల్ల నంజి చూడవచ్చుఁ గాక
జాలిబడ్డ కన్నులచేఁ జవి గానవచ్చునా
[10–83

కన్నుల నీళ్లు గుక్కు
తెక్కుల నీ వూరకుండి తెలిగన్నుల నీళ్ల
గుక్కేవునీచేతులేమికూరగోయఁబోయెనా
[శృం. సం. 12–270

కన్నుల పండుగ
మున్నిట మునుల హస్తములఁ
గప్పురపు ధూళి
కన్నుల పండుగగాఁ గప్పెనదె
[8–163

కంటిమి నీదాసులను కన్నులపండుగగాను
కొంటిమి పాదతీర్థము కొల్లలుగాను
[10–243

కన్నులపండుగు
కన్నులపండుగైన గరుడధ్వజపుఁ దేరు
యెన్నఁగ శ్రీవేంకటేశుఁ డెక్కినిదే తేరు
[7–5

కన్నుల పండుగులు
కన్నుల పండుగులాయఁ గన్నవారందరికి
వెన్నుఁడేఁగీ నిల్లిదివో వీధులను
[10–178

కన్నుల పండువు
వసమించు కన్నుల పండువుఁగాఁగ
వసుమతీ పతి కన్నువలె నుండఁజేసి
[ప. యో. వి. 5–429

మిన్ను నేలా నొక్కటైన మేటితేరు
కన్నులపండువయిన శ్రీకాంతుని తేరు
[6–227

కన్నుల పొరలుగప్పు
కప్పిన ముదిమిచేఁ గన్నులపొరలు
గప్పెవో భ్రమని యెక్కడఁ గానలేరు
[ప. యో. వి. 3–1302

కన్నులమెచ్చు
కలిమీ సహజానకు కన్నుల మెచ్చుటగాక
తలపోసి మిమ్మడుగఁ దగదా యీ వేళను
[17–525

కన్నులమొక్కు
యిన్నిటా శ్రీవెంకటేశ కూడితివి
కన్నుల మొక్కేటి గంజికాఁడా
[17–424

కన్నులవంటివారు
అన్నిటాను హరిదాసు లధికులు
కన్నులవంటివారు కమలజాదులకు
[16–170

కన్నులా నోరావిను
కన్నులానోరావినెను కాంత నీవుమాటాడఁగ
సన్నపుఁ జిరునవ్వులు జాలువారగా
[15–184

కన్నులార్చు
మన్నన కౌఁగిట నన్ను మరపించి
యొక్కడికో
కన్నులార్చితివి వేంకటరాయ యోరి
]4–6

పాయపువాఁడై తేను బదుకనీవె యిట్టె
కాయకమై యెవ్వరిపైఁ గన్నులార్చెనె
[16–2–89

కన్నులెత్తఁజేయు
అనలును బెట్టుదుగా అప్పటినందుకుఁదోడు
కానీలేరా దానిపై నే కన్నులెత్తఁ జేయరా
[18–528

కపిలెద్దు
తడవి దేవరలను దామెర(న?)లను గట్టి
గడఁగి మానిసిరూపు కపిలెద్దు
[11–2–74

కపురు
జపములవలన గలిగెడు నా తేజః
ప్రభావమును నీవు
కపురుల దాన ధర్మ పరోపకారంబులఁ
బొందెడు మేలు నీవు
[7-106

వుపమ నేరుతువె వొద్దికతో నతఁడు
కపురుగా నవ్వినవ్వి కరఁగించును
[13-66

కలదింతె మావొళ్ళ కపురులు
పలుమారు తనకేది బాఁతె యయ్యినా
[14-261

కపటాన నీమీద గచ్చి చూపు చూచితిని
కపురుల నీమనసు గాలఁచితిని
[17-559

కప్పముపెట్టు
తలఁచేటి నామననే నీకును
ధనముగాఁ గప్పము వెట్టితిని
పలుమారు నన్నును తగవుకుఁ దియ్యక
పరమాత్మా ననుఁ గావఁగదే
[7-68

కప్పి కప్పి కాఁగిలించు
కప్పకనేఁ జూచితేను తమకించితి ననుచు
కప్పికప్పి నన్ను నట్టె కాఁగిలించేవు

కప్పుకొను
దెప్పరపు భవములఁ దిప్పు దీరైతి మిదె
కప్పుకొని కావఁగదో కర్మమా
[11-37

కప్పుఁదిప్పు
అప్పులవారే అందరును
కప్పఁగఁ దిప్పఁగఁ గర్తలు వేరే
[11-3-15

కప్పురకాపు
యితవుగా లోలోన యెనసి వుండేటివేళ
గతిగూడ నవ్వే నవ్వు కప్పురకాపు
[13-129

కప్పొదవు
చన్నులపై ముత్యాలనరులెల్ల జల్లనాయె
కన్నులకుఁ గప్పొదవెఁ గాంత నాకిపుడు
[శృం. సం. 4-149

కప్రకాపు
చంద్రుఁడు నీ మననులో జనించెనటుగాన
చంద్రికలు కప్రకాపై సరినిండెను
[7-46

కమ్మటి
చేయిచాచేవప్పటిని సిగ్గువడేవు కమ్మటి
ఆయమెరఁగవి రతులవి యాల
[15-226

కాలుదొక్కకర నీవు కమ్మటినవ్వకునాతో
జాలి నీ యిచ్చకములు చాలుచాలు
[17-165

కమ్మటి [కమ్మర]
గద్దరి శ్రీవెంకటేశ కమ్మటిఁ గూడితినన్ను
వొద్దనీ విట్టేవుంటే దొరసేనా నేను
[17-227

కాఁగిలించి పట్టకురా కమ్మటియిట్టెపొంది
పీఁగి నిన్నుఁ బాయనోప వేసటయ్యా
[17-265

కలికి నీ కాలుదొక్కి కమ్మటినీకు మొక్కి
వలవని సిగ్గుతోడ వడిఁబడీని
[17-298

కమ్మటిని
వలికేవు కమ్మటిని వరాకు నయ్యేవు
అలిగినాఁ బోనీవు అదేరా నీవు
[17-159

కలయుమనీనె కమ్మటిని నన్నును
కలసే తనవురము కాయగాచెనదిమో
[17-210

నవ్వఁగదవె తాను నాతోనుఁ గమ్మటిని
నవ్వేటి తన చెక్కులు నంజులాయమ
[17-210

కమ్మటీఁడు
ఏమందునే నీనిమాయ లెనై నైనాఁ గలవు
కామించి నన్ను నీవె కమ్మటీని చూపరే
[14-142

కమ్మగట్టు పావురము
తలఁచుకొంం టెఁజాలు తానాడ కేఁగునమ్మా
వొలసి కమ్మగట్టు పావురము వలె
[శృం. 16-115

కమ్మరించు
చిమ్ముచు నీకాఁగిటిలో చేతలెంత నేసినాను
కమ్మరించి నాతోను ని గుట్టు చెప్పేవా
కమ్మటి శ్రీవెంకటాద్రి కడపరాయఁడవై
నెమ్మిఁ గూడితి విదె నిజమాయెగాని
[17-45

కమ్ముకొను
యెడయక చూచితేను యెవరికి సిగ్గువుట్టు
కదు నీయెదుట నేల కమ్ముకొనేనయ్యా
[13-31

కయ్యమునకు కాలుదువ్వు
పొదరి చిందకొట్టి భువి చల్లడిల్లఁ
గదిసి కయ్యమునకు గాలుదవ్వుచును
[అ. మ. క. 6632

కయ్యమునకు కాలుద్రవ్వు
కన్నె కయ్యమునకుఁ గాలు ద్రవ్వుచును
జెన్నొందు మరుని రాచిలుక వావురమొ
[ప. యో. వి. 2-1107

కయింకర్యము
అమిత శ్రీవెంకటాధిప యిదెనా
క్రమమెల్లను నీ కయింకర్యమే
[7-232

**కరకర**
కాదనఁగా నౌవనఁగా **కరకరే**మిటికే
మీఁదమీఁద జగడాలు మితిమీరీని
[16-2-70

కరకరిఁబెట్టు.......
విరసములేక నీకు విడిమిచ్చినంతలో
కరకరిఁ బెట్టవుగా కప్పురపుటుండలు
[15-7

కరజము
కరజపు వినయాలు కాఁగిటి రతి బువ్వాలు
సిరులతోవించు విట్టే శ్రీసతి నీకు
[14-166

కరత
కరఁగినట్టే కరఁగి కరతలెల్లా మొరఁగి
సిరులఁ గూడదుఁగాక బింకలేవే
[14-3

కరతలా మకరంబు [?]
హరియని యారీత ననిన వారలకుఁ
గరతలామకరంబుగాదె మోక్షంబు
[అ. మ. క. 3762

కరతలామలకంబుఁ గావించు
కరతలామలకంబుఁ గావించెఁ గనుక
ఆరయఁగ దాళ్ళపాకాన్నయాచార్యు
[అ. చ, 27

కరతలామలకము
అరయ నీకథ వినునట్టి వారలకుఁ
గరతలామలకంబు కైవల్యపదము
[ప. యో. వి. 5-762

కరవట్నాలు
కాంతల మానమనేటి కరవట్నాలకు దిగె
మంతనానజీవుఁడనే మంచి మతకాఁడు
[9-99

కరసానపట్టు
గట్టి చనుమొనలైతే కరసానఁబట్టీని
వొట్టుక మాటలె తేనెలూరీఁగాని
[13-88

కరాళించు
**ఐతిమా**లించి మతులు భ్రమయించఁజేసేవు
రతికేళినే కడుఁగ రాళించేవు
[13-170

కరికరఁబెట్టుట
కరికరఁబెట్టనేల కాంత నీవు గూడితేను
అరయఁగ మంచివయ్యా నన్నిపనులు
[17–180

కరికరించు
కరికరించఁగ రోలగట్టితే నప్పుడు మా
హరి గాఁడుగదా అడనున్న బిడ్డఁడు
[6–65

కరిగోరు
వెట్టిసాకిరి చెప్పేవు విత్తూఁ దిమ్మరివేసి
నెట్టనఁ గరిగోరేమా నేఁడు నిన్నును
[16–2–77

కరుగుగట్టు
చిత్తమెల్ల నీరాయె సిగ్గులెల్ల నెగ్గులాయ
వత్తినవె విరహాన వాడెదేహము
యిత్తలనీవెట్టబొంది యెన్నఁడిఁకవడదేరు
కొత్తగా కరుగుగట్టి కోమలిఁ జేసితివా
[14–63

కరువునబోయు
కరమిష్టము కరణీయనఁ
గరువునఁబోసిరి యనంగఁ గరఁగిరనంగా
[రేఫ. ఱ. 15

కర్తతనము
ఘనుఁడైన తిరు వేంకటనాథుఁ డిన్నిటికి
యును భోక్తయుఁగర్మియును నైనవాఁడు
పనిలేదు నిష్ఠూరపరుఁడు దానై వుండు
తనకుఁదానే కర్త తనమౌటఁగాన
[5–49

కర్పూరకాపు
పోలింప కర్పూరకాపు పురుషోత్తమునికి
యేలీల నుండెనని యెంచి చూచితే
[10–177

కఱకరి
ఎఱఁగమైతిమమ్మ యిన్నాళ్లను
కఱకరిఁ బెట్టగోరే కాతరీఁడాకాను
[14–159

కఱకులాడు
వెఱకుమనుచు మొక్కివేసరినా మానదే
కఱకులాదేవేళ కాఁగిలించీనే
[15–146

కఱత
తెఱవకు నంపిన తెల్లని కలువలు
మఱపున కెందామర లాయె
నెఱఁగము నీ విపు డింత చేతువని
కొఱతల కలికివిగా విభుడా
[4–3

కఱతల కలికి
కొఱతలకలికియనఱాలు గనుఁగొనఁగృష్ణ
[రేఫ. ఱ. 65

కఱతల కలికి
ఎఱఁగము నీ విపు డింత చేతువని
కఱతల కలికివిగా విభుడా [4–3

కఱ్ఱుమడ్డు
ఈవతెచ్చితివని యే బాసయైనఁ
గావించెదము నెంత కఱ్ఱుమడ్డునను
[వ. యో. వి. 7–1014

కఱ్ఱువలె కాఁగు
యెఱ్ఱఁగాఁ గ్రూరత్వమెప్పుడుఁ గొలిమిలో
కఱ్ఱువలెనె కడుఁగాఁచీని
[8–224

కల [వినా=ఉన్న]
అలుగకుమీ నీ వందుకు రమణుఁడ
కలసహజమె యిది కసరులుగావు
[14–7

కలక
తీరిచెఁ గలకలెల్లఁ దిరుతేరు
ధర గరుడవాహముఁ దిరుతేరు
[11–24

కలకల నవ్వు
నీవు చేసినచేతకు నెలఁత యేమీ ననక
కావి కన్నులకొనల కలకల నవ్వేమ
[17–395

కలగంప

నెలకొన్న యావన్నెలు నీవల్లేనెనచ్చెనచే
కలగంపగాఁ గలనే కన్నెవా నీవు
[14–201

కందువ తేనెల్మోవి కలగంప చనవులతో
విందులు నీకుఁబెట్టే విచ్చేయవయ్యా
[14–21

వలపుల కలగంప వానికేమె
వలరాజుఁగన్న తండ్రివానికేమె
[శృం. 16–31

కలగంప దేవతలు

గట్టిగా శ్రీహరితోడ కలగంప దేవతలు
బెట్టికొలుచుట విందు వెట్టి పగగాదా
[6–17

కలగంప పతి

కలసితిఁగదె నిన్నుఁ గలికి! నీవు
కలగంప పతికాకఁ గంటిరా నేను
[15–72

కలగూర

కూడినవారికి రతి కొట్టిన పిండి వంటిది
కూడని వారికి కలగూర వంటిది
[13–204

కలగొను

కను చూపతఁడంతటా కలగొనఁ
జూడఁగాను
చనవిచ్చి కృపాదృష్టి చల్లుమనేలా
[8–66

కలితి; కలితివి [=ఉంటివి]

నున్నన లుపచరించ మాటిమాటికి నవ్వ
అన్నిటికి మారును నీవు ఆపెకుఁ గలికిగా
అందపు శ్రీవెంకటేశ ఆపెఁ గూడి
నన్నుఁ గూడి
వెందులో మాయిద్దరికి నిటు గలితివిగా
[17–530

కలుపుకోలుఁదనము

మలసి చల్లమ్ముక మంచనుండిరాఁగానే
కలపుకోలుఁదనాన గాఁగిమిచేవు
[14–198

కలలోని సిరులు కనుకూర్కులు

కలలోని సిరులెల్ల కనుకూర్కులే కాక
మెలఁకువఁ జూడ నవి మెరసీనా
[11–3–91

కలలోపలి సంభోగములు

కలలోపలి సంభోగము
ఘనమగు సంపద లిన్నియు
వలలోపలి నిడి పరువులు వన్నెల
విభవములు
[6–133

కలవు = [కలవాఁడవు, కలదానవు]

ఒత్తికలవని నేను భామలలో నన్నందుకు
తత్తరపు నీచేత తగవాయను
[15–244

కలశము లెత్తు

కలిమెఱుంగని విందు కాంతవయసే కదా
కలశంబులెత్తెఁ దమకపు మేడకు
[శృం. 4–135

కలసి మెలసి

కలసి మెలసి నిన్ను గాఁగిలించుకొనగాను
సొలసి పెనఁగి బిగిసితి ననేవు
[14–108

కలసుఁజేయు

పొంది ఆవులు దూడలుఁ బొలానఁ
గలసుఁ జేసు
అందాఁకా నీవు మా యింటి
యాడ నుండవయ్యా
[17–273

కల్లమాడు

కల్లమాడ దొడ్డ ముద్ర కటకటా
చెల్లుబడి కల్లులు చెప్పేరు లోకులు
[6–18

కల్లలు గారులు
కైవసపు వనితలు కల్లలుగారులు విన్న
ఆవటించి వూరకైనా నాడుదురుగాని
[14–160

కల్లాను [=కలిగినను], [=ఉన్నను]
విచ్చేయుమనవె విభుని నిక్కడికె
యిచ్చటనె విన్నవించేనేమి గల్లాను
[15–150

కల్లాను [=కలిగినను]
రంకులనేఁడె నీకు రాజసమెంత గల్లాను
కాంకలమీఁదనె కాక కడఁజూపేవా
[17–351

కలికితనాలు
కలికితనాలతోడఁ గడుమించేఁ గదవే
జలజాక్షి మోముననె చకోరములు
[7–52

కలిగిన పాటేకానీ
అలసి యిందు నా యాసలేమిటికి
కలిగిన పాటే కానీవయ్యా
[9–165

కలిమెఱుంగని విందు
కలిమెఱుంగని విందు కాంత వయసేకదా
కలికంబులెత్తె తమకము మేడకు
[4–135

కలుపుకోలు
తలఁచిన కొలదే దైవము తన
కలుపుకోలు కలఁదే కడనరులు
[10–220

అలరి శ్రీవెంకటేశ అంటితేనే కూడితివి
కలుపుకో లన్నిటాను కలవుగా నీవు
[14–162

కలుపుకోలుదనము
కలసిట్టె వుండిన దగ్గరాక మానేవా
కలుపుకోలుఁదనము కానిదా యేమి
[15–144

కలుపుదవ్వు
కామక్రోధాదులనే కలుపుదవ్వి వేసి
వేమరు వైరాగ్యమనే వెలుఁగువెట్టి
[9–70

కలుపు దీయు
వనమువెట్టినవాఁడు వాఁడకుండా నీరువోసి
పెనచి కలుపుదీసి పెంచినయట్లు
[7–109

కలువడాలు
కట్టుఁడు కలువడాలు ఘనమైన తోరణాలు
గట్టిగాఁ బట్టుకోము సింగారించరే
[15–55

కవకవ నవ్వు
వివరించ మామొర విచారించఁ దగదా
కవకవ నవ్వి నవ్వి గండి గట్టుకొంటివా
[17–250

కవకుందెనలు
రవిబింబ మధ్య నారాయణ కృతుల
కవకుందెల నుండఁగా నేర్చిరంత
[అ. మ. క. 701

కవగూడు
యివల శ్రీవెంకటేశ యేమనిమెచ్చెనోకాని
కవగూడి మన్నన ఒకడు మించీ నిపుడూ
[17–153

కవడిఁ బట్టుకొను
కలికి చూపులకాంక్ష కడుసందడించఁగాను
వలపు నీకుఁగాను కవడిఁ బట్టుకున్నది
[18–286

కవడు వాయు
యివల శ్రీవెంకటేశుఁ డింతలో
దిక్కయి కాచె
కవడువాసె జీవుఁడు కన్నవారి చేతను
[8–64

కవణము
వారసితే గురిసేను నుబ్బుఁగవణపు గోరు
సరసమాడేవేళ దవిరేఁచుగోరు
[13–157

కవిలెగట్టు
పాపములు హరినామ వశనచేఁ బాపుకొంటి
కైపుగఁ జిత్రగుప్తుఁ డాకవిలెగట్టు
[6-145

కసటువాపు
గర్వితమదముల కసటువాపినను
నిర్వహించె నిదె నీ నామము
[8-131

కసవుదురుగు
గంటవాఁగకుండా నిండఁ గసవుదురిగి మా
యింటివారు నిద్దరించ నిల్లుచొచ్చెను
[6-166

కసిగాట్లు
నమ్మతించినదె తాను సరసము నేనాడితి
కమ్మరఁ గమ్మర నయితే కసిగాట్లు
[14-263

కసిపుచ్చుకొను
కడవారిపొందు నాతోఁ గసిపుచ్చుకొనేవిట్టే
అడరి వారితో మాఁట లందు దాఁకాను
[7-57

కసిబిసి మెసఁగు
పసపు చుంగల తలపాగ నెట్టంబు
కసిబిసిమెసఁగు బాగాల వీడియము
[వ. యో. వి. 6-614

కసిమసఁజేయు
కలుషంబుఁ యిలుగుల కసిమసఁ జేసి
మలసిపిల్చినఁ గేలిమై వచిత్రాల
[వ. యో. వి. 3-2034

కసివోటు వేయు
వసలు మించఁగ సూత్ర పట్టిన పగిది
విసువక గసివోటు వేయువారలును
[వ. యో. వి. 7-428

కసుగాటు
దసముగాని పతితో వాసులేల నెరపేవే
కసుగాటు వలపుల కాయవు నీవు
[13-103

యెసఁగి యిందాఁకా మీరు యేకతననె వుంటిరి
కసుగాటు రతులలో గడమ యేమాయెనో
[14-258

ముసుఁగుదెరవరే మొకముచూతము నేఁడు
కసుగాటు చేఁతలెల్లఁ గందముగాని
[17-183

కసుగాయ
పచ్చితనానఁ దిరిగి పండవద్దా చిత్తము
గచ్చులఁదాఁ గాసుఁగాయే కలకాలము
[9-147

కస్తిఁబడు
ఆస్తిక నాస్తికుఁడై తానం దెవ్వరి వాఁడూఁగాక
కస్తిఁబడి వాలి వృథా కలహానఁ బొలిసె
[8-130

కస్తిసేయు
కాఁగలించి నిన్ను నంత కస్తిసేయ నోపఁ గాని
రాఁగిన నావలపులు దాసులై వున్నవిరా
[17-200

కహకహ నవ్వు
ఘనమైన కోరలతో కహకహ నవ్వుకొంటా
దనుజుముందరొక చేతనుఁబట్టె
[10-140

కళలమించు
కామించినిధిగంటే కళలమించు నొకఁడు
శ్రీమంతుఁడగు హరిచిక్కె మాకు నిదివో
[8-35

కళలెక్క
బాయకు దెచ్చినది సరసమాడినది
కాయముల కళలెక్కఁ గైకొందువు గాక
[15-245

చెక్కునొక్కి వేఁడుకొనెఁ జెలియ నిన్ను
గక్కున నీమోమునఁ గళలెక్కను
[18-69

క్రయమిచ్చు
యిప్పుదేశ్రీవెంకటేశ యీదేర్చినామనసు
కప్పిన గురుఁడు నీకు క్రయమిచ్చెను
[10-142

## కా

కాంకాళము
బిగిసియాడ నెవ్వతో పిలువని కంకాళాన
నగుతా నెవ్వరేమనినాఁ దిట్టేవు
[17-347

కాంకాళించు
కాంకాళించాడిన మాఁటగదు సుమ్మీ
వో విభుఁడ
దొంతి మాయలఁ జిక్కఁగ దొరలకు
చెల్లునా
[శృం. 16-71

కాఁకదీరు
తాఁకక శ్రీవెంకటేశు దాసులైతేఁ
జాలుఁ గాని
కాఁకదీరు నిందరికిఁ గనుకోరో జనులు
[8-104

కాఁకదేర్చు
ఎన్ని పేఁతలైనఁ జేయునిపుడు యీతఁడు
కన్నెవయసు వారినెల్లఁగాఁకదేర్చెనీతఁడు
[12-161

కాఁకరించు
డిమ్మరిజనాఁడ వోరి తిరువెంకటేశ నన్ను
క్రమ్మరక్రమ్మరఁగూడి కాఁకరించేవేలరా
[4-8

కాఁకలదగులు
చెలియ నాకేలే యీ సిరులు వీని
తలఁపంత కాఁకలం దగిలిన వెనుక
[4-130

కాఁగినపోట్లు
వీఁడెవచ్చెఁగృష్ణుఁడిదె వేయరో కైదువులు
కాఁగినపోట్లు రాఁగి కదియకురో
[7-11

కాఁగిపడు
నిన్ను నేమైననంటినా నేనెత్తిట్టికొంటిఁగాక
కనులెఱ్ఱఁజేసి నీవె కాలగి పడేవు
[17-232

కాఁగిలించుకొను
గందవుడిమీదజల్లి కాఁగిలించుకొనేవు
అందగాఁడవె కావా అన్నిటా నీవు
[17-1

కాఁచికరఁచు
పూఁచిన చోటుల పుత్రమిత్రులై
కాఁచి కరఁచినాఁ గరఁగవివి
[9-50

కాఁజేయు
హరియే స్వతంత్రుఁడు అన్ని
పనులుగాఁ జేయు
పరుల ఉద్యోగాలు పనిలేవు
[9-164

కాఁడిపారు
యిల నా యెంతకురావు
యింద్రియాలు నాపైనా
కలసి నా మర్మము కాఁడి పాకీఁగాని
[10-58

చన్నులు ఘనములైతే సాదించవేరమణుని
కన్నులు ఘనములైతే కాఁడిపారఁజూడవే
[14-119

కమ్మని పువ్వులు మేను కాఁడి
పార సూడుగద్దా
[శృం. 16-2-49

మొక్కలానఁ జింతతోఁడ
మూపిన రెప్పల చూపు
గక్కన నిన్నుఁగంటే కాఁడిపారదా
[18-481

**కాఁడివారు**
కన్నుల కాంతుల నెంత కాఁడివారఁ
జూచినాను
అన్నిటా దిష్టిదాఁకెనని యెంచఁ జెల్లదు
[శృం. 8-222

**కాఁడు**
అలుగులపైఁబడితేనాయలుదాఁకకుండునా
కలికి వతుల చూపు కాఁడకుండునా
[8-273

**కాఁతాళము**
నూఁతులు దవ్వఁగఁబోతే బేతాళము వుట్టె
కాఁతాళపులోకులాల కంటిరా యీసుద్దులు
[6-8

ఆనలును కాసులును అవి రెండును నీవే
కాసు వేయని పవికి కాఁతాళమేలే
[17-308

**కాఁతాళించు**
కాఁతాళించి వున్నది నీకద సుద్దులెల్లా విని
చేఁతలేమీఁ జూవక చేరి పూరకుండుమీ
[14-245

మేతలు మరిగిన మీలపిల్లలకు
నీఁతలు నేరిపి యీ తరుణి
కాఁతాళించిన కన్నుల నీళ్ల
చేఁతల నిండిన చెరువులలోన
[12-293

**కాఁపిరేలు**
పుక్కిటలోకాలుచూపి బొమెలు నేతువుగాక
కక్కసించి మాతోడి కాఁపిరేవేలా
[17-268

**కాఁదారి మాఁదారి పొద్దు**
యింతి సముద్రమువంటి
తమకాన యెదురెదురె చూడఁగా
యింతలోఁగాదరి మాఁదారి పొద్దున
నెవ్వఁ తెఁజూచేనయ్యా
[16-2-106

**కాకరి**
కాఁకరివై దూరేవు గక్కనవిడెమీనంటా
పోకులఁబోక నీవాపెఁబాఁట వెట్టరాదా
[14-197

**కాకరిచేతలు**
దీకొని కూడితి నన్ను తిరువేంకటేశ యీ
కాకరిచేఁతలకు లోకమువారు నగరా
[12-341

**కాకరితనము**
నీకేచెల్లుఁగాని నే నింకా కోవను
కాకరితనా లెపుడుఁ గలవే నీకును
[17-173

**కాకరితనాలు**
యేకులకు నీతో నేను మేలము లాడఁగాను
కాకరితనాల నవ్వి కమ్మటి సాదింతురా
[18-302

**కాకరి మతములు**
కాకరిమతములెల్ల గాలిఁబుచ్చి పరమిచ్చె
పైకొనఁగఁ గరుణించె భాష్యకారులు
[5-104

**కాకరి విద్య**
నీకు నీకే యేలికవు నే నంటినా
కాకరివిద్యలఁ బొంది కరఁగేవు గాక
[14-39

**కాకరి శత్రులు**
లోకులఁగోపింతుఁగాని లోని కామాదులనెటి
కాకరి శత్రులమీఁదఁ గడుఁ గోపించ
[10-7

**కాకలురేచు**

కప్పురము నోటికచ్చి కాకలెల్లా రేచేవు
[17–1

**కాకిజున్ను**

కాకిజున్ను జున్నులంటా గంపెఁడేసి
తినిపించి
వాకొలిపి బాలులెల్ల వాపోవఁగా
[6–167

**కాకిబెగడచీర**

కాకిబెగడ శీరను కాళవోసినాఁడు తాను
వాకిటికి వచ్చినాఁడు వలసితి ననవే
[17–93

**కాకిబేగడబొట్టు**

కాకిబేగడ బొట్టుకంచు మట్టియలు
కైకడ సంకు టుంగరమునుం గలిగి
[వ. యో. వి. 4–1247

**కాకివోటు**

కాకి వోటుజముచేత కందుకుందు మరుచేత
మాకాపనిగాదు మనుజులాల
[5–102

**కాకుచేయు**

చీకాకుపడిన నా చిత్త శాంతముసేయు
లేకకా నీవు బహులీల నన్ను
కాకు సేసెదవు బహుకర్మములఁ బఱవారు
నా కొలఁదివారలా నారాయణ
[5–146

కాకు సేసి నన్ను పీఁడెంతగట్టువాయయనక
శ్రీకాంతా నీవింతట నుందువు
చిత్తగించి వినవే
[7–61

కన్నవిన్నవారెల్లా కాకుసేయరా
వున్నతుఁడవైన నీకీ వొచ్చము లేలయ్యా
[8–90

**కాకుపోకిళ్లు**

కాకిపోకల నడిగాక యీ కాకు
పోకిళ్ళ మావాఁడు పోనేర్చు నటవే
[అ, మ. క. 867

**కాకులసేయు**

కలలోన నిన్ను వేడ్కల శయ్యమీద
గలసి యీరీతులఁ గాకులసేయ
[ఉ. + క. 495

**కాకు విషయాలు**

నీకు నరహంబైన నిండిన యీమనసు
కాకు విషయాలపాలు గానరుహమా
[8–55

**కాకుసేయు**

పైకొని వలచి కిందుపడిన యింతులమాఁట
కాకుసేసే మగవాఁడు గలఁడా లోకాన
[12–62

నీవు నాలో నున్నాఁడవు నేనున్నాఁడ
సముఖాన
కావరపు టింద్రియాలు కాకుసేసేని
[11–236

ఆకసానఁబారేపూరి అతివల మానములు
కాకుసేయువాఁడు తరగమా పైవాఁడు
[12–294

**కాచన పోచన**

కాచనపోచన మారు కల్లపబొల్లపమల్లు
బాఁచన దేచనగారిఁ బాడిపాడి
[11–3–77

**కాచిన యాఁకలి**

అచారమేదీ యిఁకననాచార మేదయ్య
కాచిన యాఁకటి కరిగాపులము
[10–253

**కాచేటి పూచేటి జన్మము**

చీచీ మనసా చీ మనసా
కాచేటి పూచేటి వో ఘనజన్మమా
[9–151

కేలెత్తి మొక్కు

వేలముద్దుటుంగరము వేడొకనిడి ప్రధాని
కేలెత్తి యిందరిచే మొక్కించు కొన్నట్టు
[9–160

కేళాకూళి

కొమ్మనినుఁగూడికేళాకూళిలోఁ గస్తూరిపీట
నిమ్మళ నోలలాడి దెటువంటి వలపో
[4–2

కోరిజలకము కేళాకూళిలో నే నడుఁగాను
అరసి తానీఁద వచ్చినాఁడ నేతను
[13–100

# కై

కైకొలుపు

కాతాళించి వున్న వేళ కైకొలుపరాదు గాక
చేతల నీచెప్పినట్టు సేయఁడా తల్లి
[15–283

దగ్గరికాఁగలపని తనుఁదానె తోఁచీని
కగ్గినంచుమీఁద పతిఁ గైకొలుప వసమా
[17–397

కైదప్పు

చెఱఁగుమాసిన సుద్ది చెప్పఁజాలకుందేవు
యెఱఁగము కైదప్పు లెందు మోచుకో
[15–57

కైపగు

కడుపు నిండినంతనే కైపాయ రుచులెల్లా
బెడిదపు టాఁకలై తేఁ బ్రియమాయను
[9–252

కైపు

కోపముదీరిన మీఁద గూడేవు గాక
కైపున పీవుళ్ళెదె కల్లయనవయ్యా
[17–157

కోపమేఁటికి నీవు కొంగువట్టుకుండగాను
కైపువేటికి నీవు గలిగుండఁగా
[17–410

కైపుచేయు

యేపుగదేహమురోసి యింద్రలోకానవిడిచె
కైపునేసి రోయకనేఁ గాయము
మోచితిఁగాని
[7–242

కైపునేసి యిన్నిటానుగడచి శ్రీవెంకటేశు
నోపి శరణని మనే దొక్కటే నుండి
[10–108

కైమీరు

నాము వెక్కిటంతములు నాలిసేయనిఁక నేల
కైమీఁరి నందుకతనినిఁ గాఁగిలించుకొనవే
[15–237

కైయెత్తులు

ఆపదలు సంపదలు అందులోని మకరాలు
కాఁపురపు లంపటాలే కైయెత్తులు
[6–56

కైరవడి నాళము

కైరవడి నాళమునఁ గాంతపై నీవూదితేను
పూరక నీపైఁ దమ్మల ముమునె నాపె
[13–124

కైలాటము

నివ్వటిల్లఁగై లాటాలు నేఁబెట్టితిననేమిక
జవ్వని యాపెఱఁగదా చల్లని నీ గుణములు
[14–147

చేతికి లోఁజేసుకొను
చూతమిఁక దనలాగు చూపే నీకు వట్టిసిగ్గు
చేతికి లోఁజేసుక చెనకఁగరాదా
[18–465

చేతికి లోనగు
చేతికి లోనైనప్పుడు చెప్పేఁగాని
యేతులనెలవి నవ్వు వీడనేలా
[15–231

ఏమని విన్నవించేను యెన్నని కాచేవు నీవు
శ్రీమాధవుఁడ నీకుఁ జేతికి లోనయ్య
[10–208

చెలరేఁగే వదియేమే చేతికిలోనాయనంటా
వలపుమీఁద గలవాఁడు గాఁడా
[17–340

చెలిమిసేసినవాఁడు చేతికి లోనైనవాఁడు
తలచినప్పుడే నా దండకు రాఁడా
[18–348

చేతికి లోనైవుండు
చేతికి లోనైవుండునే చెప్పినట్టు నేసునే
యీతలఁ దనగుణము లేమని చెప్పుదునే
[18–123

చేతికివచ్చు
చింతించఁ జింతించఁ జేతికివచ్చె మనసు
అంతలో శ్రీవెంకటేశుఁ డందికాచెను
[10–219

చేతి నిధానము
చేతి నిధానము శ్రీ వెంకటపతి
యేతలఁ జూచిన నిందరికి
[6–43

చేతి పరుసమై యుండు
శ్రీవెంకటేశుఁడే మనచేతిపరుసమైయుండి
తావున నిహపరాలు తానియ్యఁగాను
[8–196

చేతిపైఁడి
వెక్కసాన చేతిపైఁడి వెలవెట్టికొనవద్దు
చిక్కులెల్లాఁ చాపెటి సంజీవి వున్నదిదివో
[16–1–54

చేతి మునిడికాయ
జిగిగల చేతి మునిడికాయయగునన్ను
మొగిఁగల్పకము ఫలముగఁ జేయగ
వసమా
[5–124

చేతివాఁడు
యింతటిదైవమవు నిన్నింకనెందు వెదకేను
చెంత శరణాగతుల చేతివాఁడవు
[8–188

చేతిలో మాణికము
సేవచేసిన వారికి చేతిలో మాణికమవు
భావించువారికి పరబ్రహ్మమవు
[9–129

చేతిలోనిది
చేసినట్టె నేసుఁగాక చెప్పేదేమి
సేసవెట్టినట్టి తన చేతిలోని దానను
[13–226

చేతిలోనివాఁడు
నేనా సిగ్గెరుంగ నీవే విచారించి కావు
శ్రీనిధి శ్రీవెంకటేశ: చేతిలోనివాఁడను
[2–19

అదనమన్నించఁగానే ఆసఁజేవాఁచితిఁగాక
చెదరక నాఁడే నాకుఁ జేతిలోనివాఁడవు
[8–269

చేతిలోనుండు
యీతలనేర్పరులకు నిందే యిహపరములు
చేతిలో నున్నవి యిది చింతించరో జనులు
[8–104

చేతుల తుద
కనురెప్పల తుదలఁ గట్టువడెఁ గాలము
ఘనమై చేతులతుదఁ గర్మమున్నది
[9–19

చేతులెత్తు
చెప్పఁగా నెఱఁగరా చేరి వేదవ్యాసులు
తప్పక చేతులెత్తి దైవమితఁడన్నది
[9–62

మందెమేలము

మన్నించి యెంతగూడినా మందెమేలము చెల్లునా
మున్నిటిసుద్దులు నేడు మొనసేతురా
[18-27

మేలిమిచ్చినమందె మేలంబుమాని
తాలిమితోడ నాతని చిత్తమెఱఁగి
[ప. యో. వి. 5-1777

కొమరుప్రాయము దొరఁకొనికూడిమాడి
మమతఁబాయకయున్న మందెమేలమున
[ప. యో. వి. 4-990

మందెమేళము

మంచముపైఁ దలపోతు మందెమేళ మనియన
కంచముకూడర్పింతుఁ గాదననేర
[7-89

ఇందుకుఁగా నెవ్వరూ మరేమిసేసేరు
మందె మేళమోపకున్న మరియాల మెక్కేను
[14-211

మందెమేళము నీతో మాటలాడిమిగాక
కందువ మన్నన చాలు కలకాలమెల్లను
[12-1

మాపుదాఁకా నినుఁగొల్చి మందెమేళమే కంటే
దావగు నీ దాసుల శేషత్వమొక్కఁడు
[7-249

మంతనములాడినట్టి మందెమేళమునవె
పంతములే నీయడకు బచరించితి
[17-17

యేలికవని వెఱవక మందెమేళమున వేవే లవరాధంబులుఁ
జేసితినోచున్ కొనవె శ్రీవెంకటేశ్వరా
[వై. వ. 36

నీ కొలువుసేసి నీ పాదములకుమ్రొక్కఁగా మందెమేళ
మయ్యెడునో యంతట నింతటనుండి సేవింపుదును
[వై. వ. 16

నీకుమొక్కిన మందెమేళము నేనొక కొండనేసుక
లోకముల దేవతలకెల్లను లోను వెలిగానైతి
[6-35

మందెమేళాలు

పొందుల శ్రీవెంకటేశ భోగించితివినన్ను
మందెమేళాలాడే నింతె మరియేమిసేసేరా
[17-1

మక్కళించు

పక్కన నిన్నుదగ్గరివంతపుమాటలెల్ల
మక్కళించియాడ నీతో మరచితిని
[17-18

మక్కువేయు

గుక్కక నా దీమసము గోడవంటిది యెంతని
మక్కువేసే తానేచూచి మమ్ముఁగాచీఁ గాకా
[18-261

మగఁడులేని మనువు

మక్కువ మగఁడులేని మనువు గలుగునా
లెక్కించి యంతర్యామివిలేవి నే నున్నాఁడనా
[6-130

మగఁడులేని సింగారములు

పరమాత్మునికిఁగాని తపంబులు పాతాళముల విధానములు
మరుగురునికిఁగాని పూవుల పూజలు మగఁడులేని సింగారములు
[7-1

చాయల శ్రీవెంకటేశ నరికి బేసికి నీకు
మాయలు నేఁ జేసితేను మారుకొనఁగలవా
[15–221

కరుణనిధివి గాన కాచితేనేమో కాని
నరికి బేసికి నిన్ను జరయఁ జోటున్నదా
[7–176

యిరవై శ్రీవెంకటేశుఁ డింతలో
దా నన్నుఁగూడె
నరికి బేసికిఁ దన్ను సాధించఁ దగునా
[18–238

పో సిగ్గువడి తట్టు పుణుఁగులు విసరె
నరికి బేసికి వేడ్కనలిపి చేరువన
[వ. మం. 62

నరికిబేసికివచ్చు
యింతి చెంకాయ కానుకయిచ్చె నీవు
గ్గె కొంటివి
యింతలేసి యాపెకు చాలివి యంటాను
సంతమై యిద్దరి నన్ను నరికి బేసికివచ్చె
[15–177

నరికినరి
రతిఁ బగటివెలుఁగు రాత్రి చీఁకటికే
సతముగాదు అది నరికి నరి
[9–268

దినదిన సుఖాలు పీదపు దుఃఖములకు
యెనసి నరికి నరి యిందు కిందుకు
[9—74

నరిపెట్టు
ఘనుఁడైన హరితోఁ గడుహీనదేవతల
ననిచి నరివెట్టితే నయమవునా భువికి
[6–17

నరిబేసి
గరిమ శ్రీవెంకటేశ కరుణించితివి నన్ను
నరిబేసి జంటమాట జరుపకుమిఁకను
[10–203

నరవపువాఁడ కాఁడు చాయకువత్తువు నీవు
నరిబేసివంటివే మీ చనువులెల్లా
[14–143

నరిబేసికి
యెలమి నరిబేసికి యిది సుద్ది విన్ననవేల
[14–157

నరిబేసివంటి
ఇదిగో మీ మహిమలు యేమని పొగడ
వచ్చు
జవళినెంచి చూచితే నరిబేసివంటివి
[7–58

నరిబేసులాడు
చలపట్టి నాతోడ నరిబేసులాడమని
బలిమి నా కొంగేలవట్టితీసేవు
[16–2–88

నరిత
కందము నీ నరితలు కడదాఁకాను
యిందరిలో నన్నుమాఁటలేల బొంకే
విఁకను
[17–135

నరితె
కానుకఁబట్టేమయ్యా కాంతకు నీనరితెలు
యీని జారె చెల్లించుకో యేల నవ్వే
విఁకను
[17–389

నరిదాపు
శరణాగతులకు నరిదాపెవ్వడు
యిరవుగ శ్రీపతి యెవ్వడు
[11–108

నరిదూఁగు
కనకము కనకమే కడు నినుమినుమే
వెనక నరిదూఁగితే వెలువకురాదు
[8–119

నరిచేసి ఆడినట్టు
చలివయవిచ్చువే నరిచేసి ఆడినట్టు
వలపులు తనమీఁద వదిఁజల్లేను
[17–476